ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
22-11-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 292, పేజీలు : 10+6 వెల : 6.50

స్టేషన్‌లోకి దూసుకొచ్చిన రైలు, ముగ్గురి మృతి 5లో
ప్రియురాలిని చంపి ముక్కలు చేసిన శాడిస్టు



మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు మార్కెట్‌లోని సంక్షోభాలకు లోబడి ఉంటాయి, స్కీముకి సంబంధించిన అన్ని డాక్యుమెంట్స్‌నీ జాగ్రత్తగా చదవండి.

# మంచి జరిగిందనుకుంటే.. తోడుగా నిలవండి


## నరసాపురం నియోజకవర్గంలో ఒకేసారి 9 పనులకు శంకుస్థాపనలు

### ఆక్వా వర్సిటీకి రూ.330 కోట్లు

### బియ్యపుతిప్ప వద్ద హార్బర్ నిర్మాణం

### ప్రజలను భయపెడుతున్న బాబు

### నరసాపురం సభలో సిఎం జగన్


మత్స్యకార దినోత్సవ సందర్భంగా మత్స్యకారులకు పంపిణీ చేసేందుకు భారీ చెక్కును విడుదల చేస్తున్న సిఎం జగన్

**నరసాపురం - ప్రభాతవార్త :** రాష్ట్రంలో అర్హతగలవారికి వివిధ పథకాల కింద రూ.1.72లక్షల కోట్లు ఇవ్వడం జరిగిందని గత ప్రభుత్వం కంటే మీ బిడ్డ ప్రభుత్వంలో మంచి జరిగిందనుకుంటేనే తోడుగా నిలవండని బూతుల పార్టీని, రౌడీ సేనను మాత్రం నమ్మవద్దని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం నరసాపురం నక్కావారిపేటలో భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. నరసాపురం నియోజకవర్గంలో ఒకేసారి 15 పనులకు శంకుస్థాపనలు చేయడం రాష్ట్రచరిత్రలో రికార్డు సృష్టించిందన్నారు. ఇన్ని పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు రాష్ట్రంలో ఒకే రోజున ఇంతకుపూర్వం జరిగిన దాఖలాలులేవన్నారు. ఈ సందర్భంగా చేపట్టే పనులను ప్రతీ పనిని ఆయన వివరించారు. నరసాపురం వశిష్ట వంతెనకు రూ.490 కోట్లతో జనవరిలో ≫2


సోమవారం నందిగామలో జరిగిన ఆర్యవైశ్యుల కార్తీక వనసమారాధనలో వార్త సిఎండి డా.గిరీష్ కుమార్ సంఘీకి జ్ఞాపికను అందజేస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, తదితరులు

# వైశ్యులు అన్నిటా ముందంజ

● రాజకీయాల్లోనూ రాణిస్తున్నారు ● వైశ్యఉపకులాలన్నీ సంఘటితంకావాలి ● వైశ్యమహిళలు విద్యారంగంలో మరింత ఎదగాలి ● రోశయ్య వంటి మాజీ సిఎంలు వైశ్యులే ● నందిగామ సభలో 'వార్త' సిఎండి డా. గిరీష్ కుమార్ సంఘీ

**నందిగామ (విజయవాడ), నవంబరు21, ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయాల్లో అత్యంత పటిష్టమైన నిర్మాణాత్మకశక్తిగా ఆర్యవైశ్య జాతి ఉందని అఖిల భారత వైశ్య సమాఖ్య అధ్యక్షుడు,వార్త దిన పత్రిక ఎండీ,మాజీ ఎంపీ గిరిష్‌కుమార్ సంఘీ వ్యాఖ్యానించారు. వైశ్యులు ఒక కులం కాదని సనాతన ధర్మాన్ని అనుసరించి నాలుగు వర్ణాల్లో అత్యంత శక్తివంతమైన జాతి అన్నారు.ఏ రంగంలో నైనా వైశ్యులు విజయవంతం కాగలరన్నారు. ధైర్య సాహసాల్లోను వారు సమర్ధవంతులన్నారు.సున్నితాంశాల్లోను వైశ్యులు శక్తిమంతులుగా, ధైర్యవంతులు మరింత ఎదగాల్సిన అవసరం ఉందన్నారు.వైశ్యజాతిలో ఉన్న 400కులాలు ఒక్కటిగా సంఘటితం కావాలన్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామలో జరిగిన ఆర్యవైశ్యుల 102వ కార్తీక వనసమారాధనలో అంతర్భాగంగా జరిగిన శతాధిక సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన కుంచం లక్ష్మీనారాయణ,పారేపల్లి సాయిబాబా అధ్యక్షవర్గం వ్యవహరించిన సభలో ఉత్తేజపూరిత ప్రసంగం చేస్తూ తనకు ఈ ఉత్సవంలో పాల్గొనే అవకాశం ≫2

తిరుపతి ప్రసూతి ఆస్పత్రిలో అమానుషం! 3లో
పురిటినొప్పులతో వచ్చిన మహిళకు నిరాదరణ
ఆస్పత్రి ఆవరణలోనే ప్రసవం

# ప్రభుత్వ వైఫల్యాలు 'ఇదేం ఖర్మ'!

## మాజీ సిఎం చంద్రబాబు

**మంగళగిరి, నవంబరు 21, ప్రభాతవార్త :** రాష్ట్రంలో పరిస్థితులు,వివిధ ఘటనలపై టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంపై మండిపడ్డారు.ఇటీవల చోటుచేసుకుంటున్న వివిధ ఘటనలపై సోమవారం నారా చంద్రబాబు ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి అంటూ ట్వీట్ చేశారు.పలు అంశాలపై ప్రభుత్వ నిర్ణయాలను,వైఫల్యాలను తప్పుపట్టారు.పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురంలో సిఎం పర్యటన సందర్భంగా చెట్లు నరికివేత చర్యలను చంద్రబాబు తీవ్రంగా తప్పుపట్టారు.సాధారణంగా ప్రజాప్రతినిధులు తమ పర్యటనల్లో మొక్కలు నాటడం ఇన్నాళ్ళు చూశామని,కానీ సీఎం వస్తున్నారని భారీ వృక్షాలను అది కూడా ఏమాత్రం అడ్డుగాలేనిచెట్లను నరికివేయడం ఈ ప్రభుత్వంలోనే చూస్తున్నామన్నారు.మొక్కలు నాటడం నేర్పాల్సిన పాలకులు...చెట్లు నరికెయ్యడం సందేశం పంపుతున్నారా? ఇదే కదా రివర్స్ పాలన అంటే..నువ్వు జగన్‌రెడ్డికాదు,రివర్స్ రెడ్డి,ఇదేం ఖర్మ రాష్ట్రానికి అంటూ నర్సాపురంలో ఘటనపై చంద్రబాబు ప్రశ్నించారు. పాలకులు రాక్షసులైతే ఫలితాలు ఎలా ఉంటాయో మన రాష్ట్రమే ఉదాహరణ అంటూ రాష్ట్రం నుంచి జాకీ పరిశ్రమ తరలిపోయిన ≫2

# జోడోయాత్ర స్ఫూర్తితో డిసెంబర్ 17నుంచి పిసిసి పాదయాత్ర

## రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శైలజానాథ్



**తిరుపతి,నవంబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** దేశరాజకీయాల్లో మార్పు తీసుకువచ్చి, దేశ ప్రజల జీవన విధానంలో అభివృద్ధి నినాదంతో యువనేత, జాతీయకాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర స్ఫూర్తితో,ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాచైతన్యపాదయాత్ర చేపడుతున్నట్లు పిసిసి అధ్యక్షుడు శైలజానాథ్ ప్రకటించారు. రాష్ట్రంలో గత మూడున్నరేళ్ళ వైసిపి పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బం దులు, సామాన్యబడుగు బలహీనవర్గాల ప్రజల కష్టాలు కళ్ళముందు కనిపిస్తున్నాయని అన్నారు. ప్రజలు కూడా కష్టాల నుంచి బయటపడేందుకు సానుకూలంగా ఉన్నారని, ఇందుకు దేశంలో,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటుకావాలని ఆశిస్తున్నారని శైలజానాథ్ తెలిపారు. దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ చేపట్టిన జోడోపాదయాత్రను స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రంలో డిసెంబర్ 17నుంచి పాదయాత్ర చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేసుకుంటున్నారు. ఈ నేపధ్యంలో సోమవారం మధ్యాహ్నం తిరు పతిలోని అంబేద్కర్‌భవన్‌లో పిసిసి అధ్యక్షుడు శైలజానాథ్, పిసిసి ఎస్సీ విభాగం రాష్ట్రఛైర్మన్ కొరివి వినయ్‌కుమార్, పిసిసి ఎస్సీ విభాగం రాష్ట్ర కో ఛైర్మన్ గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, రైతు, కార్మిక,మహిళ వ్యతిరేక విధానాలతో విసిగిపోయారని చెప్పారు. నరేంద్రమోడీ కార్పొరేట్ సంస్థలకు దేశంలోని కీలకమైన ప్రభుత్వ రంగసంస్థలను అప్పగిస్తున్నారని మండిపడ్డారు. దేశభద్రతను ప్రశ్నార్థకంగా మారుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ≫2



# ఇండొనేసియాలో భారీ భూకంపం

## 160 మంది పైగా మృతి, కుప్పకూలిన వేలాది ఇళ్లు

## 13వేలమందిని తరలించిన అధికార యంత్రాంగం

**జకార్తా, నవంబరు 21:** ఇండోనేషియాను భారీ భూకంపం వణికించింది. తీవ్రస్థాయిలో చెలరేగిన భూప్రకంపనలు వందలమందిని పొట్టనపెట్టుకున్నాయి. వెయ్యిమందివరకూ గాయాలపాలయ్యారు. ఒక్కసారిగా ఇండోనేసియా మొత్తం భూకంపం ధాటికి వణికిపోయింది. భూప్రకంపనల కారణంగా మృతుల సంఖ్య పెరుగుతోంది. 162 మంది చనిపోయినట్లు అధికారికంగా ప్రకటించారు. ప్రాణనష్టం పెరిగే అవకాశం ఉంది. మరో 326 మందికి తీవ్రగాయాలయ్యాయి. అనధికారిక లెక్కలప్రకారంచూస్తే వెయ్యి మందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు. ఇప్పటికీ కొంతమంది ఇళ్ల శిథిలాలకిందనే కొట్టు మిట్టాడుతున్నారు. భూకంపం ధాటికి వేలాది ఇళ్లు దెబ్బతిన్నాయి. జావా సమీపంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. జావాలో భూకంప తీవ్రత ≫2





మత్స్యకార దినోత్సవ సందర్భంగా సీఎం జగన్‌కు మీనం జ్ఞాపికను అందిస్తున్న దృశ్యం

# వైశ్యులు అన్నిటా ముందంజ

≫ లభించడం సంతోషంగా ఉందన్నారు. హైదరాబాద్‌లో లభించని సంప్రదాయక భోజనాన్ని ఈ వనసమారాధనలో తిన్నందుకు ఆనందంగా ఉందన్నారు.రాజకీయాల్లో వైశ్యులు వెనుకబడుతున్నారన్నది నిజం కాదన్నారు.భారత ప్రధాని నరేంద్రమోదీ నుంచి బ్రిటన్‌ప్రధాని వరకు వైశ్య జాతికి చెందిన వారేనన్నారు.కేంద్ర మంత్రులు అమిత్‌షా, పియూష్ గోయల్, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌లో సహా పలువురు వైశ్యజాతివారు రాజకీయాల్లో రాణిస్తున్నారన్నారు. మహాత్మాగాంధీని వైశ్యునిగా అంగీకరించామని,ఆయన వైశ్య ఉప కులమైన గార్లాకు చెందిన వారన్నారు.ఆర్థిక రంగంలో వైశ్యులు యుక్తిగా వ్యవహరిస్తారన్నారు. రూపాయిన్నే రెండు రూపాయిలు చేస్తారన్నారు. వైశ్యులు ఒక ప్రణాళికను అనుసరించి ఆర్థిక వ్యవస్థను నిర్వహిస్తారన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక మంత్రిగా 16 ఏళ్లు వైశ్యజాతికి చెందిన రోశయ్య పనిచేసారన్నారు.ఆయన ముఖ్యమంత్రిగా వ్యవహరించారన్నారు.ఈ రంగానికి నువ్వు పనికిరావని వైశ్యులంటే ఆ రంగంలో వారు రాణించి చూపిస్తారన్నారు. తాను వార్త దిన పత్రిక పెట్టినప్పుడు అనేక మంది వెనక్కిలాగారన్నారు.తన మిత్రుడైన నిబద్ధత,నిజాయితీ కలిగిన వైఎస్ రాజశేఖరరెడ్డి 2004లో పాదయాత్ర చేస్తే యాత్రకు ఆరంభం నుంచి చివరివరకు తామే అండగా నిలిచి ముందుకు నడిపించామన్నారు.రాజకీయాల్లో డైనమిక్ లీడరును రాజశేఖరరెడ్డిలో చూసానన్నారు. ఆయన మరణం దురదృష్టకరమన్నారు. చంద్రబాబు తనకు మిత్రుడేనన్నారు.వైశ్యులు తాము ఎవ్వరికి తక్కువకాదనే భావనతో, కొన్ని అంశాల విషయంలో ధైర్యంగా వ్యవహరించాలన్నారు ఇది రిస్క్ అనుకునే అంశాల్లోను వైశ్యులు ముందుకు రావాలన్నారు.వైశ్యులు జీవితంలో దెబ్బతిన్నప్పుడు అవసరమైతే పల్లెటూరుకు వెళ్ళి కిళ్ళీ కొట్టు పెట్టుకుని జీవిస్తారన్నారు.నందిగామకు తాను బిజి షెడ్యూల్‌లో రావడానికి గల కారణంగా స్ధానిక శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ అన్నారు.వైశ్యులు ఆడబిడ్డలు విద్యారంగంలో రాణించాలన్నారు.ఒక ఇంట్లో ఒక ఆడపడుచు చదువుకుంటే ఆ ఇంటితీరు మారుతుందన్నారు.

క్రీడా రంగంలోను వైశ్యులు రాణించాలన్నారు.దీని వలన మనలో సమర్ధతవంతంగా రిస్క్ చేయగలమన్నారు. క్రీడల వైపుకు వైశ్యుల పిల్లలను ఆకర్షింప చేయాలన్నారు.వైశ్యులు బంగారంపై పెట్టుబడి ఎక్కువ పెట్టుబడి పెడుతున్నారన్నారు.దానికి బదులు భూమి మీద పెట్టాలన్నారు.తాను సంఘీనగర్‌లో రూ.అయిదు వేలకు కొన్న భూమి రూ.50 కోట్లు పలుకుతుందన్నారు.కొంతకాలం కితం బంగారం తులం ధర రూ.500లపైన ఉంటే ఇపుడు రూ.50000 ఉందన్నారు.ఇది పెద్దగా పెరిగిన పెట్టుబడి కాదన్నారు.అదే భూమిపై పెట్టుబడి ఉంటే రూ.కోట్లు పలికేదన్నారు.ఈ విషయంలో వైశ్య ఇంటి ఆడపడుచులు తమ భర్తలచేత భూమిపై పెట్టుబడి పెట్టించాలన్నారు.ప్రతి ఆర్యవైశ్య కుటుంబానికి అయిదారు ఎకరాల భూమి ఉండాలన్నారు.ఆయా కీలక పదవుల్లో ఉన్న వారు వైశ్యఉపకులాల వారితో లింక్ పెట్టుకుంటామన్నారు. వైశ్య ఉపకులాలన్ని ఒక వేదికపైకి రావాలన్నారు. వైశ్యులు సామాజిక సేవారంగాల్లో అత్యంత ఉదారతతో వ్యవహరిస్తారన్నారు. వారు ధాన ధర్మాలకు వెనుకంజ వేయరన్నారు.ఈ విషయాన్ని పురాణాలు,ఇతిహాసాల్లో వైశ్యధర్మాన్ని ప్రస్ఫుటంగా వివరించారన్నారు. నందిగామ ఆర్యవైశ్యహాస్టల్ పునర్‌నిర్మాణానికి తద్వారా వైశ్య విద్యార్థులకు విద్యాపరంగా మంచి జరగడానికి తగిన సహకారం అందిస్తానన్నారు. ఎంఎల్‌సి డాక్టర్ మొండితోక జగన్మోహనరావు అభ్యర్థనను అనుసరించి నందిగామ వైశ్య హాస్టల్ నిర్మాణానికి సహకరిస్తానని పునరుద్ఘాటించారు.శాసనమండలి సభ్యుడు మొండితోక అరుణ్ కుమార్‌ను ఆయన విశిష్ట వ్యక్తిగా అభివర్ణించారు.

శాసనసభ డిప్యూటీస్పీకర్ కొలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ వైశ్యులు రాజకీయాలకతీతంగా సంఘటితంగా ఉండాలన్నారు. నందిగామ ఎంఎల్ఏ,ఎంఎల్‌సీల అభ్యర్ధనను అనుసరించి స్థానికంగా వైశ్య అతిథిగృహ నిర్మాణం,ఇతరత్రాల్లో సహకరిస్తానన్నారు. ఎంఎల్‌ఏలు మద్దాలి గిరిధర్‌రావు,ఎంఎల్‌సీ పోతుల సునీత భర్త పోతుల సురేష్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కోశాధికారి శ్రీరాం రాజగోపాల్(తాతయ్య), ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కుప్పంప్రసాద్, సమాచార చట్టం కమిషనర్ రేపాల శ్రీనివాసరావు,పర్యావరణశాఖ ఛైర్మన్ గుబ్బావెంకటేశ్వర్, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభఅధ్యక్షులు ముక్కాల ద్వారకా నాథ్, అన్నదాత(ప్రాస)మణి,పూర్వపుఎంఎల్ఏ తంగిరాల సౌమ్య, వలవలిశెట్టి నటులు పునుమూరు శ్రీనివాస్, కవిత, సుహాసిని,సినీ నిర్మాత తుమ్మల రామసత్యనారాయణ,సముద్రాల మధు,,పట్టణ వాణిజ్యమండలి అధ్యక్షుడు రాచూరి సీతారామ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు అనుమోలు పార్ధసారధి,సూరే రాంబాబు,చల్లా వె oకటనర్సయ్య, తదితరులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో గిరిష్‌సంఘీని ఉత్సవ నిర్వాహకులు బాలభక్త ఆర్యవైశ్య సంఘం పక్షాన డిప్యూటీ స్పీకరు కొలగట్ల వీరభద్రస్వామి ఘనంగా సత్కరించారు. సంబరాల సం దర్భంగా పలు కళా సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.

## ఇండొనేసియాలో భారీ భూకంపం

≫ 5.6గా నమోదయింది. భూకంప తీవ్రత తక్కువగానే ఉన్నప్పటికీ మృతులసంఖ్య ఒక్కసారిగాపెరిగిపోయింది. క్షతగాత్రుల సంఖ్యకూడా అధికంగానే ఉందని విపత్తు నివారణ సంస్థ చీఫ్ జావా గవర్నర్ రిద్వాన్ కమిల్ వెల్లడించారు. సియంజురును భూకంప కేంద్రంగా గుర్తించారు. కొద్ది రోజుల క్రితమే ఇండోనేసియాలోని బాలి ప్రావిన్స్‌లో జీ-20సదస్సు జరిగింది. ఇప్పుడదే ఇండోనేసియా రాజధాని జకార్తాలో భూకంపం కారణంగా విధ్వంసం జరిగింది. పలు భవనాలు నేలమట్టమయ్యాయి. భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. ఇండోనేసియాలో కీలక పట్టణాలైన జావా, సియంజురు తీరప్రాంతాల దిబ్బలు మారిపోయాయి. వందలకొద్దీ, వేల సంఖ్యలో భవనాలు నేలమట్టం అయినట్లు తెలుస్తున్నాయి. దీంతో ఎటు చూసినా గాయపడ్డవారే కనిపిస్తున్నారు. అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని కాపాడడానికి సహాయక సిబ్బంది తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. గత ఫిబ్రవరిలో కూడా ఇండోనేషియాలో భూకంపం వచ్చింది. అప్పుడు 6.2 తీవ్రత నమోదయింది. ఇప్పుడు వచ్చింది 5.6 తీవ్రతే అయినా నగరానికి సమీపంలో రావడంతో పెద్దఎత్తున ప్రాణనష్టం సంభవించింది. మధ్యాహ్నం సంభవించిన భూకంపం పశ్చిమజావా సమీపంలోని సియాంజూర్‌కేంద్రంగా సంభవించిందని అమెరికా భూగర్భసర్వేశాఖ వెల్లడించింది. ఇప్పటికీ అనేకమంది శిథిలాలకింద చిక్కుకున్నారు. మరికొందరు మృతిచెంది ఉంటారని, మరింతగా గాయపడిన వారి సంఖ్య పెరిగేప్రమాదం ఉందని అధికారులు వెల్లడించారు. మృతుల్లో అత్యధికంగా భవనాలు కుప్పకూలడం వల్లనే చనిపోయారని అధికారులు ధృవీకరించారు. భూకంపసమయంలో స్థానికంగా ఉన్న సాయంగ్ ఆసుపత్రిలో విద్యుత్‌లేదని, దీనితో వైద్యులు తక్షణమే బాధితులకు సేవలందించడంలో జాప్యం జరిగిందని తేలింది. రోగులసంఖ్య పెరుగుతుండటంతో హెల్త్‌వర్కర్లు కూడా అదనపు సంఖ్యలో అవసరం అయింది. గవర్నర్ కామిల్ మాట్లాడుతూ రికార్డుకుమించిన భూచరియలు రోడ్లను రెండుగా చీల్చాయని, కొన్ని ప్రాంతాల్లో బుల్‌డోజర్ల సాయంతో రోడ్లపై పడిన అడ్డంకులను తొలగిస్తున్నట్లు తెలిపారు. సియాంజుర్‌పట్టణంలో వందలాది భవనాలు పైకప్పులుకూడా ధ్వంసం అయ్యాయి. ఇండోనేసియా ఉపద్రవ నివారణ చీఫ్ సుహార్యాంతో మాట్లాడుతూ ఇప్పటికీ మృతులు, గాయపడిన వారిసంఖ్యపెరుగుతూనే ఉందన్నారు. 2200 వరకూ ఇళ్లు దెబ్బతిన్నాయి. 5300 మంది దిక్కైగ్గాప్రజలు నిరాశ్రయులయినట్లు రిద్వాన్ వెల్లడించారు. అయితే ఆయన అంచనాలప్రకారం 13 వేలమంది నిరాశ్రయులయినట్లు చెపుతున్నారు. సియాంజుర్‌లో ఏర్పాటుచేసిన వివిధ సురక్షిత కేంద్రాలకు వీరందరినీ తరలించారు. ప్రస్తుతం విద్యుత్‌సరఫరానిలిచిపోయింది. కమ్యూనికేషన్ వ్యవస్థ స్తంభించిపోయింది. భూకంపం పదికిలోమీటర్ల లోతున సంభవించిందని భూగర్భశాస్త్రవేత్తల అంచనాగా ఉంది. భూకంపం తర్వాతకూడా 88 సార్లు ప్రకంపనలు వచ్చాయని, భారీ వర్షాలకారణంగా మరిన్ని భూచరియలు విరిగిపడ్డాయని గవర్నర్ రిద్వాన్ వెల్లడించారు.

## తోడుగా నిలవండి

≫ టెండర్లు పిలవనున్నామన్నారు. దేశంలో కేరళలోనూ తమిళనాడు లోనూ రెండు ఆక్వా యూనివర్శిటీలు ఉంటే ఎ.పి.లో 3వ ఆక్వా యూని వర్శిటీని నరసాపురంలో ఏర్పాటు చేసామన్నారు. ఇక్కడ నుండి 13 కి.మీ. దూరంలో రూ.500 కోట్లతో మెడికల్ కాలేజి మం జూరు చేయడం జరిగిందన్నారు. ఆయన మాట్లాడిన గంటసేపులో దాదాపు 40 నిమిషాలు అభివృద్ధి పనులను వివరించారు. చివరి సమయంలో మాత్రం చంద్రబాబుపై విరుచుకుపడ్డారు. బాబు అధికార భగ్నప్రేమికుడని తాము అనుకున్నది జరగనప్పుడు కొంతమంది సెల్ టవర్ ఎక్కి, రైలుకిందపడి, పురుగుల మందు తాగి ఏ విధంగా అయితే భయపడెతారో చంద్రబాబు కూడా ఆ ట్రైపులో భయపెడుతున్నారని వ్యంగ్యంగా అన్నారు. ప్రజలు తనకు ఓటు వేయకపోతే ఇక రాజకీయాల నుండి విశ్రమిస్తానని చంద్ర్‌బాబు బెదిరిస్తున్నానన్నారు. ఇవే తనకు చివరి ఎన్నికలంటూ భయపెడుతున్నారని ఇదంతా విని ప్రజలు ఇదేం ఖర్మరా.. బాబూ అను కుంటున్నారని ఎద్దేవా చేసారు. జగన్‌పై ఇటీవల చంద్రబాబు ఇదేం ఖర్మరా..బాబూ అనుకుంటూ చేసిన వ్యాఖ్యలను ముఖ్యమంత్రి తిప్పికొట్టారు. ఆయన తన ప్రతివిమర్శలోనూ ఈ అంశాన్ని వివ రిస్తూ ఇదేం ఖర్మరా..బాబూఅని చంద్రబాబునే అనుకుంటున్నారని పదేపదే చెప్పారు. తెలుగుదేశంపార్టీ అంటే బూతులు పార్టీగా మారిందన్నారు. ఆయన దత్తపుత్రుడు పార్టీ రౌడీ సేనగా వ్యవహరిస్తుందన్నారు. జనం వారిని చూసి ఇదేం ఖర్మరా..బాబూ అనుకో వడం వల్లనే దత్తపుత్రుణ్ణి సొంత పుత్రుణ్ణి కూడా ఓడించి బైబై చెప్పారని విమర్శించారు. బాబుకు కుప్పంలో కనీసం సర్పంచ్ పదవి కూడా దక్కనియ్యలేదని బైబై బాబూ అంటూ గుడ్‌బై చెప్పా రన్నారు. 1995లో కూడా ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన బాబు ను చూసి ఆనాడు ఎన్టీఆర్ కూడా ఇదేం ఖర్మరా..బాబూ అను కుని వుంటారని వ్యంగ్య బాణం విసిరారు. తాను అసెంబ్లీకి వెళ్లాలంటే మీరే గెలిపించాలంటూ బాబు భయపెడుతుంటే ప్రజలంతా ఇదేం ఖర్మరా..బాబూ అనుకుంటున్నారన్నారు. వారంతా అధికారంలో ఉండగా దోచుకో..పంచుకో..తినుకో అనే పద్ధతిలోవుండే వారని వాటిగురించి మాత్రం కొన్ని పత్రికలు రాయనేరాయరని విమర్శిం చారు. రాజకీయాల్లో కొలమానం ఒక్కటేనని వైఎస్సార్ పార్టీ వల్ల ప్రజలకు మంచి జరిగిందా..లేదానేది చూసుకోవాలని మంచి జరిగితేనే తనకు తోడుగా నిలవాలన్నారు. దత్తపుత్రుణ్ణి వారి మీడియాను నమ్మనే నమ్మవద్దన్నారు. తొలుత ముఖ్యమంత్రి మాటాడుతూ మత్స్యకారుల అభివృద్ధి అంశాలను వివరించారు. ఆక్వా యూనివర్శిటీతో పాటు కొల్లేరు 5వ కాంటూరు వరకు మంచినీరు నిలిచివుండేలా ఉప్పుటేరుపై రెగ్యులేటర్ నిర్మిస్తానన్నారు. బియ్యపుతిప్ప వద్ద హార్బర్ నిర్మాణం వల్ల మత్స్యకారులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఆక్వా యూని వర్శిటీకి రూ.330 కోట్లు మంజూరు చేసా మన్నారు. కాకినాడ,కోనసీమ ప్రాంతాల్లో ఓఎన్‌జిసి వల్ల నష్టపోయిన మత్స్యకారుల కోసం 23450 మందికి రూ.108 కోట్లు ఇవ్వడం ఇక్కడనుండే జరిగిందన్నారు. ఈ ప్రభుత్వం మీది మీకు తోడుగా నిలుస్తుందన్నారు. దర్భరేవు ప్రాంతంలో బ్రిటిష్ కాలం తరువాత కంపెనీ భూములకు భూమిహక్కు పత్రాన్ని ఇచ్చిన ఘనత వైసిపికే దక్కిందన్నారు. 1780 ఎకరాలను 1623 మంది రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు. రూ.188 కోట్లతో రెగ్యులేటర్ కమ్ బ్రిడ్జ్ కమ్ లాక్‌ను ఉప్పుటేరుపై నిర్మిస్తున్నామన్నారు. నరసాపురం ట్రెజరీ భవనానికి శంకుస్థాపన చేసారు. సబ్‌స్టేషన్ నిర్మాణానికి రూ.32 కోట్లు ప్రకటించారు. దీనివల్ల నాలుగు మండలాలకు నాణ్యమైన విద్యుత్ అందుతుందన్నారు. తన పాదయాత్రలో గోదావరిజిల్లాల్లో స్వచ్ఛమైన నీరు అందుబాటులో లేక తీరప్రాంత ప్రజలు ఎన్నో ఇబ్బందులుపడుతున్నారని గుర్తించానని ఇందుకోసం విజ్జేశ్వరం నుండి పశ్చిమ, ఏలూరు, కృష్ణా జిల్లాలకు ఉపయోగపడేలా రూ.1400 కోట్లతో వాటర్‌గ్రిడ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీని ద్వారా 1178 గ్రామాల్లోని 18.50 లక్షల మంది ప్రజానీకానికి మేలు జరుగుతుందన్నారు. నరసాపురంలో అండర్‌గ్రౌండ్ డ్రయినేజి పనులకు రూ.87 కోట్లు మంజూరుచేసామన్నారు. అలాగే ఏటిగట్టు పటిష్టతకు రూ.26 కోట్లు, శిధిలావస్థలోవున్న స్లూయిస్‌లకు రూ.9 కోట్లు, శేషావతారం ఛానల్‌కు రూ.7 కోట్లు, వియ్యర్ ఛానల్‌కు రూ.24 కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఒక్క నరసాపురం గురించి ఇన్ని కోట్ల రూపాయలు పనులు మంజూరుచేస్తూ చెప్పడానికే తనకు ఇంత సమయం పట్టిందని రాష్ట్రంలో మిగతా ప్రాంతాల్లో ఎటువంటి అభివృద్ధి జరుగుతున్నదో మీరే గమనించాలని కోరారు. ఆయన తన ప్రతి మాటలోనే మీ బిడ్డగా, అన్నగా, చిన్నారులకు మావయ్యగా తనను ప్రతి అంశంలోనూ అక్కున చేర్చుకున్నారని అందుకే ఇంటింటికి అభివృద్ధి మనిషిమనిషికి అభివృద్ధిని తాను గుర్తించి అమలుచేసానన్నారు. నా ఎస్సీలకు అన్నప్పుడు హర్షధ్వానాలు మిన్నుముట్టాయి. బిబిటి ద్వారా మూడున్నర సంవత్సరాల్లో లక్షా 76 వేల కోట్లు నేరుగా లంచాలతో పనిలేకుండా జమచేయడం జరిగిందని అన్నారు. చంద్రబాబు 45 ఏళ్ల రాజకీయ చరిత్రలో వారి ఊహకందని విధంగా మీ బిడ్డగా నిలబడి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. తనను గెలిపించిన కుప్పం ప్రజలకే న్యాయం చేయలేని బాబు ఈ మధ్య నోటికెక్కువగా పదును పెట్టారని విమర్శించారు. తొలుత మత్స్యశాఖ మంత్రి సిదిరి అప్పలరాజు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ నరసాపురం ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు, పశ్చిమగోదావరిజిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడారు. ఎటుచూసినా జన సముద్రం కనబడడంతో ముఖ్యమంత్రి వారిని పదేపదే అభివాదం చేసారు. చినమామిడిపల్లిలో హెలాపాడ్ దిగిన తరువాత బారిగేట్స్ వైపు నిలబడిన మహిళలు పెద్ద ఎత్తునపూలు చల్లి ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని పలువురు మంత్రులు అధికారులు ప్రజానాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. సభ ఆరంభంలో భయపెట్టినవర్షం ఆ తరువాత కరుణించింది.దీంతో జగన్ సభకు శుభం కార్డు పడింది.

### వారం - వర్జ్యం

**22-11-2022 మంగళవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
కార్తిక మాసం, కృష్ణ పక్షం, కార్తి అనూరాధ
త్రయోదశి ఉ.06-35; త.చతుర్దశి తె.05-40
స్వాతి రా.10-34
వర్జ్యం తె.04-02 ల 05-35
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

### వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**వృషభం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. ముఖ్యమైన పనులు వాయిదా వేస్తారు.

**మిథునం:** ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి. ఉద్యోగం లభిస్తుంది.

**కర్కాటకం:** శత్రువులు మిత్రులవుతారు. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి.

**సింహం:** వృధా ఖర్చులుంటాయి. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది.

**కన్య:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. దూర ప్రాంత ప్రయాణం చేస్తారు.

**తుల:** స్త్రీలకు శుభ యోగం. ధార్మిక చింతన అలవడుతుంది. ఆకస్మిక ప్రయణ సూచన.

**వృశ్చికం:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. శుభ కార్యాలకు హాజరవుతారు.

**ధనుస్సు:** విదేశీ వస్తువులపై మక్కువ ఏర్పడుతుంది. ప్రారంభించిన పనులు పూర్తి.

**మకరం:** వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది. తీర్థ యాత్రలు చేస్తారు.

**కుంభం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**మీనం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్




గోవాలో జరుగుతున్న 'ఇఫి' చిత్రోత్సవాలలో సోమవారం కళాకారులను సన్మానిస్తున్న కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్

## డిసెంబర్ 17నుంచి పిసిసి పాదయాత్ర

≫ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చట్టాలను,రాజ్యాంగాన్ని పక్కనపెట్టి తన ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి, ఆయన మంత్రులు, ఎమ్మెల్యేలు అన్నీ దోచుకుని దాచుకుంటున్నారని ఆరోపించారు. వాస్తవాలను ఈ రాష్ట్రప్రజలకు వివ రించడానికి ప్రజాచైతన్యం పేరుతో పిసిసి పాదయాత్రను డిసెంబర్ 17వ తేదీ అనంతపురం జిల్లా నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.నవరత్నాల పేరుతో జగన్ ప్రజలను మోసం చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు. రాష్ట్రంలో పిసిసిఅధ్యక్షుడు పాదయాత్ర అన్నిపార్టీలకు మరణశాసనం అవుతుందని అన్నారు. 2024లో రాష్ట్రంలో టిడిపి, వైసిపిలకు ప్రజలు సరైన గుణపాఠం చెబుతారని తెలిపారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలన్నా, పేదబడుగుబలహీనవర్గాలు అభ్యున్నతి జరగాలన్నా కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావాలని చెప్పారు. ఈ సందర్భంగా సోమవారం పిసిసి అధ్యక్షుడు శైలజానాథ్ సమక్షంలో పిసిసి ఎస్సీ విభాగం కో ఛైర్మన్ గౌడపేరు చిట్టిబాబు ఆధ్వర్యంలో వైసిపి తిరుపతి పార్లమెంట్ ఎస్సీ విభాగం జిల్లా కార్యదర్శి చిత్తూరు శంకర్ 30మంది అనుచరులతో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. వీరికి శైలజానాథ్ స్వాగతం పలికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో పిసిసి ఎస్సీ విభాగం కో ఛైర్మన్ శంకర్, కాంగ్రెస్‌పార్టీ చిత్తూరుజిల్లా అధ్యక్షురాలు ప్రమీలమ్మ, తిరుపతి నగర అధ్యక్షుడు మాంగాటి గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలు 'ఇదేం ఖర్మ'

≫ అంశంపై టిడిపి అధినేత మరో ట్విట్ చేశారు.రాయలసీమలో నాడు మేము తెచ్చిన పరిశ్రమలు నేడు ఎందుకు వెళ్లిపోయాయి? పెట్టుబడులను తరిమేసంది ఎవరు? సీమ ద్రోహులు ఎవరు? సీమకు పరిశ్రమలు తెచ్చిన మేమా...లేక కాసులకు కక్కుర్తిపడి కంపెనీలను వెళ్ళగొట్టిన మీరా? అంటూ చంద్రబాబు ప్రశ్నించారు.ఇక ప్రకాశం జిల్లాలో గిరిజనుల స్మశాన స్థలాన్ని వైసీపీ నేతలు అక్రమించడంపై దారుణం అని చంద్రబాబు అన్నారు.ప్రకాశం జిల్లాలో స్మశాన స్థలంపై వైసీపీ పిశాచాలు పడ్డాయి.వైసీపీ స్థానిక నేతలు సమాధులను తవ్వేసి స్మశానాన్ని కబ్జాచేస్తే అధికారులంతా ఏం చేస్తున్నారు? వ్యవస్థలు సమాధి అయిన చోట వచ్చే ఫలితాలు ఇవే అన్నారు.కనీసం ఉన్నతాధికరులైనా ఎలాంటి ఒత్తిళ్ళకు తలొగ్గకుండా చర్యలకు దిగాల్సి ఉందని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు డిమాండ్ చేశారు.ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి అంటూ హ్యాష్ ట్యాగ్‌తో నారా చంద్రబాబు నాయుడు ట్వీట్లు చేశారు.



### కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 64.32కోట్లు
మరణాలు-66.26 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 406
మరణాలు - 12

**తెలంగాణలో**
తాజా కేసులు- 7
మృతులు -0

### SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:21/11/22

| DAY - SINGAM SERIES Dr No:162 | DAY - KUIL SERIES Dr No:162 |
|---|---|
| 1st Prize Rs.100000/- 455837 | 1st Prize Rs.100000/- 953526 |
| 2nd Prize Rs.7000/- 73415 | 2nd Prize Rs.7000/- 92103 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05542 18505 45601 46545 53788 | 33116 36020 40288 40776 43787 |
| 57464 67487 77179 92066 95954 | 47725 53291 76844 93225 95044 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0384 3367 5451 6317 6402 7301 8957 | 0026 1647 3808 3901 4871 5158 6895 |
| 9091 9810 9979 | 7317 8065 9096 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0600 0893 1031 1079 1182 1286 5989 | 4975 6836 7281 7479 7542 7697 7883 |
| 6733 7254 9773 | 7976 8722 9467 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0029 1968 3499 4957 6241 7262 8794 | 0122 1890 3320 4715 7142 8260 9268 |
| 0130 2099 3590 5080 6318 7543 8851 | 0155 1909 3545 4889 7170 8328 9287 |
| 0176 2411 3698 5097 6434 7544 9011 | 0183 2000 3599 5292 7459 8348 9295 |
| 0317 2503 3833 5373 6442 7550 9457 | 0329 2052 3641 5389 7533 8413 9333 |
| 0325 2593 3861 5520 6539 7600 9478 | 0566 2100 3646 5400 7687 8768 9350 |
| 0365 2599 3897 5521 6584 7939 9523 | 1021 2120 3700 5494 7769 8841 9604 |
| 0567 2756 3951 5604 6586 7960 9739 | 1088 2261 3919 5568 7780 8899 9655 |
| 0568 2851 4017 5608 6604 8006 9740 | 1284 2267 4026 5659 7816 9027 9702 |
| 0806 2860 4104 5653 6623 8072 9777 | 1338 2345 4316 5729 7926 9056 9708 |
| 0878 2966 4201 5712 6649 8222 9848 | 1416 2531 4320 5783 7990 9065 9711 |
| 1016 2967 4395 5823 6730 8281 | 1444 2532 4350 6287 8099 9079 |
| 1109 3058 4438 5984 6830 8366 | 1653 2697 4459 6330 8133 9120 |
| 1504 3254 4567 6045 7006 8494 | 1723 2779 4520 6591 8187 9175 |
| 1540 3403 4737 6099 7047 8555 | 1854 2936 4563 6622 8207 9217 |
| 1565 3408 4897 6142 7099 8719 | 1870 2948 4672 6764 8253 9244 |

### ROSA DEER ROYAL MONDAY
DrawDate on:21/11/22

| DAY - ROSA SERIES Dr No:162 | DAY - DEER SERIES Dr No:162 |
|---|---|
| 1st Prize Rs.100000/- 243185 | 1st Prize Rs.100000/- 615642 |
| 2nd Prize Rs.7000/- 09612 | 2nd Prize Rs.7000/- 68082 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16333 27455 27553 33006 36597 | 08878 20078 28611 37805 60998 |
| 39669 42809 62221 68275 77007 | 69621 70156 79372 84315 86653 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0980 2634 3344 3790 3930 5887 6560 | 0305 0376 1671 2360 2747 3061 3295 |
| 8817 8843 9656 | 5019 7080 9792 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1108 2061 3097 3491 6562 6741 7777 | 0064 2944 3315 3339 3559 4614 4759 |
| 8307 8410 9543 | 6222 7068 7168 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0027 1482 2552 4412 6293 7912 9009 | 0099 1870 3094 4192 5357 6833 8655 |
| 0037 1589 2553 4426 6352 7916 9032 | 0349 1908 3142 4204 5371 7297 8920 |
| 0105 1683 2656 4427 6474 7925 9175 | 0416 2162 3143 4220 5687 7352 9280 |
| 0243 1785 2854 4530 6480 7956 9188 | 0522 2224 3209 4393 5758 7362 9344 |
| 0307 1826 2898 4592 6544 7985 9376 | 0546 2233 3409 4403 5849 7413 9729 |
| 0389 1872 2968 4703 6548 8146 9438 | 0567 2417 3452 4497 5875 7511 9735 |
| 0586 2030 3084 4874 6589 8259 9882 | 0880 2438 3585 4565 5888 7686 9846 |
| 0687 2049 3229 5202 6600 8462 9907 | 0893 2479 3759 4603 6091 7954 9903 |
| 0747 2063 3258 5556 6805 8470 9977 | 0894 2516 3803 4781 6199 8075 9921 |
| 0754 2069 3377 5670 6922 8688 9978 | 0966 2572 3973 4943 6209 8176 9933 |
| 0856 2100 3658 5682 7056 8726 | 1082 2580 4034 4950 6667 8240 |
| 1013 2173 3733 5702 7075 8762 | 1316 2674 4056 4988 6726 8347 |
| 1020 2239 3768 5952 7425 8812 | 1570 2941 4100 5041 6769 8370 |
| 1207 2275 4003 6039 7426 8902 | 1819 2973 4144 5048 6806 8525 |
| 1454 2539 4203 6167 7463 8943 | 1833 3055 4182 5314 6812 8580 |

### THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:21/11/22

| DAY - THANGAM SERIES Dr No:162 | DAY - VAIRAM SERIES Dr No:21 |
|---|---|
| 1st Prize Rs.100000/- 382314 | 1st Prize Rs.50000/- 584639 |
| 2nd Prize Rs.7000/- 73502 | 2nd Prize Rs.7000/- 38236 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11807 13638 20053 21068 31950 | 04384 30050 33409 45364 46109 |
| 34507 46888 52137 77157 88729 | 47190 73529 74068 74769 95452 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3483 4398 5176 6240 6558 6682 7467 | 1633 3932 4194 4895 5230 5251 7399 |
| 7583 8707 8943 | 7795 8368 9614 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0024 0487 0873 1776 3366 4136 5245 | 1110 2907 3065 4588 5326 6177 6706 |
| 6175 8211 8345 | 7334 8865 9347 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0138 2043 4007 5076 6059 6881 8972 | 0002 1083 2506 4091 5170 7431 9226 |
| 0152 2075 4026 5080 6061 6988 9021 | 0052 1106 2519 4242 5864 7706 9280 |
| 0185 2102 4085 5091 6101 6992 9058 | 0236 1211 2527 4255 6015 7726 9304 |
| 0228 2288 4336 5158 6274 7026 9190 | 0406 1216 2762 4285 6160 7764 9416 |
| 0254 2380 4344 5449 6281 7061 9599 | 0434 1240 2988 4411 6166 7835 9558 |
| 0354 2595 4492 5659 6302 7509 9613 | 0480 1319 3060 4436 6460 7882 9791 |
| 0369 2691 4622 5660 6338 7657 9726 | 0528 1691 3071 4496 6541 7886 9821 |
| 0456 2744 4674 5670 6344 7708 9872 | 0554 1795 3083 4583 6578 8095 9882 |
| 0742 2764 4745 5691 6600 7742 9919 | 0656 1906 3264 4699 6582 8102 9883 |
| 0793 3067 4759 5769 6608 7969 9948 | 0683 2002 3369 4778 6643 8181 9943 |
| 0853 3353 4789 5827 6639 8009 | 0703 2033 3437 4933 6699 8188 |
| 1073 3427 4845 5848 6720 8121 | 0854 2130 3480 5029 6945 8795 |
| 1322 3755 4852 5864 6747 8149 | 0979 2226 3780 5038 7000 8901 |
| 1361 3788 4936 5942 6780 8172 | 1024 2370 3939 5100 7163 9083 |
| 1528 3838 4969 5983 6822 8332 | 1061 2430 4056 5136 7172 9101 |

### NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:21/11/22

| DAY - NALLANERAM SERIES Dr No:162 | DAY - MANI SERIES Dr No:21 |
|---|---|
| 1st Prize Rs.50000/- 417190 | 1st Prize Rs.50000/- 726577 |
| 2nd Prize Rs.7000/- 69833 | 2nd Prize Rs.7000/- 05350 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12586 12778 18769 19313 20951 | 05125 11316 15624 19301 34575 |
| 73770 85936 86714 86919 92147 | 39879 46298 91900 92641 96725 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0542 0545 0722 0883 2433 4262 4772 | 1894 4684 5110 5668 6362 7512 7683 |
| 5505 6106 6267 | 7691 7754 9016 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0108 1393 2855 3076 3793 4188 4373 | 3936 4062 4246 6156 6192 6262 6309 |
| 6061 6674 6925 | 7244 7595 9710 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0293 2328 3878 5041 6756 8169 9457 | 0097 1231 2856 4403 5905 8151 9267 |
| 0485 2422 3918 5093 6767 8205 9473 | 0232 1273 3041 4471 6469 8232 9408 |
| 0524 2886 3955 5213 6771 8231 9513 | 0326 1278 3307 4577 6689 8322 9511 |
| 0658 2903 4049 5289 6840 8287 9599 | 0330 1326 3325 4612 6874 8527 9541 |
| 0762 2981 4199 5623 6900 8484 9623 | 0390 1428 3722 4619 6908 8572 9550 |
| 0922 3028 4256 5796 7024 8681 9658 | 0399 1528 3841 4718 6909 8833 9591 |
| 1046 3044 4265 5817 7177 8694 9758 | 0506 1537 3965 4846 7066 8844 9693 |
| 1223 3298 4271 5844 7223 8870 9944 | 0577 1562 4025 4892 7250 8869 9714 |
| 1369 3349 4521 5941 7323 8874 9960 | 0614 1891 4032 5067 7700 8935 9768 |
| 1539 3391 4661 6125 7434 8908 9996 | 0735 1972 4051 5147 7735 9001 9894 |
| 1654 3578 4674 6312 7634 9081 | 0809 2086 4060 5167 7813 9042 |
| 1666 3642 4789 6377 7916 9155 | 0823 2092 4100 5174 7854 9060 |
| 2096 3792 4807 6594 7942 9187 | 0974 2270 4161 5352 7877 9108 |
| 2232 3851 4901 6649 7976 9271 | 1069 2373 4189 5509 7900 9226 |
| 2322 3867 5039 6696 8119 9371 | 1157 2768 4341 5773 8044 9262 |

### KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:21/11/22

| DAY - KUMARAN SERIES Dr No:162 | DAY - VISHNU SERIES Dr No:162 |
|---|---|
| 1st Prize Rs.50000/- 336570 | 1st Prize Rs.50000/- 232949 |
| 2nd Prize Rs.7000/- 23363 | 2nd Prize Rs.7000/- 62372 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01779 11041 26798 30533 44635 | 18148 33569 36148 38039 41765 |
| 63552 95138 95775 96138 98734 | 43031 52817 74633 81288 88238 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0219 1534 2357 2592 4207 4593 7812 | 0482 0669 0921 2054 2182 3643 5462 |
| 7897 8195 9752 | 5844 6783 8963 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0798 1204 2602 2807 4305 4583 4659 | 0021 0413 2045 2595 2749 3882 5996 |
| 4926 7722 9276 | 7002 9963 9985 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0060 1294 2757 4632 6208 7340 9137 | 0126 1894 3705 5175 6523 8050 9014 |
| 0199 1581 2771 4683 6360 7499 9210 | 0603 2131 3789 5204 7013 8062 9129 |
| 0239 1617 2837 4734 6384 7572 9237 | 0632 2348 3811 5297 7345 8227 9316 |
| 0318 1655 3181 4766 6396 7893 9303 | 0759 2390 3934 5408 7462 8252 9373 |
| 0350 1724 3265 4822 6461 7925 9305 | 0857 2542 3963 5439 7491 8395 9493 |
| 0374 1807 3424 5005 6486 7958 9596 | 0902 2640 4212 5484 7493 8445 9494 |
| 0447 1853 3440 5076 6508 7977 9660 | 1008 2693 4228 5838 7571 8452 9508 |
| 0527 1866 3596 5097 6581 8137 9737 | 1032 2813 4239 5867 7595 8488 9897 |
| 0543 2142 3605 5174 6624 8261 9918 | 1075 2964 4263 5909 7615 8537 9921 |
| 0566 2257 4109 5177 6672 8413 9938 | 1317 2978 4435 5918 7707 8540 9974 |
| 0618 2374 4143 5493 6870 8424 | 1396 3142 4515 6078 7730 8667 |
| 0700 2379 4387 5799 6995 8599 | 1439 3197 4566 6147 7733 8710 |
| 0945 2403 4469 5897 7025 8887 | 1507 3232 4879 6256 7735 8723 |
| 1032 2409 4470 5982 7096 8996 | 1679 3631 5069 6280 7776 8795 |
| 1059 2492 4576 6204 7191 8999 | 1724 3687 5144 6501 7975 9008 |

### SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:21/11/22

| DAY - SWARNALAXMI SERIES Dr No:162 | DAY - LION SERIES Dr No:21 |
|---|---|
| 1st Prize Rs.50000/- 139227 | 1st Prize Rs.50000/- 527903 |
| 2nd Prize Rs.7000/- 52904 | 2nd Prize Rs.7000/- 49334 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17746 28516 39436 39784 41603 | 16245 27523 38653 49843 51166 |
| 52502 63220 74744 85614 96333 | 62294 73524 84120 84704 95312 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3370 4026 4766 5361 6398 7127 7622 | 0558 1727 2215 5228 5811 6129 6543 |
| 8726 9264 9558 | 6666 9384 9576 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0520 0797 2079 5090 5489 6420 7088 | 0316 0899 2387 3958 4928 5427 5757 |
| 8541 9157 9924 | 7065 9754 9810 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0348 2220 3250 4639 6002 7928 9145 | 0034 1550 2727 3930 5286 7061 9032 |
| 0533 2297 3282 4708 6155 7963 9190 | 0054 1559 2859 3946 5722 7109 9162 |
| 0564 2358 3335 4773 6192 8178 9234 | 0062 1585 2908 3974 5896 7122 9619 |
| 0712 2418 3344 4777 6229 8224 9373 | 0282 1645 2950 4024 5907 7273 9668 |
| 0859 2577 3351 4809 6289 8428 9490 | 0287 1760 3115 4337 5949 7323 9703 |
| 0957 2675 3540 4812 6709 8497 9748 | 0525 1767 3134 4477 5998 7658 9744 |
| 1134 2917 3685 4828 6762 8512 9875 | 0822 1824 3311 4531 6016 7905 9762 |
| 1175 2976 4032 4921 6788 8581 9891 | 0836 2012 3398 4589 6024 7965 9914 |
| 1213 3029 4253 4922 6813 8608 9939 | 0869 2191 3404 4637 6066 8000 9919 |
| 1232 3091 4349 4966 6836 8795 9983 | 1053 2298 3548 4733 6204 8163 9941 |
| 1315 3127 4377 5015 6941 8836 | 1157 2305 3665 4850 6263 8355 |
| 1322 3159 4450 5022 7410 8931 | 1196 2309 3739 4870 6617 8448 |
| 1442 3167 4465 5395 7411 8940 | 1218 2328 3789 4930 6667 8499 |
| 1498 3225 4548 5484 7668 8946 | 1260 2343 3798 5043 6679 8599 |
| 1962 3237 4593 5627 7753 8991 | 1300 2519 3853 5179 6951 8809 |

# తిరుపతి ప్రసూతి ఆస్పత్రిలో అమానుషం!



### పురిటినొప్పులతో వచ్చిన మహిళకు నిరాదరణ, ఆస్పత్రి ఆవరణలోనే ప్రసవం

**తిరుపతి, నవంబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** ఆరోగ్య హబ్‌గా తయారవుతున్న తిరుపతినగరంలో ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి వైద్యులు పురిటి నొప్పులతో వచ్చిన మహిళను తోటి మహిళ వైద్యులు నిరాదరణకు గురిచేశారు. గర్భవతి యువతితో సహాయకులు లేరనే సాకుచెప్పి అడ్మిషన్‌కు నిరాకరించారు. తీవ్రమైన నొప్పులు రావడంతో ఆస్పత్రి ప్రాంగణంలోనే తోటి మహిళ సహాయకుల సాయంతో దుప్పట్లు కనుమరుగు నడుమ ఆమె చిన్నారిపాపకు జన్మనిచ్చింది. అయితే పురిటినొప్పులతో వచ్చిన నిండుగర్భిణిని ఆస్పత్రి వైద్యవర్గాలు సకాలంలో చేర్చుకోలేకపోవడం పట్ల అటు ప్రజాసంఘాలు, మహిళా సంఘాలు, రాజకీయపార్టీలో విమర్శలు గుప్పించాయి. గర్భిణి అనే ఆదరణ కూడా లేకుండా మానవత్వం మరచి ఈ నిరాదరణకు కారణమైన ఆస్పత్రివైద్యులపై ప్రజలు కూడా ఒకింత అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ మహిళ వలస వచ్చిన కార్మికురాలిగా తెలుస్తోంది. ఈ ఘటన ఆదివారం సాయంత్రం తిరుపతి ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి వద్ద జరిగింది. సోమవారం ఉదయం ఈ విషయం వెలుగు చూడటంతో తిరుపతి టిడిపి ఇన్‌ఛార్జి సుగుణమ్మ ఆస్పత్రికి చేరుకుని బాధిత మహిళను పరామర్శించి ఆర్థికసాయం అందించారు. ఇదే విషయంపై తిరుపతి జిల్లా డిఎంహెచ్‌ఓ డాక్టర్ యు.శ్రీహరి కూడా సకాలంలో స్పందించి ఆస్పత్రి వర్గాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రసవం జరిగిన తరువాత మహిళను, చిన్నారిపాపను ఆస్పత్రిలోని వార్డుకు తరలించారు. ఈ సంఘటనకు కారణమైన బాధిత ఉద్యోగులపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని, పురిటినొప్పులతో వచ్చే మహిళలకు సహాయకులు లేకున్నా ఆస్పత్రిలో అడ్మిషన్ చేసుకునేలా సూచనలు చేస్తామని డాక్టర్ శ్రీహరి మీడియాకు తెలిపారు. ఏది ఏమైనా ఆధ్యాత్మిక, యాత్రాస్థలం తిరుపతి నగరంలో ఈ సంఘటన మాత్రం సంచలనం రేకెత్తించింది.

# ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా సిఎం జగన్ శుభాకాంక్షలు

**విజయవాడ, నవంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ మత్సకారుల దినోత్సవం సందర్భంగా ఏపీ సీఎం జగన్ వారికి శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో మత్స్యఉత్పత్తి,మార్కెటింగ్ రంగంలో రాష్ట్రాన్ని ముందంజ నింపేందుకు నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు అడుగులు వేస్తున్నామని ముఖ్యమంత్రి జగన్ స్పష్టంచేసారు. ఆక్వారంగంలో అద్భుతమైన ఫలితాలను సాధించేందుకు చర్యలు చేపట్టామన్నారు.

మత్స్యకారులకు అత్యంత ప్రయో జనాన్ని కల్పించే దిశలో రూ.3000కోట్లు వ్య యం తో ఎనిమిదిఫిషింగ్ హార్బర్లు నిర్మిస్తున్నట్లు తెలి పారు. మత్స్య కారులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని స్పష్టం చేసారు.

## మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు: మంత్రి సీదిరి అప్పలరాజు

**సచివాలయం. నవంబరు 21 ప్రభాతవార్త:** ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపే కార్యక్రమానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టడం శుభపరిణామమని పశు సంవర్ధక, మత్స్య శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు అనా న్నరు. మత్స్యకార భరోసా, డీజిల్ సబ్సిడీ, ఎక్స్‌గ్రేషియా లాంటి అనేక పథకాలను మత్స్యకారులకు అందజేస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఉపాధి కోసం ఏ మత్స్యకారుడు వలస వెళ్ల కూడదనే మంచి ఉద్దేశంతో హార్బర్‌లు మంజురు చేసిన ప్రజానాయుడు సీఎం జగన్ అన్నారు. ఇప్పటికే నెల్లూరు జిల్లా జువ్వలదిన్నెలో , బాపట్ల జిల్లా నిజాంపట్నం, మచిలీపట్నం, ఉప్పాడలో హార్బర్‌ల నిర్మాణాలు ప్రారంభమైనాయన్నారు. అందులో భాగంగానే బియ్యపుతిప్ప హార్బర్‌ల నిర్మాణం ప్రారంభమవుతుందన్నారు. ఈ హార్బర్ నిర్మాణానికి కేంద్రం గ్రాంట్ ఇవ్వలేమంటే, సీఎం జగన్ ఒక్క మాట చెప్పారు. కేంద్రం సహకరిస్తే వారి సహకారంతో చేద్దాం, లేకుంటే పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో చేద్దామన్నారన్నారు. ఆక్వా రంగంలో ఒడిదుకుడులు చూస్తున్నాం, అన్ని రాష్ట్రాలల్లో ఇదే పరిస్థితి. అయితే రైతులకు మంచి జరగాలనే ఉద్దేశంతో ఖచ్చితమైన ధర నిర్ణయించిన ప్రభుత్వం జగన్ ప్రభుత్వం అన్నారు. ప్రతి రైతు అభివృద్ధి చెందుతూ లాభాల్లో ఉండాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఆక్వాయూనివర్సిటీ మత్స్యకారుల జీవితాల్లో మార్పు తీసుకొస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ఏపీ ప్రపంచానికే దిక్సూచిగా మారబోతుందని మంత్రి సీదిరి అన్నారు.

# మహిళపై సామూహిక అత్యాచారయత్నం

## దిశ యాప్ కాల్‌తో కాపాడిన పోలీసులు
## ముగ్గురు వ్యక్తుల అరెస్ట్
## కావలి డిఎస్పీ ఎం.వెంకట రమణ

**కావలి(నెల్లూరు), నవంబరు 21 ప్రభాతవార్త:** ఓ మహిళపై సామూహిక అత్యాచారయత్నం జరిగింది. బాధితురాలు దిశ యాప్ కాల్ చేసింది. 15 నిమిషాలలో కావలి రూరల్ పోలీసులు ఆ మహిళను కాపాడిన సంఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ సంఘటన సోమవారం తెల్లవారుజామున శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కావలి మండలం తుమ్మలపెంట సన్‌రైజ్ బీచ్ రిసార్ట్స్ లో జరిగింది. తీవ్ర సంచలనం సృష్టించిన ఈ ఉదంతంపై కావలి రూరల్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో కావలి డిఎస్పీ వెంకట రమణ ఆసక్తికరమైన వివరాలు వెల్లడించారు. కావలి మండలం తుమ్మలపెంట గ్రామానికి చెందిన ఆవుల ప్రసాద్‌కు పరిచయం వున్న నెల్లూరుకు చెందిన ఓ మహిళను ఫోన్ ద్వారా బుక్ చేసుకున్నట్లు డిఎస్పీ తెలిపారు.8 వేల రూపాయలకు మాట్లాడుకున్నాడని తెలిపారు.అడ్వాన్స్‌గా మూడు వేల రూపాయలు ఆమెకు ఫోన్‌పే ద్వారా పంపించాడు. ఆదివారం రాత్రి 9గంటలకు ఆ మహిళ నెల్లూరు నుంచి కావలి ఆర్టీసి బస్టాండ్‌కు బస్సులో వచ్చిందని తెలిపారు. కావలి ఆర్టీసి బస్టాండ్ నుంచి ఆవుల ప్రసాద్ తన మోటార్‌సైకిల్‌పై తుమ్మలపెంట గ్రామంలోని సన్‌రైజ్ బీచ్ రిసార్ట్స్‌కు తీసుకెళ్లి 110 గది గల రూమ్‌లో వుంచినట్లు తెలిపారు. కొంత సమయం తర్వాత కావలి మండలం చినరాముడుపాళెం గ్రామానికి చెందిన కొండూరు వెంకటేశ్వర్లు, కాటంగారి శంకరయ్యలు మహిళను వుంచిన గదిలోకి వెళ్లారన్నారు. ఇద్దరు వ్యక్తులు ఆ మహిళను చేతులతో కొట్టి తలను గోడకు వేసి కొట్టి గాయపర్చారన్నారు. ఆ మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారన్నారు. తమతో గడపకు పోతే చంపి సముద్రంలో పారవేస్తామని బెదిరించారన్నారు. ఆమెను గదిలో నిర్బంధించి చిత్రహింసలకు గురి చేసి అత్యాచారయత్నానికి పాల్పడ్డారన్నారు. భయపడిన ఆ మహిళ బాత్‌రూమ్‌లోకి వెళ్లి దిశ ఎస్‌వోఎస్ బటన్‌ను ప్రెస్ చేసిందన్నారు. అది చూసిన ఈ యువకులు ఫోన్ లాక్కున్నారన్నారు. దిశ ఎస్‌వోఎస్ కాల్ సెంటర్ నుంచి ఆమె సెకండ్ ఆప్షన్ క్రింద పెట్టి వున్న స్నేహితుడు మిద్దే శ్రీనాథ్‌కు దిశకాల్ వెళ్లగా అతను పోలీసులకు ఫోన్ కనెక్ట్ చేసి బాధితురాలితో మాట్లాడించార న్నారు. సమాచారం అం దుకున్న పోలీసులు ఆఘమేఘాలపై 12 కిలోమీటర్ల దూరంలో వున్న రిసార్ట్స్‌కు 15నిమిషాలలో చేరుకొని కామంధుల వలలో చిక్కుకున్న ఈ మహిళను రక్షించడం జరిగిం దన్నారు. ఆమె ఫిర్యాదును పురస్కరించుకొని కావలి మండలం తుమ్మలపెంట గ్రామానికి చెందిన ఆవుల ప్రసాద్, కొండూరు వెంకటేశ్వర్లు, కాటంగారి శంకరయ్యలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఆపదలో వున్న వారికి దిశ యాప్ కాల్ ఏ విధంగా పనిచేస్తుందో ఈ సంఘటనే ఓ పెద్ద ఉదాహరణ అని కావలి డిఎస్పీ వెంకట రమణ తెలిపారు. మహిళలు, యువతులు, విద్యార్థినులు వారివారి సెల్‌లలో దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాల న్నారు. ఎటువంటి సమస్య ఎదురైనా దిశ కాల్‌కు వచ్చిన క్షణాల్లోపోలీసులు రంగప్రవేశం చేసి రక్షిస్తారన్నారు.

**పోలీసులకు ఎస్పీ రివార్డులు:** సామూహిక అత్యాచారయత్నం నుంచి ఓ మహిళను రక్షించిన సంఘటనలో కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ యం.రాజేష్, కావలి రూరల్ ఎస్ఐలు యం. వెంకట్రావు, జి.వీరేంద్రబాబు, ఎఎస్ఐ ఎ.శివయ్య, కానిస్టేబుళ్లు జి.మురళి, ఎస్.రాజేష్, ఎన్.వి. కృష్ణమ్మ, ఎస్.కె.షర్మిల, యం.విష్ణులను కావలి డిఎస్పీ వెంకట రమణ ప్రత్యేకంగా అభినందించారు. వీరందరికి జిల్లా ఎస్పీ రివార్డులు ప్రకటించారని తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్పీతో పాటు కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ యం. రాజేష్, కావలి రూరల్ ఎస్ఐలు యం.వెంకట్రావు, జి.వీరేంద్రబాబులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న ఎస్పీ వెంకటరమణ

# వివేకా హత్య కేసు బదలీపై సుప్రీం తీర్పు 28న

**విజయవాడ,నవంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు దర్యాప్తును మరో రాష్ట్రానికి బదిలీ చేయాలనే పిటిషన్‌పై ఈ నెల 28న తీర్పు ఇవ్వనున్నట్లు సుప్రీం కోర్టు స్పష్టం చేసింది, వాస్తవానికి ఈ రోజు తీర్పు ఇవ్వనున్నట్లు గతంలో సుప్రీంకోర్టు గతంలో వెల్లడించింది. అయితే మరో పర్యాయం వారంపాటు తీర్పును వాయిదా వేసింది.ఈ మేరకు జస్టిస్ ఎంఆర్‌షా జస్టిస్ ఎంఎం సుందరేష్‌ల ధర్మాసనం వెల్లడించింది.ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎర్ర గంగిరెడ్డి బెయిల్ రద్దు చేయాలంటూ సీబీఐ దాఖలు చేసిన పిటిషన్‌ను కూడా సుప్రీం కోర్టు సోమవారానికి వాయిదా వేసింది. బెయిల్ రద్దు విషయం కూడా హత్య కేసు దర్యాప్తు బదిలీ అంశంతో ముడిపడి ఉన్నందున అదే రోజు విచారణ చేపడతామని ధర్మాసనం స్పష్టం చేసింది.

# ఎంఎంవిఐల పోస్టుల భర్తీ నోటిఫికేషన్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేసిన హైకోర్టు

**విజయవాడ,నవంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీపీఎస్సీ విడుదలచేసిన రోడ్డు రవాణా సంస్థలో ఎంవీఐల పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇచ్చిన నోటిఫికేషన్‌ను రాష్ట్ర హైకోర్టు తాత్కాలికంగా సస్పెండ్ చేసింది.ఈ పరీక్ష ప్రశ్నా పత్రం ఆంగ్లంలో ఉంటుందన్న నోటిఫికేషన్‌లోని కీలకంశాన్ని సవాల చేస్తూ కాశీ ప్రసన్నకుమార్ అనే యువకుడు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.కోర్టు తీర్పులకు వ్యతిరేకంగా ప్రశ్నా పత్రాన్ని ఇస్తా మనడాన్ని ఫిర్యాదుదారు రాష్ట్ర ఉన్నత న్యాయస్దానం దృష్టికి తీసుకుని వెళ్లారు.ప్రశ్న పత్రం ఇంగ్లీషులో ఇవ్వడంమ రాజ్యాంగ విరుద్ధమని ఫిర్యాదు తన న్యాయవాది ద్వారా హైకోర్టులో వాదనలు విన్పించారు.న్యాయవాది వాదనలతో ఏకీభవించిన హైకోర్టు ధర్మాసనం నోటిఫికేష్ తాత్కాలికంగా సస్పెండ్ చేసింది.దీనిపై కౌంటర్ వేయాలని ప్రతివాదులను హైకోర్టు ఆదేశించింది.దీంతో సహాయ మోటర్ వాహన ఇన్స్పెక్టర్ భర్తీకి ఆటంకం ఏర్పడింది.హైకోర్టు విచారణను వాయిదా వేసింది.తదుపరి విచారణలోపు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కౌంటరు దాఖలు చేయాల్సి వుంది.

# కార్తీక మాసం చివరి సోమవారం పోటెత్తిన భక్తులు

## అడ్డదారి దర్శనాలపై శివమెత్తిన భక్తులు, హోంగార్డుపై తిరగబడ్డ భక్త జనం



సోమవారం గేట్ల వద్ద హోంగార్డుతో వివాద పడుతున్న భక్తులు

**శ్రీకాళహస్తి, నవంబరు 21 ప్రభాతవార్త:** కార్తీక మాసం అంటే మహిళా భక్తులకు ఎంతో భక్తిభావం. కార్తీకమాసంలో శివాలయంలో దీపం వెలిగిస్తే ముక్తి మార్గం అని భావిస్తారు. అయితే ఈ ఏడాది కార్తీక మాసం నాల్గవ సోమవారం శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిట కిట లాడింది. అయితే ఇక్కడ గతంలో వ్యవస్థ నేడు గాడి తప్పింది.సంస్కరణల ముసుగులో పలు మార్పులు చేర్పులు ఓ వైపు. ఇక అదే స్థాయిలో గత రెండేళ్లలో శ్రీకాళహస్తీశ్వరాలయంలో దళారి వ్యవస్థ వేళ్లు నాటుకుంది. రెగ్యూలర్ అధికారులు, ఉద్యోగుల్ని ఉచిత సేవకులు నిలదీసే దుస్థితికి చేరుకుంది.ఈ నేపధ్యంలో సోమవారం గేట్లను మూసివేయటంతో ప్రత్యేక దర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు హోంగార్డుపై తిరగబడ్డారు. ఉన్న ఒకే దారితో కొందరు దళారులు, పిఆర్ఓ కార్యాలయం సిబ్బంది పదుల సంఖ్యలో తీసుకెళుతుండగా గంటల తరబడి గేట్ల వద్ద నిరీక్షిస్తున్న భక్తుల ఓపిక నశించింది. ఒక్క సారిగా తిరగబడ్డారు.అయితే అక్కడే పర్యవేక్షిస్తున్న ధర్మకర్తల మండలి చైర్మెన్ ప్రేక్షక పాత్ర వహించారు. తప్ప భక్తుల తిరుగుబాటును నివారించలేకపోయారు. కార్తీకమాసంలో సోమవారాలు ఆలయాలు మహిళా భక్తులతో దీపాల శోభతో కళకళలాడాయి. నాలుగో సోమవారం భక్తులు సునామిలా తరలి వచ్చారు.దాంతో నిర్వహణ ప్రశ్నార్థకంగా మారింది. ఆలయంలో సంస్కరణలు భక్తులకు వెతలు మిగిల్చాయి తప్ప సుదర్శనం అవకాశం కల్పించలేదు.

**శివాలయాలకు నిలయం తూర్పు మండలాలు:** పంచభూతలింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. తిరుపతి జిల్లాలోని తూర్పు మండలాలు శివాలయాలకు నిలయంగా ఉంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసం నెలరోజులు మహిళా మనోభావాలకు అనుగుణంగా దీపాల ఏర్పాటుకు ప్రత్యేక అవకాశం కల్పించారు. కార్తీకపౌర్ణమికి ఆలయం నిర్వహించే కార్యక్రమాలు కూడా ఈఏడాది సంపూర్ణ చంద్రగ్రహణంతో నిర్వహించలేక పోయారు. నారదపుష్కరణిలో అఖండ దీపం, భక్తకన్నప్ప కొండపై దీపాల వెలిగింపు నిర్వహించలేక పోయారు. మొక్కుబడిగా సాగాయి. అఖండదీపారాధన ఊసేలేదు. ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్ర మాలో కార్తీకమాసం ఆకట్టుకుంది.

**గుడిమల్లం..**నియోజకవర్గంలోని ఏర్పేడు మండలం గుడిమల్లం పరశురామేశ్వరాలయంకు కార్తీకమాసంలో చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు విశేషంఖ్యలో వచ్చారు. కాగా శ్రీకాళహస్తి మండలంలోని బొక్కసంపాళెంలో శివాలయం, చుట్టుపక్కల గ్రామాలకు కేంద్రంగా ఉంది. ఇక ఊరందూరులోని నీలకంఠేశ్వరాలయం ఉంది. రెండేళ్ళుగా కరోనా, వర్షాలతో హాజరు కాలేని మహిళలు ఈ ఏడాది సోమవారం ఒక్క సారిగా కదలి తరంగాల్లా కదలి వచ్చారు. ఇక తొట్టంబేడు మండలంలోని పెద్దకన్నలిలో వెలసిన అగస్త్యేశ్వరాలయం, స్వర్ణముఖి పరీవాహక ప్రాంతంలో ఉన్న అర్ధనారీశ్వరాలయం, చిన్నసింగమాలలోని వీరభద్రస్వామి ఆలయం, కాసరంలోని శివాలయం, తొట్టంబేడులోని పురాతన శివాలయంలో భక్తులు పొట్టెత్తారు. వరదయ్యపాళెం మండలంలోని శివాలయాలు కూడా భక్తులతో కళకళలాడాయి.



# వసంతమండపంలో శాస్త్రోక్తంగా ధన్వంతరి పూజ

**తిరుమల,నవంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసంలో ధార్మిక సంస్థ టిటిడి చేపట్టిన విష్ణుపూజల్లో భాగంగా సోమవారం తిరుమల వసంతమండపంలో ధన్వంతరి పూజ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం 10గంటల నుంచి 11గంటల వరకు వసంతమండపంలో శ్రీదేవిభూదేవిసమేత శ్రీమలయప్పస్వామిని కొలువుదీర్చి అభిముఖంగా ధన్వంతరిస్వామిని వేంచేపుచేశారు. వైఖానస ఆగమసలహాదారుడు ఎన్వీ మోహనరంగాచార్యులు ఆధ్వర్యంలో విష్ణుపూజా సంకల్పం చేసి ప్రార్ధనాసూక్తం, సంకల్పం చేశారు. ఆ తరువాత ధన్వంతరి అష్టోత్తర శతనామావళి, ధన్వంతరి మంత్ర పారాయణం నివేదన, హారతి సమర్పించారు. అనంతరం క్షమాప్రార్థన, మంగళంతో పూజ ముగించారు.

క్షీరసాగర మథనంలో చివరగా శంఖు చక్రాలు, అమృతకళశంతో ఉద్భవించిన ధన్వంతరి స్వామి ఆయుర్వేద విద్యకు ప్రసిద్ధి. శ్రీమహావిష్ణువు అవతారం. ధన్వంతరి పూజల వల్ల ప్రాణికోటికి హాని కలిగించేవి నశించి సంపూర్ణ ఆరోగ్యం, సౌభాగ్యాలు చేకూరుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ధర్మపాఠశాల వేదపండితులు, ఆలయ అర్చకులు, టిటిడి ఛైర్మన్ సతీమణి స్వర్ణలతరెడ్డి, ఇఓ సతీమణి పాల్గొన్నారు.

# పులికాట్ సరస్సులో దారితప్పిన బోటు

- 50 మందికి తప్పిన ప్రమాదం
- అందులో 30 మంది బడిపిల్లలు
- సోమవారం మధ్యాహ్నం గంటసేపు హాహాకారాలు

**తడ, నవంబరు 21 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్, తమిళనాడు సరిహద్దుల్లో సోమవారం మధ్యాహ్నం తిరుపతి జిల్లా తడ మండలానికి చెందిన 50 మంది ప్రయాణికులు, బడిపిల్లలు పులికాట్ సరస్సులో దారితప్పారు. తుపాను వాతావరణ హెచ్చరికలు ఉన్నప్పటికీ తమ బతుకు కోసం, బడి కోసం దీవిని దాటుకొని గట్టుకు వచ్చి తిరిగి వెళ్లే సమయంలో వీరు ప్రమాదంలో చిక్కుకున్నారు. భారీ వర్షంకురవకపోయినా ఈదురుగాలులు, చలిగాలుల మధ్య పడవ ప్రయాణం ప్రమాదకరమే అయినా, అధికార యంత్రాంగం హెచ్చరికలు జారీ చేసినా వారికి అంతకన్నా దిక్కులేదు. తడ మండలం భీములవారిపాలెం నుంచి మధ్యాహ్నం 3.30 గంటలకు ఇరకం దీవిలోని తిరువెంకటనగర్ కుప్పానికి ప్యాసింజర్ బోటు పయనమైంది. అందులో ఆరంబాకం, బీవీపాలెంలలో చదువుకునే 30 మంది పిల్లలు, తడ, గుమ్మిడిపూడి ప్రాంతాల్లో చేపలు విక్రయించుకునేందుకు వచ్చి తిరిగి వెళుతున్న 20 మందికి పైగా మహిళలు ఉన్నారు. వీరితో పాటు కూరగాయలు, బియ్యంబస్తాల వంటివి ఈ పడవలో వేసి గాలిలోనే పయనమయ్యారు. బీవీ పాలెం, ఇరకం దీవుల మధ్య 7కిలోమీటర్ల దూరం ఉంటుంది. 45నిమిషాల ప్రయాణం. అయితే సరస్సు మధ్యలోకి ఈబోటు వెళ్లేసరికి బోటుకు సంబంధించిన ఫ్యాన్ ఊడిపోయినట్లు ప్రయాణికులు తెలిపారు. దీనితో ఈ బోటు దిశమారింది. గాలి వేగం పెరగడంతో ఒక కిలోమీటరు దూరంపాటు గాలిలోనే కొట్టుకెళ్లిపోయింది.బోటులో ఉన్నవారు కాపాతుంగో..కాపాతుంగో అంటూ తమిళంలో కాపాడండి..కాపాడండి అని కేకలు పెట్టారు. పడవలోని వారు ఈ దృశ్యాలను వీడియోకూడా తీశారు. ఇరకం దీవికి టెలిఫోన్‌లో సమాచారం అందించి మరో బోటును రప్పించుకునే ప్రయత్నం చేశారు. బోటులో చిన్న పిల్లలు ఉన్న కారణంగా, ప్రస్తుతం పులికాట్ సరస్సు సముద్రంలాగా ఉధృతంగా ఉండటంతో ఈ సంఘటన గురించి తెలుసుకున్న వారుభయపడ్డారు. ఎట్టకేలకుబోటు ఫ్యాన్‌ను పడవ సిబ్బంది సిద్ధం చేసి దిశను మళ్లీ మార్చుకొని తిరువెంకటనగర్ పడవల రేవువరకు తీసుకెళ్లడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

ఈ వారం వ్యవధిలో ఇరకందీవి వాసులు ప్రమాదంలో చిక్కుకోవడం ఇది రెండోసారి.ఇటీవల తమిళనాడు లోని సున్నాంబు గోళం పాఠశాలకువెళ్లి ఇరకందీవి పిల్లలు వెనుతిరిగి వస్తుండగా బోటులో చిక్కుకుపోయారు. రాత్రిపూట మాత్రమే వారికి తిరిగి గట్టును చేరే అవకాశం లభిం చింది. ఇరకందీవిలోని తిరువెంకటనగర్‌లో బడి ఉన్నా,అందులో పాఠాలుచెప్పడానికి టీచర్లు ముందుకు రావడంలేదు. డిప్యుటేషన్ల మీద అక్కడికి అయ్యోర్లను పంపిస్తున్నామని అధికారులు చెప్తున్నప్పటికీ అది కార్యరూపం దాల్చడంలేదు. ఈ కారణంగా దీవికి రెండువైపులా సున్నాం బుగోళం, ఆరంబాకం, భీముల వారిపాలెంలలో చదువుకుంటున్నారు. ఈ సంఘటనల తర్వాతఅయినా ఉన్నతాధికారులు స్పందించి ఇరకందీవి బాగోగులు పట్టించుకోవాలని పలువురు కోరుతున్నారు.



# అన్నమయ్యకాలిబాట అభివృద్ధికి కృషి

## ప్రభుత్వం, టిటిడి బోర్డు సానుకూలత: కడప జడ్పీచైర్మన్ ఆకేపాటి అమరనాధరెడ్డి

**తిరుమల,నవంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** పదకవితాపితామహుడు తాళ్ళపాక అన్నమాచార్యులు తిరుమలకొండకు అనేక దఫాలుగా నడచివచ్చిన కాలిబాట (అన్నమయ్యమార్గం)మార్గాన్ని అభివృద్ధి చేసుకునే దిశగా కృషి జరుగుతోందని వైఎస్ఆర్ కడపజిల్లా జడ్పీచైర్మన్ ఆకేపాటి అమరనాధరెడ్డి ఉద్ఘాటించారు. పవిత్రమైన ఈ మార్గాన్ని భక్తులకు ఉపయోగకరంగా తీసుకురావాలనే సంకల్పంతో గత రెండు దశాబ్ధాలుగా రాజంపేట నుంచి తిరుమలకు శేషాచలం అటవీప్రాంతంలో వేలాదిమంది భక్తులతో కలసి ప్రతి ఏడాది క్రమం తప్పకుండా దీక్షతో కాలినడకన ఏడుకొండలకు చేరుకుంటున్నామన్నారు. ఇప్పటికే అన్నమయ్య నడచివచ్చిన ఈ మార్గాన్ని అభివృద్ధి చేసే విషయంలో గత ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికూడా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఆ తరువాత ముఖ్యమంత్రులు వచ్చినా తమ కాలినడకను మరవలేదన్నరు. 2019లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా కడప జిల్లాకు చెందిన తమ నాయకుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రావడంతో ,టిటిడి పాలకమండలి దృష్టికి అన్నమయ్యకాలిబాట మార్గం అభివృద్ధి విషయంగా తెలియజేశామన్నారు. అటు ప్రభుత్వం ఇటు టిటిడి పాలకమండలి సానుకూలంగా స్పందించి,కాలిబాట మార్గాన్ని అభివృద్ధిచేసేందుకు చొరవ తీసుకున్నారని అన్నారు. ఇదే సంకల్పంతో ఈ మార్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి, రాబోయే తరాలు వాళ్ళు కాలిబాటను వినియోగించుకునేలా చూస్తామన్నారు. తనతో బాటు ఎంతో భక్తితో కాలినడకన అన్నమయ్య మార్గంలో వేలాదిమందితో నడచివస్తున్న రాజంపేట పరిసరాల వాసులకు దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు కలగాలని, అందరితో కలసి ఆ స్వామిని దర్శించుకుంటామని ఆకేపాటి అమరనాధరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం కడపజిల్లా కుక్కలదొడ్డి నుంచి అటవీమార్గంలో నడచివచ్చిన వీరికి రాజంపేట ఎమ్మెల్యే, టిటిడి పాలకమండలి సభ్యుడు మేడా వెంకట మల్లికార్జునరెడ్డి ,ఆకేపాటి కుటుంబసభ్యులు సాదర స్వాగతం పలికారు. ఆ వేంకటేశ్వరునిపై 32వేలు సంకీర్తనలు రచించిన అన్నమయ్య జ్ఞాపకార్థం కాలిబాటను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకుంటామని అన్నారు.

# సౌండింగ్ రాకెట్ నుంచి.. ప్రైవేటు రాకెట్ దాకా

## భారత్‌లో తొలి ప్రయోగం జరిగి 60యేళ్లు

**శ్రీహరికోట (తడ), నవంబరు 21 ప్రభాతవార్త:** అది 1963 నవంబర్ 21. కేరళలోని సముద్రం ఒడ్డున తుంబా ఈక్వటోరియల్ రాకెట్ లాంచింగ్ స్టేషన్ నుంచి భారత తొలి సౌండింగ్ రాకెట్ ప్రయోగం జరిగిన రోజు. ప్రకృతి రమణీయత మధ్య కేరళలో ఈ రాకెట్ అంతరిక్షానికి దూసుకెళ్లినప్పుడు దేశం మొత్తం ఆసక్తిగా ఆ ప్రయోగంపై దృష్టి పెట్టింది. ఆ గఘన చరిత్ర జరిగి సోమవారానికి 59 ఏళ్లు పూర్తయి 60వ ఏడు మొదలైంది. ఈ నెల 18న శ్రీహరికోటలోని సౌండింగ్ రాకెట్ కాంప్లెక్స్ నుంచి భారతీయ మొట్టమొదటి ప్రైవేటు రాకెట్ విక్రమ్-ఎస్ అంతరిక్షంలోకి విజయవంతంగా దూసుకెళ్లి మరో చరిత్రకు నాంది పలికింది. మొదటిది భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో జరిపిన ప్రయోగం కాగా, రెండోది హైదరాబాద్‌లోని స్కై రూట్ స్టార్టప్ సంస్థ స్వయంగా తయారు చేసి ఇస్రో రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి ప్రయోగించింది. ఈ రెండు రాకెట్ల ప్రయోగాల మధ్య భారత అంతరిక్ష పరిశోధన యజ్ఞం ఎన్నో కొత్త పుంతలు తొక్కింది. సౌండింగ్ రాకెట్లతో మొదలుపెట్టి శ్రీహరికోటలో అంతరిక్ష ప్రయోగ కేంద్రం ఏర్పడింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట దీవుల్లో షార్ కేంద్రం ఏర్పడిన తర్వాత ఇస్రో ఎన్నో గఘన విజయాలు సాధించింది. అనంతరం సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్‌గా షార్‌కు పేరు మారింది. కేరళలోని తుంబా రాకెట్ ప్రయోగ కేంద్రం ప్రతిష్టాత్మకమైన విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్‌గా దినదినాభివృద్ధి చెందింది. అక్కడ రాకెట్ ప్రయోగాలకు సంబంధించిన కీలక చర్చలు, పరిశోధనలు ఎప్పటికప్పుడు జరుగుతుంటాయి. ఇటు షార్‌లో స్వదేశీ, విదేశీ ఉపగ్రహాల ప్రయోగాలతో పాటు ప్రస్తుతం ప్రైవేటు రాకెట్లను కూడా ప్రయోగించే సామర్థ్యం కలిగి ఉంది. ఈ రెండు సౌండింగ్ రాకెట్లు అతి చిన్నవే అయినప్పటికీ ఇస్రో అభివృద్ధి ఎస్ఎల్‌వీ, ఎఎస్ఎల్‌వి, పిఎస్ఎల్‌వి, జిఎస్ఎల్‌వి, మార్క్3, ఎస్ఎస్ఎల్‌వి వంటి విభిన్న అతి పెద్ద రాకెట్ల ప్రయో గంతో ప్రపంచ అగ్రదేశాలకు పోటీ ఇస్తున్నాం.

ఈ కారణంగా సోమవారం భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటతో పాటు దేశంలోని వివిధ ఇస్రో విభాగాలలో కూడా తమ మొదటి సౌండింగ్ రాకెట్ ప్రయోగం గురించి చర్చించుకున్నారు. ఈ చారిత్రాత్మక ఘట్టానికి 60వ సంవత్సరం ప్రారంభమైన కారణంగా దీన్ని ప్రత్యేకంగా మాట్లాడుకుంటున్నారు.




1963 నవంబర్ 21న తుంబా లాంచ్‌ప్యాడ్‌పై మన తొలి సౌండింగ్ రాకెట్, సముద్రం ఒడ్డున అంతరిక్షంలోకి దూసుకెళ్తున్న 1963 నాటి రాకెట్

వార్త


సముద్రతీరాన్ని దాటిపోయేవారు భిన్న ప్రదేశాలను మారుస్తారే కానీ, తమ అభీష్టాన్ని మాత్రం మార్చుకోరు.

-హోరేస్

# రాజకీయ అవినీతే అసలు సమస్య!


అవినీతి,అభివృద్ధి కలిసిపయనించలేవు. అవినీతి పెరిగేకొద్దీ అభివృద్ధికి తూట్లు పడక తప్పదు. అభివృద్ధి ముందుకు నడిచే కొద్దీ అవినీతి వెనక్కి గుంజుతూ ఉంటుంది. కానీ అభివృద్ధి ఎక్కడ ఉంటుందో అవినీతి కూడా అక్కడే ఏదో ఒక రూపంలో ఉంటుంది. అభివృద్ధిపనులు,సంక్షేమకార్యక్రమాలు చేపట్టి నిధులు వెచ్చించకపోతే అసలు అవినీతి తలెత్తే ప్రసక్తే ఉండదు.అలాని సంక్షేమ ప్రభుత్వాలుప్రజాహిత కార్యక్రమాలు అభివృద్ధికి సోపానాలైన రహదారులు, పరిశ్రమలు, ప్రాజెక్టులు తదితర విషయాల్లో చొరవ తీసుకొని నిధులు కేటాయించి కార్యక్రమాలు చేపట్టకపోతే అసలు ప్రజాస్వామ్యానికే అర్థం ఉండదు.అయితేఇందులో ప్రజాధనం ఏమాత్రం దుర్వినియోగంకాకుండా పక్కదారి పట్టకుండా కాపాడాల్సిన గురుతర బాధ్యత అటు పాలకులకు, ఇటు అధికారగణంపైనే.కానీ అందులో అటు పాలకులు ఇటు అధికారగణం విఫలమవుతున్నారనే విషయం చెప్పకతప్పదు.చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. కేసుల మీద కేసులు పెడుతున్నారు. జైళ్లకు పంపుతున్నారు. అయినా ఇవేమీ అవినీతిని అడ్డుకోలేకపోతున్నాయి సరి కదా పొగమంచులా అవినీతి సర్పం విస్తరించిపోతున్నది. అందులోనూ కీలక బాధ్యతలు నిర్వహించే పాలక పెద్దలే అవినీతిలో కూరుకుపోతున్నారు. కంచె చేను మేసినట్లుగా ప్రజాధనానికి కాపలా ఉండాల్సిన కొందరు పెద్దలే అవినీతి బకాసురులుగా అవతారం ఎత్తుతున్నారు. ఇప్పుడే కాదు గతంలో కూడా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న రాజకీయ పెద్దలు ఈ అవినీతి కుంభకోణాల్లో ఇరుక్కుపోయి కేసుల దర్యాప్తుపేరుతో ఏళ్లతరబడి కాలం గడుపుతున్నారు. న్యాయస్థానాల్లో కూడా చాలీచాలని సిబ్బంది, తదితర కారణాలుగా దశాబ్దాల తరబడి కేసులు కొనసాగుతున్నాయి.తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలితకు సంబంధించిన ఆదాయానికి మించిన అక్రమాస్తుల కేసులో ఆమె మరణించిన తర్వాత తీర్పురావడంతో ఆమె పేరు తొలగించి అప్పట్లో ఆమె నెచ్చెలి శశికళతోపాటు మరో ఇద్దరికి పదికోట్ల రూపాయల జరిమానా, నాలుగేళ్ల జైలు శిక్షలు అత్యున్నత న్యాయస్థానం విధించింది. ఒక్క తమిళనాడులోనే కాదు దేశంలోని అనేక మంది నాయకులు, ముఖ్యమంత్రులుగా పనిచేసినవారు అవినీతికేసులు ఎదుర్కొంటున్నవారిలో ఎందరో ఉన్నారు.గడ్డికుంభకోణం ఆరోపణలు ఎదుర్కొని ముఖ్యమంత్రి పదవితోపాటు రాజకీయ ప్రాబల్యాన్ని, ప్రజాభిమానాన్ని కోల్పోయిన బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూప్రసాద్‌యాదవ్ ఇప్పటికీ ఆరోపణల నుంచి బయటపడలేకపోతున్నారు. హర్యానాలో 2000 ప్రాంతంలో ఉపాధ్యాయుల నియామకంలో పెద్దఎత్తున అవినీతి జరిగిందని ఆరోపణలు ఎదుర్కొంటున్న అప్పటి ముఖ్యమంత్రి ఇండియన్ నేషనల్ లోక్‌దళ్‌పార్టీ ఓంప్రకాశ్ చౌతాల విచారణ ఎదుర్కోవలసి వచ్చింది. 2013లో ఓంప్రకాశ్ చౌతాలతో పాటు ఆయన కుమారుడిని,మరికొందరిని దోషులుగా నిర్ధారించింది.అంతకుముందు కర్ణాటక గనుల కేటాయింపులో అప్పటి ముఖ్యమంత్రిపై కూడా ఆరోపణలు వెలువడ్డాయి. అయితే కేసు రుజువు కాకపోవడంతో కొట్టివేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి వీరభద్రసింగ్ ఆదాయానికి మించిన ఆస్తులను కలిగి ఉన్నారనే ఆరోపణలకు విచారణ ఎదుర్కొన్నారు. ఇక జార్ఖండ్ ముఖ్యమంత్రి మధుకోడపై కూడా బొగ్గు గనుల కేటాయింపులో ఆరోపణలు ఎదుర్కొని జైలుపాలయ్యారు. మొన్న తాజాగా అవినీతికి వ్యతిరేకంగా పుట్టిన ఆమ్ ఆద్మీ పార్టీ కీలకనేత పార్థా ఉపాధ్యాయుల నియామకంలో భారీఎత్తున ముడుపులు వసూలు చేశారని అరెస్టు అయ్యారు. ఆయన ఇంకా జైలులోనే ఉన్నారు. అయితే మొన్న తాజాగా ఆయనకు జైలులో అందుతున్న సౌకర్యాలపై వీడియో ఒకటి బయటకు రావడంతో కలకలం రేపింది. ఇవి కేవలం బయటపడిన రాజకీయ అవినీతి కేసులు మాత్రమే. ఇక వెలుగుచూడని కుంభకోణాలు ఎన్ని ఉన్నాయో చెప్పలేం.ఇటీవల కాలంలో ఇది శృతి మించిపోతున్నది. మొన్న తెలంగాణలో ఎమ్మెల్యేలను కొనుగోలుకు వందల కోట్లు చెల్లించేందుకు సిద్ధమైన ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తు జరుగుతున్నది. ఏదిఏమైనా దేశంలో రాజకీయ అవినీతి రానురాను పరాకాష్ఠకు చేరిపోతున్నది. ఇందుకు ముఖ్య కారణం కష్టపడకుండా డబ్బు సంపాదించాలనే దురాశ పెరగడమేకావచ్చు.కీలక పదవులు నిర్వహిస్తున్న కొందరు అధికారులు,మరికొందరు రాజకీయనాయకులు, దళారులు ఈ దురాశకు అతీతులు కాకపోవడం వల్లనే ఈ దుష్ప్రభావం సమాజంపై పడుతున్నది. దీనికితోడు రాజకీయాలు అత్యంత ఖరీదైన వ్యాపారంగా రూపాంతరం చెందాయి. ముందు పెట్టుబడి, ఆ తర్వాత రాబడి, తిరిగి పెట్టుబడి ఇలా ఒక విషవలయంగా రూపాంతరం చెందాయి. మొన్న మునుగోడు ఎన్నికల్లో కేవలం యేడాదిలోపే ఉండే కాల పరిమితికి ఏకంగా అందరూ కలిసి ఐదు వందల కోట్ల రూపాయలకుపైగా ఖర్చుపెట్టారంటే ప్రజాస్వామ్యం ఎంతగా వర్ధిల్లుతున్నదో అర్థం చేసుకోవచ్చు. అన్నిటికంటే ముఖ్యంగా రాజకీయ అవినీతిని కట్టడి చేస్తే కిందిస్థాయిలో నియంత్రించడం అంత పెద్ద కష్టంకాక పోవచ్చు. అమెరికా, జపాన్ లాంటి దేశాల్లో లంచాల కేసులపై గట్టి చర్యలు తీసుకుంటున్నారు. చైనాలో లంచగొండినేతలకు అధికారులకు భారీ జరిమానాలతో పాటు కొన్ని సందర్భాల్లో మరణశిక్ష కూడా విధిస్తున్నారు. ఒక్కటి మాత్రం వాస్తవం. ఎంత అభివృద్ధి చేసినా, ఎన్ని పథకాలు ప్రకటించినా వేల, లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినా అవినీతిని అదుపుచేయకపోతే వ్యర్థమనే వాస్తవాన్ని పాలకులు గుర్తించాలి.

ప్రతిభ గనిలోని బంగారం వంటిది అయితే, తెలివి ఆ బంగారాన్ని బయటకు తెచ్చే కార్మికుని వంటిది.



బ్లెస్సింగ్‌టన్

యుద్ధ కాలంలోనైనా, శాంతి సమయంలోనైనా ప్రభుత్వ ఆశయం ఒక్కటే కావాలి.



విలియం హెన్రీ

## ప్రజావాక్కు



### రాహుల్ అసందర్భపు వ్యాఖ్యలు

కాంగ్రెస్‌పార్టీ నేత రాహుల్‌గాంధీ తనభారత్ జోడో యాత్రలో స్వాతంత్ర్య సమరయోధుడు వీర సావర్కర్ అండమాన్ జైలు శిక్ష తగ్గింపు కొరకు బ్రిటిష్ ప్రభుత్వానికి క్షమాపణలు చెప్పాడంటున్న అసందర్భ వ్యాఖ్యలుసరికాదు. ప్రజలకు సంబంధం లేనిసమస్యలను వదిలి పాతచరిత్రలు తవ్వకుంటే లాభమేమిటి? సిద్ధాంతాలను, వివాదాలను పక్కన పెడితే వీర సావర్కర్ స్వాతంత్ర్య పోరాట యోధుడే గాని నేరస్తుడు కాదు. ఆనాటి జైళ్లు నరకానికి నకళ్లు.ఇప్పటిలాపరపతిని బట్టి సకల సౌకర్యాలు పొందే అవకాశాలు లేవు. కొంత ఛాందస భావాలున్నా సామాజిక సేవా కార్య క్రమాల్లో విపత్తులు సంభవించినప్పుడు కూడా ఆసంస్థ తనవంతుసేవలు అందిస్తూనేఉంది. ఇక లౌకికవాదులు ఉమ్మడి పౌర చట్టం,హిజాబ్ వంటి విషయాల్లోనూ హిందూ వ్యతిరేకులుగా కనిపిస్తారు.ఫలితంగా నేడు సామాన్య హిందువులు సైతం బిజెపిని తమ మద్దతుదారుగా భావిస్తుంటే మైనార్టీలు కూడా బిజెపిని గుడ్డిగా ద్వేషించడం లేదు.

-తిరుమలశెట్టి సాంబశివరావు, నరసరావుపేట

### ఇదీ ఒక గెలుపేనా?

మునుగోడు ఉప ఎన్నికలలో గెలిచినందుకు టి.ఆర్.ఎస్ శ్రేణులు గ్రాండ్‌గా విజయోత్సవ వేడుకలు జరుపుకున్నారు. వారి సంబరాలు అంబరాన్నిఅంటాయి.అయితే న్యాయంగా, ధర్మంగా గెలిస్తే వాళ్లు పండగ చేసుకోవడంలో తప్పు లేదు కానీ అధికార దుర్వినియోగం,అక్రమాలకుపాల్పడి ఓటర్లకి డబ్బులు, మద్యం, మాంసం పంచి పెట్టి, టి.ఆర్.ఎస్ చేసిన పనులన్నీ బిజెపికూడా చేసింది.ఎలాగైనా గెలవాలని తీవ్రంగా ప్రయత్నించింది. ఈ ప్రయత్నాలకు మునుగోడులో రాజగోపాల రెడ్డికి గల పేరు ప్రతిష్టలు అక్కడి ప్రజల ప్రేమ,అభిమానం,తోడవడంతో ఆయనకి 86 వేలకుపైగా ఓట్లు పోలయి రెండోస్థానం దక్కింది.అయితే ఏడాదిభాగ్యం కోసం అధికార, ప్రతిపక్ష పార్టీలు వారు ఇంత కష్టపడడం ఎందుకో అర్థం కావడం లేదు.

-బి.పెంటయ్య, హైదరాబాద్

### వివరాలు చెప్పడానికి ఇబ్బంది ఎందుకు?

మన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఈ ఆర్థిక సంవత్సరంలో అనుమతించిన మొత్తంకంటే అధికంగా అప్పుతీసుకోగా,రాష్ట్ర ఆర్థిక మంత్రి అన్నిరాష్ట్రాలు అప్పు చేస్తున్నాయని సమర్థించుకుంటున్నారు.అలా అయితే తీసుకువచ్చిన అప్పు వివరాలు గోప్యంగా ఉంచవల్సిన అవసరం ఏముంది? కేంద్ర తనిఖీ సంస్థ కాగ్ అడిగిన సమాచారం కూడా సమగ్రంగా ఇవ్వకుండా దాయడమెందుకు? అభివృద్ధి కార్యక్రమాల జాడలేదు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### విచారణ ప్రక్రియ వేగవంతం కావాలి!

హెటిరో,అరబిందో సంస్థలకు జెడ్చర్ల ఎస్.ఈ.జడ్‌లో భూకేటాయింపుల్లో క్విడ్ ప్రోకోజరిగిందని సుప్రీంకోర్టు తాజాగా వెల్లడించిన తీర్పులో చెప్పడం జరిగింది.ఈ కేటాయింపులు జరిగి పది సంవత్సరాలైనా కేసులు ఇంకా విచారణ దశలోనే ఉండటం మన న్యాయవ్యవస్థ బలహీనతకు అద్దం పడుతు న్నది. మరో వైపు ప్రధానమంత్రి అవినీతిపరులను వదలొద్దని నొక్కివక్కాణిస్తుంటే అవినీతి ఆరోపణలనెదుర్కొంటున్న వారు తమ అక్రమ సంపాదనతోమరింత బలవంతులుగా ఎదిగి వ్యవస్థలనే శాసిస్తున్నారు. ఇప్పటికైనా వివిధ న్యాయస్థానాల్లో జడ్జీల పోస్టులు పూర్తిగా భర్తీ చేసి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రజాప్రతినిధులకేసులను సత్వరమే పరిష్కరించాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### రహదారి మీద ధాన్యం ఆరబోత

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో ఉన్న ప్రధాన రహదారులు, వివిధ పట్టణాలు, నగరాలు, మండలాలను కలిపే రహదారుల మీద వ్యవసాయ దారులు ధాన్యం ఆరబోసి, వాని పక్కన బండరాళ్లు పెడుతుండడంతో ఆయా మార్గంలగుండా ప్రయాణించేవారు ప్రమాదానికి గురిఅవుతూ, మరణించిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. తాజాగా హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం శనిగరం గ్రామం వద్ద రోడ్ మీద ధాన్యం ఆరబోయడం అదే మార్గంలోకార్‌లో ప్రయాణిస్తూ నలుగురు మరణించిన ఘటన అందరినీ కలచి వేసింది. అలాగే ప్రతీరోజూ ఏదో ఒక చోట ఇలాంటి సంఘటనలు జరుగుతూ ఉన్నాయి. రాత్రివేల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి.ఏ సీజన్‌లో వేసే పంటను ఆ సీజన్‌లోరోడ్ల మీద ఆరబోస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు, పోలీసు శాఖ స్పందించి రైతులు ధాన్యాన్ని ఆరబోయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### వెకిలి వ్యాఖ్యలు అవసరమా?

రాష్ట్రంలో ప్రతిపక్ష నేత పర్యటనలకు వస్తున్న స్పందన చూసి పాలక పక్షనేతలు చాలా ఒత్తిడికి గురవుతున్నారు. చంద్రబాబు మాటలుప్రజలునమ్మరని,ఆయననైరాశ్యంలో ఉన్నారని మంత్రులు ఏవేవో వెకిలి, చౌకబారు వ్యాఖ్యలు చేస్తున్నారు. అదే నిజమైతే ఆయన పర్యటనలను అడ్డుకోవడమెందుకు? ఆయనపై రాళ్లు వేయించడమెందుకు? మూడున్నర సంవత్సరాలుగా ప్రజలకు చేసినమేలు,రాష్ట్రాభివృద్ధికి ఏమిచేశారోచెప్పుకోలేక ముఖ్యమంత్రి మెప్పు కోసం నానా తంటాలు పడుతున్నారు. ఇలాంటి పోకడలతో ప్రజలకు మరింత దూరం అవుతున్నారు!

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మిడ్ డే మీల్స్‌కు నిధుల కొరత!

**మిడ్ డే మీల్ ఏజెన్సీలు నిర్వాహకులు సమస్యల్ని కూడా ప్రభుత్వం పట్టించుకోవాల్సి ఉంది. వంట కార్మికులకు పెండింగ్‌లోఉన్న వేతనాలు వెంటనే విడుదల అయ్యేలా కృషిచేయాలి.వర్కర్లకు హెల్పర్లకు కనీస వేతనం ఇవ్వాలి. బిల్లులు, వేతనాలు ప్రతినెలా 5వ తేదీలోపు చెల్లించాలి. పెండింగ్ బకాయి వేతనాలు, బిల్లులు ఎప్పటికప్పుడు జాప్యం లేకుండా చెల్లించాలి.గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. గుర్తింపుకార్డులు ఇవ్వాలి. పథకాన్ని ప్రైవేట్ సంస్థలకు అప్పగించరాదు. మధ్యాహ్నభోజన పథకం అమలుకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలు స్కూళ్లలో కల్పించాలి. మిడ్ డే మీల్ నిర్వాహకులపై రాజకీయ వేధింపులు ఆపాలి. మిడ్ మే మీల్ నిర్వాహకులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి. ధరల పెరుగుదలకు అనుగుణంగా బడ్జెట్ పెంచాలి.**



వాసిలి సురేష్

విద్యార్థులకు ఉచితంగా మధ్యాహ్నం పూట భోజన సదుపాయం కలిపించే ప్రభుత్వ విధానాన్ని మధ్యాహ్న భోజన పథకం అంటారు. పేద బాలబాలికలు, పేదరికం కారణంగా పాఠశాలకు వెళ్లడం మానివేయకూడదనే ఉద్దేశంతో అన్నిరాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో అమలు చేస్తున్న కేంద్రప్రభుత్వ పథకం ఇది.పాఠశాలల్లో మధ్యాహ్నభోజన పథకాన్ని మరో అయిదేళ్లు కొనసాగించాలని ప్రధాని మోడీ నేతృత్వంలో సెప్టెంబర్‌లో సమావేశమైన కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ నిర్ణయించింది. 2021-22 నుంచి 2025-26 వరకు ఇది కొనసాగుతుంది. ఇందుకోసం కేంద్రప్రభుత్వం రూ. 54,061.73 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వాలు రూ. 31,733.17 కోట్లు ఖర్చు చేయనున్నాయి. కేంద్రం ఆహార ధాన్యాలపై అదనంగా రూ.45వేల కోట్లు వెచ్చించింది. దీంతో అయిదేళ్ల కాలానికి ఈ పథకంపై ప్రభుత్వాలు చేసే మొత్తం ఖర్చు రూ. 1,30,794.90 కోట్లకు చేరనుంది. ఈ పథకం కింద అయిదేళ్లపాటు ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటవ తరగతి నుంచి ఎనిమిదవ తరగతి వరకు పిల్లలకు తాజాగా వండిన వేడివేడి భోజనం అందిస్తారు. దేశవ్యాప్తంగా 11.20లక్షల పాఠశాలల్లో చదివే 11.80కోట్ల మంది పిల్లలకు దీనివల్ల ప్రయోజనం కలుగుతుందని కేంద్ర ప్రభుత్వం తెలుపుతోంది. మధ్యాహ్నభోజనం ఇకపై పిఎం పోషణ్‌శక్తి నిర్మాణ్ స్కీమ్ (పిఎం పోషణ్)గా కొనసాగనుంది.ప్రభుత్వ, ప్రభుత్వ సహాయంతో నడిచే పూర్వప్రాథమిక, బాలవాటికల్లో చదివే పిల్లలకూ దీన్ని వర్తింపచేస్తారు. 'తిథి భోజనం' పేరుతో స్థానిక ప్రజలను భాగస్వాములను చేసి ప్రత్యేక సందర్భాలు,పండుగల సమయంలో పిల్లలకు ప్రత్యేక భోజనం అందించేలా చూస్తారు. పాఠశాలల్లో పోషకాహార పంట తోటలను అభివృద్ధిచేస్తారు. విద్యార్థులకు తోటల పెంపకంతోపాటు, ప్రకృతితో మమేకమయ్యే విధానాన్ని ప్రోత్సహిస్తారు. ఈ తోటల నుంచి వచ్చే ఆకుకూరలు, కూరగాయల ద్వారా పిల్లలకు మరిన్ని సూక్ష్మ పోషకాలు అందించడానికి వీలవుతుందని ప్రభుత్వం పేర్కొంది.ఇప్పటికే మూడు లక్షల పాఠశాలల్లో ఇలాంటి తోటలు ఉన్నట్లు తెలిపింది. అన్ని జిల్లాల్లో ఈ పథకానికి సామాజిక ఆడిట్ను తప్పనిసరి చేసింది. రక్తహీనత సమస్య అధికంగా ఉన్న జిల్లాలు, ఆకాంక్షిత జిల్లాల్లో పిల్లలకు అనుబంధ పోషకాలు అందిస్తారు. సంప్రదాయ వంకాలు, స్థానికంగా అందుబాటులో ఉండే దినుసులు, కూరగాయలతో సరికొత్త వంటకాలను ప్రోత్సహించడానికి గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు వంటల పోటీలు నిర్వహిస్తారు. పథకం అమలులో రైతు ఉత్పత్తి సంఘాలు, మహిళా స్వయం సహాయక సంఘాలకు భాగస్వామ్యం కల్పిస్తారు. స్థానిక,ఆర్థిక వ్యవస్థకు చేయూతనిచ్చేందుకు స్థానిక సంప్రదాయ వంటకాలను ప్రోత్సహిస్తారు. ప్రముఖ విశ్వవిద్యాలయాలు, సంస్థలకు చెందిన విద్యార్థులు, రీజినల్స్



ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్,డిస్ట్రిక్ట్ ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (డైట్)కు చెందిన ట్రెయినీ టీచర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి ఈపథకం అమలు తీరును పరీక్షించనున్నట్లు తెలిపింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వస్కూళ్లలో చదువుతున్న విద్యార్థులకు పిఎం పోషణ్-జగనన్న గోరుముద్ద పేరుతో మధ్యాహ్న భోజనం అందిస్తున్నది. కుకింగ్‌కాస్ట్ 1 నుండి ఐదు తరగతుల వారికి ఐదు రూపాయల 88 పైసలు, యూపి, హైస్కూల్ విద్యార్థులకు ఎనిమిది రూపాయల 57 పైసలు చెల్లిస్తున్నారు. ఐదురూపాయలు, ఎనిమిది రూపాయలకు ఎలా భోజనం వండిపెట్టడం సాధ్యమవుతుందో ప్రభుత్వం ఆలోచనచేయాలి. కుకింగ్ కాస్ట్ పెంచాల్సిన అవసరం ఉంది. మధ్యాహ్నభోజనం కుకింగ్ కాస్ట్, గౌరవ వేతనాలు చెల్లింపులో జాప్యం జరుగుతున్నది. మూడు నెలల నుంచి ఆరు నెలల వరకూ చెల్లింపుల్లో ఆలస్యమవుతున్నది. దీంతో మిడ్ డే మీల్స్ ఏజెన్సీలు, నిర్వాహకులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవలి కాలంలో పిల్లలకు భోజన మెనులో మార్పులు చేస్తున్నది. పిల్లలు తినేందుకు ఇష్టపడని కిచిడీ పెట్టకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటివరకూ మెనూలో వారంలో ఒకరోజు కిచిడీ ఉండగా దాన్ని పూర్తిగా తొలగించింది. మెనూలో మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కొత్త మెనూ ప్రకారం పాఠశాలల్లో సోమవారం పొంగళి, ఉడికించిన గుడ్డు లేదా వెజ్ పలావు, గుడ్డుకూర, చిక్కీ. మంగళవారం పులిహోర, టమాటా లేదా, దొండకాయ చట్నీ ఉడికించిన గుడ్డు. బుధవారం వెజిటేబుల్ రైస్, ఆలూ కుర్మా ఉడికించిన గుడ్డు, చిక్కీ. గురువారం సాంబారన్నం, ఉడికించిన గుడ్డు. శుక్రవారం అన్నం, ఆకుకూర, పప్పు, ఉడికించిన గుడ్డు, చిక్కీ. శనివారం ఆకుకూర అన్నం, పప్పుచారు, పొంగలి పెట్టాలని తాజా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇప్పటికే మధ్యాహ్న భోజన పథకం పర్యవేక్షించడానికి విద్యాశాఖ అధికారులతోపాటు గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులూ, ప్రజాప్రతినిధులు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు.దీంతో దాదాపు రాష్ట్రవ్యాప్తంగా ఎటువంటి లోటుపాటులు లేకుండా జరుగుతున్నది. పరిశీలకులు భోజనాన్ని స్టాక్ రూమ్‌ను పరిశీలిస్తున్నారు. చిన్నారులకు అందించే భోజనం నాణ్యత విషయంలో రాజీపడని విధంగా పటిష్ట పర్యవేక్షణ చేస్తున్నారు. పట్టిక ప్రకారం రోజువారీ మెనూను సంబంధిత ఉపాధ్యాయులు తప్పనిసరిగా పర్యవేక్షిస్తున్నారు. మెనూ అమలుపై వివరాలను, ఫొటోలను జగనన్న గోరుముద్ద యాప్‌లో స్కూళ్ల హెచ్‌ఎంలు అప్‌లోడ్ చేస్తే ఆ వివరాలు సిఎం డ్యాష్‌బోర్డులో కనిపించే విధంగా ఏర్పాటు చేశారు. వాటి ఆధారంగా పథకం అమలును అధికారులు సమీక్షిస్తున్నారు. అయితే మిడ్ డే మీల్ ఏజెన్సీలు నిర్వాహకులు సమస్యల్ని కూడా ప్రభుత్వం పట్టించుకోవాల్సి ఉంది. వంట కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల అయ్యేలా కృషి చేయాలి. వర్కర్లకు హెల్పర్లకు కనీస వేతనం ఇవ్వాలి. బిల్లులు, వేతనాలు ప్రతినెలా 5వ తేదీలోపు చెల్లించాలి. పెండింగ్ బకాయి వేతనాలు, బిల్లులు ఎప్పటికప్పుడు జాప్యం లేకుండా చెల్లించాలి.గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. గుర్తింపుకార్డులు ఇవ్వాలి. పథకాన్ని ప్రైవేట్ సంస్థలకు అప్పగించరాదు. మధ్యాహ్నభోజన పథకం అమలుకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలు స్కూళ్లలో కల్పించాలి. మిడ్ డే మీల్ నిర్వాహకులపై రాజకీయ వేధింపులు ఆపాలి. మిడ్ మే మీల్ నిర్వాహకులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి. ధరల పెరుగుదలకు అనుగుణంగా బడ్జెట్ పెంచాలి. ●

# ఆదర్శరహిత రాజకీయాలే అనర్థహేతువులు

ఒబ్బిని సన్యాసిరావు

మనం జాతీయ రహదారిలో ఉన్నాం. వాతావరణ నరకానికి అని ఐక్యరాజ్యసమితి సెక్రెటరీ జనరల్ ఆంటోనియో గుటెరెస్స్ ఈజిప్ట్‌లో జరుగుతున్న కాప్-27 సదస్సులో వ్యాఖ్యానించడం జరిగింది. అలాగే పారిశ్రామికీకరణకి ముందున్న ఉష్ణోగ్రతల కన్నా, ఒకటిన్నర సెంటీగ్రేడ్ డిగ్రీల లోపు ఉష్ణోగ్రతలని ఉండేటట్టు చూడాలని గత సదస్సుల్లో చేసిన వాగ్దానాలు,ఒక్క అంగుళం కూడా ముందుకు సాగలేదన్న అభిప్రాయాలూ వెల్లడయ్యాయి. ప్రపంచమంతటా, ఈ విధమైన మానవ ప్రస్థానంలో, ఆదర్శ రాజ్యమన్నదే అగుపడదా అన్న వాస్తవం సామాన్య మానవుడికి కలిగే ప్రథమ సందేహం. ఇన్నితరాల, ఇన్ని యుగాల సంచిత నాగరికతా జ్ఞానం బతుకు భయాన్ని మాపడం లేదేమిటని సంశయాలతో సతమతమవుతున్నాడు సామాన్యుడు. పురివిప్పిన ప్రగతి అంతాస్వార్థ, వ్యామోహ, లాభాపేక్ష గుణాలతో వ్యవహరించే వ్యక్తుల అన్యాక్రాంతం అవడం చూసి అవాక్కవుతున్నాడు మామూలు మనిషి. అంతరిక్ష యానాలు చేస్తూ, గ్రహాల మీది నివాసాలకోసం పునాదులు వేస్తూ, నేల మీది మనిషిని మాత్రం ఆకలితో అనారోగ్యంతో, అష్టకష్టాలతో పెనుగులాటకు గురి చేయడం చేసి లోకం మీద నమ్మకానికి తిలోదకాలు ఇవ్వాలన్న నిర్ణయానికి కూడా వచ్చేశాడు నేటి మానవుడు. దైనిక బాధల కన్నా మనుష్యబాధలే లోకాన్ని ఎక్కువగా కృంగదీస్తున్నాయని, అందునా రాజకీయాలోని వారేఎక్కువ ప్రమాదకరంగా పరిణమిస్తున్నారని, ఆయుధ, జీవాయుధ యుద్ధాలతోనే కాకుండా సమస్త సంకటాల యుద్ధాలతో సామాన్యుల నడ్డివిరుస్తున్నారని లోకాభిప్రాయం నిశ్చయమైపోయింది. రాజకీయాలకీ, ఆదర్శాలకీ చుక్కెదురు అని వింటూ ఉంటాం. నేటి ప్రపంచ అగ్రరాజ్యాలూ,వాటి ఆధిపతులనూ పరిశీలించినప్పుడు ఇదే విషయం ధృపడుతుంది. శాశ్వత నాయకత్వం ఆపాదించుకోవడం, యుద్ధకాంక్షలతో చెలరేగిపోవడం, ప్రకృతి సంపదని వికృతపోకడలతో విష వాతావరణంగా మార్చడం ప్రథమ వాంఛగా మారిపోయింది. ఇరుగుపొరుగు దేశాలని పరిశీలించినప్పుడు,ప్రజాస్వామ్యాన్ని పరిహసిస్తూ సైనిక పాలన చేపట్టడమూ, అవినీతి, బంధుప్రీతి, అనైతిక చర్యలతో దేశాన్ని అప్పులపాలు చేసి, ఆకలి కేకలకీ గురి చేయడమూ ఇంకోపక్క మత ఛాందస భావాలతో ఆటవిక న్యాయాలకి తెర తీస్తూ, అంతరంగాల వికాసాలని, సంస్కార నాగరికతలని అడ్డుకోవడమూ జరుగుతుంది. ఇక స్థానిక రాజకీయాల వ్యవహారాలకొస్తే చెప్పక్కరనే లేదు. రాజకీయ మీడియా సమావేశాల్లోని సంఘటనలే అందుకు సాక్ష్యం.ఈ మధ్య జరిగిన ప్రముఖ రాజకీయనాయకులు మీడియా సమావేశాల్లో చేతులతో చూపించిన చెప్పులు, మాటల్లో చూపించిన చెప్పులూ సిగ్గుని చిలకొయ్యకి తగిలించే సన్నివేశాలే. ఎంతసేపటికి రెండు వ్యాపార వర్గాలు, రెండూ రౌడీ ముఠాలు ప్రవర్తించినట్లే ఈ రాజకీయులు ప్రవర్తించడం కద్దు. సామాజిక సమస్యలూ, సామాన్యుని సమస్యలూ ఓట్ల రుతువులకే అంకితం చేయడం తప్ప ప్రజల భవిష్యత్తుని ఏ కోణాన దృష్టిలో పెట్టుకోవడం జరగదు.అవసరమైన సమస్యల మీద మీడియా సమావేశాలు ఉండవు. అనవసరమైన సమస్యల మీద, కక్షపూరిత ఎత్తుగడల రాజకీయాలతో ప్రజలని హింసిస్తూ గంటల తరబడి మెదళ్లని తొలిచేస్తుంటారు.మానసిక రోగులని చేస్తుంటారు. అంతెందుకు ఏయే తిట్లతో తమ మాతృభాషలో అనర్గళంగా ఎదుటి పక్షాలని సమర్థవంతంగా తిట్టగలుగుతున్నారో ఆ భాషే వాళ్ల మాతృభాష అస్తిత్వ సమస్యని ఎదుర్కొంటున్నా, కనుమరుగైపోతున్నా, పట్టించుకునే నాథుడే లేడు. జాతి మూలాలు,పునాదులు, సంస్కృతికి తర్పణాలు వదిలేస్తున్నారు. ప్రతిపక్షాల గొంతులకి ఎన్నిగాట్లు పెట్టాలో అన్నిగాట్లు పెడుతుంటారు.అధికార దుర్వినియోగంలో ఆర్థిక, దుర్వినియోగంతో తాజాగా జరిగిన ఉప ఎన్నికలో సరాసరి ఓటుకు తొమ్మిదివేలు లెక్కనచెల్లించి కోట్లాది రూపాయలు పంపిణీ చేయడం జరిగిందని ఓ ప్రజాసంస్థ కేంద్ర ఎన్నికల సంస్థకి ఫిర్యాదు చేయడం కూడా జరిగింది.ఇక వాతావరణ సమస్యని తీసుకుంటే ఇప్పుడిప్పుడే ఢిల్లీ తేరుకుని స్వచ్ఛవాయువుని పీలిస్తుంది అని వార్తలు చూస్తున్నాం. తీవ్రమైన వాయు కాలుష్యం బారినపడి. తద్వారా జనజీవనం ఎలా స్తంభించిందో మనంచూశాం.బడులు మూసేయడం దగ్గర నుంచి రోజు తప్పించి రోజు వాహనాల నియంత్రణవరకూ. ఇదంతా రాజకీయ దూరదృష్టి లేకపోవడమే. వికేంద్రీకరణ సమస్యని తప్పుడుభాష్యాలతో, పాక్షిక నిర్వచనాలతో చూసి, ప్రజలని తిరోగమన దారిపట్టించడంలో మన రాజకీయులది అందెవేసిన చేయి.కాలం సమసమాజ దిశగాప్రయాణం సాగిస్తుంది.అందుకు నిత్యపోరాటాలు జరుగుతుండడం చూస్తూనే ఉన్నాం. మనదేశా నికివస్తే స్వాతంత్ర్యం అనంతరం రాష్ట్రాలుగా వికేంద్రీకరణ జరిగింది. సామాజికంగా రిజర్వేషన్స్ ద్వారా వికేంద్రీ కరణ జరుగుతున్నది. అలాగే రాష్ట్రాల్లో మండలాలు, జిల్లాలు ప్రాతిపదికన మరింత వికేంద్రీకరణ జరుపుతున్నారు. ఇంకా ఆర్థికంగా కూడా వికేంద్రీకరణ అంశంగా విభిన్న పథకాలు రచించి,అమలు చేస్తు న్నారు. అయితే రాజ్యాంగ బద్ధంగా నియమించబడిన నిపుణుల కమిటీ సిఫార్సుల మేరకు మూడు రాజధానుల వికేంద్రీకరణ అమలుకి సంబంధించి ఎంతరాద్ధాంతం జరుగుతుందో చూస్తూనే ఉన్నాం. ●

# కల్లుగీత వృత్తికి ప్రాధాన్యత ఇవ్వాలి



కోట దామోదర్

పురాతన కాలం నాటి గ్రంథాలన్నీ తాళపత్రాలే అంటే తాటాకుల మీద రాసినవే. అవి నేటికీ చెక్కుచెదరకుండా ఉన్నాయంటే ఆ ఆకులోని వైశిష్ట్యం ఏమిటో తెలుస్తోంది. పురాణాలు, ఇతిహాసాలలో తాటిచెట్టు గురించిఎంతో గొప్పగా వివరించబడింది. అన్నమయ్య కీర్తనలు, పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానం లాంటి అమూల్యమైన విషయాలెన్నో తాళపత్ర గ్రంథాలపైనే రాయబడింది. అలాగే తాటిచెట్టు నుండి లభించే కల్లును ప్రకృతిఔషధంగా పురాణాలలో సురాపానం పేరుతో ప్రస్తావించడం చాలా గొప్ప విషయం. స్వర్గలోకంలో అమృత భాండం ఒలికి జారిన అమృతపు చుక్కభూమి మీదపడి తాళవృక్షమై మొలిచిందట. ఈ మాటలో ఎంత నిజముందో తెలియదుకానీ మానవ జాతి మనుగడలోను కల్లుపాత్ర కీలకమైనది. తాటి చెట్టు అనగానే ఠక్కున గుర్తుకొచ్చేది కల్లు. అది మానవుని నుంచి ఆధునిక మానవుని వరకు కల్లుసేవించడం ఆనవాయితీగా వస్తుంది. తాటికల్లు అత్యంత ఆరోగ్యదాయకమైన ప్రకృతి సిద్ధమైన పానీయం. ఒకప్పుడు ప్రజలు పొద్దున్న నుండి సాయం కాలం వరకు చేసిన శ్రమ నుండి ఉపశమనం పొందడానికి కల్లుని సేవించేవారు. ఒకప్పుడు ఇంటికి బంధువులొస్తే కల్లు,గుగ్గిలతో మర్యాద చేసేవారు. శ్రమ జీవులకు, కల్లుకు విడదీయరాని బంధం ఉండేది. అలాంటిది కాలక్రమేపి నేడు మద్యం అమ్మకాలకు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సహంతో లిక్కర్, బ్రాందీ, విస్కీ,రమ్ము, శీతలపానియాలు (థమ్సప్, కోకోకోలా, స్ప్రైట్, మాజా) అనేకం రావటంవలన కల్లు తాగేవారి సంఖ్య గణనీయంగా తగ్గింది. అందు ఫలితంగా దీనిపై ఆధారపడ్డ లక్షలాది మంది గీతకార్మికుల బతుకులు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. అందుకు కారణం ప్రభుత్వమే. ఎందుకంటే ప్రైవేట్ సంస్థలు శీతలపానీయాల మీద టీవీలలో అడ్వర్‌టైజ్‌లు ఇచ్చి ఆకట్టుకుంటుంటే ప్రభుత్వం మాత్రం కల్లు ఆరోగ్యానికి ఏవిధమైన మేలు చేస్తుందో ప్రజలకు అడ్వర్‌టైజ్ రూపంలో చెప్పకపోవడం ఇందుకు ముఖ్యకారణం అనేచెప్పాలి. నేటి యువత మద్యానికి ఇచ్చిన ప్రాధాన్యత కల్లుకు ఇవ్వకపోగా దానిని చులకన చేసి చూడటం అత్యంత బాధాకరమైన విషయం. అంతేగాక వ్యవసాయం వంటి ఇతర రంగాల్లో అభివృద్ధి సాధించినప్పటికీ మారుతున్న కాలానికి అనుగుణంగా కల్లుగీత వృత్తిలో ఎలాంటి అధునిక పద్ధతులను, విధానాలను తీసుకురాకపోవడంతో ఆ వృత్తి దెబ్బతింటోంది.ప్రభుత్వం పట్టించుకోనప్పటికీ గౌడన్న తన సంప్రదాయ వృత్తిని బతికించుకోవడానికి ఎంతో ప్రయాసపడుతున్నాడు. పూటగడవడం కోసం గౌడన్న పొద్దుపొద్దుగాల కత్తుల పొదితో మోకేసుకొని తాళ్లల్ల ప్రత్యేక్షమవుతాడు. సుమారు 10 నుండి 18



మీటర్ల ఎత్తున చెట్లని తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అవలీలగా ఎక్కడంతోపాటు పెద్దపెద్ద కల్లుకుండలను వెదురుబద్దల సహాయంతో ఎర్రటిఎండలో ఒంటినిండా చెమటతో వాటినిమోయగలిగే అసలైన బహుబలి అంటే గౌడన్నే, వెదురుబద్దతో కుండలను మోయడం కేవలం గౌడన్నకే సాధ్యం. చెట్టెక్కిన తరువాత ఏదైనా అకస్మాత్తుగా సంభవిస్తే ఇక తన ప్రాణాలు గగనమే. తాటి చెట్టుపైన కొన్ని విషపూరితమైన పాములు, తేలు, ఉడుములు వంటి ప్రమాదకరమైన జీవులతో పోరాడుతాడు. అనుకోకుండా అవి కాటేస్తే కిందకు దిగేవరకు తాను బతికే అవకాశం ఉండదు. అడవిలో అప్పటికప్పుడు చికిత్స అందించేవారు కూడా ఉండరు. ఇలాంటివృత్తిని ఎంతో ధైర్యంతో కొనసాగిస్తున్న గౌడన్నని అభినందించాల్సిందే. నిజానికి వీరి వృత్తిచావుతో పోరాటమే అనటంలో అతిశయోక్తిలేదు. కల్లుగీత కార్మికుల పరిష్కారానికి నోచుకోని సమస్యలు ఎన్నోఉన్నాయి. తెంగాణ ఏర్పాటు తర్వాత గౌడన్న చెట్టుపై నుండి పడిచనిపోతే వారి కుటుంబానికి ఐదు లక్షల నష్టపరిహారం అందచేయడం సంతోషకరమైన విషయమే అయినప్పటికీ మేము బతుకున్నప్పుడే మంచి మార్గాన్ని చూపే పథకాలుంటే బాగుంటుంది అనే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాబోవు రోజుల్లో ప్రభుత్వం వీరిని అన్ని విధాలా ఆదుకోవాలని, వారి వృత్తికి సరిపడా నూతన పరికరాల కోసం అధ్యయనం చేసి వృత్తి కొనసాగించే విధంగా నీరా కేంద్రాలను ఏర్పాటు చేయాలి. ముఖ్యంగా తెలంగాణలోని గ్రామాలలో శుభకార్యాలకే గాక అన్ని రకాల కార్యాలకు, వేసవి కాలంలో కల్లుసేవించేవారి సంఖ్యఎక్కువ. విందు, వినోదాలకు స్నేహితులతో కలిసి తాళ్లల్ల ముచ్చటిస్తూ కల్లుతాగే మధురమైన జ్ఞాపకాలు పల్లెవాసులు ఎన్నటికీ మరువలేనవి మరువరానివి. గ్రామాలలో కల్లు మాత్రమే కాకుండా తాటి ఆకులను వివిధ అవసరాల కోసం ఉపయోగిస్తుంటారు. పేదవాడిగూటికి పైకప్పుగా ఈ తాటికమ్మలు వాడేవారు. వేసవికాలంలో విలాసవంతమైన భవంతులకంటే పూరిగుడిసెల్లో వేడి తీవ్రత తక్కువ. పెళ్లిపందిరికి, చాపలు, బుట్టలు, సంచులు, విసనకర్రలు, టోపీలు, గొడుగులు, తయారుచేసుకోవడానికి తాటాకులు ఉపయోగపడతాయి. గ్రామీణ ప్రాంతాల్లో తాటి మొద్దులతో ఇళ్లనిర్మాణం సర్వసాధారణం. అంతేగాక వేసవిలో తాటిముంజలు అమితమైన చలవనివ్వడంతోపాటు తక్షణ శక్తిని, దాహార్తిని తీర్చడానికి బాగా ఉపయోగపడతాయి.ఇది ప్రకృతి సిద్ధమైన సహజ పానీయం.నీరాలో ఉండే ప్రోబయాటిక్స్ రోగనిరోధక శక్తిని పెరగడానికి దోహదం చేస్తుంది. లీవర్ లేదా కాలేయసంబంధిత వ్యాధులకు నివారిణిగా పనిచేస్తుంది. కిడ్నీలో రాళ్లను నివారించడంతోపాటు అప్పటికే ఏర్పడిన రాళ్లను కరిగిస్తుంది. తాటిబెల్లం, తాటి పంచదారవల్ల కూడా మంచి ప్రయోజనాలున్నాయి. ఇంతటి విశిష్టత కలిగిన తాటిచెట్లు కనుమరుగవుతున్నాయి. కొందరి స్వార్థప్రయోజనాల కోసం చెట్లని నరికేస్తున్నారు. ఇలాంటి కల్పతరువు వంటి తాటిచెట్లు కనుమరుగు అవుతుంటే గ్రామీణ ప్రాంతాల ప్రజల మనుగడ ప్రశ్నార్థకమవుతుందనే ఆవేదన నెలకొంది. వంద సంవత్సరాలకుపైగా జీవించే తాటిచెట్టు పేదవాడి కల్పతరువు. గౌడన్నల బతుకుతెరువు. ఈ విషయం ప్రభుత్వం గుర్తిస్తే గౌడన్నలకు ఆదరువు. ●

### మహాత్ముడి హత్యకోసం

# గాడ్సేకు తుపాకీ సమకూర్చింది సావర్కరే

## గాంధీ మునిమనవడు తుషార్‌గాంధీ



**న్యూఢిల్లీ, నవంబరు21:** వినాయక్ దామోదర్ సావర్కర్ కొందరి దృష్టిలో వీర సావర్కర్..మరికొందరి దృష్టిలో పిరికివాడు. ఏది నిజమో తేల్చుకునేందుకు నేటి తరానికి అయోమయం కలిగిస్తోన్న కథనాలు.. ఇటీవల సావర్కర్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేసిన విమర్శలపై ఓవైపు దుమారం రేగుతుండగా..మహాత్మాగాంధీ మునిమనవడు తుషార్‌గాంధీ మరో సంచలన ఆరోపణ చేశారు. గాంధీని చంపేందుకు గాడ్సేకు తుపాకీని సమకూర్చింది సావర్కరేనని తుషార్‌గాంధీ ఆరోపించారు. సావర్కర్ బ్రిటీష్‌వారికి సహకరించడమేకాదు, గాంధీని చంపేందుకు నాథూరాం గాడ్సేకు తుపాకీ సమకూర్చడంలో సహకరించారని తుషార్‌గాంధీ ట్వీట్ చేశారు. గాంధీ హత్యకు రెండు రోజుల ముందు వరకూ గాడ్సే వద్ద తుపాకీ లేదని అన్నారు. తాను చేస్తోంది ఆరోపణ కాదని, చరిత్రలో ఈ విషయం నమోదైందని తుషార్‌గాంధీ పేర్కొన్నారు. పోలీస్ రికార్డుల ప్రకారం 1948 జనవరి 26, 27 తేదీల్లో గాడ్సే, వినాయక్ ఆప్టేలు సావర్కర్‌ను కలిశారు. అప్పటివరకూ గాడ్సే వద్ద తుపాకీ లేదు. తుపాకీ కోసం ముంబయి అంతా ఆయన వెతికారు.

ఆ తర్వాత ఢిల్లీకి..అటు నుంచి గ్వాలియర్ వెళ్లారు. అక్కడ ఆయనకు తుపాకీ లభ్యమైంది. గాంధీ హత్యకు రెండు రోజుల ముందు ఇది జరిగింది.

ఇందులో కొత్తగా నేను చేస్తున్న ఆరోపణలేమీ లేవని తుషార్‌గాంధీ పేర్కొన్నారు.



## పనిమనిషిని హింసించినందుకు

### ఎన్‌ఆర్‌ఐ మహిళకు శిక్ష ఖరారు

**సింగపూర్, నవంబరు 21:** భారతీయ మూలాలున్న 64 ఏళ్ల మహిళ తన కుమార్తెవద్ద నియ మితులయిన పనిమనిషిని చని పోయేంతవరకూ కొట్టడంపై దాఖలయిన కేసులో ఆమెకు ఇపుడు శిక్ష ఖాయం అన్నట్లుగా ఉంది. సోమవారం ఆమె తాను నిర్దయగా వ్యవహరించానని, తనకుమార్తె పనిమనిషిపట్ల తాను అలా వ్యవహరించడం తప్పేనని కోర్టు ముందు అభ్యర్థించింది. ప్రేమా ఎస్ నారాయణసామి అనే ఈ మహిళ నేరం రుజువయింది. ఆమెపై 48 అభియోగాలు నమోదయ్యాయి. ఆమెకుమార్తెవద్ద పనిచేస్తున్న ప్యాంగ్‌ఎన్‌గైడాన్‌ను ఉద్దేశ్యపూర్వకంగానే కొట్టి గాయపరిచిందని, దీనితో ఆమెకు మెదడుపై తీవ్ర గాయం అయి రక్తంకూడా స్రవించిందని అలాగే ఆమెకు మెడవద్దకూడా తీవ్ర గాయం అయిందని దర్యాప్తులో నమోదయింది. 2016 జులై 26వ తేదీ ఈ సంఘటన జరిగిందని, ఈ మధ్యకాలంలో పదేపదే ఆమెను కొట్టి గాయప రిచిందని కూడా అభియోగాలున్నాయి. ఆమెపై నీళ్లుపోసి, తన్ని, గుద్ది, కొట్టడంచేసిందని, మెడపట్టుకుని గుంజడం, ఆకలితో అలవ టించేలా చేయడం వంటివిచేసిందని తేలింది. అంతేకాకుండా ఆమెజుట్టుపట్టుకుని ఈడ్చుకు వెళ్లేదని సిసిటివి ఫుటేజిలో నమోదయింది. ఇంట్లో ఉన్న సిసిటివికెమేరా ఫుటేజిలను తీసుకున్న సిబ్బంది ఆమె ఉద్దేశ్యపూర్వకంగానే ఈనేరాలకు పాల్పడినట్లు నిర్ధారించారు. ప్రేమ కుమార్తె గాయత్రి మురుగాయన్ ఒక పోలీస్ అధికారి భార్య అయితే ఆమెకు 2021లో 30 ఏళ్లపాటు జైలుశిక్షను విధించారు. ఇపుడు 41 ఏళ్ల గాయత్రి పై 28 అభియోగాలు రుజువుకాగా మరో 87 అభియోగాలను కూడా కోర్టు పరిశీలిస్తోంది. పనిలోచేరే సమయానికి ఆమె ఇంట్లో ఉన్న పనిమనిషి నాంగైడాన్ 39 కిలోల బరువు ఉండేదని, ఆమె చనిపోయానాటికి ఆమె 24 కిలోలకు తగ్గిపోయిందని కోర్టుకు దర్యాప్తు అదికారులు నివేదించారు. హైకోర్టు న్యాయ మూర్తి సీకీ ఊన్ మాట్లాడుతూ ఉద్దేశ్యపూర్వక నేరాల్లో అత్యంతఘోరమైనదిగా ఈకేసును పరిగణించాలని అభిప్రాయపడ్డారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 406, మృతులు 12

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,69,421

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్21:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 406 కేసులు నమోదయ్యాయి. 12 మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,69,421కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,32,433 మంది కోలుకోగా 6402 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,586కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,35,213కి చేరగా,79,85,998 మంది వరకు కోలుకున్నారు.1,48,404మంది ప్రాణాలు కోల్పోయారు.

కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,25,270కి చేరింది.అందులో 67,51,899 మంది కోలుకున్నారు. 71, 472మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,70,789కి చేరింది. అందులో 40,28,933మంది కోలుకున్నారు. 40,302మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,93,862కి చేరింది. అందులో 35,55,332 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.



### కేజ్రీవాల్ రోడ్‌షోలో మోడి, మోడీ అంటూ నినాదాలు

## నచ్చిన నేతకు జైకొట్టవచ్చని


# సమర్ధించిన ఆమ్ ఆద్మీ చీఫ్

**గాంధీనగర్, నవంబరు 21:** గుజరాత్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు వింత అనుభవం ఎదురయింది. రాష్ట్రంలోని పంచమహల్ జిల్లాలోని హలోల్‌లో కేజ్రీవాల్ రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకచోట ప్రజలను ఉద్దేశించి కేజ్రీవాల్‌మాట్లాడుతున్నారు. ఒకవైపు ఆయన మాట్లాడుతుంటే కొంతమంది జనం మోడీ, మోడీ అంటూ నినాదాలు చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించగా కేజ్రీవాల్ వారిని నిలువరించి, వారికి ఇష్టమైన నేతలకు జైకొట్టనివ్వాలని సూచించారు. నినాదాలు చేసేవారిని ఉద్దేశించి మాట్లాడుతూ ఇక్కడ కొంతమంది మిత్రులు ప్రధాని నరేంద్ర మోడీకి మద్దతుగా నినాదాలు చేస్తున్నారు. కానీ వారి పిల్లలకు స్కూళ్లు నిర్మించి ఇచ్చేది మాత్రం ఈ కేజ్రీవాలే. మీరు ఎవరికి జైకొట్టినా మీకు ఉచిత విద్యుత్తు ఇచ్చేది మాత్రం ఈ కేజ్రీవాలే. మీరు ఎవరికి జైకొట్టినా మీకు ఉచిత విద్యుత్తుఇచ్చేది ఈ కేజ్రీవాలే అని చెప్పారు. మీకు నచ్చిన నేతకు జైకొట్టండి. మాకు ఎవరిపైనా శత్రుత్వం లేదు. ఏదో ఒకరోజు మీ మనసులను మేం గెలుచుకుంటాం. ఇప్పుడు మోడీ మోడీ అన్నట్లుగానే భవిష్యత్తులో ఒకరోజు కేజ్రీవాల్, కేజ్రీవాల్ అనిపించుకుంటామని ఆప్ చీఫ్ పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అన్ని పార్టీలు ప్రజల దగ్గరికి వస్తున్నాయన్న కేజ్రీవాల్. అందులో ఏ పార్టీ కూడా స్కూళ్లు, ఆసుపత్రులు కట్టిస్తానని చెప్పట్లే దని విమర్శించారు. ఉచిత విద్యుత్తు ఇస్తామని కానీ ఉద్యోగాల కల్పన గురించి కానీ నిరుద్యోగభృతి గురించి కానీ ఏ పార్టీ నేత కూడా మాట్లాడడని వివరించారు. ఒక్క ఆమ్ ఆద్మీ పార్టీ మాత్రమే వీటి గురించి మాట్లాడుతుందని కేజ్రీవాల్ పేర్కొన్నారు. గుజరాత్‌ప్రజలకు తను చేసే విజ్ఞప్తి ఒక్కటేనని చెబుతూ 27 యేళ్ల పాటు వేరేవాళ్లకు అవకాశమిచ్చారు, మాకు ఒక్క అయిదేళ్లు అవకాశమిచ్చి చూడండి. ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే మరోసారి గుజరాత్ వైపు చూడను అని కేజ్రీవాల్ గుజరాత్ ప్రజలను అభ్యర్థించారు.

# పిడిఎస్ కుంభకోణం కేసు బదలీకి

# సుప్రీం ఓకే

## ఎన్‌ఫోర్స్ డైరెక్టరేట్ పిటిషన్‌పై విచారణకు సమ్మతి



**న్యూఢిల్లీ, నవంబరు 21:** ప్రజాపంపిణీ వ్యవస్థలో (పిడిఎస్) అవినీతి కుంభకోణం కేసును బదలీ చేయాలంటూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలుచేసిన పిటిషన్‌పై విచారణకు సుప్రీం సమ్మతించింది. చత్తీస్‌గఢ్ వెలుపల చోటుచేసుకున్న ప్రజాపంపిణీ వ్యవస్థలోని అవినీతి కేసు బదలీపై సుప్రీంకోర్టు చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత వ్యంలోని ముగ్గురు న్యాయమూర్తుల బెంచ్ విచారణ చేపట్టనున్నది. చత్తీస్‌గఢ్ ప్రభుత్వం తరఫున వాదనలు వినిపిస్తున్న సీనియర్ అడ్వొకేట్ కపిల్‌సిబాల్.. సిజెఐ డివై చంద్రచూడ్, జస్టిస్ హిమాకోహ్లిలతో కూడిన బెంచ్‌కు విన్నవిస్తూ జస్టిస్ ఎంఆర్ షా నేతృత్వంలోని బెంచ్ ముందుకు సోమవారం ఇడి పిటిషన్ మళ్లీ విచారణకు వచ్చిందన్నారు. ఎటువంటి పరిస్థితుల్లో సోమవారం అదే బెంచ్ ముందుకు పిటిషన్ విచారణకు వచ్చిందో వివరిస్తూ.. దీన్ని తనతోపాటు జస్టిస్ అజయ్‌రస్తోగి, ఎస్. రవీంద్రభట్‌లతో కూడిన బెంచ్ నిర్దేశించిన రోజున విచారణ చేపడతామని సిజెఐ డివై చంద్రచూడ్ అన్నారు. ఈ అవినీతి కుంభకోణం కేసును జస్టిస్ షా నేతృత్వంలోని ఇద్దరు సభ్యుల బెంచ్ విచారించడం తగదని చత్తీస్‌గఢ్ ప్రభుత్వం పేర్కొన్నదని, దీనిని ముగ్గురు సభ్యుల బెంచ్ విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేయడంతో సిజెఐ నేతృత్వంలోని డివిజన్ బెంచ్ ముందుకు సీనియర్ అడ్వొకేట్ సిబల్ దాఖలుచేసారు. చత్తీస్‌గఢ్‌లో బిజెపి నేతృత్వంలోని రమణ్‌సింగ్ ప్రభుత్వ హయాంలో 2015 ఫిబ్రవరిలో ప్రజాపంపిణీ వ్యవస్థ (పిడిఎస్) కుంభకోణం కేసు వెలుగులోకి వచ్చింది. నగరిక్ అపుర్తి నిగమ్ (ఎన్ఎఎన్) కార్యాలయాలపై ఎసిబి దాడులు నిర్వహించింది. ఈ సందర్భంగా ఎసిబి అధికారులు లెక్కల్లో చూపని నగదు రూ. 3.64 కోట్లు స్వాధీనం చేసుకున్నారు. రాష్ట్ర రాజధాని నయారాయ్‌పూర్‌లోని రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్‌కు సంబంధించిన అధికారులు, ఇతర అధికారులు బియ్యం, ఇతర ఆహార ధాన్యాల సేకరణ, రవాణా సందర్భంగా అవినీతి కార్యకలాపాలకు పాల్పడ్డారని ఆ ఎఫ్ఐఆర్‌లో అభియోగాలునమోదుచేసారు.

## నేతాజీ చరిత్రను వక్రీకరించకుండా

# చర్యలు చేపట్టాలి

### కేంద్రాన్ని ఆదేశించాలంటూ హైకోర్టులో బంధువుల పిల్



**కోల్‌కతా, నవంబరు21:** నేతాజీ సుభాష్ చంద్రబోస్‌లాంటి నేతల జీవితగాథల్ని వక్రీకరించ కుండా అడ్డుకోవాలని కలకత్తా హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. నేతాజీ సమీప బంధువులైన సౌమ్య శంకర్‌బోస్, చంద్ర కుమార్ బోస్ ఈ పిల్‌ను దాఖలు చేశారు. సినిమాలు, వివిధ మాధ్యమాల్లో స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్రలను వక్రీకరించకుండా కేంద్రం చర్యలు తీసుకునేలా దిశానిర్దేశం చేయాలని పిల్‌లో కోరారు. నేతాజీపై కేంద్రం ఇప్పటికే పలు కమిషన్లతో విచారణ చేపట్టి, ఆ నివేదికలను పార్లమెంట్ ముందుం చిందని..కానీ, కొన్ని మాధ్యమాలు తమ లాభార్జన కోసం నిర్ధారణకాని కొత్త విషయాలతో చరిత్రను వక్రీకరిస్తున్నాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ వ్యాజ్యంపై వచ్చే వారం విచారణ జరుగుతుందని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు తెలిపారు. జపాన్ నుంచి అస్థికలు తెప్పించాలి కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 2016..17లో రహస్య పత్రాలను పరిశీలించిన తర్వాత నేతాజీ 1945, ఆగస్టు 18న అమరుడయ్యారని నిర్ధారించారు. కానీ, కొంతమంది వ్యాపార దృష్టితో నేతాజీ విమాన ప్రమాదం నుంచి బతికి బయటపడ్డారంటూ చరిత్రను వక్రీకరిస్తున్నారని పిల్‌లో పేర్కొన్నారు. కల్పితగాథల్ని కట్టడి చేయాలని, అందుకు కేంద్రం చొరవ చూపాలని కోరారు. అత్యంత క్లిష్ట సమయంలో నేతాజీ దేశం కోసం జీవించారని పిటిషనర్లు గుర్తు చేశారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో ఆయన చర్యలు ఎందరికో స్ఫూర్తినిచ్చాయని పేర్కొన్నారు. జపాన్ రాజధాని టోక్యోలోని రెంకోజీ ఆలయంలో ఉన్న నేతాజీ అస్థికలను స్వదేశానికి తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం ఓ బృందాన్ని ఏర్పాటు చేయాలని పిటిషనర్లు కోరారు.

## చిన్నదేశాల్లో మహమ్మారిపై పెరుగుతున్న చింత

### 64.32కోట్లకుపెరిగిన వైరస్ బాధితులు


### 66.26 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, నవంబరు 21:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు నేటికీ పెరుగుతూనే ఉన్నాయి. స్వల్పస్థాయిలో పెరుగుతున్నా చిన్న దేశాల్లో మరింతగా కలవరం వ్యక్తం అవుతోంది. వ్యాక్సిన్ అంతగా లేని దేశాలయితే మళ్లీ ఎక్కడ మరోవేవ్‌గా మారుతుందోనన్న ఆందోళన పెరుగుతోంది. ప్రపంచదేశాల్లో సోమవారం నాటికి 64.32 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.26 లక్షలమందిచనిపోయారు. మరో 36,118 మంది పరిస్థితి విషమించింది. రికవరీలు 62.24 కోట్లవరకూ నమోదుకాగా మరో 1.41 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.68 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.56 లక్షలమందిచనిపోయారు. మరో 7634 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలో 23.12 కోట్లకుపైగా నమోదుకాగా మరో 36.25 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.87 కోట్లమందికికరోనాసోకి 15.61 లక్షలమంది చనిపోయారు. మరో 7928 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.42కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.51 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో 19.72 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.95 లక్షలమంది చనిపోయారు. మరో 9462 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.93 లక్షలవరకూ నమోదుకాగా మరో 64.43 లక్షలమందిపరిస్థితి ఇప్పటికీ సీరియస్‌గా ఉంది. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.48 కోట్లమందికిపైగా కరోనాసోకి 13.34 లక్షలమందిచనిపోయారు. మరో 10,131 మందికి సీరియస్‌గా ఉంది.



## స్టేషన్‌లోకి దూసుకొచ్చిన గూడ్స్ రైలు - ముగ్గురు మృతి

**భువనేశ్వర్, నవంబరు 21:** ఒడిశా రాష్ట్రంలోని జాజ్‌పూర్ జిల్లా కొరాయి రైల్వేస్టేషన్‌లో ఘోర ప్రమాదం జరిగింది. ఓ గూడ్స్ రైలు అదుపుతప్పి ప్లాట్‌ఫాం మీదకు దూసుకొచ్చింది. దీంతో 10 బోగీలు బోల్తాపడ్డాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు ప్రయాణికులు బోగీల కిందపడి మరణించారు. ప్రయాణికులు నిరీక్షించే గది సమీపంలో ఈ ప్రమాదం చోట చేసుకోవడంతో రైలు బోగీల కొంద మరికొంతమంది ఉండవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ప్రమాదంతో రైల్వే స్టేషన్ కూడా దెబ్బతింది. ఘటనా స్థలంలో సహాయక బృందాలు సహాయక చర్యలను ముమ్మకంగా చేపట్టాయి. గాయపడిన పలువురిని సమీపంలోఇన ఆస్పత్రులకు తరలించారు. ఈ ప్రమాదం కారణంగా ఆ మార్గంలో వెళ్లే పలు రైళ్లు తాత్కాలికంగా రద్దయ్యాయి. మరోవైపు ఈ ప్రమాదం కారణంగా రైల్వేస్టేషన్‌లో ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి కూడా కొంతభాగం కూలిపోయింది. రైలు ప్రమాద ఘటనపై ఒడిశా సిఎం నవీన్ పట్నాయక్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను సిఎం ఆదేశించారు.




## హైవేపై ఒకే ప్రమాదంలో 48 వాహనాలు ధ్వంసం

### 38 మందికి గాయాలు

**పుణె, నవంబరు 21:** పూణెలో రహదారిపై జరిగిన ప్రమాదంలో ఏకంగా 48 వాహనాలు ధ్వంసం అయ్యాయి. ఈ ప్రమాదంలో 38 మంది గాయపడ్డారు. ఈ ప్రమాదంతో పుణె, బెంగళూరు రహదారి మొత్తం బ్లాక్ అయిపోయింది. దీనికంతటికీ ఓ ఆయిల్ ట్యాంకర్ కారణమైంది. పూణెలోని నవాలే బ్రిడ్జి వద్ద ఈరోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా వచ్చిన ఓ ఆయిల్ ట్యాంకర్ అదుపు తప్పి ముందున్న వాహనాలపైకి దూసుకెళ్లింది. దాంతో ట్యాంకర్‌లోని ఆయిల్ లీక్ అయి రోడ్డు మీద పడింది. దాని కారణంగా మరిన్ని వాహనాలు రోడ్డుపై పట్టుకోల్పోయి ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఒకేచోట పదుల సంఖ్యలో వాహనాలు ధ్వంసం అవగా 30 మందికి గాయాలయ్యాయి. పలువురికి తీవ్ర గాయాలు అవడంతో ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో కిలో మీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. పూణె మెట్రోపాలిటన్ ప్రాంత అభివృద్ధి సంస్థ అధికారులు ఘటన స్థలానికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. ఆయిల్ ట్యాంకర్ లారీ బ్రేకులు ఫెయిల్ అవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తున్నది. చాలా కార్లు వాటి ముందున్న కంటైనర్ల కిందకి చొచ్చుకుపోయి నుజునుజ్జు అయ్యాయి. ఈ ప్రమాదాన్ని చిత్రీకరించిన కొందరు ఆ వీడియోను నెట్ లో షేర్ చేశారు.

## కులాంతర వివాహంచేసుకుందని కుమార్తెను కాల్చి చంపిన కిరాతక తండ్రి

**న్యూఢిల్లీ, నవంబరు 21:** ఉత్తరప్రదేశ్‌లోని మథురా యమునా ఎక్స్‌ప్రెస్‌వే పక్కనే ఒక స్యూట్‌కేసులో యువతి మృతదేహం గుర్తించిన కేసులో ఆమె తండ్రే కుమార్తెను హత్యచేసినట్లు పోలీసులు గుర్తించారు. ఆయుషిచౌదరి తల్లితండ్రులు ఈకేసులో హత్యచేసారన్న అభియోగాలపై అరెస్టుచేసినట్లు మథుర ఎస్‌పి తెలిపారు. నితేష్ యాదవ్ తన కుమార్తెను కాల్చి చంపాడని, తనకు తెలియకుండా తనకు చెప్పకుండా కొద్దిరోజులు బయటికి వెళ్లిందన్న ఆగ్రహావేశాలే ఈ ఘాతుకానికి ఒడిగట్టేలాచేసాయన్నారు. అంతేకాకుండా మరొక కులానికి చెందిన వ్యక్తిని వివాహంచేసుకుందని, దీనివల్ల రాత్రుళ్లు పొద్దుపోయేవరకూ ఇంటికి రావడంలేదని తండ్రికి కోపంగా ఉందని పోలీసులు విచారణలో తేల్చారు. ఆయుషి చౌదరి ఢిల్లీలో బిసిఎ చదువుతోంది. స్యూట్‌కేసును రికవరీచేసిన తర్వాత పోలీసులు ఫోన్లను ట్రాకింగ్‌చేయడం ప్రారంభించారు. సిసిటివి ఫుటేజి, సోషల్‌మీడియా తనిఖీలతోపాటు ఢిల్లీలో కూడా పోస్టర్లను వేసారు. ఈ మహిళ ఎవరన్న అంశంపై విస్తృత ప్రచారంచేసారు. ఒక గుర్తుతెలీని కాల్‌ద్వారా ఆదివారం ఉదయం ఆమె వివరాలు తెలిసాయి. ఆ తర్వాత



ఆమె తల్లి, సోదరుడు ఫోటోలద్వారా ఆమెను గుర్తుపట్టారు. దక్షిణఢిల్లీలోని బాదర్‌పూర్‌లో తండ్రి నివసిస్తున్నాడు. ఆతడిని వెంటనే అదుపులోకి తీసుకుని పోలీసులు ప్రశ్నించారు. అంతేకాకుండా మృతదేహాన్ని గుర్తించేందుకు కూడా తీసుకెళ్లారు. పోలీసు దర్యాప్తులు ఆయుషి తనకులం కాని వేరొక కులానికి చెంది, ఛాత్రపాల్ అనే వ్యక్తిని పెళ్లిచేసుకుందని తన కుటుంబానికి తెలియకుండా వివాహంచేసుకున్నట్లు తండ్రినుంచి సమాచారాన్ని రాబట్టారు. ఆమె నిర్లక్ష్య వైఖరి, తరచూ లెక్కలేని తనాన్ని తల్లితండ్రులు భరించలేకపోయారు. ఆమెను తన లైసెన్సు ఉన్న తుపాకితోనే ఆయుషిని కాల్చిన తండ్రి నితేష్‌యాదవ్ ఆమె శరీరాన్ని ఒక సూట్‌కేసులో ప్యాక్‌చేసి మథురాలో విసిరివేసాడు. ఒక పెద్ద ఎర్రటి సూట్‌కేసులో ప్లాస్టిక్‌సంచిలో ప్యాక్‌చేసి యమునా ఎక్స్‌ప్రెస్‌వేవద్ద గుర్తించామని మథుర పోలీసులు తెలిపారు. యుపిలోని గోరఖ్‌పూర్‌కు చెందిన బాలుని గ్రామంలో ఈకుటుంబం నివసించేదని తర్వాత రాజధాని ఢిల్లీకి మకాం మార్చారని, అక్కడే నితీష్‌యాదవ్‌కు ఉపాధి లభించిందని పోలీసులు తెలిపారు.



## ప్రియురాలిని చంపి ముక్కలుచేసిన శాడిస్టు ప్రియుడు


**ఆజమ్‌ఘర్, నవంబరు 21:** తన స్నేహితురాలిని చంపి ముక్కలుచేసిన కేసులో ప్రియుడు ప్రిన్స్‌యాదవ్ పోలీసులనుంచి తప్పించుకోబోతుండగా ఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు. పోలీసులు జరిపిన కాల్పుల్లో ప్రిన్స్ యాదవ్‌కు తలలో బుల్లెట్ గాయంతో మృతిచెందాడు. ప్రిన్స్ తన ప్రియురాలిని చంపి ముక్కలుచేసిన సంఘటనలో ఆమె తలను రాబట్టేందుకు నిందితుడిని స్పాట్‌కు తీసుకునివెళ్లారు. ఆసమయంలో తప్పించుకోబోతున్న ప్రిన్స్‌యాదవ్‌ను పదేపదే హెచ్చరించినా ఫలితం లేకపోవడంతో కాల్పులుజరపాల్సి వచ్చిందిన పోలీసులు తెలిపారు. దేశవాళీ తుపాకిని ఒకదానిని గుర్తించామని, ఆపిస్టోలుతో పోలీసులను బెదిరించాడని కస్టడీనుంచి తప్పించుకోవాలనిచూసినట్లు పోలీసులుతెలిపారు. ఈనెల 15వ తేదీ కొందరు స్థానికులు పాశ్చిమి గ్రామంలోని ఒక బావిలో మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు తెలిపారు. ఆరాధన అనే మహిళగా పోలీసులు గుర్తించారు. ఆమెమృతదేహం నగ్నంగా కనిపించింది. రెండు మూడు రోజులుగా బావిలో పడి ఉందని ఎస్‌ఫి అనురాగ్ ఆర్య వెల్లడించారు. ఢిల్లీలో ఆఫ్తాబ్‌కేసు విచారణకొనసాగుతున్న తరుణంలోనే అదేతరహా కేసు ఒకటి మళ్లీ వెలుగులోకి వచ్చింది. అయితే ఈకేసులో యాదవ్ తన తల్లితండ్రులు, సోదరుడు కుటుంబసభ్యులతో ఆరాధనను చంపాలని నిర్ణయించుకున్నారని ఆమె వేరొకరిని పెళ్లిచేసుకుందన్న కక్షతోనే హత్యచేసినట్లు తేలింది.

## చిక్‌మగళూరులో ఎమ్మెల్యేపై దాడి

### పరామర్శలకు ఆలస్యంగా వచ్చారని

# గ్రామస్తుల ఆగ్రహం

**బెంగళూరు, నవంబరు 21:** ఏనుగు దాడిలో జనం ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహించారు. మృతదేహంతో ఆందోళన చేస్తున్న గ్రామస్థులను పరామర్శించేందుకు ఎమ్మెల్యే వచ్చారు. అయితే ఇంత ఆలస్యంగా రావడమేంటని మండిపడ్డ జనం సదరు ఎమ్మెల్యేను తరిమికొట్టారు. పోలీసులు కల్పించుకుని అతికష్టం మీద ఎమ్మెల్యేను జనం బారి నుంచి కాపాడారు. కర్ణాటకలోని చిక్క మగ ళూరులో చోటు చేసుకుందీ



ఘటన. చిక్కమగళూరు చుట్టుపక్కల ప్రాంతంలో ఇటీవల ఏనుగుల దాడులు పెరిగిపోయాయి. తరచుగా ఏనుగుల బారిన పడి జనం చనిపోతున్నారు. ఏనుగుల బెడద నుంచి తమను కాపాడాలంటూ గ్రామస్థులు అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయింది. తాజాగా మరో మహిళపై ఏనుగు దాడి చేసి చంపేసింది. దీంతో ఆగ్రహించిన గ్రామస్థులు మృతదేహంతో ఆందోళనకు దిగారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు స్థానిక ఎమ్మెల్యే, బిజెపి నేత ఎంపి కుమారస్వామి గ్రామానికి వచ్చారు. అయితే జనం చనిపోతున్నా పట్టించుకోరా? మృతదేహంతో తాము ఉదయం నుండి ఆందోళన చేస్తుంటే తీరిగ్గా సాయంత్రానికి వస్తారా అని జనం ఎమ్మెల్యేను నిలదీశారు. ఎమ్మెల్యే కూడా అంతే తీవ్రంగా బదులివ్వడంతో మాటా మాటా పెరిగింది. రెచ్చిపోయిన జనం సదరు ఎమ్మెల్యేపై దాడి చేశారు. ఊళ్లో నుంచి తరిమికొట్టారు. ఈ లోపు అక్కడికి చేరుకున్న

# తూర్పు మండలాల్ని వణికిస్తున్న అల్పపీడనాలు, తుఫాన్లు

## వర్షం అంతంత మాత్రమే! - సాధారణ వర్షపాతం కూడా లేదు

**శ్రీకాళహస్తి, నవంబర్ 21 ప్రభాతవార్త:** జిల్లాలోని తూర్పు మండలాలతో వరుస తుఫాన్లు వణికిస్తున్నాయి. బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రకటనలు భయభ్రాంతుల్ని చేయగా వర్షం మాత్రం ముసారతోనే సరిపెడుతుంది. ఈ నెల మొదటి వారం తుఫాను కుదిపేస్తుందని ఆశించిన రైతులకు నిరాశ మిగిల్చింది. తుఫానుకు సంబంధించి వాతావరణ శాఖ ప్రకటించటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. శ్రీకాళహస్తి పరిధిలోని లోతట్టు ప్రాంతాల జనాన్ని చైతన్యం చేస్తూ అధికారులు అప్రమత్తమయ్యారు. ఆదివారం నుంచే ఇటు రెవెన్యూ, అటు మున్సిపాలిటి లోతట్టు ప్రాంతాల్ని గుర్తించటం సమస్యాత్మక ప్రాంత ప్రజల్ని రక్షణకేంద్రాలకు తరలించటంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు కదిలారు.



వరినాట్లు వేసేందుకు నారుమడులను తీసుకెళ్తున్న వ్యవసాయకూలీలు

సాధారణంగా రుతుపవనాల వల్ల నవంబర్ మాసంలో భారీ వర్షలు కురుస్తాయి. అయితే రుతుపవనాల వర్షాలకు తోడు తుఫాన్లు ఏర్పడ్డటంతో చెరువులు నిండేవి. ఈ ఏడాది అక్టోబర్ మాసంలో సాధారణ సగటు వర్షపాతం కన్నా తక్కువ నమోదైంది. 232 మి.మీలకు గాను కేవలం 88 మి.మీలు మాత్రమే నమోదైంది. నవంబర్ మాసంలో ఏం చేస్తుందో అని రైతాంగం ప్రశ్నార్థకంగా మారింది. ఆదివారం ఉదయం నుంచి తుఫాను ప్రభావం కనబడుతుంది. ముసార వర్షం కురుస్తుంది. గత వారం కురిసిన వర్షాలతో మున్సిపల్, ఆర్అండ్‌బి రోడ్లు ధ్వంసమయ్యాయి. కోలుకోక ముందే మరమ్మత్తులకు నోచుకోక ముందే మళ్ళీ తుఫానుతో ఏం జరుగుతుందో అని ఆందోళన చెందుతున్నారు. సోమవారం ఉదయం నుంచి ముసారతో పాటు 'చలిపులి' వణికిస్తుంది. వాతావరణం చల్లగా మారింది. అన్నదాతల ఆందోళన: శ్రీకాళహస్తి పరిసరాల్లో నవంబర్ మాసం మొదటి వారం నార్లు పోసుకొని నాట్లు వేయటం ఆనవాయితి. ఈ ఏడాది అక్టోబర్ మాసంలో సక్రంగా వర్షాలు కురవకపోవటంతో కొందరు రైతులు నార్లు పోసుకోలేదు. నవంబర్ మొదటి వారంలో ఎడతెరపిలేని వర్షాలు కురుస్తాయని భావించారు. కానీ అల్పపీడనం కూడా మొహం చాటేసింది. దాంతో నార్లు వేసుకోలేదు. అక్టోబర్ చివరి వారంలో నార్లు పోసిన రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. నార్లు పోసుకోవాలంటే అదును దాటిపోతుంది. నాణ్యమైన విత్తనాలు దొరకాలంటే అన్వేషించాల్సి ఉంటుంది. ఇక రైతులు కష్టపడి పండించిన బుడ్డోడ్లు ధరలు తమ వద్ద ఉన్నపుడు బస్తా రూ.800లు దాట లేదు. రైతులు మిల్లర్లు, వ్యాపారులకు ధారబోసారు. ప్రస్తుతం రైతుల వద్ద పంట లేదు. దాంతో ప్రస్తుతం ధర రూ.1300లు పలుకుతుంది. మార్కెట్లో బియ్యం ధరలకు కూడా రెక్కలొచ్చాయి. తుఫాన్లే శరణ్యం: తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాలు నెల్లూరుజిల్లా సరిహద్దులుగా ఉంది. అంతేకాకుండా తమిళనాడుకు సమీపంలో ఉంది. ఒకప్పుడు రుతుపవనాలతో కళ కళ లాడే వ్యవసాయం నేడు వర్షం తుఫాన్లపై ఆధారపడింది. తుఫాను ఏర్పడినపుడల్లా ఈ ప్రాంతాలు భయంతో వణికిపోతాయి. తుఫాను గండం నెల్లూరుకు సమీపంలో కేంద్రీకృతం కావటంతో ఈ రెండు నియోజకవర్గాల ప్రజలు భయభ్రాంతులౌతున్నారు. దీనికి తోడు వాతావరణ శాఖ పదే పదే హెచ్చరిస్తున్నారు. అప్రమత్తంగా ఉండండని, అవసరమైతే తప్ప ఇళ్ళ నుంచి బయటకు రావద్దని హెచ్చరిస్తుండటంతో భయం గుప్పిట్లో ఉన్నారు. స్థానిక అధికారులు అప్రమత్తమయ్యారు.

# ఘనంగా ప్రపంచ మత్స్యకార వేడుకలు

## కులమతాలకు అతీతంగా కార్తీక వనసమారాధన



**యానాం, నవంబర్ 21, ప్రభాతవార్త బ్యూరో:** యానాం నియోజకవర్గం యానాం అగ్నికుల క్షత్రియ సంక్షేమ సేవా సంఘం, మల్లాడి అభిమాన సంఘం ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్‌గాంధీ బీచ్లో ప్రపంచ మత్స్యకార దినోత్సవం, కార్తీక వనసమారాధన కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పుదుచ్చేరి ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కుల మతాలకు అతీతంగా యానాం ప్రజలందరూ ఒక్కచోట చేరి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించుకోవాలనే ఆలోచన ఎప్పటినుంచో ఉందని, అది ఈరోజు నెరవేరిందన్నారు. ఇదే విధంగా ప్రతీ ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన కోరారు. ముందుగా ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని దైవంగా భావించే గోదావరి మాతకు పసుపు కుంకుమలతో పూజలు నిర్వహించారు. నిత్యం గోదావరిలో వేటకు వెళ్ళే బోటులు, పడవలను రంగు రంగుల జండాలతో ముస్తాబు చేసి గోదావరిలో మత్స్యకారులు విన్యాసాలు నిర్వహించారు. అనంతరం ఎన్ఇసి జట్టి వద్ద ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందర్ని అలరించాయి. యానం నియోజకవర్గం నలుమూలల నుండి అధిక సంఖ్యలో ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మల్లాడి శామ్యూల్, కోన కొండబాబు, ముదునూరి సహ దేవరాజు, కాపగంటి ఉమా శంకర్,, కోనా వెంకన్నబాబు, గొర్రెల శ్రీనివాస్, కోన రామచంద్రరావు, మల్లాడి విష్ణు, మాజేటి సత్య భాస్కర్, మొలగజ్జిల ఆనందరావు, మట్టపర్తి గణేష్, గిడ్ల చంద్రరావు, చీకట్ల సత్యనారాయణ, శేరు కృష్ణ, పాల్గొన్నారు.

# ఉత్తమ మెరైన్ జిల్లా పురస్కారాన్ని అందుకున్న నెల్లూరు జిల్లా కలెక్టర్

**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 21, ప్రభాతవార్త:** మత్స్య, ఆక్వా సాగు రంగాల్లో ఉత్తమ పనితీరు కనబరిచినందుకు జాతీయ స్థాయిలో శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాకు లభించిన ఉత్తమ మెరైన్ జిల్లా పురస్కారాన్ని జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు అందుకున్నారు. సోమవారం ఉదయం డామన్‌లోని స్వామి వివేకానంద ఆడిటోరియంలో జరిగిన ప్రపంచ మత్స్య దినోత్సవ కార్యక్రమంలో కేంద్ర మత్స్య పశు సంవర్ధక పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ కార్యదర్శి జితేంద్రనాథ్ స్విన్ చేతుల మీదుగా ఉత్తమ మెరైన్ జిల్లా పురస్కారాన్ని కలెక్టర్ అందుకున్నారు. ఈ పురస్కారం కింద మూడు లక్షల రూపాయల నగదు బహుమతి, ప్రశంసాపత్రం అందజేసి జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబును ఘనంగా సత్కరించారు. 2021-22 సంవత్సరానికి గాను మత్స్య సంపద ఉత్పత్తి, వ్యవస్థీకృత సమగ్ర అభివృద్ధి, రిజర్వాయర్లు, చెరువుల్లో చేపల పునరుత్పత్తి, ఆక్వా మెరైన్ కల్చర్‌లలో సమగ్ర ఆధునిక పద్ధతుల్లో రొయ్యలు, చేపల సాగు, ఫిష్ లాండరింగ్, డ్రెస్సింగ్ సెంటర్ల నిర్మాణం, మార్కెటింగ్, ప్రాసెసింగ్ యూనిట్ల నిర్వహణ, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం తదితర అంశాల్లో దేశంలోనే ఉత్తమ పనితీరు కనబరిచినందుకు జిల్లాకు ఈ అరుదైన జాతీయ పురస్కారం లభించింది.

కలెక్టర్ వెంట మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.నాగేశ్వరరావు, అసిస్టెంట్ డైరెక్టర్ పి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న కలెక్టర్ చక్రధర్‌బాబు

# రాష్ట్రానికి ఇదేంఖర్మ? రైతుల ఆవేదన

## 5వేల ఎకరాలకు 25 కోట్లు నష్టం

## రైతన్నలను ప్రభుత్వం ఆదుకోవాలి

### టిడిపి నేత పిజెఆర్

**అనంతపురం, నవంబర్ 21 ప్రభాతవార్త బ్యూరో:** పత్తిపంటలో రైతన్నలు ఎక్కువగా నష్టపోయారని పిజెఆర్ సోషల్ సర్వీసెస్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొన్నారు. గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలం గజరాంపల్లి గ్రామంలో పత్తి పంటలో నష్టపోయిన రైతన్నల పొలాల్లోకి వెళ్లి పరామర్శించారు. పెరుమాళ్ల జీవానందరెడ్డి రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు మర్రిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. గడపగడపకు తిరుగుతున్న ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి గడపలో ఉంటున్న వారికి ముద్ద దిగేలా ఆకలి తీరుస్తున్న రైతన్నలందరూ ఈ రోజు కన్నీరు కారుస్తున్నారన్నారు. రైతుల అందరికీ చేయూతనందించాలని ఆలోచన కూడా మీకు రాకపోవడం చాలా బాధగా ఉందన్నారు. గడపగడపకి తిరిగేటప్పుడు కారు ఇంటి దగ్గరికి పోతేనే గడపగడపకి వెళ్తారా అన్నారు. పొలాల్లోకి ఎందుకు రారన్నారు. మరి రైతుల ప్రభుత్వం అని చెప్పుకునే వైసీపీ వారు రైతుల పార్టీ పెట్టుకునిరైతులను మోసం చేస్తున్నారన్నారు. పాదయాత్రలో అందరికీ ముద్దులు పెడుతూ జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అవుతున్నా ఇంత వరకు ఎక్కడే గాని గిట్టుబాటు ధర కల్పించ లేదన్నారు. రైతన్నలు అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటుంటే ఇవి ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డికి కనిపించలేదా అన్నారు. రైతుల కష్టాలు ఇంత వరకు ఎమ్మెల్యే ఎందుకు పట్టించు కోలేదన్నారు. రైతే వెన్నెముఖ అంటారు. కానీ ఆ రైతు వెన్నెముఖను ఈ వైసీపీ ప్రభుత్వం నడ్డివిరిచిందన్నారు. పామిడి మండలంలో ఐదు వేలెకరాల పత్తి కి దాదాపు 25 కోట్లు నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నాసిరక విత్తనాలు అమ్మి రైతులను మోసం చేసి వచ్చిన వాటిలో కమిషన్ ఎమ్మెల్యే వాటా ఎంత కార్పోరేట్ వారి వాటా ఎంత అని ధ్వజమెత్తారు. నాసిరక విత్తనాలు వల్లే రైతులు ఎక్కువగా నష్టపోయారు అన్నారు. చంద్రబాబు నాయుడు చివరి అవకాశం అంటున్నది ఆయన కోసం కాదు మనందరికి ఒక అవకాశం ఇస్తున్నారు. చంద్రబాబునాయుడుని 2024లో ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. లేని పక్షంలో రాక్షస పాలన కొనసాగుతుందన్నారు. రైతన్నలందరూ జీవానందరెడ్డితో మాట్లాడుతూ.. కనీసం ఎకరాకి 40 వేల నుంచి 50వేల వరకు నష్టం వాటిల్లిందని నాసిరక విత్తనాలు వల్లే పంట నష్టం వచ్చిందని పండిన వాటికి తగిన గిట్టుబాటు ధర లేక కార్పోరేట్ వారు ఇచ్చే ధరలు సరిపోక కార్పోరేట్ వారిని ఎదిరించలేక రైతులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోక మాకి ఇదేం కర్మ పట్టింది ని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు మర్రిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జోన్‌ఫైవ్ ఇన్‌చార్జ్ తెలుగు రైతు కేశవరెడ్డి, జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి యుగంధర్ మారుతి వరప్రసాద్‌రెడ్డి, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌నాయుడు, ఆదినారాయణరెడ్డి, నాగవర్ధన్‌రెడ్డి, హనుమంతు రెడ్డి, హరికృష్ణరెడ్డి, వెంకటరామిరెడ్డి, కేశవరెడ్డి, సంజీవరెడ్డి, గ్రామ రైతన్నలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పెరుమాళ్ల జీవానందరెడ్డి

# నేడు స్వర్ణమ్మ హారతులకు విస్తృత ఏర్పాట్లు

## తుఫాను హెచ్చరికతో గుబులు - ఇఒ వికె సాగర్‌బాబు

**శ్రీకాళహస్తి,నవంబర్ 21 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం మాస శివరాత్రి సందర్భంగా జీవనది స్వర్ణముఖి నదిలో 'గంగా హారతులకు' సుముహూర్తంగా నిర్ణయించారు. వారం రోజులుగా ఇటు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరుతారక శ్రీనివాసులు, మరో వైపు ఇఓ వికెసాగరబాబు పరుగులు తీసి పర్యవేక్షించారు. ఏర్పాట్లు చేపట్టారు. స్వర్ణముఖి తీరాన్ని కన్నులు మిరుమిట్లు కొల్పునట్లు ముస్తాబు చేసారు. అయితే సోమవారం ఉదయం నుంచి తుఫాను హెచ్చరికలతో ఆందోళన చెందుతున్నారు. వేలాది మహిళలు వస్తారనే అంచనాలతో ఏర్పాట్లు చేసారు. అయితే మంగళవారం సాయంత్రం 7 గంటలకు హారతులని విస్తృతంగా ప్రచారం చేసారు. ఎం.ఎల్.ఏ ఆశాదీపం: గంగా హారుతులు: పుణ్యక్షేత్రంలో జీవనది స్వర్ణముఖి నదిలో 2019లో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వర్ణమ్మ' హారతులు రెండు సంవత్సరాలుగా కోవిడ్ నిబంధనలతో నిర్వహించలేదు. ఈ ఏడాది మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఈ నెల 22న నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సాగర్‌బాబు వివరించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పలు మార్లు ఆలయ అర్చకులతో చర్చించిన మీదట తేదీ ఖరారు చేసినట్లు వివరించారు. మాస శివరాత్రి పర్వదినాన నిర్వహించుటకు నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించారు. ప్రతిష్టాత్మకంగా స్వర్ణమ్మ హారతులు: శ్రీకాళహస్తీశ్వరాలయం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వర్ణమ్మ హారతులకు' విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వికె సాగర్‌బాబు సోమవారం తెలిపారు. ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఆలయం సారధ్యంలో ఈ నెల 22న స్వర్ణముఖి నదిలో హారతుల కార్యక్రమాల్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇక్కడ ధార్మిక కార్యక్రమాలకు పెద్దపీట వేయటానికి శాసనసభ్యులు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వారి సహచరులు ప్రణాళికలు రూపొందించారన్నారు. స్వర్ణమ్మ హారతులు శాసనసభ్యుని ఆకాంక్ష అన్నారు. ఈ నెల 22న మాస శివరాత్రి రోజు హారతుల కార్యక్రమాల్ని ఏర్పాటు చేసారన్నారు. వచ్చిన భక్తులు, ముఖ్యంగా మహిళా భక్తులు కార్తీక మాసంలో శివాలయంలో దీపం వెలిగించుటకు నదిలో హారతులివ్వటానికి ఎంతో ప్రాధాన్య ఇస్తారన్నారు. ఈ నేపధ్యంలో విస్తృతస్థాయి ఏర్పాట్లు చేపట్టామన్నారు. ఆలయానికి తమ అంచనాలకు మించి భక్తులు వస్తున్నారని వారికి సుదర్శనం, సత్వర దర్శనం కల్పించుటకు పలు సంస్కరణలు చేపట్టినట్లు వివరించారు. రద్దీ రోజుల్లో అందరికి దర్శనం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సోమవారం సాయంత్రం కూడా మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకానికి అంచనాలకు మించి భక్తులు హాజరయ్యారన్నారు. ప్రతి ఏడాది స్వర్ణమ్మకు పుష్కరాలే: సాధారణంగా నదులకు 12 సంవత్సరాల కొక మారు పుష్కరాలు నిర్వహించటం ఆనవాయితి. అయితే జీవనది స్వర్ణముఖి నదికి ప్రతి ఏడాది పుష్కరాలే అన్నట్లు నిర్వహించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసారని 2019లో ఒకసారి నిర్వహించారన్నారు. రెండేళ్ళ పాటు కోవిడ్ నిబంధనలతో స్వర్ణమ్మ హారతులు నిర్వహించలేకపోయామని ఈ ఏడాది నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. వేలాది మంది తరలి వచ్చినా ఎలాంటి ఇబ్బంది లేకుండా హారతులివ్వటానికి తిలకించటానికి అవకాశం కల్పించబడుతుందన్నారు. కార్తీక మాసంలో నదిలో దీపం వెలిగించాలన్న మహిళల మనోభావాలకు పెద్దపీట వేస్తున్నట్లు ఇఓ వివరించారు.



స్వర్ణముఖి నదిలో ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న చైర్మెన్

# బస్సులో ప్రయాణికుడు మృతి

## అతని వద్ద కోటి రూపాయలకు పైగా డైమండ్, బంగారు నగలు - కంపెనీ వారికి అందజేసిన పోలీసులు

**ప్రభాతవార్తప్రతినిధి - ఒంగోలు** చిత్తూరు నుండి ఒంగోలు మీదగా గుంటూరు వెళుతున్న బస్సులో బొబ్బా పవన్‌కుమార్ (41)లు అర్ధరాత్రి ప్రయాణిస్తూ మృతి చెందారు. ఈ విషయాన్ని కొరిశపాడు ప్రైవర్ ఇతను చనిపోయినట్లు గుర్తించి, 11.30గంటల ప్రాంతంలో అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టు మార్టం నిమిత్తం ఎస్.ఐ. ఎం.వి శివకుమార్ తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇది ఇలా వుండగా మృతి చెందిన బొబ్బా పవన్‌కుమార్, కిషన్ జ్యూవలరీ మార్కెటింగ్ సేల్స్‌మెన్‌గా మూడు సంవత్సరాలుగా పనిచేశాడు. గత మూడు నెలల నుండి గుంటూరు కంపెనీలో పనిచేస్తూ డైమాండ్ నెక్లెస్ తీసుకొని ఒంగోలు బిఎంఆర్ జ్యూవలరీ షాపుకు వెళ్లి వస్తువులను చూపించి రాత్రి 10గంటల సమయంలో విజయవాడ వెళుతున్న కనిగిరి డిపోకి చెందిన ఎపి27జడ్0227 బస్సులో ఎక్కి, ప్రయాణిస్తున్న సమయంలో రాత్రి 11గంటల ప్రాంతంలో ఛాతీ నొప్పి రావడంతో ప్రక్కనే వున్న ప్రయాణికుడు, డ్రైవరుకు తెలియపరచగా బస్సును ఆపి 108కి సమాచారం ఇచ్చారు అంబులెన్సు డాక్టర్ వచ్చి పరిశీలించి ఇతను మృతి చెందినట్లు తెలిపారు. వెంటనే మేదరమెట్ల ఎస్.ఐ. శివకుమార్‌కు తెలియపరచగా పోలీసులు వచ్చి మృతుడు ఫోన్‌ను పరిశీలించి చివరిగా ఎవరితో మాట్లాడాడని గుర్తించి ఆ నెంబరుకు ఫోన్ చేయగా ఇతను గోల్డ్ సేల్స్ మార్కిటింగ్‌లో పనిచేస్తాడని వివరాలు తెలిపారు. మృతుడు వద్ద బ్యాగును ప్రయాణికుల వద్దనే పోలీసులు తెరచి పరిశీలించారు. 47 డైమాండ్‌లతో కూడిన బంగారపు దండలు పోలీసులు గుర్తించారు. వీటి విలువ కోటి రూపాయలదాక వుండ వచ్చునని అంచనా వేశారు.



# గుంటూరులో విషాదం

## బాలుడి ప్రాణాలు బలిగొన్న ఎలుక




**గుంటూరు క్రైం, నవంబరు 21, ప్రభాతవార్త:** అప్పటి దాకా తల్లిదండ్రులతో కలసి ఆటపాటలతో ఉల్లాసంగా ఉన్న ఆ బాలుడు(6) కానరాని లోకానికి వెళ్లాడు. తన కుమారునికి ఏమైదోనని తెలుసుకునే లోపే సమయం గడచిపోయింది. ఓ ఎలుక అతని పాలిట మృత్యువుగా మారింది. వారికి మగ దిక్కుగా ఉన్న ఏకైక సంతానం లోకం విడిపోవడంతో తల్లిదండ్రులు తల్లిడిల్లిపోయారు. ఎలుక బాలుడు ప్రాణం తీసిన ఘటన ఇది. అది చనిపోవడంతో బాలుడు మృతికి కారణమైనది. వివరాల్లోకి వెళితే. గుంటూరు రూరల్ మండలం చల్లావారిపాలెం ఎస్టీ కాలనీకి చెందిన ఉసుర్తి నాగేశ్వరరావు ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తూ ఉంటాడు. అతనికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఇటీవల కుమార్తె మిస్సి అనారోగ్యానికి గురైనది. ఈ నేపథ్యంలో అతనితో పాటుగా భార్య లక్ష్మి, కుమారుడు ప్రభు దివ్యతేజ వైద్యశాలలో ఉండాల్సి వచ్చింది. మిస్సి ఆరోగ్యం కుదుట పడటంతో సుమారు 10 రోజుల తరువాత ఈనెల 19న ఇంటికి వచ్చారు. అనంతరం భార్యాభర్తలు ఇరువురూ ఇంటి పనులు చక్కపెట్టే పనిలో నిమగ్నమైనారు. ఒక్కసారిగా బాలుడు దివ్యతేజ వాంతులు చేసుకుంటూ అనారోగ్యానికి గురయ్యాడు. ఏమైందో తెలియక తికమకపడ్డారు. అదే సమయంలో ఇంటి నుంచి దుర్వాసన రావడాన్ని వారు గుర్తించారు. అంతా వెతగ్గా మంచి నీటి బిందెలో ఎలుక చనిపోయి ఉంది. వెంటనే ఆ నీటిని బయట పారబోశారు. బిందెలో నీటిని తాగావా? అంటూ కుమారుడిని ప్రశ్నించగా తాగానని బదులిచ్చాడు. వెంటనే బాలుడ్ని తీసుకొని చికిత్స నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లారు. బాలుడు పరిస్థితి విషమించడంతో వైద్యం అందించినా ఫలితం దక్కలేదు.

# గ్రాండ్ ట్రంక్ రైలు మార్గంలో పట్టాలు తప్పిన గూడ్స్

## పలు రైళ్ల రద్దు, మరికొన్ని దారి మళ్లింపు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 21 ప్రభాతవార్త:** గ్రాంట్ ట్రంక్ ప్రధాన రైలు మార్గంగా ఖ్యాతి గడించిన చెన్నై-హౌరా ప్రధాన రైలు మార్గంలో సోమవారం ఉదయం ఖాళీ వ్యాగన్లతో వెళ్తున్న ఓ గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. ఒరిస్సా రాష్ట్రంలోని జాజ్‌పూర్ జిల్లా కేంద్రానికి ఐదు కిలోమీటర్ల దూరంలోని, భద్రక్-కపిలాస్ రోడ్ సెక్షన్‌లో ఉన్న కొరాయి రైల్వే స్టేషన్లలో సంభవించిన ఈ ప్రమాదంలో దాదాపు పదవికి పైగా వ్యాగన్లు బోల్తాపడగ పలువురు మృత్యువాత పడ్డారు. దీంతో ఈ మార్గంలోని ఎగువ, దిగువ రైలు మార్గాలకు తీవ్ర అంతరాయం ఏర్పడటంతో ఈ మార్గంలో తిరిగే పలు రైళ్లను రైల్వే శాఖ రద్దు చేసింది. మరికొన్ని రైళ్లను ఖుర్దారోడ్ డివిజన్‌లోని ప్రత్యామ్యాయ రైలు మార్గాల ద్వారా మళ్లించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. రద్దైన రైళ్లు : షాలిమార్ నుంచి హౌరా వెళ్లే నెంబర్ 18045 ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, హౌరా నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 22863 వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేశారు. దారిమళ్లించిన రైళ్లు : వాస్కోడిగామా నుంచి హౌరా వెళ్లే నెంబర్ 18048 అమరావతి ఎక్స్‌ప్రెస్‌ను, చెన్నై నుంచి హౌరా వెళ్లే నెంబర్ 12840 హౌరా మెయిల్, చెన్నై నుంచి హౌరా వెళ్లే నెంబర్ 12841 కోరమాండల్‌ను కోటక్, అంగుల్ సాంబల్పూర్, జర్సుగూల మీదుగా మల్లించారు. డిబ్రూఘర్ టౌన్ నుంచి కన్యాకుమారి వెళ్లే నెంబర్ 15906 ఎక్స్‌ప్రెస్ రైలును హిజిలీ, టాటా నగర్, సయాఘర్, జఖాపూర్‌ల మీదుగా మల్లించారు. హౌరా నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 12703 ఫలక్‌నుమా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, పులేరియా నుంచి విలుపురం వెళ్లే నెంబర్ 22605 ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఖరగ్‌పూర్, టాటా నగర్, నయాఘర్, జఖాపూర్‌ల మీదుగా సికింద్రాబాద్ నుంచి హౌరా వెళ్లే నెంబర్ 12704 ఫలక్ నుమా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, తిరుపతి నుంచి హౌరా వెళ్లే నెంబర్ 20890 ఎక్స్‌ప్రెస్‌ను, బెంగుళూరు నుంచి హౌరా వెళ్లే నెంబర్ 12246 దురంతో సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను సాంభల్పూర్ల మీదుగా, బెంగుళూరు నుంచి హౌరా వెళ్లే నెంబర్ 12864 ఎక్స్‌ప్రెస్‌ను, బెంగుళూరు నుంచి జసిధి వెళ్లే నెంబర్ 22305 ఎక్స్‌ప్రెస్‌ను, చెన్నై నుంచి శాంత్రఘచ్చి వెళ్లే నెంబర్ 228.



# స్కిల్ ట్రైనింగ్ అండ్ జాబ్ ఫెయిర్ అడ్వయిజర్‌గా

## బాధ్యతలు స్వీకరించిన శ్రీధర్‌రెడ్డి

**విశాఖపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అడ్వయిజర్ (స్కిల్ ట్రైనింగ్ అండ్ జాబ్ ఫెయిర్) నియామకమైన గాది శ్రీధర్‌రెడ్డి అమరావతిలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పని చేస్తానని వివరించారు. యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించడం ద్వారా... పార్టీ పటిష్టానికి కృషిచేస్తానని వివరించారు. తనపై వున్న విశ్వాసాన్ని వమ్ము చేయకుండా... 2024 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం లక్ష్యంగా పనిచేస్తానని ఆయన వెల్లడించారు.





# ఎంపీ విజయసాయిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన మిలీనియం శ్రీధర్‌రెడ్డి

అల్లిపురం, నవంబర్ 21, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ స్కిల్ ట్రైనింగ్, జాబ్ ఫెయిర్స్ సలహాదారునిగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మిలీనియం శ్రీధర్‌రెడ్డిని నియమించిన తరువాత విజయసాయిరెడ్డి ఆశీర్వాదం తీసుకోవడమైనది. యువత-ఉద్యోగ కల్పనకు, ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని విజయసాయిరెడ్డి హితబోధ చేశారు. సీఎం నమ్మకాన్ని నిలబెడతూ ఆయన లక్ష్యం కోసం సైనికునిలా పనిచేస్తానని తెలిపారు.

## స్పందన అర్జీలను కాలపరిమితిలోగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ డా. ఏ.మల్లిఖార్జున**



విశాఖపట్నం, నవంబర్ 21 ప్రభాతవార్త

స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లిఖార్జున అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో స్పందన దరఖాస్తుల పరిష్కారంపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిటీషనర్లకు సమాధానం ఇచ్చే ముందు ఉన్నతాధికారలు క్షుణంగా పరిశీలించి మళ్లీ తిరిగి రాకుండా జాగ్రత్త వహించాలన్నారు. రీఓపెన్ పిటీషన్లు ఎందుకు వస్తున్నాయో చూసుకొని పరిష్కారంలో ఎటువంటి అశ్రద్ధ వహించరాదన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 8 ప్రాధాన్యత గల ఎస్‌డిజి సూచికలైన విద్య, తల్లి బిడ్డల సంక్షేమం, ఆరోగ్యం తదితర అంశాలపై ప్రగతిని మండల అభివృద్ధిపై పరిశీలన చేసి సమీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఇంటింటికీ హౌస్ హోల్డ్ సర్వే నిర్వహించి డేటాను సేకరించడం కోసం ప్రభుత్వం జిఎస్‌డబ్ల్యూఎస్ విభాగాన్ని నియమించిందన్నారు. వాలంటీర్లు సర్వే పూర్తి చేసిన తరువాత నిర్దేశించిన యాప్‌లో డేటాను అప్‌లోడ్ చేయాలన్నారు. ఈనెల 26వ తేదీ ఉదయం 11 గంటలకు జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో జనరల్ బాడీ మీటింగ్ ఉన్నందున అధికారులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లాపరిషత్ సి.ఈ.ఓ శ్రీరామమూర్తి కోరారు. అనంతరం జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాధన్ ప్రతేక ఓటరు పవరణ 2023 విశాఖపట్నం జిల్లా పోస్టరును ఆవిష్కరించారు. సోమవారం స్పందన కార్యక్రమంలో 200 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ హుస్సేన్ సాహెబ్, మున్సిపల్ అధికారులు, పోలీస్ అధికారలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# విశాఖ నుంచి విజయవాడకు వందే భారత్ ఎక్స్‌ప్రెస్






అల్లిపురం, నవంబర్ 21,ప్రభాతవార్త

విశాఖపట్నం నుంచి విజయవాడ వరకు హైస్పీడ్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను నడపాలని భారతీయ రైల్వే యోచిస్తోంది ప్రస్తుతం ఈ రెండు నగరాల మధ్య ప్రయాణ సమయం 12 నుంచి 14 గంటలు ఉండగా వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు అందుబాటులోకి వస్తే ఈ సమయం 8 గంటలకు తగ్గనుంది. మొదటిగా ఈ రైలు విశాఖపట్నం నుంచి విజయవాడ వరకు నడపబడుతుంది. ఆ తరువాత సికింద్రాబాద్ వరకు పొడిగించబడుతుంది. భారతీయ రైల్వేలు ప్రారంభ తేదీని ఇంకా ప్రకటించలేదు, విశాఖపట్నం, సికింద్రాబాద్ మార్గంలో ఇది ఆరో రైలు కొద్ది రోజుల క్రితం చెన్నై-మైసూర్ మధ్య రైలు సర్వీసులు ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభించారు. వైజాగ్-సికింద్రాబాద్ మధ్య వందే భారత్ రైళ్ళు నడపనున్నట్లు దక్షిణ-మధ్య రైల్వే తెలిపింది ప్రస్తుతం ఒక ర్యాక్ మాత్రమే అందుబాటులో ఉంది కాబట్టి రైలు మొదట విశాఖపట్నం నుంచి విజయవాడ నుంచి తిరుగు ప్రయాణంలో ఉండే ట్రై ట్రావెల్ నాలుగు గంటలకు తగ్గించబడుతుంది. విశాఖపట్నంలో ట్రాక్‌పై త్వరలో ట్రాయిల్ రన్ ప్రారంభించనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. వందేభారత్ రైలు సర్వీసులను తిరుపతి వరకు పొడిగించే అవకాశాలను కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. సికింద్రాబాద్ తిరుపతి నుంచి రైలు నడిపినట్లయితే విజయవాడ మిగతా11లో

## ఏపీ రెవెన్యూ శాఖ కీలక నిర్ణయం

**రిజిస్ట్రేషన్లకు ఆధార్ కార్డు తప్పనిసరి కాదు**

ప్రభాతవార్త, విశాఖపట్నం

రిజిస్ట్రేషన్లకు ఆధార్‌కార్డు తప్పనిసరి కాదని ఏపీ రెవెన్యూ శాఖ స్పష్టం చేశారు. డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ సమయంలో ఆధార్ కార్డు అవసరం లేదు. ఆధార్ కార్డు కోసం ఏ వ్యక్తిని ఇబ్బంది పెట్టకూడదని సబ్ రిజిస్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. ఆధార్ లేని కారణంతో రిజిస్ట్రేషన్లు ఆపరాదని ఆధార్‌కార్డు స్థానంలో ప్రత్యామ్నాయ విధానాలను పాటించాలని సూచించింది. ఒకవేళ ఆధార్ కార్డు అవసరమైతే ఆధార్ కార్డులో ఉన్న చివరి 4 అంకెలను వినియోగించుకోవాలని సూచించింది.

## స్కిల్ ట్రైనింగ్ అండ్ జాబ్ ఫెయిర్ అడ్వయిజర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీధర్‌రెడ్డి




విశాఖపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అడ్వయిజర్ (స్కిల్ ట్రైనింగ్ అండ్ జాబ్ ఫెయిర్) నియామకమైన గాది శ్రీధర్‌రెడ్డి అమరావతిలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని వివరించారు. యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించడం ద్వారా... పార్టీ పటిష్టానికి కృషిచేస్తానని వివరించారు. తనపై వున్న విశ్వాసాన్ని వమ్ము చేయకుండా... 2024 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం లక్ష్యంగా పనిచేస్తానని ఆయన వెల్లడించారు.

# ప్రజలకు ఉపయుక్తంగా 10 అంబులెన్స్‌లు

**- కొనుగోలుకు 2.5 కోట్లు వెచ్చిస్తున్న హెచ్‌పిసిఎల్ : జిల్లా కలెక్టర్ సమక్షంలో ఒప్పందంపై సంతకాలు**

ప్రభాతవార్త, విశాఖపట్నం



ప్రజలకు ఉపయుక్తంగా 10 అంబులెన్స్‌లను కొనుగోలు చేసి జిల్లా కలెక్టర్‌కు అందించడానికి హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ విశాఖ రిఫైనరీ ముందుకు వచ్చింది. రూ.2.5 కోట్ల వ్యయంతో వీటిని కొనుగోలు చేసి జిల్లా కలెక్టర్‌కు అందిస్తారు. దీనికి సంబంధించిన ఒప్పంద పత్రాలపై ఈ రోజు హెచ్‌పిసిఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇంచార్జి వి.ఆర్‌వి. రతన్ రాజ్ సమక్షంలో చీఫ్ జనరల్ మేనేజర్ కె.నగేష్ సంతకాలు చేశారు. ఒప్పందం పత్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లికార్జునకు అందజేశారు. ఒప్పంద పత్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లికార్జునకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ హెచ్‌పిసిఎల్ సంస్థ సామాజిక బాధ్యతగా అత్యవసర సమయాల్లో ప్రజలకు ఉపయుక్తంగా నిలిచే విధంగా అంబులెన్స్‌లను అందించడం మంచి పరిణామమన్నారు. హెచ్‌పిసిఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఇంచార్జి) వీఆర్‌వి రతన్ రాజ్ మాట్లాడుతూ అత్యవసర సమయంలో ప్రాణదాతగా నిలుస్తూ సకాలంలో రోగులకు వైద్య సహాయం అందించే దిశగా ఈ అంబులెన్స్‌లు నిలుస్తాయని, జిల్లా యంత్రాంగానికి తమవంతు సహాయంగా వీటిని సమకూర్చడం అమితమైన సంతృప్తిని ఇస్తోందని అన్నారు. హెచ్‌పిసిఎల్ సిజిఎం కె.నగేష్ మాట్లాడుతూ హెచ్‌పిసిఎల్ పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు సైతం ఉపయుక్తంగా నిలిచేవిధంగా మాల్కాపురం, గాజువాక తదితర ఈ ప్రాంతాల్లో కొన్ని అంబులెన్స్‌ను జిల్లా యంత్రాంగం కేటాయించాలని సూచించారు. తద్వారా స్థానిక ప్రజలకు అత్యవసర సమయాల్లో ఇవి ఉపయుక్తంగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జిఎం రామలింగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటరు సవరణ 2023

విశాఖపట్నం, నవంబర్ 21 ప్రభాతవార్త




నవంబర్ 11న ప్రచురితమైన ముసాయిదా ఓటరు జాబితాపై ధరఖాస్తులు, అభ్యంతరాలు డిసెంబర్ 8 వరకు తీసుకొనబడునని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాధన్ తెలిపారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో ప్రత్యేక ఓటరు సవరణ 2023 గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 19, 20 తేదీల్లో ప్రత్యేక ప్రచార దినాలు నిర్వహింపబడినవి తిరిగి డిసెంబర్ 3, 4 తేదీలలో మరలా ప్రత్యేక ప్రచార దినాలు నిర్వహించ బడుతుందన్నారు. 18 సంవత్సరాలు వచ్చిన యువత అందరూ వారి పేరు ఎన్‌విఎస్.ఇన్ నందు కానీ సమీపంలో వున్న తహశీల్దార్ లేక జోనల్ కార్యాలయ ంలో లేదా బూత్ లెవల్ అధికారులను సంప్రదించవలెనని తెలిపారు.

## వచ్చేనెల 11న ఆర్కే బీచ్‌లో 'రన్ టు రోడ్'

విశాఖపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త




వచ్చే నెల 11వ తేదీ ఉదయం ఆరు గంటలకు ఆర్కేబీచ్‌లో 'రన్ టు రోడ్'ను నిర్వహిస్తున్నట్టు రోటరీ క్లబ్ వైజాగ్ డైమండ్స్ అధ్యక్షులు రోటీరియన్ రాంబాబు వెల్లడించారు. సోమవారం ఓ హోటల్‌లో రోటరీ క్లబ్ వైజాగ్ డైమండ్స్ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ 'రన్ టు రోడ్'లో పాల్గొనే వారు... వంద రూపాయలను నామమాత్రం రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించడం ద్వారా పాల్గొనవలసిందిగా కోరారు. పేర్లను నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి టి షర్ట్‌తో పాటు స్నాక్స్,



దృవీకరణ పత్రం అందజేయడం జరుగుతుందన్నారు. గత జిల్లా రోటరీ ఇనిస్టిట్యూట్ ఛైర్మన్ రోటీరియన్ సిహెచ్ కిషోర్‌కుమార్ మాట్లాడుతూ, మొదటి సారిగా వచ్చే నెల 9 నుంచి 11 వరకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మన్యంలో పడిపోతున్న ఉష్ణోగ్రత

**చలి తీవ్రతతో మన్యం ప్రజలు**

పాడేరు, నవంబర్ 21,ప్రభాతవార్త

అల్లూరి జిల్లా ఏజెన్సీలో చలితీవ్రత పెరుగుతూ ఉష్ణోగ్రత పడిపోతూ ఉంది. చలితో పాటు మంచు సాయంత్రం నుంచి కురుస్తూ మరుసటి రోజు ఉదయం సుమారు 10 గంటల వరకూ సూర్యుడు కనిపించటంలేదు.దీంతో మన్య ప్రజలు చలి తీవ్రతకు తట్టుకోలేకపోతునా న్రు. అల్లూరి ఏజెన్సీలో చలి కాలం ప్రారంభం కావడంతో మన్య ప్రజలు స్వెట్టర్లు, జర్కీనీలు, మంకీ టోపీలు, శాలువాలు, మఫ్లర్లు ధరిస్తూ చలికి ఉపసమనం పొందుతునా న్రు.మన్యంలో ఎన్నడూ లేనివిదంగా ఈ ఏడాది చలి తీవ్రతం పెరుగుతూ వస్తూ ఉంది. చలి తీవ్రతతో పాటు మంచు కురుస్తుండటంతో ఏజెన్సీలో ఉన్న రహదారులు తడిచి ముద్దయ్యాయి. రోజూ వారి దిన చర్యల్లో భాగంగా ఇళ్ల నుంచి వచ్చే వారంతా స్వెట్టర్లు, జర్కీనీలు, మంకీ టోపీలు, శాలువాలు ధరిస్తూ చలికి దొరక్కుండా జాగ్రత్తలు తీసుకుంటుంన్నారు. గిరిజన మహిళలైతే ఇంటి పనులు అలాగే తాగునీరు తెచ్చుకోవడానికి సుదూరు ప్రాంతాలకు వెళ్లి చలిలో నీటిని తెచ్చుకుంటున్నారు. అల్లూరి జిల్లా ఏజెన్సీలో చలి తీవ్రత తగ్గిపోవడంతో పాటు ఉష్ణోగ్రత పడిపోతూ ఉంది. ఇదే కనుక యధావిదిగా కొనసాగితే ఉష్ణోగ్రత మరింత దారుణంగా పడిపోయే ప్రమాదం ఉందని పర్యావరణ శాస్త్రజ్ఞులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పాడేరు ఘాట్ రోడ్డులో అయితే మంచు పొగ తో పూర్తిగా రహదారిని కమ్మేయడంతో వాహన చోదకులు అలాగే ఆర్టీసి బస్సు డ్రైవర్లు చాలా అప్రమత్తంగా ఉంటూ రహదారి క్లీయరెన్స్ లేక ఫ్లడ్‌లైట్లు వేసుకుంటూ జాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తున్నారు. ఒకవేళ వాహన చోదకులు నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలకు అవకాశం కల్పించే వారవుతారు. లైట్లు వేసుకుంటూ వచ్చినా దగ్గరకు వచ్చే వరకూ ఎదురుగా వచ్చే వాహనాలు లేదా మనుషులు కనిపించే పరిస్థితులు మన్యంలో పొగమంచు కారణంగా నెలకొని ఉన్నాయి. మన్యంలో స్కూల్స్ వెళ్లే విద్యార్థులు చలిలోనే వెళుతున్నారు. ద్విచక్రవాహన దారులైతే క్యాంపులకు వెళ్లాలనుకుంటే జర్సీనీలు చేతులకు గ్లౌవ్‌జులు ధరించి హెల్మెట్ పెట్టుకుంటూ క్యాంపులు వెళుతున్నారు. ద్విచక్రవాహన దారులకు మాత్రం ఎదురెదుగా వచ్చే వాహనాలు మంచుకు కనిపించకపోవడంతో అప్రమత్తంగా ఉంటూ లైట్లు వేసుకుంటూ వెళుతున్నారు. ఏదిఏమైనా అల్లూరి జిల్లా మన్యంలో చలితీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రజలు చలికి ఇబ్బందులు పడుతున్నారు.



## అడవివరం శాఖ గ్రంథాలయంలో ముగిసిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



సింహాచలం, ప్రభాతవార్త

ఎందరో మహానుభావులు కృషి వలన మనం గ్రంథాలయంలో చదువుకొనటమేగాక ఎన్నో ఉన్నత ఉద్యోగాలు పొందగలుగుతున్నామని అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచర్ల. హరిసర్వోత్తమరావు, లాంటి వ్యక్తుల కృషి వల్ల, దాసరి సోమరాజు లాంటి వారి దాతృత్వం వలన మనకు ఈ గ్రంథాలయంలో చదువుకునే అదృష్టం దక్కిందని 98వ వార్డు కార్పొరేటర్ పిసిని. వరహానరసింహం అన్నారు. అడవివరం గ్రంథాలయంలో సోమవారం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. గ్రంథాలయ ఉద్యమానికి పాటుపడిన యోధులకు ధన్యవాదాలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణపై కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థలదాత దాసరి సన్యాసిశెట్టి మాట్లాడుతూ తమ స్థలం ఈ రోజు ఎందరికో విజ్ఞాన దీపాలు వెలిగించడం తనకు ఓంతో ఆనందం కలిగిస్తుంది. రీడర్స్ ఫోరం అధ్యక్షుడు బిబి రాజేంద్రప్రసాద్ మాట్లడుతూ సహస్ర దీపాలు వెలిగించడం కన్నా శాస్త్రవిజ్ఞాన దీపాలు వల్ల ఎందరో ప్రజలు ఆనందంతో ఆరోగ్యంతో వెలిసిండగలరని అన్నారు. విజ్ఞానం కోసం గ్రంథాలయంకు రావాలన్నారు. కల్యాణి మెరిట్ ఆసుపత్రి వైద్యులు ఐ.కృష్ణంరాజు, బి.సత్యనారాయణ ,ప్రసంగించారు. తర్వాత వివిధ పోటీల విజేతలకు కార్పోరేటర్ బహుమతులు అందజేశారు. లైబ్రేరియన్ ఎన్.వి.నరసింహం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల విద్యార్థులు భాను, మధు, శంకర్, వర, హరిష్ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రవేత్తలతో నవోదయ విద్యార్థుల ముఖాముఖీ



పిఎంపాలెం నవంబర్ 21 ప్రభాతవార్త

కొమ్మాది, జవహర్ నవోదయ విద్యాలయలో సోమవారం ముంబాయి బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ నుండి వచ్చిన శాస్త్రవేత్తలతో నవోదయ విద్యార్దుల ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయుడు గరిమెళ్ల నాగేశ్వరరావు శాస్త్రవేత్తలు తత్సత్ ద్వివేది, స్పర్ష శర్మలను విద్యార్దులకు పరిచయం చేయగా ప్రిన్సిపాల్ కె.సంజయ్ పరమాణు జ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించారు. శాస్త్రవేత్తలు ఇరువురు విద్యార్దులకు అణుశక్తి వలన కలిగే లాభాల గురించి వివరించారు. ఆరోగ్యం, విద్యుత్ వ్యవసాయం రంగాలలో అణుశక్తి పాత్రను వివరించారు. విద్యార్దులకు పలు ఆశక్తికరమైన వీడియోలు చూపించి, క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. విద్యార్దులు అడిగిన పలు ఆసక్తికరమైన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ముంబాయికి ప్రతిష్టాత్మక సంస్థనుండి శాస్త్రవేత్తలు వచ్చి విద్యార్దులకు అవగాహన కలిగించడం అభినందనీయమన్నారు. . శాస్త్రవేత్తలు ప్రిన్సిపాల్‌కు ఒక ప్రశంసా పత్రం, జ్ఞాపికలు అందజేసారు. అనంతరం ప్రిన్సిపాల్ శాస్త్రవేత్తలకు జ్ఞాపికలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాంతారావు, నీలాప్రసాద్ పాల్గొన్నారు.

## జట్టపురెడ్డి తునిలో రూ. 20 లక్షలతో డ్రైనేజీ పనులు ప్రారంభం



కశింకోట, నవంబరు 21,ప్రభాతవార్త

రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్‌నాథ్ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇచ్చిన వాగ్దానం మేరకు జే.తునిలో 20 అక్షల సి.సి డ్రైనేజి పనులు సోనిక సర్పంచ్ కోన అరుణ నాగేశ్వారావు సోమవారం ప్రారంభించారు. నర్సింగపల్లిలో 10 లక్షల అభివృద్ధి పనులు, జే.తునిలో 10 లక్షల అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సేనాపతి లలితనారాయనరావు మాజీ పాలసంఘ అధ్యక్షులు కోన వీరవెంకట సత్యనారాయణ, ఆర్.డబల్‌యు.ఎస్.ఏ.ఇ పావని పంచాయితీ సభ్యులు శివరాత్రి నూకరాజు, ఊడి వెంకట లక్ష్మి, కొండ్ర నాగబాబు,గొంతిన లోకేశ్వరరావు, మజ్జి గణేష్, స్కూల్ కమిటి చైర్మన్ సేనాపతి బాబురావు పాల్గొన్నారు.

## కాశీ విశ్వేశ్వరునికి ప్రత్యేక అభిషేకాలు



అల్లిపురం, నవంబర్ 21, ప్రభాతవార్త

దొండపర్తి దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీరామ పంచాయతన దేవస్థానంలో వేంచేసి ఉన్న శ్రీకాశీ విశ్వేశ్వరునికి ఆలయ అర్చుకులు సుబ్రహ్మణ్యంశర్మ సాంప్రదాయంలో అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. కార్తీకమాసం ఆఖరి సోమవారం పురస్కరించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆధ్యాత్మికశోభతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసరావు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ స్థానికులు పరిసర ప్రాంత వాసులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్‌పి బాలు విగ్రహావిష్కరణ



అల్లిపురం, నవంబర్ 21, ప్రభాతవార్త

మర్రిపాలెం రైల్వే కాలనీవాసులు, కాలనీ కేర్ టీం సంయుక్త ఆధ్వర్యంలో బాలు విగ్రహ ఆవిష్కరణ ఘనంగా జరిగింది. కాలనీలో గల వనవిహార్ పార్కులో ఏర్పాటుచేసిన 8 అడుగుల బాలు విగ్రహాన్ని ముఖ్యఅతిథిగా రైల్వే డిఆర్ఎం అనూప్‌కుమార్ సత్పతి బాలు తనయుడు ఎస్పీ చరణ్ కలిసి బాలు విగ్రహాన్ని ఆవిష్కరించారు. బాలు తనయులు సినీగీతాలను శ్రావ్యంగా ఆలపించి సభికుల ప్రశంసలందుకున్నారు. మెలోడీ క్రియేటర్స్ టీం గాయిని గాయకులు బాలు ఆలపించిన పలు చిత్రాలలోని గీతాలను ఆలపించి అందరి మనసుల్ని గెలిచారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మివేత్త ఎం వి రాజశేఖర్, కె వీరస్వామి, మెలోడి క్రియోటర్స్ అధ్యక్షులు సిహెచ్‌వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## స్పందన దరఖాస్తులు పరిష్కారం వేగవంతం

### జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి

అనకాపల్లి, ప్రభాతవార్త

స్పందన దరఖాస్తుల పరిష్కారం మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. జవాబులు స్పష్టంగా ఉండాలన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్‌తోపాటు జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి, జిల్లా రెవిన్యూ అధికారి పి వెంకటరమణ, ధరఖాస్తులు స్వీకరించారు. స్పందన కార్యక్రమానికి 155 అర్జీలు వచ్చాయి. డిఆర్‌ఓ వికలాంగుల వద్దకు వెళ్లి వారి నుండి దరఖాస్తులు స్వీకరించారు.

## శ్రీవేణుగోపాలస్వామి 20వ వార్షికోత్సవ వేడుకలు



నక్కపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త

ఎస్‌రాయవరం మండలం కొత్తపోలవరం గ్రామంలో సోమవారం శ్రీశ్రీశ్రీవేణు గోపాలస్వామివారి 20వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయ నిర్మాణకర్త బీజేపీ పాయకరావుపేట అసెంబ్లీ కన్వీనర్ ధూళినూకరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు అత్యధిక సంఖ్యలో గ్రామస్థులు భక్తులు పాల్గొన్నారు. విశేషంగా జరిగిన అన్నసమారాధన కార్యక్రమంలో అంతా పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని భక్తిశ్రద్ధలతో స్వీకరించారు. శ్రీవేణుగోపాలస్వామి కృపాకటాక్షాలతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్య ఐశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నట్టు ఆలయ నిర్మాణకర్త ధూళి నూకరాజు తెలియజేశారు.

## శ్రీసత్తెమ్మతల్లి గుడి వద్ద అన్నసంతర్పణ



నక్కపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు గ్రామదేవత శ్రీసత్తెమ్మతల్లి గుడిఆవరణలో సోమవారం ఆలయ ధర్మకర్త నడింపల్లి సూర్యనారాయణరాజు ఆధ్వర్యంలో భారీఎత్తున అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. కార్తీకమాసం ఆఖరిసోమవారం పురస్కరించుకుని సత్తెమ్మతల్లి ఆలయప్రాంగణంలో ఈకార్యక్రమం జరిగింది. భక్తులంతా అమ్మవారిని దర్శించుకుని జరిగిన అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని భక్తితో స్వీకరించారు.

## సిబిఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ విమ్స్, గోశాల ప్రసూతి ఆసుపత్రిలో పర్యటన



ఆరిలోవ, నవంబర్ 21, ప్రభాతవార్త

విమ్స్‌లో మంచి మంచి భవనాలు ఉన్న డాక్టర్స్ కొరత ఉండడవ వల్ల కొన్ని సేవలు అందుబాటులో లేవు అని అన్నారు. సుమారు ఆసుపత్రి స్థలం 110 ఎకరాల విస్తీర్ణం ఉందని అందులో ఖాళీగా ఉన్న స్థలంలో మెడికల్ కాలేజ్ వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాని అలాగే 68 డాక్టర్ పోస్టులు శాంక్షన్ కాగా అందులో ఇంక 32 పోస్టులు భర్తీ చేయవలసి ఉందని వాటిని వెంటనే ప్రభుత్వం భర్తీ చేస్తే రోగులకు మెరుగైన వైద్యం దొరకుతుందని అన్నారు. ప్రస్తుతం కేవలం 400 వరకు మాత్రమే ఓపి అవుతుందని 2500లకు పైగా సామర్థ్యం ఉందని అవసరమైన మౌలిక సదుపాయలు పరికరాలు సిబ్బందిని ప్రభుత్వం కేటాయించగలిగితే కేజీహెచ్ మీద ఒత్తిడి తగ్గుతుందని ఉత్తరాంధ్ర ప్రాంతం మాత్రమే కాకుండా పక్క రాష్ట్రాలు వారు కూడా వైద్య సేవలు ఉపయోగించుకుంటున్నారు. ప్రభుత్వం వెంటనే శ్రద్ధ పెట్టాలని లక్ష్మీనారాయణ అన్నారు. గోశాల ప్రభుత్వ ఆసుపత్రి పర్యటనలో భాగంగా అక్కడ మంచి నీటి ఫిల్టర్స్, స్కానింగ్ రూమ్‌లో అనాలిజర్ ఒక లిఫ్ట్ అవసరం ఉందని ఆసుపత్రి సూపరిండెంట్ ఉష ప్రసాద్ కోరగా మాజేడీ ఫౌండేషన్ తరుపున మావంతు సహాయం చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేడీ ఫౌండేషన్ కన్వీనర్ ప్రియాంకరావు దండి, సభ్యులు కృష్ణ మోహన్ నొల్లు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మత్స్యకారుల దినోత్సవానికి తీర ప్రాంత వాడబల్ల సంక్షేమ సంఘం నుంచి శుభాకాంక్షలు



అల్లిపురం, నవంబర్ 21, ప్రభాతవార్త

మత్స్యకార వాడ బలిజ సోదరులందరికీ ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా తీరప్రాంత వాడబల్ల సంక్షేమ సంఘం నుంచి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. వాడబలిజ ఆణిముత్యం ప్రొఫెసర్ బిఆర్ రావు పుట్టినరోజు సందర్భంగా పండ్లు, ఫలాలు పాపా హోమ్ విద్యార్థులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాపా హోమ్‌లో తన సేవలు అందిస్తున్న పెద్దలు తిత్తి హేమచంద్రరావు, పెద్దలు మూగి రాముడు, మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ పేర్ల విజయ్‌చందర్, తీరప్రాంత అధ్యక్షులు మూగి శ్రీరామ్‌మూర్తి,కార్యదర్శి గండుపల్లి రామకృష్ణ,కోశాధికారి పేర్ల భాస్కరరావు, కార్యదర్శి గరికిన ఎల్లాజి రావు తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వారు తిరిగి పొందేందుకు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన జిల్లా ఎస్పీ గౌతమిశాలి



అనకాపల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త

మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న ఇతరకారణాల వలన పోయినటువంటి మొబైల్ ఫోన్లను తిరిగి బాధితులకు అందజేసేందుకు అనకాపల్లి జిల్లా పోలీసు వాట్సప్ నెంబర్ 95052-00100కు తక్షణమే హాయ్ టైప్ చేయడం ద్వారా పోలీసు సేవలు పొందండి. పేద మధ్యతరగతి, ధణిక కుటుంబాలకు చెందిన ప్రజలు వ్యక్తిగత పనులలో ఉండి మొబైల్ ఫోనును వివిధ ప్రాంతాల్లో మర్చిపోవడం, ఇతర కారణాలవల్ల పోగొట్టుకోవడం జరుగుతుంది. అటువంటి వారి మొబైల్ ఫోను పోగొట్టుకుంటే పోలీసు స్టేషన్లో ఫిర్యాదులు ఇవ్వడానికి కొన్ని ఇబ్బందులు పడ్డవారిని దాని కారణంగా కొంతమంది ప్రజలు ఫోను పోగోట్టుకొని ఆర్థికంగా నష్టపోతున్నారనే భావనతో అనకాపల్లి జిల్లా ఎస్పీ ప్రత్యేక ంగా ఒక కార్యాచరణ రూపొందించి ఫిర్యాదుకు సంబందించిన నూతన ప్రొఫార్మాను తయారు చేశారు. అనకాపల్లి జిల్లా పోలీసు వాట్స్ ఆప్ నెంబర్‌కు హాయ్ అని టైప్ చేయడం ద్వారా మీకు వచ్చే హెచ్‌టిటిపి://ఏకెపిమొబైల్ ట్రేకర్.ఇన్/ లింక్ లింకు నొక్కడం ద్వారా మిస్సింగ్ మొబైల్ వివరాలు నమోదు చేయాలి అనకాపల్లి జిల్లా పరిధిలో జరిగే మిస్సింగ్ మొబైల్ ఫోన్ మాత్రమే ట్రికింగ్ చేసి రికవరీ చేసేందుకు కృషి చేస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఐటీ కోర్ టీం నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన అప్లికేషన్స్ ద్వారా ఎప్పటికప్పుడు మొబైల్ ఫోనును ట్రేస్ చేయ్యడం జరుగుతుంది. దీని ద్వారా బాధితులకు వారి ఫోన్ తిరిగి లభించడం జరుగుతుందని పోలీసు శాఖపై ప్రజలకు మరింత నమ్మకం ఏర్పడుతుందని అనకాపల్లి జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు మరిన్ని సేవలు అందించడానికి ముందుంటుందని జిల్లా ఎస్పీ శాలిని తెలిపారు.

## అన్నదానం విభాగాన్ని పరిశీలిస్తున్న 'కొల్లి'



విశాఖపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త

నగరంలోని బురుజుపేటలో వున్న శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో సోమవారం ఉదయం అన్నదానం, ప్రసాదం విభాగాలను దేవస్థానం ఛైర్మన్ కొల్లి సింహాచలం పరిశీలించారు. ట్రస్ట్‌బోర్డు సభ్యులు మారుతి ప్రసాద్, అనురాధ, బెహరా వెంకటరత్నం, మళ్ళ ధనలతతో కలిసి కొల్లి సింహాచలం అన్నదానం విభాగంలో వంట చేసే విధానాన్ని, సరుకుల నిల్వచేసే గదులను తనిఖీచేశారు. అనంతరం ప్రసాదం తయారు చేసే ప్రాంతానికి కూడా పరిశీలించారు. భక్తులకు నాణ్యమైన ఆహారాన్ని, వారు కొనుగోలు చేసే ప్రసాదాన్ని అందించే విధంగా చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిబ్బందితో పాటు సంబంధిత వ్యక్తులు కూడా పాల్గొన్నారు.

## జాతీయ కరాటే టోర్నిలో విశాఖ క్రీడాకారులకు పతకాలు




విశాఖపట్నం, నవంబర్ 21 ప్రభాతవార్త

జాతీయ కరాటే చాంపియన్‌షిప్ టోర్నిలో విశాఖకు చెందిన జపాన్ కరాటే అసోసియోషన్ ఆఫ్ ఇండియా క్రీడాకారులు పతకాలు సాదించారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ టోర్నిలో కటాస్, కుమితి ఈవెంట్‌లో క్రీడాకారులు ప్రతిభ కనబరచి మూడు స్వర్ణ, ఒక కాంస్య పతకం సొంతం చేసుకున్నారు.బాలికల పదేళ్ల వయస్సు కేటగిరి కటాస్‌లో ఎం.నిఖిలశ్రీ స్వర్ణ పతకం, బాలుర విభాంగలో బి.త్రిలోకేష్ స్వర్ణ పతకం, సిద్దార్ద్ పప్పల కాంస్య పతకం సాదించగా బాలుర 12 ఏళ్ల విభాగంలో బి.గుణవర్ధన్ స్వర్ణ పతకం కైవసం చేసుకున్నాడని పేర్కొన్నారు. పతకాలు సాదించిన చిన్నారులను పాన్ కరాటే అసోసియోషన్ ఆఫ్ ఇండియా ఛీఫ్ ఇన్స్ట్రక్టర్లు సెన్‌సాయ మోహన్, వంశీ, ఆర్.బాలరాజు అభినందించారు.

## వర్తక, వ్యాపార వర్గాలకు ఎస్‌బిఐ లోన్లు



అరకులోయ, నవంబర్ 21, ప్రభాతవార్త

అరకులోయలో వ్యాపారం చేసుకుంటున్న అర్హులైన వర్తక, వ్యాపార వర్గాలకు స్థానిక స్టేట్ బాంకు ఆఫ్ ఇండియా అరకులోయ బ్రాంచిలో వ్యాపారం నిమిత్తం లోన్ పెట్టుకునే అవకాశం ఉందని అల్లూరి జిల్లా వైకాపా బీసీ సెల్ అధ్యక్షులు గెడ్డం నరి ్వంగరావు తెలిపారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ అర్హులైన వర్తక, వ్యాపారులుకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా అరకులోయ బ్రాంచిలో ఐదు లక్షల వరకు లోన్ పెట్టుకునే అవకాశం ఉందన్నారు. అర్హులైన వారికి మాత్రమే లోన్ లభిస్తోందని ఆయన చెప్పారు. వివరాలకు ఆశక్తి కలిగిన వారు 8500096850 అనే నెంబరును సంప్రదించాలని ఆయన కోరారు.

## స్వాములకు మహాఅన్నదానం



ఆరిలోవ, నవంబర్ 21, ప్రభాతవార్త

స్థానిక 9వ వార్డు విశాలాక్షినగర్‌లో ఉన్న శ్రీ భక్తతుకారం రామాలయంలో అయ్యప్ప మిత్ర బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల కాలం అన్నదానం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఇజ్జాడ సత్య నారాయణ సూర్యప్రభ దంపతుల సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప స్వామి వారి ప్రసాదం స్వీకరించేందుకు పరిసర ప్రాంతాల్లో ఉన్న స్వాములు, భవానీలు, వెంకటేశ్వరస్వామి దీక్ష చేస్తున్న స్వాము అధిక సంఖ్యలో హాజరై ప్రసాదం స్వీకరించారు.

## జ్యోతిర్లింగ శివాలయంలో అన్నాభిషేకం



ఆరిలోవ, నవంబర్ 21, ప్రభాతవార్త

జీవీయంసీ 13వ వార్డు పరిధిలోగల శివాజీనగర్ -2(40 గజాలు) దగ్గర ఉన్న శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణ సమేత పంచాయతన ద్వాదశ జ్యోతిర్లింగ శివాలయంలో అన్నాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ దంపతులతో పాటు ఉపకార్ సేవా సంస్థ అధినేత కంచర్ల అచ్యుతరావు దంపతులు అన్నాభిషేకం నిర్వహించి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి సుమారు 2వేల మందికిపైగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు పిల్లి వీర్రాజు, సంఘం సభ్యులుపాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలి

### టివిలు సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలి : పేట సిఐ అప్పలరాజు



పాయకరావుపేట, నవంబర్ 21 ప్రభాతవార్త

విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకుని టివిలు సెల్‌పోన్‌లకు దూరంగా ఉండాలని పాయక రావుపేట సిఐ అప్పలరాజు అన్నారు. సోమవారం 55వ గ్రంధాలయ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా పేటపట్టణ శాఖా గ్రంధాలయంలో గ్రంధాలయాధికారి వామాల లక్ష్మణరావు ఆధ్వర్యంలో ముగింపు వేడుకలు నిర్వహించారు. విశ్రాంతప్రధానోపాధ్యాయుడు యాజ్ఞవల్క్యశర్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిఐ అప్పలరాజు మాట్లాడుతూ విద్యార్థులు జ్ఞానకుసుమలుగా ఎదగాలని సెలవు రోజుల్లో గ్రంధాలయంలో ఉన్న కథలు, పోటీపరీక్షలకు సంభందించిన పుస్తకాలను చదువుకుని జ్ఞానార్జన దిశగా అడుగులు వేయాలన్నారు. విద్యవలన కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు విపులంగా వివరించారు. గ్రంధాలయాధికారి వామాలలక్ష్మణరావు మాట్లాడుతూ ఆన్‌డిమాండ్ పేరుతో విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను అందుబాటులో ఉంచామని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రంధాలయంలో నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలకు విద్యార్థులు చూపిస్తున్న ఉత్సాహం గ్రంధాలయాలపై ఆసక్తిపెరగడానికి నిదర్శనమన్నారు. ప్రతినెలలో రెండు కార్యక్రమాలు వివిధ దేశనాయకులు కవులు గ్రంధాలయ ఉద్యమకారులు జయంతి కార్యక్రమాలను నిర్వహించి గ్రంధాలయం సద్వినియోగంపై విస్తృతప్రచారం చేస్తున్నామన్నారు. అనంతరం వివిధపోటీల్లో విజేతవిద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందచేసారు. ఈ కార్యక్రమంలో కమిటీభ్యులు దాడికన్నారావు, అచ్చుతరావు, సీతారామమూర్తి, బిశ్రీని వాసరావు, తాళ్ళరావు, సీతారామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేసి కార్మికులను ఆదుకోవాలి

### ఏఐటియుసి నేత కోన లక్ష్మణ్ - మజ్జూరి నారాయణరావు



పాయకరావుపేట, నవంబర్ 21 ప్రభాతవార్త

భవన అలాగే ఇతర నిర్మాణకార్మికుల సంక్షేమబోర్డును పునరుద్ధరణచేసి భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ భవననిర్మాణకార్మిక సంఘం (ఏఐటియుసి) అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కోనలక్ష్మణ్, పాయకరావుపేట భవన నిర్మాణ కార్మికసంఘం అధ్యక్షుడు మజ్జూరి నారాయణరావు వీరు పిలుపుఇచ్చారు. సోమవారం పట్టణ లీలామహల్ జంక్షన్‌వద్ద జరిగిన సమావేశంలో వీరు మాట్లాడుతూ ఈనెల 26, 27, 28 తేదీలలో రాజమండ్రిలో జరిగే అఖిల భారత భవననిర్మాణ కార్మికసంఘం 7వ జాతీయ మహాసభలను కార్మికులు అధికసంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఇందుకు సంబందించిన కరపత్రాలను కార్మికుల సమక్షంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అనేకమంది కార్మికులు పాల్గొన్నారు.

## క్రియా రాష్ట్రస్థాయి పోటీల్లో శ్రీప్రకాష్ విద్యార్థుల ప్రతిభ



పాయకరావుపేట, నవంబర్ 21 ప్రభాతవార్త

ఈనెల 19, 20 తేదీల్లో కాకినాడ జెఎన్‌టియులో నిర్వహించిన క్రియా రాష్ట్రస్థాయి పోటీలలో శ్రీ ప్రకాష్ విద్యార్థులు బృందావనం, వాద్యసంగీతం, మోనోయాక్షన్, వ్యాసరచన, వకృత్వ, పెయింటింగ్, లఘునాటకలు మిమిక్రీ, క్విజ్ తదితర పోటీలనందు ప్రతిభ కనపరచినట్లు సంస్థ ప్రిన్సిఫాల్ మూర్తి సోమవారం తెలియచేసారు. విజేత విద్యార్థులను సంస్థ యాజమాన్యం నరసింహారావు, సంయుక్తకార్యదర్శి విజయప్రకాష్, హెచ్‌ఎం, విద్యార్థులు తదితరులు అభినందించారు.

## మత్స్యకారులను ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయి

### సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మోసా అప్పలరాజు



పాయకరావుపేట రూరల్, నవంబర్ 21ప్రభాతవార్త

ప్రపంచ మత్స్యకార దినోత్సవం పురస్కరించుకుని సోమవారం పాయకరావుపేట మండలం కొర్లయ్యపేట గ్రామంలో మత్సకారసంఘం రాష్ట్రఅధ్యక్షుడు మోసా అప్పలరాజు అధ్యక్షతన సమావేశం జరిగింది. జాతీయ మత్స్యకారసంఘం జిల్లాఅధ్యక్షులు, మండల కమిటీ అధ్యక్షులు, నాప్‌సభ్యులు, కొత్తపల్లి మండల అధ్యక్షులు కారేశ్రీనివాస్, ఉప్పాడసర్పంచ్ ఉమ్మడికాసు, మూలపేట సర్పంచ్ కంబాల లక్ష్మణ్ తదితర నాయకులు హాజరయ్యారు. ఈ సంధర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు మాట్లాడుతూ మత్స్యకారులను ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని పరిశ్రమల పేరుతో సముద్రపు ఒడ్డున కంపెనీలు ఏర్పాటుచేసి వాటికి సంభందించిన వ్యర్థాలను సముద్రంలోనికి విడిచిపెట్టం వలన సముద్రసంపద జలజీవులను నాశనం చేస్తూ మత్సకారుల జీవనవిధానానికి గండి కొడుతున్నట్లు చెప్పారు. మత్స్యకారులంతా ఐకమత్యంతో విషపూరితమైన కంపెనీలను అడ్డుకోవాలని జాతీయ మత్స్యకారసంఘం మత్సకారులకు అండగా ఉంటుందని తెలిపారు. కంపెనీల వల్ల వచ్చే నష్టానికి ప్రక్కనే ఉన్న హెటిరో, డెక్కన్ కంపెనీలు ఇందుకు సాక్షంగా తెలిపారు. మత్స్యకారులకు నష్టంకలిగేవిధంగా పరిశ్రమలను ఏర్పాటుచేస్తే చట్టాలను ఆశ్రయిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొవిరి వెంకటేష్, చొక్కా స్వామి, చొక్కా ప్రసాద్, సింహాద్రి, శివ, కోదండరావు, జిశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవ పోటీల్లో ప్రతిభ కనపరచిన సిద్దార్థ విద్యార్థులు



పాయకరావుపేట, నవంబర్ 21 ప్రభాతవార్త

55వ గ్రంధాలయ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పోటీలలో పాయకరావుపేట శ్రీసిద్దార్థ స్కూలు విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో ప్రతిభకనరపచినట్లు ప్రిన్సిఫాల్ ఆర్‌ఎన్‌దొర సోమవారం తెలియజేశారు. క్విజ్‌పోటీలలో ఎస్‌కెఎబి నఫీషా, మాధురి, రాహిని, మౌళిశశిధర్ వీరు ద్వితీయ బహుమతులు సాధించగా, వకృత్వపోటీలలో ఎస్‌కెఎబి నఫీషా, మాధురి, సంహిత, ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారని పాటలపోటీలలో విద్యార్థినీ ఎస్‌భవానీ తృతీయ బహుమతి సాధించినట్టు ప్రిన్సిఫాల్ ఆర్‌ఎన్‌దొర తెలిపారు. విజేత విద్యార్థినీ విద్యార్థులను సిద్దార్థ విద్యా సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు కెవిదుర్గాప్రసాద్, సంస్థచైర్మన్ బుర్రా అనుబాబు, సెక్రటరీ, కరస్పాండెంటు బుర్రా అనూరాధ, ఇంచార్జి శశిదుర్గ, ఉపాధ్యాయులు వీరంతా అభినందించారు.

## మా భూములను సర్వేచేసి మాకు అప్పగించండి



నక్కపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త

మాభూములను సర్వేచేసి మాకు అప్పగించండంటూ నక్కపల్లి మండలం గునుపూడి, బంగారయ్యపేట గ్రామాలకు చెందిన దళితులు వెనుకబడిన తరగతులకు చెందిన నిరుపేదలు ఉపతహసిల్దార్ నీరజకు అందచేసిన వినతిపత్రం ద్వారా తెలియజేశారు. నక్కపల్లి మండలం గునుపూడి గ్రామం 203, 204, 205, 206, 207 సర్వేనెంబర్లలో సుమారుగా 40 ఎకరాలు భూమిని 1975 ఏడాదిలో దళితులు వెనకబడిన తరగతులకు చెందిన వారికి ఆనాటి ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు. అప్పటినుండి తామంతా ఆభూములనే నమ్ముకుని జీవిస్తున్నట్లు తెలిపారు. ఆ భూములు లోతట్టుప్రాంతం అవ్వడంవల్ల వేసిన గట్లు మొత్తం పోయినట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వంవారు భూముల సర్వేచేస్తున్నారని అయితే మాభూములను కూడా సర్వేచేసి సర్వేనెంబర్లవారీగా మాకు అప్పగించాలని కోరుతున్నట్లు తెలిపారు, అంతేకాకుండా మాకు చెందిన భూములలో మాకు తెలియకుండా మా భూములను హక్కుదార్లుగా మాపేర్లు ఉంటుండగా అనుభవదార్లుగా మాపేర్లు కాకుండా ఈ భూములకు సంభందంలేని అనర్హుల పేర్లు ఆన్‌లైన్ నందు 1బి అడంగళ్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. దీనికారణంగా మాకు ప్రభుత్వం నుండి రైతుభరోసా, పియం కిసాన్ యోజనా పథకం అందడంలేదన్నారు. వెంటనే 1బి అడంగళ్‌నందు అనుభవదార్లుగా నమోదైన అనర్హుల పేర్లు రద్దుచేసి వాస్థవపట్టాదార్లు, అనుభవదార్లు అయినవారి పేర్లు నమోదు చేయవల సిందిగా అలాగే రైతుభరోసా, పియం కిసాన్ యోజనా పథకాలు వర్తింపచేయాల్సిందిగా ఉపతహశీల్దార్ నీరజకు అందచేసిన వినతిపత్రం ద్వారా వీరు తెలియజేశారు. సీపిఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండలకార్యదర్శి రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాసా ఏసుబాబు, మాసానాగలక్ష్మి, పల్లాతుక్కియ్య, దేగల నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## చౌడేశ్వరి సాంబమూర్తులను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ

అనకాపల్లి, ప్రభాతవార్త



అనకాపల్లి పట్టణం జీవీఎంసీ 84వ వార్డు చినరాజుపేటలోని ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీచౌడేశ్వరి సాంబ మూర్తులను కార్తిక మాసం నాల్గోవ సోమవారం పర్వదినం సందర్భంగా మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అంతకు ముందు ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో 84వ వార్డు కార్పొరేటర్ మాధంసెట్టి చినతల్లి, నీలబాబు, రాష్ట్ర బిసి సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర, అర్బన్ జిల్లా కార్యదర్శి పోలారపు త్రినాథ్, పచ్చికూర రాము, బత్తుల శ్రీనివాసరావు జోగా భాను, అల్ల జగన్ ఎండకుర్ది అప్పలరాజు, ఆలయ కమిటీ సభ్యులు బాసిన బాల గురుజీ వేమన సంతోష్, మావూరి నూకేష్, గుణా తదితరులు పాల్గొన్నారు.


**PUBLIC NOTICE**

That Ganta Diwakar, S/o.G. Venkata Rao, residents of Door No. 85-34-4, Lolugu Nagar, Near RTC Colony, Rajahmundry, availed housing loan in November, 2010 from **LIC Housing Finance Limited, Gajuwaka Branch vide Loan No 17067100649** by creating of equitable mortgage of Flat No.303, Second Floor, having 1050 sft., and car parking 60 sft., "Ocean Heights", constructed in U/d site an extent of 30 sq.yds., or 25.083 sq.mts., out of total extent of 913.97 sq.yds., or 764.197 sq.mts., Covered by S.No.36/P of Kurmannapalem Village, Visakhapatnam which was purchased from **Sri. Paluri Kumara Swamy Naidu** and others and by deposit of Original Sale Deed doct. No.4196/2010, dated 12-11-2010 registered in Subregistrar Office, Gajuwaka, Visakhapatnam in **LIC Housing Finance Limited, Gajuwaka Branch.**

The said borrower pre-closed the loan in November, 2010 and when our office took steps for return of the deposited original sale deed to the borrower in transportation of the documents from stock holding to the Back Office at Visakhapatnam, the Original **Sale Deed doct. No. 4196/2010, dated 12-11-2010** was lost during transit and our office intimated the same to the borrowers on **08-08-2022** and they have given their consent to proceed further in issuing of Lost of Document Certificate along with certified copy of the document and paper publication.

It is to inform to the general public if any body found the lost document i.e., Original Sale Deed which was lost in transit, please return the same within seven days from the date of this public notice, after waiting seven days our office will proceed in issuance of lost of document certificate.

**Date : 21.11.2022** **LIC Housing Finance Limited,**
**Place : Visakhapatnam** **Gajuwaka Branch**


## సెయింట్ అలోసియస్ స్కూల్ 175వ సంవత్సరం ఉత్సవాలు

విశాఖపట్నం, నవంబర్ 21 ప్రభాతవార్త



సెయింట్ అలోసియస్ ఆంగ్లో ఇండియన్ స్కూల్ 175 సంవత్సరాలు అపూర్వమైన చరిత్ర కలిగి ప్రారంభం నుండి అనేక ఒడుదుడుకులను ఎదుర్కొంటూ ఒక ఉన్నత విద్యా సంస్థగా ఎందరికో విద్యాదానం చేస్తున్నదని సోమవారం స్కూల్ ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఎంఎస్ఎఫ్ఎస్ మొదటి బ్యాచ్ 19 ఫిబ్రవరి 1846లో విశాఖపట్నం హార్బరులో అడుగు పెట్టింది. అదే మిషనరీస్ ఆఫ్ సెయింట్ ఫ్రాన్సిస్ సేల్స్ (ఎంఎస్ఎఫ్ఎస్) వారి విద్యాప్రయత్నాలకు నాంధియై 1847లో సెయింట్ అలోసియస్ ఆంగ్లో ఇండియన్ స్కూల్ బీచ్ సమీపంలో గల రెండు గదుల చిన్న ఇంటిలో ఫాదర్ జె.ఎం.టిస్సాట్ ప్రారంభించారు. విశాఖలో ఇదే ప్రప్రథమ క్యాథలిక్ పాఠశాల.సెయింట్ అలోసియస్ స్కూల్ పూర్వ విద్యార్థులు ఎందరో ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్., ఐ.ఆర్.ఎస్.,ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తులు, డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు ప్రముఖ రాజకీయ నాయకులుగా దేశానికి సేవ చేస్తున్నారన్నారు. ప్రస్తుతం పాఠశాల 1390 మంది విద్యార్థులతో 52 మంది భోదనా సిబ్బంది, 14మంది ఇతర సిబ్బందిని కలిగి ఉందని. ఈ ఏడాది 175 సంవత్సరాల దోడ్రాన్స్ ద్విశతాబ్ది ఉత్సవాలను జరుపుకుంటున్నాదని జూన్ నెలలో గంట మ్రోగించి, పక్షులను, బెలూన్స్ ఎగురవేసి వాయిద్య సంగీతాల మధ్య వైభవంగా ఉత్సవాలు ప్రారంభమైనట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఉత్సవాలు నవంబర్ నెలలో ముగుస్తాయని ప్రకటించారు.

## మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### రూ.275 లక్షలతో నిర్మించిన ఆధునిక చేపల మార్కెట్ ప్రారంభానికి సిద్ధం

### దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్

ప్రభాతవార్త, విశాఖపట్నం



మత్స్యకారుల సంక్షేమమే వైయస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని వారి అభ్యున్నతికి పలు పథకాలు రూపొందించి అమలు చేస్తోందని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.151.81 కోట్లతో విశాఖ ఫిషింగ్ హార్బర్ ఆధునికీకరణకు చర్యలు తీసుకున్నామన్నారు. ప్రస్తుతం డిపిఆర్ సిద్ధమైంది టెండర్ల దశలో ఉందన్నారు. రూ.275 లక్షలతో ఫిషింగ్ హార్బర్‌లో నిర్మించిన ఆధునిక చేపల మార్కెట్ ప్రారంభానికి సిద్ధంగా ఉందన్నారు. 2022-23 సంవత్సరానికి గాను వైయస్సార్ మత్స్యకార భరోసా పథకం కింద 11,334 మత్స్యకార కుటుంబాలకు, కుటుంబానికి రూ.10వేల చొప్పున మొత్తం రూ.1133.40 లక్షలు చేపల వేట నిషేధకాల భృతి చెల్లించడం జరిగిందన్నారు. ప్రమాద వశాత్తు చేపల వేటలో మరణించిన మత్స్యకార కుటుంబానికి రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా రూ.5లక్షల వైయస్సార్ బీమా కలిపి మొత్తం పది లక్షలు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. జిల్లాలో 50 సంవత్సరాల వయస్సు దాటిన 3089 మత్స్యకారులకు ప్రతినెల మత్స్యకార పింఛను మంజూరు చేస్తున్నామన్నారు. ఏపిఎఐఎస్ కార్యక్రమంలో భాగంగా నాలుగు స్వదేశీ మత్స్యకార సంఘాలకు 2022-23 సంవత్సరాలకు గాను 03 శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 6 యూనిట్లు ఫిష్ రిటైల్ ఔట్‌లెట్స్ నిర్మాణానికి రూ.7.20లక్షలు నిధులు మంజూరు అయ్యాయని, మంచి నీటి చెరువులో చేప పిల్లలను, వలలు గాను రూ.4.50 లక్షలు నిధులు మంజూరు చేశారన్నారు. జిల్లాలో గల ఆక్వా రైతులు, సాగర స్వదేశీ మత్స్యకారులకు, మత్స్యకారులకు మహిళలకు మత్స్యసాగుబడి కార్యక్రమాలకు కింద శిక్షణ, నైపుణ్యాలను పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో ఇప్పటి వరకూ 1330 మంది మత్స్యకారులకు, ఆక్వారైతులకు, కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రూ.786.21 లక్షలు మంజూరు అయ్యాయన్నారు. జిల్లాలో 2022-23 ఏడాదికి 1,29,783 మెట్రిక్ టన్నుల చేపలు, రొయ్యలు ఉత్పత్తి లక్ష్యంగా నిర్ణయించామన్నారు. ప్రస్తుత ఏడాది అక్టోబర్ నాటికి 59,852 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాధించడం జరిగిందన్నారు. ప్రభుత్వం మోటారు, మెఖనైజెడ్ బోట్లు వినియోగించు డీజిల్ ఆయిల్‌పై లీటరుకు రూ.9 వంతున సబ్సిడీ ఇస్తున్నామన్నారు. ఇప్పటి వరకూ రూ. 397.917 లక్షల సబ్సిడీ ఇచ్చామన్నారు. ప్రస్తుతం అరు ్హలైన మత్స్యకారులకు 923 చిప్ బేసిడ్ ఎచ్.ఎస్.డి ఆయిల్ స్మార్ట్ కార్డ్స్‌ను మత్స్య కారులకు పంపిణీ చేశామన్నారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద జిల్లాకు రూ.723.21 లక్షలు సబ్సిడీ మంజూరైందన్నారు. జిల్లాలో డొమెస్టిక్ మార్కెటింగ్‌లో భాగంగా ఆక్వాహబ్ ఏర్పాటు చేయడానికి జిల్లాకు 216 యూనిట్లు మంజూరు అయ్యాయన్నారు. దీనిలో భాగంగా 1లక్ష, 2 లక్షలు, 3 లక్షలు విలువ చేసే యూనిట్లు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో జిల్ల కలెక్టర్ ఎ.మల్లి కార్జున, ఫిషరీస్ జాయింట్ డైరెక్టర్ సుమలత, మత్స్యశాఖ అసోసియేషన్ అధ్యక్షులు బర్రి కొండబాబు, వీరన్న, ఎల్లారావు, వాసుపల్లి నారాయణ రావు, వెంకటేశ్వరరావు, మైలపల్లి లక్ష్మణ రావు, దాసయ్య, మత్స్యకార నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పూర్వ వైభవమే తమ ముందున్న లక్ష్యం

### ఓబీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుత్తుల శ్రీనివాసరావు

అల్లిపురం, నవంబర్ 21, ప్రభాతవార్త




కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకురావడమే తమ ముందున్న లక్ష్యంని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓబీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుత్తుల శ్రీనివాస్ అన్నారు. ఏపీ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఓబీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా గుత్తుల శ్రీనివాస్ ఇటీవల నియమితులయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు అందరూ కలిసి జగదాంబ దగ్గర ఉన్న పార్టీ కార్యాలయంలో సోమవారం గుత్తుల శ్రీనివాస్‌ను ఘనంగా సత్కరించారు. శాలువా గజమానులతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గుత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ విధివిధానాల అమలుపరుస్తూ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో పర్యటించి పార్టీని బలోపేతం చేస్తామన్నారు. ప్రతి జిల్లాలో కోఆర్డినేటర్ జాయింట్ కోఆర్డినేటర్లు బ్లాక్ స్థాయి వర్కర్లు, గ్రౌండ్ లెవెల్ సభ్యులు కార్యవర్గం నియమించి కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవానికి సమిష్టి కృషి చేస్తామన్నారు. సిటీ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గొంప గోవిందు మాట్లాడుతూ 2024లో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ప్రణాళిక బద్ధమైన కార్యచరణ రూపొందిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కి గుత్తుల శ్రీనివాస్ చేస్తున్న కృషి హర్షినీయమని కొనియాడారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులు అవ్వడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పీసీసీ స్పోక్స్ పర్సన్ వర్జిపర్తి శ్రీనివాస్, సౌత్ ఇంచార్జ్ షింకా, ఇతర నాయకులు జాతీయ కోఆర్డినేటర్ సేవాదళ్ బమ్మిడి గంగాధర్, అచ్చిబాబు, సిహెచ్ వెంకట్, వరాలమ్మ, పరదేశి, కస్తూరి వెంకటరావు, వైయస్ జగన్, దాకారపు నూకరాజు, దేవా పాల్గొన్నారు. జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున కార్గే, ఓబీసీ సెల్ చైర్మన్ ఏఐసిసి కెప్టెన్ అజయ్‌సింగ్ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ డా.సాకే శైలజనాథ్ అలాగే ఈ పదవికి సహకారించినటువంటి వర్కింగ్ ప్రెసిడెంట్ ఏఐసిసి సెక్రటరీ రుద్రరాజు అభినందనలు తెలిపారు.


**PUBLIC NOTICE**

That 1) **Smt. Samat Devi Golechha, W/o. Bhikamchand Golechha (Jain), 2) Bhikamchand Golechha (Jain), S/o.Meghraj Golechha,** residents of Door No. 49-31-1, Madhuranagar, Visakhapatnam availed housing loan in January, 2005 and Top Up Loan in January, 2007 from **LIC Housing Finance Limited, Visakhapatnam Branch vide Loan No. 17067010978 & 17067013175** by creating of equitable mortgage of Flat No.5A, Fourth Floor, (Level-V), having 1780 sft., Lakshmi "Sri" Nivasam constructed in an U/d site an extent of 65 sq.yds., or 54.348 sq.mts., out of total extent of 1000 sq.yds., or 836.13 sq.mts., Plot Nos.115C & 116C, Covered by T.S.Nos.653 to 683 of Allipuram Ward, Dwarakanagar, Visakhapatnam which was purchased from **Smt. Adatrao Lakshminarasimha** and others and by deposit of Original Sale Deed doct. No.2787/2004, dated 17-12-2004 registered in Subregistrar Office, Dwarakanagar, Visakhapatnam in **LIC Housing Finance Limited, Visakhapatnam Branch.**

The said borrowers closed the loans in October, 2009 and when our office took steps for return of the deposited original sale deed to the borrowers in transportation of the documents from stock holding to the Back Office at Visakhapatnam, the Original **Sale Deed doct. No.2787/2004, dated 17-12-2004** was lost during transit and our office intimated the same to the borrowers on **21-09-2022** and they have given their consent to proceed further in issuing of Lost of Document Certificate along with certified copy of the document and paper publication.

It is to inform to the general public if any body found the lost document i.e., Original Sale Deed which was lost in transit, please return the same within seven days from the date of this public notice, after waiting seven days our office will proceed in issuance of lost of document certificate.

**Date : 21.11.2022** **LIC Housing Finance Limited,**
**Place : Visakhapatnam** **Visakhapatnam Branch**


## మహిళలపై హింస కారణాలు నివారణ చర్యలు అంశంపై వ్యాసరచన పోటీలు

అల్లిపురం, నవంబర్ 21, ప్రభాతవార్త




విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వుమెన్ ఎన్‌పావర్‌మెంట్ సెల్, ఐద్వా అఖిల భారత ప్రజాస్వామ్య మహిళా సంఘాలు సంయుక్తంగా నిర్వహించిన మహిళలపై హింస కారణాలు, నివారణచర్యలు అనే అంశంపై వ్యాసరచన పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని కళాశాల ప్రిన్సిపాల్, రీజనల్ జాయింట డైరెక్టర్ జోన్-1, డాక్టర్ ఎస్ శోభారాణి తెలిపారు. కార్యక్రమంలో అకడమిక్ గైడెన్స్ ఆఫీసర్ డా.కె సుధ, వైస్ ప్రిన్సిపాల్ వై.లక్ష్మీ, కోఆర్డినేటర్ కెవిఎస్ నాగలక్ష్మీ, ఐద్వా సభ్యులు సత్యవతి, డా.ప్రియంక గంగారావు, కె మణి, డివైఎఫ్ఐ సభ్యులు రాజు, యుఎస్ఎస్ఎన్ తదితరులు కళాశాల ఇంగ్లీషు లెక్చరర్ బి శాంతి, జె సునీత తదితరులు పాల్గొన్నారు.

## కులమతాలకు అతీతంగా సేవలందించడం అభినందనీయం

### -దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్

అల్లిపురం నవంబర్వ 21, ప్రభాతవార్త



కులమతాలకు అతీతంగా పేదలకు సేవలందించడం అభినందనీయమని విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం జగదాంబ జంక్షన్లో గల ట్రినిటీ లోధరన్ చర్చిలో దయాఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు, వికలాంగులకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సిఇఒ రాజశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు సీనియర్ న్యాయవాది బైపా అరుణ్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ తాను కూడా సిబియం క్రిస్టియన్ స్కూల్లో విద్యాభ్యాసం చేశానన్నారు. అణగారిన వర్గాలకు సహాయ సహకారాలు అందిస్తున్న దయా ఫౌండేషన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ రెవరెండ్ డాక్టర్ మల్లిక్, ఆనందకుమార్, శ్యాం, గొడుగురాజు, వాగుపల్లి చిన్నారావు, డా.బోసుబాబు, షోషల వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ అధికారులు, జాకబ్ పాస్టర్ పాల్గొన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
జెఎన్‌పిసి పరవాడ బ్రాంచ్ (21123), ఫార్మాసిటీ, లంకెలపాలెం, విశాఖపట్నం - 531019.

**(Rule 8(1)) స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జెఎన్‌పిసి పరవాడ బ్రాంచ్, విశాఖపట్నం జిల్లా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(2)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత(లు): (1) శ్రీమతి వాసుపల్లి కమల,** భర్త: శ్రీ బోనెల అవినాష్, డి.నెం.20-99-18, జబరి తోట, ఎవిఎన్ కాలేజ్ దగ్గర, విశాఖపట్నం - 530001. **వేరొక చిరునామా : శ్రీమతి వాసుపల్లి కమల,** భర్త : శ్రీ బోనెల అవినాష్, ఫ్లాట్ నెం.115, "వైభవ గ్రాండ్", లంకెలపాలెం, విశాఖపట్నం - 531000. **(2) శ్రీ అవినాష్ బోనెల,** తండ్రి : బి. శ్రీనివాసరావు, డి.నెం.20-99-18, జబరి తోట, ఎవిఎన్ కాలేజ్ దగ్గర, విశాఖపట్నం - 530001. **వేరొక చిరునామా : శ్రీ అవినాష్ బోనెల,** తండ్రి : బి. శ్రీనివాసరావు, ఫ్లాట్ నెం.115, "వైభవ గ్రాండ్", లంకెలపాలెం, విశాఖపట్నం - 531000. **(ఖాతా నెం.లు : హౌసింగ్ లోను : 38792116910, ఎస్‌బిఐ సురక్ష : 38793528322)** వారు **తేది.29-08-2022** నాటికి **రూ.30,09,163/-** (అక్షరాల ముప్పై లక్షల తొమ్మిది వేల నూట అరవై మూడు రూపాయలు మాత్రమే) + **తేది.30.08.2022** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ, వ్యయాలు, కాస్ట్స్ ఛార్జీలు, ఇతరఖర్చులు మొదలగునవి కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.29-08-2022న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది మరియు అబ్రిడ్జిడ్ డిమాండ్ నోటీసు **తేది:11-09-2022న** ఇండియన్ ఎక్స్‌ప్రెస్ మరియు వార్త దినపత్రికలలో ప్రచురించడమైనది.

ఋణగ్రహీతలు/హామీదారులు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.19-11-2022న స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.29-08-2022** నాటికి **రూ.30,09,163/-** (అక్షరాల ముప్పై లక్షల తొమ్మిది వేల నూట అరవై మూడు రూపాయలు మాత్రమే) + **తేది.30.08.2022** నుండి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు, ఇతర ఖర్చులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జెఎన్‌పిసి పరవాడ బ్రాంచి, విశాఖపట్నం** వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**తనఖా పెట్టబడిన స్థిరాస్తుల వివరములు**

లంకెలపాలెం సబ్ డిస్ట్రిక్ట్, అనకాపల్లి రిజిస్ట్రేషన్ జిల్లా, పరవాడ మండలం, గ్రేటర్ విశాఖ పరిధిలో, లంకెలపాలెం గ్రామం, సర్వే నెం.116 పార్ట్ నందు 4743.2 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 40 చ॥గ॥లు లేదా 33.44 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటాతో "వైభవ గ్రాండ్" లోని మొదటి అంతస్తునందు 915 చ॥అ॥ల (బాల్కనీలు మరియు కామన్ ఏరియాలతో సహా) విస్తీర్ణంలో గల ఫ్లాట్ నెం.115 మరియు స్టిల్ట్ ఫ్లోర్ లో 80 చ॥అ॥ల కార్ పార్కింగ్ గల యావత్తు ఆస్తి. **మొత్తం ఎ.0.98 సెంట్లు లేదా 4743.2 చ॥గ॥ల విస్తీర్ణంకు హద్దులు : తూర్పు:** ఆర్.కె మరియు రౌతు సన్యాసిరావు గార్లకు చెందిన భూమి, **దక్షిణం:** రోడ్డు, **పడమర:** ఆర్.కె. వారి భూమి, **ఉత్తరం:** సర్వసిద్ధి రత్న జోగారావు గారి భూమి. **మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.115నకు హద్దులు : తూర్పు:** సెట్ బ్యాక్ ఓపెన్ స్పేస్, **పడమర :** సెట్ బ్యాక్ ఓపెన్ స్పేస్, **దక్షిణం :** వరండా, **ఉత్తరం:** సెట్ బ్యాక్ ఓపెన్ స్పేస్.

తేది : 19-11-2022 సం/- అధీకృత అధికారి/చీఫ్ మేనేజర్
ప్రదేశం : విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జెఎన్‌పిసి పరవాడ బ్రాంచ్


## ప్రభుత్వ మహిళా కళాశాలలో కమ్యూనల్ హార్మనీ క్యాంపెయిన్ లీక్


అల్లిపురం, నవంబర్ 21, ప్రభాతవార్త



విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం కమ్యూనల్ హార్మనీ క్యాంపెయిన్ లీక్ నిర్వహించారు. నవంబర్ 19 నుంచి 25 వరకు జరిగే వారోత్సవాలలో భాగంగా ఎన్‌సిసి క్యారేట్స్ ఫండ్ రైజింగ్ కార్యక్రమాన్ని చేపట్టారని కళాశాల ప్రిన్సిపాల్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ జోన్1 డాక్టర్ ఎస్ శోభారాణి తెలిపారు. విద్యార్థుల్లో దేశభక్తి, సమాజం పట్ల బాధ్యత పెంపొందుతాయని కళాశాల ఎన్‌సిసి ఏఎన్‌ఓ డా.కె గీతాంజలి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వై.లక్ష్మీ, అకడమిక్ గైడెన్స్ ఆఫీసర్ డా.కె సుధ, ఎన్‌సిసి క్యాడిట్స్ పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ

అగనంపూడి, ప్రభాతవార్త



ఎల్లలు దాటిన సర్వహిత సేవలు శ్రీకాకుళం జిల్లా కోట బొమ్మాలిలో వుంటున్న 65 సంవత్సరాలు అంగవైకల్యరాలు కృష్ణవేణి కూతురు అల్లుడు 10 సంవత్సరాలు క్రితం రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. తల్లిదండ్రులు చనిపోవడంతో అనాధలైన మనవడు, మనవరాళ్ళు బాద్యత తీసుకొని వుండడానికి ఇళ్లు లేదు అద్దె కట్టె స్తోమత లేని కృష్ణవేణి రోడ్డు పక్కన చినన గుడిశెలో మనవడు, మనవరాళ్లుతో జీవనం కొనసాగిస్తుంది. తన బతికి వుండగా మనవరాలు ఆరుద్రకి పెళ్లి చేయాలని నిర్ణయించుకుంది. ఆ విషయం సర్వహిత చారిటబుల ట్రస్ట్ తెలిసిన ట్రస్ట్ సభ్యులు పెళ్లి కావలసిన మంగళసూత్రం వస్త్రాలు, అందివ్వాలని సంకల్పంతో ముందుకు రాగా కొంతమంది దాతల సహకారంతో నెలకు సరిపడా నిత్యావసర సరుకులు బంగారు రావి ఆకు సూత్రం, వస్త్రాలు అందివ్వాలని సంకల్పంతో ముందుకు రాగా కొంతమంది దాతల సహకారంతో నెలకు సరిపడా నిత్యావసర సరుకులు బంగారు రావి ఆకు మరియు నగదు 33,000 రూపాయలు ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు వానపల్లి రవికుమార్ దంపతల చేతుల మీదుగా స్వయంగా కోటబొమ్మలి వెళ్లి ఆరుద్రకు అందజేశారు. ఈ కార్యక్మంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు గుదే సుశీలా గజేంద్రరావు, సహాయ కార్యదర్శి లక్కరాజు రాము, ట్రస్ట్ పూర్వ కోశాధికారి సుశీల తదితరులు పాల్గొన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
సీతయ్యపేట బ్రాంచ్ (08246), సీతయ్యపేట మెయిన్ రోడ్, బుచ్చయ్యపేట మండలం, విశాఖపట్నం - 531025.

**(Rule 8(1)) స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సీతయ్యపేట బ్రాంచ్, అనకాపల్లి జిల్లా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(2)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత(లు): (1) మెస్సర్స్ గణేష్ మోడరన్ దాల్ మిల్, ప్రొప్రయిటర్: శ్రీ యలమర్తి సీతారామ్,** తండ్రి: యలమర్తి పైడిశెట్టి, డోర్ నెం. 2-39, సీతయ్యపేట మెయిన్ రోడ్, ఎస్‌బిఐ సీతయ్యపేట బ్రాంచ్ వెనుక, సీతయ్యపేట, బుచ్చయ్యపేట మండలం, విశాఖపట్నం జిల్లా - 531025. **వేరొక చిరునామా : శ్రీ యలమర్తి సీతారామ్,** తండ్రి : యలమర్తి పైడిశెట్టి, ఇ.నెం.4-44, సీతయ్యపేట మెయిన్ రోడ్, ఎస్‌బిఐ సీతయ్యపేట బ్రాంచ్ మొదటి ఫ్లోర్, సీతయ్యపేట, బుచ్చయ్యపేట మండలం, విశాఖపట్నం జిల్లా - 531025. **(2) శ్రీ యలమర్తి సీతారామ్,** తండ్రి: యలమర్తి పైడిశెట్టి, డోర్ నెం. 2-39, సీతయ్యపేట మెయిన్ రోడ్, ఎస్‌బిఐ సీతయ్యపేట బ్రాంచ్ వెనుక, సీతయ్యపేట, బుచ్చయ్యపేట మండలం, విశాఖపట్నం జిల్లా - 531025. **వేరొక చిరునామా : శ్రీ యలమర్తి సీతారామ్,** తండ్రి : యలమర్తి పైడిశెట్టి, ఇ.నెం.4-44, సీతయ్యపేట మెయిన్ రోడ్, ఎస్‌బిఐ సీతయ్యపేట బ్రాంచ్ మొదటి ఫ్లోర్, సీతయ్యపేట, బుచ్చయ్యపేట మండలం, విశాఖపట్నం జిల్లా - 531025 మరియు **(3) శ్రీమతి యలమర్తి స్వప్న,** భర్త : యలమర్తి సీతారామ్ **(హెచ్ ఎల్ లోని సహ ఋణగ్రహీత)** డోర్ నెం. 2-39, సీతయ్యపేట మెయిన్ రోడ్, ఎస్‌బిఐ సీతయ్యపేట బ్రాంచ్ వెనుక, సీతయ్యపేట, బుచ్చయ్యపేట మండలం, విశాఖపట్నం జిల్లా - 531025 **(ఖాతా నెం.లు : క్యాష్ క్రెడిట్ : 34313306680, హోమ్ లోన్ : 36706651820)** వారు **తేది.01-09-2022** నాటికి **రూ.57,18,732.00** (అక్షరాల యాభై ఏడు లక్షల పద్దెనిమిది వేల ఏడు వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే) + **తేది.02.09.2022** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ, వ్యయాలు, కాస్ట్స్ ఛార్జీలు, ఇతరఖర్చులు మొదలగునవి కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.01-09-2022న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీతలు/హామీదారులు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.18-11-2022న స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.01-09-2022** నాటికి **రూ.57,18,732.00** (అక్షరాల యాభై ఏడు లక్షల పద్దెనిమిది వేల ఏడు వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే) + **తేది.02.09.2022** నుండి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు, ఇతర ఖర్చులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సీతయ్యపేట బ్రాంచ్, అనకాపల్లి జిల్లా** వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**తనఖా పెట్టబడిన స్థిరాస్తుల వివరములు**

**ఆస్తి నెం.1 :** తేది.12.10.2012న రిజిష్టరు కాబడిన శ్రీ యలమర్తి సీతారామ్, తండ్రి : యలమర్తి పైడిశెట్టి గారి పేరున గల గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ నెం.9114/2012 ప్రకారం విశాఖపట్నం జిల్లా, చోడవరం ఎస్‌ఆర్‌ఓ, బుచ్చయ్యపేట మండలం, చింతపాక రెవెన్యూ గ్రామం మరియు పంచాయితీ, సీతయ్యపేట గ్రామం, సర్వే నెం.196/1 వద్ద 861.33 చ॥గ॥లు లేదా 723.517 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం అందు డోర్ నెం.2-39తో గ్రౌండ్ ఫ్లోర్‌తో ఆర్‌సిసి స్లాబ్ రూఫ్డ్ నివాస భవనం మరియు ఎసి షీట్ రూఫ్ షెడ్ (దాల్ మిల్)తో కలిపి ఉన్న యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు:** శ్రీమతి యలమర్తి నరస రత్నం గారి ఇల్లు, **దక్షిణం:** శ్రీ పిల్లా సత్తిబాబు మరియు పొలిమూరి చెల్లారావు గార్ల ఇళ్ళు, **పడమర:** శ్రీ పిల్లా అప్పారావు గారి ఇల్లు, **ఉత్తరం:** 20 అ॥ల వెడల్పు రోడ్డు.

**ఆస్తి నెం.2 : ఐటమ్ నెం.1 :** తేది.29.02.2016న రిజిష్టరు కాబడిన శ్రీ యలమర్తి సీతారామ్, తండ్రి : యలమర్తి పైడిశెట్టి గారి పేరున గల గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ నెం.1308/2016 ప్రకారం విశాఖపట్నం జిల్లా, చోడవరం ఎస్‌ఆర్‌ఓ, బుచ్చయ్యపేట మండలం, చింతపాక రెవెన్యూ గ్రామం మరియు పంచాయితీ, సీతయ్యపేట గ్రామం, సర్వే నెం.196/1 పార్ట్ వద్ద 222.08 చ॥గ॥లు లేదా 187.152 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం అందు డోర్ నెం.4-44 తో క్రింద మరియు మొదటి అంతస్తులతో కూడిన నివాస మరియు కమర్షియల్ భవనం. **హద్దులు : తూర్పు:** యలమర్తి నారాయణరావు గారికి చెందిన ఇల్లు, **దక్షిణం:** శ్రీ యలమర్తి సీతారామ్ గారికి మరియు మిల్లుకు చెందిన ఖాళీ స్థలం, **పడమర:** శ్రీ యలమర్తి సతీష్ బాబు గారికి చెందిన ఆర్‌సిసి షాప్ రూమ్, **ఉత్తరం:** రోడ్డు.

**ఐటమ్ నెం.2 :** తేది.29.02.2016న రిజిష్టరు కాబడిన శ్రీ యలమర్తి సీతారామ్, తండ్రి : యలమర్తి పైడిశెట్టి గారి పేరున గల గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ నెం.1308/2016 ప్రకారం విశాఖపట్నం జిల్లా, చోడవరం ఎస్‌ఆర్‌ఓ, బుచ్చయ్యపేట మండలం, చింతపాక రెవెన్యూ గ్రామం మరియు పంచాయితీ, సీతయ్యపేట గ్రామం, సర్వే నెం.196/1 వద్ద అసెస్‌మెంట్ నెం.400, డోర్ నెం.1-4/1 తో గల 46 చ॥గ॥లు లేదా 38.640 చ॥మీ॥ల స్థలం అందు గల ఆర్‌సిసి షాప్ రూమ్. **హద్దులు : తూర్పు:** శ్రీ యలమర్తి సీతారామ్ గారికి చెందిన ఇంటి ఆస్తి, **దక్షిణం:** 3 అ॥ వెడల్పు భూమి, **పడమర:** శ్రీ మంగల ఎరకన్న గారికి చెందిన ఇంటి ఆస్తి, **ఉత్తరం:** రోడ్డు.

తేది : 18-11-2022 సం/- అధీకృత అధికారి/చీఫ్ మేనేజర్
ప్రదేశం : సీతయ్యపేట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సీతయ్యపేట బ్రాంచ్



**న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- ఇంటర్ లేదా డిగ్రీ
- స్థానికంగా నివాసం
- ప్రజల జీవన స్థితిగతులపై అవగావాన

**న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు**

ఎంవిపికాలనీ, సింధియా, పెందుర్తి, ములగాడ, స్టీల్‌ప్లాంట్, ఎన్ఎడి, కె.కోటపాడు, రావికమతం, దేవరాపల్లి

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 26-11-2022 శనివారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**
ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్ నెంబర్ 9848306312


## పెదగదిలిలో మరమ్మత్తుల పనులకు శంకుస్థాపన

ఆరిలోవ, నవంబర్ 21, ప్రభాతవార్త



జీవీయంసీ 12వ వార్డు పరిధిలోగల పెదగదిలిలో సోమవారం వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్ ఆధ్వర్యంలో రోడ్లు, కాలువలు మరమ్మత్తుల పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విఎంఆర్డీఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల హాజరై ఆమె చేతుల మీదుగా పూజ కార్యక్రమాలతో శంకుస్థాపన నిర్వహించారు. సుమారు 20 లక్షల వ్యయంతో పనులు ప్రారంభిస్తున్నట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు కన్నెటీ సుబ్బారెడ్డి, రాష్ట్ర సేవధాళ్ ప్రధాన కార్యదర్శి సత్తిమందారెడ్డి, విశాఖ సిటీ యూత్ జనరల్ సెక్రటరీ చొక్కర శేఖర్, బొట్ట కనకరాజు, వసంత గోవిందలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ వార్షికోత్సవాలు

అగనంపూడి, ప్రభాతవార్త



శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ 14వ వార్షికోత్సవ సందర్భంగా ఫార్మాసిటీ కాలనీ ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు గాజువాక మాజీ శాసనసభ్యులు విశాఖ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు. బ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటి ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులను ఉద్దేశించి పల్లా శ్రీనివాసరావు రాబోయే రోజులు మంచి రోజులు రావాలి, అలాగే కాలనీ ప్రజలకి మహిళా సోదరీమణులందరికి ఆ బ్రహ్మేంద్రస్వామి, పరమశివుడు, ఆశీస్సులు ఉండాలని ఆయురారోగ్యంతో పాటు అష్టైశ్వర్యాలు కలగాలి సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.


**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
ఎన్‌జిజిఒఎస్ కాలనీ బ్రాంచ్ - 30661
37-10-123/1, అయ్యప్పనగర్, మురళీనగర్ ఈస్ట్, విశాఖపట్నం జిల్లా, ఎపి-530007
ఫోన్: 0891-2587799. ఇ-మెయిల్ ఐడి: ubin0830666@unionbankofindia.bank

**డిమాండ్ నోటీసు**
సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

To :
(1). శ్రీ సేనాపతి శ్రీనివాసరావు, డి.నెం. 26-5-57, పాత బస్టాండ్, ప్రసాద్ గార్డెన్స్, విశాఖపట్నం జిల్లా-530001.
(2). శ్రీ సేనాపతి మురళీ, డి.నెం. 26-5-57, పాత బస్టాండ్, ప్రసాద్ గార్డెన్స్, విశాఖపట్నం జిల్లా-530001.
(3). శ్రీమతి సేనాపతి కనక మహాలక్ష్మి, డి.నెం. 26-5-57, పాత బస్టాండ్, ప్రసాద్ గార్డెన్స్, విశాఖపట్నం జిల్లా-530001.

డియర్ సర్ / మేడమ్

**విషయము: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) కార్యాచరణ ప్రకటన - మీరు మా బ్యాంకు నందు వినియోగించుకున్న ఋణ సదుపాయాలకు సంబంధించి మీ ఖాతాను NPA గా వర్గీకరించడమైనది.**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీరు చెల్లించవలసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున మా ఎన్‌జిజిఒఎస్ కాలనీ బ్రాంచ్ నందలి **శ్రీ సేనాపతి శ్రీనివాసరావు మరియు శ్రీ సేనాపతి మురళీ** అనే పేరున గల మీ ఖాతాను తేది **29.08.2022**న NPA ఖాతాగా వర్గీకరించబడినదని మీకు తెలియపరచటమైనది. మీ ఖాతా నందు తేది 12.09.2022 నాటికి క్రింద చూపిన విధముగా **రూ. 10,41,709.28 (అక్షరాల పది లక్షల నలభై ఒక్క వేల ఏడు వందల తొమ్మిది రూపాయలు మరియు ఇరవై ఎనిమిది పైసలు)** బకాయి పడి ఉన్నది.

| లోన్ / ఋణం స్వభావం | లిమిట్ (రూ॥) | మొత్తం బకాయి (రూ॥) |
|---|---|---|
| టర్మ్ లోన్ (ABPTL) | రూ. 10.00 లక్షలు | రూ. 10,41,709.28 |

మేము పలుమార్లు డిమాండు చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తమునకు సంబంధించి ఎలాంటి మొత్తము చెల్లించలేదు / మీ బకాయిలను చెల్లించుటలో బాధ్యతలను మీరు నిర్వర్తించలేదు. సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు 2002 యొక్క 13(2) విభాగం పరిధిలో మీరు చెల్లించవలసిన **రూ.10,41,709.28 (అక్షరాల పది లక్షల నలభై ఒక్క వేల ఏడు వందల తొమ్మిది రూపాయలు మరియు ఇరవై ఎనిమిది పైసలు)** మరియు తేది. 13.09.2022 నుండి మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు ప్రకారం నెలసరి వడ్డీను కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని స్వాధీన పరచుకొనుటకు మాకు ఎలాంటి అవరోధము ఉండదు.

**తనఖా పెట్టిన ఆస్తి వివరములు**

**దాక్యుమెంట్ నెం. 3032/2015 ప్రకారం శ్రీ సేనాపతి శ్రీనివాసరావు మరియు శ్రీ సేనాపతి మురళీ పేరునగల ఆస్తి:** విశాఖపట్నం జిల్లా, గోపాలపట్నం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు, కృష్ణరాయపురం, ఎన్ఎడి కో-ఆపరేటివ్ లేఅవుట్, సర్వే నెం. 36/1 నుండి 5 భాగం, ప్లాట్ నెం. 73 (ఉత్తరం తూర్పు భాగం) నందు మొత్తం 83.75 చ॥గ॥ లేదా 70.025 చ॥మీ॥ విస్తీర్ణంలోని స్థలం. మొత్తం స్థలానికి హద్దులు: తూర్పు: బుడుగు భాస్కరరావు యొక్క ఖాళీ స్థలం, దక్షిణం: మళ్ల వెంకట సత్య వాణి యొక్క ఖాళీ స్థలం, పడమర: తీడ శ్రీనివాసరావు యొక్క ఖాళీ స్థలం, ఉత్తరం: 30 అ॥ రోడ్డు.

1] బకాయి మొత్తములను 60 దినములలోగా చెల్లించుటలో మీరు విఫలమైనచో మరియు చట్టం పరిధిలో అన్ని హక్కులను బ్యాంకు వినియోగించుకుంటుంది. అమ్మకం ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తం బకాయిలకు సంతృప్తికరంగా లేనిచో, మీ నుండి మిగులు బకాయి మొత్తములను రాబట్టుటకు న్యాయస్థానం / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు మీ పైన తగిన చట్టపరమైన చర్యలను మేము చేపడతాము.
2] సదరు చట్టం 13(13) విభాగం ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి సాధారణ వ్యాపార నిర్వహణ మినహా, బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది. ఇకనూ ఈ అంశములను ఏదైనా ఉల్లంఘిస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొనవలసి వస్తుందని మీరు గమనించగలరు.
3] సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు **అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు** ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు అన్నింటినీ చెల్లించి మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా దయచేసి గమనించగలరు.

తేది: 12.09.2022, స్థలం: విశాఖపట్నం సం/-అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## చివరివారం భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

**మాడుగుల నవంబర్ 21 ప్రభాతవార్త**



కార్తీక మాసం చివర వారమైన సోమవారం శివాలయం భక్తజనులతో కిటకిటలాడాయి. హర హర మహాదేవ శంభో శంకర నామస్మరణతో శివాలయాల ప్రాంగణాలు దద్దరిల్లాయి. మాడుగుల మండలంలో గల అన్ని శివాలయాలలో భక్తులు రద్దీగా కనిపించారు. ముఖ్యంగా మాడుగులలో గల ఉబ్బలింగేశ్వర స్వర్గలింగేశ్వర భీమలింగేశ్వర కృష్ణ బూపాల ఈశ్వర, శివగంగ, వాసవి శివాలయాలన్ని భక్తులతో నిండుగా కనిపించాయి. అన్ని చోట్ల కూడా స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున దీపారాధన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ఎం.కోడూరు శివాలయంలో కూడా పెద్ద ఎత్తున నాలుగో వారం పూజలు నిర్వహించారు. మండలంలో గల పెట్టగడ్డ, ఎం.కృష్ణాపురం జం పిన కృష్ణంపాలెం కేజే పురం వీరవిల్లి గ్రామంలో గల శివాలయంలో నాలుగో సోమవారం ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. పలుచోట్ల భక్తులకు ఉచిత ప్రసాదాన్ని అందజేశారు. అలాగే అన్నదాన కార్యక్రమాలు కూడా చేపట్టారు. మాడుగులతో పాటు వివిధ ప్రాంతాలు చెందిన భక్తులు కార్తీక వన సమారాధన కార్యక్రమాలు కూడా నిర్వహించుకున్నారు. మొత్తం మీద నెలరోజులపాటు కార్తీక మాస ఉత్సవాలు ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు.

## ప్రజారంజక పాలనే ప్రభుత్వ ధ్యేయం

**యలమంచిలి, నవంబర్ 21 ప్రభాతవార్త**



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో కొక్కిరాపల్లి గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే యూ.వి.రమణమూర్తి రాజు(కన్నబాబు) ఇంటింటికి తిరిగి సమస్యలను తెలుసుకున్నారు. చలిని సైతం లెక్కచేయకుండా ప్రజల సమస్యలు తెలుసుకోవాలన్న గొప్ప సంకల్పంతో ఉదయాన్నే కార్యక్రమాన్ని ప్రారంభించి గడపగడప తిరుగుతూ ముఖ్యమంత్రి అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందుతున్నాయా లేదా అని స్థానిక ప్రజలను అడిగి తెలుసుకుంటూ మ్యానిఫెస్టో చూపిస్తూ ప్రతీ కుటుంబానికి ఎవరెవరికి ఎంతెంత లబ్ది చేకూరిందో చెప్పి రానున్న ఎన్నికల్లో తిరిగి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలంటూ ముందుకు సాగారు. ప్రజాదరణ గొప్పగా కనిపిస్తుందని రాబోవు ఎన్నికల్లో మరల వైసిపి అధికారంలోకి రావడం, రాష్ట్రం అభివృద్ధి చెందే దిశగా మరెన్నో ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ ఫలాలు అందుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం వాలంటీర్లు, సచివాలయ సిబ్బందికి ఏర్పాటు చేసిన సమావేశంలో వాలంటీర్లకు ఎమ్మెల్యే తన సొంత నిధులతో బ్యాగులు పంపిణీ చేశారు. మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ, మున్సిపల్ చైర్మన్ పిల్లా రమకుమారి, ఎంపిపి గోవింద్, మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి, ఎమ్మార్వో రాణి అమ్మాజీ, ఎంపీడీఓ ప్రసాద్ రావు, మున్సిపల్ డిఈ వీరయ్య, మెప్మా సిఎమ్ ఎమ్ పద్మావతి, మున్సిపల్ వైస్‌చైర్మన్లు నాగేశ్వరరావు, గుప్తా, కౌన్సిలర్లు గొర్లె వెంకట్, సత్తిబాబు, మరినీశ్వరరావు, కో-అప్షన్ నర్శింహమూర్తి, పట్టణ, మండల వైసిపి అధ్యక్షులు ఎర్రయ్య దొర, త్రినాధ్, వైసీపీ సీనియర్ నాయకులు సేనాపతి రాము, డాక్టర్ త్రినాధ్, కుమార్, విఆర్వో, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, అటవీ శాఖా సిబ్బంది, వైసీపీ కార్యకర్తలు లక్ష్మణ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకోవాలి

**యలమంచిలి, నవంబర్ 21 ప్రభాతవార్త**



ప్రాచీన కలను ప్రోత్సహించడం ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవచ్చని కొత్తపాలెం వార్డ్ కౌన్సిలర్ రాపేటి సంతోష్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో కొత్తపాలెం రామాలయంలో గ్రామస్తులంతా కోలాటం గురువు చీపురుపల్లి భాస్కర్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా పాల్గొన్న కౌన్సిలర్ సంతోష్ మాట్లాడుతూ కొత్తపాలెం ప్రజల్లో ఆధ్యాత్మిక చింతన పూర్వ నుండి ఉండడంతో రామాలయం శివాలయం ఆంజనేయస్వామి ఆలయాల్లో భజనలు నిర్వహిస్తూ అదనంగా కోలాటం, చిటికెలు నేర్చుకొని పరిసర ప్రాంత ప్రజలను కూడా చైతన్యం కలిగించారని, సంస్కృతి కలలో గ్రామానికి మంచి పేరు తెచ్చారన్నారు. చీపురుపల్లి భాస్కర్‌రావు చిన్నవయసులోనే కోలాటం గురువుగా మా గ్రామస్తులకే కాకుండా కోటవురట్ల కసింకోట యలమంచిలి మండలాల్లో పలు గ్రామాల్లో శిక్షణ ఇచ్చి మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. గ్రామస్తులు ఆడారి జగన్నాధరావు, మల్ల దుర్గనాయుడు, దాడి లక్ష్మణరావు, కోలాటం బృందం మహిళలు, పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయండి

**ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణ ఆదేశం**

**అరకులోయ, నవంబర్ 21, ప్రభాతవార్త**



అరకులోయ మండలంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమశాఖ మంత్రి పీడిక రాజన్న దొర పర్యటిస్తారని రోణంకి గోపాలకృష్ణ తెలిపారు. సోమవారం అరకులోయలో పర్యటించిన ఆయన ఉప ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాటు పరిశీలించారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ మండలంలోని పాణిరంగిని గ్రామం వద్ద నిర్మించిన పెట్రోల్ బంకును ప్రారంభిస్తారని చెప్పారు. డుంబ్రిగుడ మండలం సాగర పంచాయితీ కిల్లో గూడ బాలుర ఆశ్రమ పాఠశాలను ప్రారంభిస్తారని చెప్పారు. ఉప ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేసి పర్యటన విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అరకు శాసనసభ్యులు చెట్టి పాల్గుణ గిరిజన సంక్షేమశాఖ ఈఈ కే వేణుగోపాల్ పాల్గొన్నారు.

## వెలుగు ప్రాజెక్టు విసిఓఎస్‌లకు నియామక పత్రాలు అందజేత

**గూడెంకొత్తవీధి, నవంబర్ 21 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండలంలో అవి హెల్ప్ లైన్, ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో అక్షర భారత్ వెలుగు విద్యా మండల విసిఓఎస్‌లకు గూడెంకొత్తవీధి ఎంపీపీ బోయిన కుమారి, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో నియామకపత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ అవి హెల్ప్ లైన్ ఎడ్యుకేషన్ సొసైటీ ఏర్పాటు చేసినటువంటి అక్షర భారత్ వెలుగు ప్రాజెక్ట్ గ్రామాలలో విద్యను అభ్యసించిన వారికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. వయసుతో సంబంధం లేకుండా అందరికీ విద్య అందాలనే ఆలోచనతో సంస్థ ఈ విధానం తీసుకోరావడం చాలా మంచి ఆలోచన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిఓ గబ్బడి శేఖర్, వైసీపీ మండల యువ నాయకులు అరుణ్‌కుమార్, జీకేవీధి వైస్ సర్పంచ్ రాంబాబు, 16 పంచాయితీల వీసీవోఎస్‌లు పాల్గొనడం తదితరులు జరిగింది.

## గిరిజనులకు రగ్గులు పంపిణీ

**అనంతగిరి, నవంబర్ 21 ప్రభాతవార్త**




మారుముల గ్రామమైన కొత్తూరు పంచాయితీ బుసిపాడు టెంకిబుడ్డి గ్రామాలలో 25 కుటుంబాల గిరిజనులకు విశాఖపట్నంకు చెందిన అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు రగ్గులు పంపిణీ చేశారు. గ్రామాలకు రహదారి సౌకర్యం లేనందున 8 కిలోమీటర్ల కాలి నడకన రగ్గులు మోసుకొంటు వెళ్లి అందజేశారు. ట్రస్ట్ చైర్మన్ గొంప వెంకటరావు గిరిజన ప్రాంతాల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో గిరిజనులకు సేవ చెయ్యాలనే ఉద్దేశ్యంతో రగ్గులు పంపిణీ చేశామన్నారు. గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు విద్య, ఆరోగ్యం తదితర అవసరాల కోసం అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అందించడానికి ముందుకొస్తుందన్నారు. సింగంపల్లి అర్జున్ సింగంపల్లి అచ్చిబాబు, సూరెడ్డి బాబూరావు లెక్కల నారాయణరావు, లెక్కల కోటేశ్వరరావు, లెక్కల సత్యనారాయణ దొగ్గ ఎరుకు నాయుడు, మహిళా పోలీస్ లావణ్య వాలంటీర్ రాము, వార్డు మెంబెర్ శ్రీను, గిరిజనులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి నిదర్శనం తెలుగుదేశం పార్టీ

**తెలుగుదేశం పార్టీపై నమ్మకంతో 100 కుటుంబాలు వైసీపీ నుండి టిడిపిలో చేరికలు -వైసిపి మూడున్నర ఏళ్ల పాలనలో అభివృద్ధి శూన్యం -గిరిజన గ్రామాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం -పాడేరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి**

**జి.మాడుగుల, నవంబర్ 21 ప్రభాతవార్త**



అభివృద్ధికి నిదర్శనం తెలుగుదేశం పార్టీ అని పాడేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. సోమవారం జి.మాడుగుల మండలం బీరం పంచాయితీ అనర్భ గ్రామంలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో వైసిపి పార్టీకి చెందిన అనర్భ గ్రామస్తులు 100 కుటుంబాలతో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీపై నమ్మకంతో 100 కుటుంబాలు చేరడం పట్ల హర్ష వ్యక్తం చేస్తున్నానన్నారు. వైసిపి మూడున్నర ఎలా పాలనలో గిరిజన గ్రామాల్లో ఎక్కడ అభివృద్ధి కనిపించలేదని, ఈ మూడున్నర ఏళ్లలో అభివృద్ధి శూన్యమని గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందా లంటే మళ్ళీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే తప్ప మన ప్రాంతాలు అభివృద్ధి చేసుకోలేమన్నారు.

## స్వర్గీయ లోకుల గాంధీకి జనజాతి గౌరవ పురస్కార అవార్డు

**హర్షం వ్యక్తం చేసిన జిల్లా బిజెపి నాయకులు**

**పాడేరు, నవంబర్21, ప్రభాతవార్త**



జనజాతి గౌరవ దివస్ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కేంద్ర గిరిజన సంక్షేమశాఖ అర్జున ముండా న్యూఢిల్లీలో జనజాతి గౌరవ పురస్కార అవార్డు స్వర్గీయ గాంధీ సోదరుడు లోకులు కిరణ్ మాస్టర్ అందించారు. గతంలో విశిష్ట మానవ సేవలు ఎన్‌జీవో ద్వారా హెల్త్ ద్వారా, బ్లడ్ డొనేషన్ క్యాంపులు పెట్టడం, గిరిజన ప్రాం తాల్లో చేపట్టడమే కాకుండా గాంధీ గతంలో యువకులకు క్రీడా రంగ అభివృద్ధికి ఎన్‌జీవో ద్వారా కృషి చేయడమే కాకుండా, బిజెపి పార్టీ ద్వారా ఉన్నత పదవులు చేసి ప్రజలకు, ప్రజా సేవ చేయ డమే వలన అవార్డును ప్రదానం చేశారు. దేశంలో 11 మందికి ఈ అవార్డు ఇవ్వడంతో పాటు రాష్ట్రంలో స్వర్గీయ లోకులు గాంధీ ఇవ్వడం వలన బీజేపీ అల్లూరి సీతారామరాజు జిల్లా తరపున కేంద్ర ప్రభుత్వం, మై హోమ్ ఇండియాకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో బిజెపి అరకు పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు, బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర కాఫీ మెంబర్ కురుసా ఉమామహేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి మఠం శాంత కుమారి, గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర, కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్, అరకు జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, యువ మోర్చా కార్యవర్గ సభ్యులు నందలి ఉమామహేష్, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షులు తంగుల సత్యవతి, మండల గిరిజన మోర్చా అధ్యక్షులు ఆనంతయ్య, అరకు మండల అధ్యక్షులు రామచందర్, గోల్లోరి బలరాం కార్యకర్తలు పాల్గొన్నారు.

## మినీ ఫిష్ రిటైల్ అవుట్లెట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గొల్ల బాబురావు





**ఎస్.రాయవరం, నవంబర్ 21, ప్రభాతవార్త**

మండలంలోని కోరుప్రోలు గ్రామంలో సోమవారం ఆంధ్రా మినీ ఫిష్ రిటైల్ ఔట్లెట్‌ను పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మత్స్యకారుల యొక్క జీవన విధానం వారి సమస్యలపై ఉన్న అవగాహనతో మత్స్యకార సోదరులకు ఒక వ్యాపార సముదాయాన్ని ఏర్పరిచి వారికీ ఒక ఆదాయ వనరులను ఏర్పారిచేందుకే ఈ మినీ ఫిష్ అవుట్ లెట్ పథకాన్ని ప్రవేశపెట్టారని ఆయన అన్నారు. ఈ పథకం కింద లబ్దిదారులకు 40% శాతం సబ్సిడీతో ప్రభుత్వం ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని జిల్లాలో మొదటి కేంద్రం ఇదేనని స్థానిక పైడితల్లి మత్స్యకార సొసైటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ యూనిట్‌ను నిర్వహిస్తారని, ఈ కేంద్రాన్ని జిల్లాలో మొదటగా, అంతర్జాతీయ మత్స్యకార దినోత్సవం రోజున ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు. అనకాపల్లి జిల్లా ఫిషరీస్ జాయింట్ డైరెక్టర్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఇటువంటి ప్రభుత్వ పథకాల వల్ల మత్స్యకారులకు ఒక చక్కటి ఉపాధి దొరుకుతుందని, కాబట్టి ప్రతీ ఒక్కరు ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా అప్కాబ్ డైరెక్టర్ మాతా గురునాధరావు, వైసీపీ సీనియర్ నాయకులు చేకూరి రామురాజు, పోలిశెట్టి పెద ఈశ్వరరావు, కేంద్ర నిర్వాహకులు అంగా నారాయణరావు, సీనియర్ మత్స్యకార నాయకులు కర్రి నూకరాజు, ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటకంగా అల్లూరి జిల్లాకు ప్రత్యేక గుర్తింపు

**చింతపల్లి నవంబర్ 21ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లాకు పర్యాటకంగా ప్రత్యేక గుర్తింపు లభి స్తుందని ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, వైఎస్ఆర్ సిపి నాయకులు పసుపులేటి బాలరాజు అన్నారు. మండలం లోని గాది గొయ్యి, రాయ మానపాకలు, నూతిబంద గ్రామాలలో ఆదివారం అభిమానుల పిలుపు మేరకు వనభోజన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయా గ్రామాలలో గిరిజన సాంప్రదాయ పద్ధతిలో ఆయనకు స్వాగతం పలికి పూలమాలలతో ఘనంగా సత్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహజ వనరులు కలుషితం కాకుండా కాపా డుకోవాల్సిన బాధ్యత స్థానికుల పైనే ఉందన్నారు. పర్యాటకంగా ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఆర్ఓఎఫ్ఆర్ భూములకు సైతం రైతు భరోసా పంపిణీ చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఆదివాసీల సాగులోని భూములకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పంపిణీ చేస్తున్నట్టు ఆయన తెలిపారు. తాజాగా ఆర్వోఎఫ్ఆర్ భూములకు రైతు భరోసా వర్తింపజేయడం ఆనంద కరమన్నారు. రైతు భరోసా అందని రైతులు పాడేరులో గిరి భూమిలో నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నబ్బాయి, వైసీపీ నాయకులు దేపూరి గిరి, రీమల చంద్రమౌళి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చినవాకపల్లిని ఆదర్శంగా తీసుకున్న పెద వాకపల్లి


**జి.మాడుగుల, నవంబర్ 21 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామారాజు జిల్లా జి.మాడుగుల మండలం నుర్మాతి పంచాయితీ పెద వాకపల్లిలో సోమవారం జి.మాడుగుల మండల జనసేన పార్టీ నాయకులు ఆధ్వర్యంలో జరిగిన జనసేనపార్టీ చేరికలు సమావేశంలో ముఖ్యఅతిధిగా పాడేరు జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇన్‌చార్జ్ డా.వంపూరు గంగులయ్య హాజరయ్యారు. చినవాకపల్లి గ్రామస్తులందరు గత ఏడాదిలో మూకుమ్మడిగా జనసేనపార్టీలో చేరడం పాఠకులకు తెలిసిందే. ఆ గ్రామస్తులకు ఆదర్శంగా తీసుకుని నేడు పెద వాకపల్లి గ్రామస్తులందరు జనసేనపార్టీలోకి చేరారు. స్వయంగా వంపూరు గంగుల య్య కండువాలు కప్పి గ్రామస్తులందరికి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సమా వేశంలో గ్రామస్తులు మహిళలు మాట్లాడుతూ గతంలో పాలించిన ఏ ప్రభుత్వాలు కూడా మాకు సహాయం చేయలేదని మా ఆత్మగౌరవాన్నీ కేవలం రాజకీయలబ్ధికోసమే ఉపయోగించుకున్న పార్టీలు చూసేసామని ఇప్పుడు పవన్ కళ్యాణ్ సారధ్యాన్ని నమ్ముతున్నామని, మన ప్రాంతంలో ఆదివాసీ హక్కులు, చట్టాల గురించి తెలిసిన నేతగా గంగులయ్యని నమ్ముతున్నామని అందుకే పార్టీలోకి చేరుతున్నామని తెలిపారు. ఈ సమావేశంలో డా.వంపూరు గంగులయ్య మాట్లాడుతూ మీరందరు జనసేన పార్టీలోకి చేరడం ఎంతో సంతోషించాల్సిన విషయమన్నారు. గ్రామస్థాయిలో ప్రశ్నించే తత్వం వాకపల్లి యువత తీసుకోవాలని చట్టసభల్లో ఆదివాసీల వైపు పోరాడే నాయకులకు అండగా ఉండాలని గతంలో ఎన్నో ఆదివాసీ పోరటాలు చేసిన నేతగా గంగులయ్యని గుర్తించి జనసేనపార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ రాజకీయ విలువలు నచ్చి జనసేనపార్టీలోకి చేరమని కొర్ర భానుప్రసాద్ తన మాతృభాషలో పెదవాకపల్లి గ్రామస్తులకు తెలియజేశారు. సమావేశం అధ్యక్షత బాధ్యతలు చేపట్టిన జి.మాడుగుల మండల నాయకులు మసాడి భీమన్న మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో జనసేనపార్టీ ప్రభంజనం చూపుతుందన్నారు. మసాడి సింహాచలం మాట్లాడుతూ యువత ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాల్సిందేనని అందుకు అధినేత పవన్ కళ్యాణ్ యువతకు దిశానిర్దేశం అనుక్షణం చేస్తూనే ఉన్నారన్నారు. గౌరవ అధ్యక్షులు జి.మాడుగుల టివి రమణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలు వేడెక్కుతున్నాయని ప్రజలు మార్పుకోరుకుంటున్నారని తెలిపారు. జి.మాడుగుల మండల అధ్యక్షులు మసాడి భీమన్న, కొర్ర భానుప్రసాద్, మసాడి సింహాచలం, టివి.రమణ, సోమన్న, నాగేశ్వరరావు, సూరిబాబు, పాడేరు మండల ఉపాధ్యక్షులు సీసాలి భూపాల్, అశోక్ కిల్లో, అశోక్ సాలేబు, సంతోష్ మజ్జి పాల్గొన్నారు.

## ముచ్చర్లలో సచివాలయం ఏర్పాటు చేయాలంటూ కలెక్టర్‌కు వినతి

**ఆనందపురం, నవంబర్ 22, ప్రభాతవార్త**



ముచ్చర్ల గ్రామంలో సచివాలయం ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామ స్తులు సోమవారం గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ వినతి పత్రం అందజేశారు. ముచ్చర్ల గ్రామంలో ఏర్పాటు చేయవలసిన సచివాలయాన్ని కనమాం గ్రామానికి మార్పు చేయడం వలన పలు ఇబ్బందులు తలె త్తుతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ముచ్చర్ల గ్రామంలో భవన నిర్మాణానికి కావలసిన అన్ని వసతులు ఉన్నాయని సుమారు 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న కణమం సచివాలయానికి ముచ్చర్లను అను సంధానం చేయడం సరికాదన్నారు. ఈ విషయమై పరిశీలన జరిపి ముచ్చర్ల గ్రామంలో సచివా లయం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శినగం ఎర్రయ్య మాజీ సర్పంచ్ లంక రమణ, లంక అప్పల నారాయణ, గుసిడి ముత్యాలు, స్థానిక యువకులు సినగం గంగునాయుడు, శివ గురునాయుడు పాల్గొన్నారు.

## జి.మాడుగులలో కొత్తపల్లిలో జబర్దస్త్ సందడి

**జి.మాడుగుల, నవంబర్ 21 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా, జి.మాడుగుల మండలం కొత్తపల్లి జలపాతం వద్ద జబర్దస్త్ టీమ్ సభ్యులు ప్రత్యక్షం కావడంతో సందడి వాతావరణం నెలకొంది. కొత్తపల్లి జలపాతం వద్ద జబర్దస్త్ సెలబ్రిటీలు ప్రత్యక్షం కావడంతో మేనేజర్ ఆర్. నవీన్, సూపర్‌వైజర్ వి.అభి, రాజు, పెద్ద బ్బాయ్, వెంకట్, సురేష్, బాబూరావు, కృష్ణారావు, చంటి, చినబాబు, తదితరులు భద్రత కల్పించి, దగ్గరుండి జలపాతం చూపించారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

**మాధవధార, నవంబర్ 21 ప్రభాతవార్త**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన సింహాచలం శ్రీ వరలక్ష్మి నరసింహ దేవస్థానంకి ఉప ఆలయమైన మాధవధారలో వెలసిన శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆలయ ఆవరణలో రెండో కార్తీక సోమవారం సందర్భంగా పెద్ద ఎత్తున నగర నలమూలల నుంచి తరలివచ్చిన భక్తులు జలదారులు స్నానమాచరించి, అనంతరం శివునికి ఏక్వార అభిషేకాల్లో, పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస శర్మ మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి సందర్భంగా దేవాలయా అధికారులు, సిబ్బందితో కలిసి ఏర్పాటుచేసిన కొలనలోని మహిళలు పెద్ద ఎత్తున కార్తీక దీపారాధనను నిర్వ హించినట్లు ఆయన తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సుమారు 1500 మంది అభిషేకంలోని, 2000 మంది దర్శనాలు చేసుకున్నట్లు శ్రీనివాస్ శర్మ తెలిపారు.

## జీవీఎంసీ ఏడిహెచ్ దామోదరావుకు పదోన్నతి

**విశాఖపట్నం, నవంబర్ 21 ప్రభాతవార్త**



మహా విశాఖపట్నం నగరపాలక సంస్థలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఆర్టికల్చర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.దామోదరావు డిప్యూటీ డైరెక్టర్‌గా పదోన్నతి పొందారు. ఈ మేరకు మున్సిపల్ అండ్ అడ్మినిస్ట్రేషన్ ప్రత్యేక అధికారి వై.శ్రీలక్ష్మి జీవో జారీ చేశారు. ఉద్యాన వన విభాగపు అధికారిగా పూర్తి బాధ్యతలు చేపట్టనున్న దామోదరావును పలువురు అధికారులు అభినందించారు. నగరాభివృద్ధిలో దామోదర్ అందించిన సేవలు వీరు కొనియాడారు. మొక్కల పెంపకంతో పాటు పార్కులు అభివృద్ధిలోనూ దామోదర్ విశేష కృషి చేశారని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అందరికీ దామోదర్ ధన్యవాదాలు తెలిపారు.

## వేములవలసలో బిజెపి ఉత్తరాంధ్ర జోనల్ సమావేశం

**ఆనందపురం, నవంబర్ 22 ప్రభాతవార్త**



భారతీయ జనతా పార్టీ కిషన్ మోర్చా ఉత్తరాంధ్ర జోనల్ సమావేశం వేములవలస శ్రీ వెంకటేశ్వర పాఠశాలలు నిర్వహించారు. ఉత్తరాంధ్ర జోన్ ఇన్‌ఛార్జి పాకలపాటి రవిరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంల్లో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడి వేణు గోపాలం హాజరై మాట్లా డుతూ డిసెంబర్ కల్లా అన్ని జిల్లాలల్లో పూర్తిస్థాయిలో కిసాన్ మోర్చా కమిటీలు ఏర్పాటు చేయా లన్నారు. అన్ని మోర్చాల కంటే కిసాన్ మోర్చానీ బలపరచాలని ఆయన సూచించారు. ఉత్తరాం ధ్ర ఎమ్మెల్సీ ఓట్లు నమోదు ప్రక్రియ ఈనెల 23 నుండి డిసెంబర్ 9 వరకు పొగిడించారన్నారు, ఇప్పటి దాకా కిసాన్ మోర్చా ద్వారా అందరూ బాగా చేశారని, మళ్లీ నమోదు ప్రక్రియను ప్రారం భించాలని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ముఖ్య అతిథి పైడి వేణు గోపా లం ఉత్తరాంధ్రజోన్‌ల ఇన్‌చార్జి పాకల పాటి రవిరాజు ఉత్తరాంధ్ర కిసాన్ మోర్చా తరపున ఘనం గా సత్కరించారు. కిసాన్ మోర్చ ఉత్తరాంధ్ర జోన్ సోషల్ మీడియా కన్వీనర్, పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్ మాట్లాడుతూ కిసాన్ సన్మన్ నిధి అన్ని జిల్లాల వారీగా గ్రామాలలో అర్హులైన రైతు లందరికీ అందే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు, గొంతిన భక్త సాయిరాం, రాష్ట్ర కార్యదర్శి, సనపల బాలకృష్ణ, విశాఖ జిల్లా అధ్యక్షులు, ప్రసాద్, అరకు జిల్లా అధ్యక్షులు, వందల దేవదాస్, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు గింజల అప్పారావు శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు కారే ఈశ్వరరావు, పార్వతీపురం జిల్లా అధ్య క్షులు పల్లెం కనకరావు, విజయనగరం జిల్లా అధ్యక్షులు, పాలవలస సింహాచలం, జిల్లా కార్యద ర్శులు, గండి లక్ష్మిరావు, ఆనందపురం మండలం పార్టీ అధ్యక్షులు మీసాల రాము నాయుడు, కిసాన్ మోర్చా ఆనందపురం మండల అధ్యక్షులు మీసాల రామునాయుడు, కిసాన్ మోర్చా ఆనందపురం మండల అధ్యక్షులు బంక సీతం నాయుడు, పి.సాయిరమేష్, యేలూరి జ్యోతి, దుక్క అప్పలసూరి, కె.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో భక్తి శ్రద్ధలతో కార్తీక సోమవారం పూజలు

**అరకులోయ నవంబర్ 21 ప్రభాతవార్త**



అరకలోయలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి (సమేత శివాలయం) దేవాలయంలో సోమవారం కార్తీక మాసం పూజలు అత్యంత వైభవోపేతంగా జరిగాయి. కార్తీక మాసం ఆఖరి సోమవారం కావడంతో భక్తులు శివాలయాలకు అధిక సంఖ్యలో చేరుకొని ప్రత్యేక పూజలు జరిపించారు. ఆలయ ప్రధాన అర్చకులు వెంకన్న, శివ గణేష్, వివిఆర్ మూర్తి మంత్రాచనల మధ్య కార్తీక మాసం పూజలు భక్తి శ్రద్ధలతో జరగగా, భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు భక్తులకు పంపిణీ చేశారు. కాగా శివాలయాల వద్ద కార్తీక మాసం సందర్భంగా భక్తులు అర్చకులకు స్వయంపాకమును అందించారు. కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో శివాలయాలు శివ నామస్మరణంతో మారు మ్రోగాయి.

## నగరంలో ఫార్మసీ విద్యార్థుల ర్యాలీ

**వ్యాక్సిన్ల అభివృద్ధిలో ఫార్మాసిస్టుల పాత్ర కీలకం : రఘు కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీష్ పండా**


**విశాఖపట్నం, నవంబర్ 21 ప్రభాతవార్త**




61వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలను పురస్కరించుకొని రఘు ఫార్మసీ కళాశాల విద్యార్థులు నగరంలో ఫార్మా ర్యాలీ నిర్వహించారు. రామ్‌నగర్‌లోని రఘు ఎడ్యుకేషనల్ సొసైటీ వద్ద ర్యాలీని రఘు విద్యా సంస్థల చైర్మన్ కలిదిండి రఘు ప్రారంభించారు. అక్కడ నుంచి ర్యాలీ జీవిఎంసీ ప్రధానకార్యాలయం మెయిన్ గేట్ మీదుగా సెంట్రల్ పార్కు, ఎల్.ఐ.సి బిల్డింగ్ మీదగా తిరిగి జీవిఎంసీ గాంధీ విగ్రహం వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా రఘు కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీష్ పండా మాట్లాడుతూ ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ మార్గదర్శకాల ప్రకారం, ప్రతి ఏటా నవంబర్ మూడో వారంలో నేషనల్ ఫార్మసీ వీక్ జరుపుకుంటున్నామని చెప్పారు. ఈ ఏడాది ఫార్మసీ ఆఫ్ ది వరల్డ్-ఇండియా థీమ్‌ను ప్రకటించారన్నారు. కళాశాలలో ఈ నెల 21 నుంచి వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. ఆరోగ్య మెరుగుదలలో మందులు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయిని ఆ మందులను తయారు చేసేది ఫార్మాసిస్టులు అని పేర్కొన్నారు. ఫార్మసీ వీక్ వేడుకల దృష్ట్యా తాము మందుల వాడకం గురించి ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో ర్యాలీ చేసినట్టు తెలిపారు. ప్రజల్లో చైతన్యం తెచ్చే లక్ష్యంతో అధ్యాపకులు, 250 మంది విద్యార్థిని విద్యార్థులు ప్లకార్డులు, పోస్టర్లు, బ్యానర్లు ప్రదర్శిస్తూ ర్యాలీలో పాల్గొని కరపత్రాలను పంపిణీ చేశారన్నారు. డాక్టర్ పర్య వేక్షణలో ప్రిస్క్రిప్షన్ మందులను ఉపయోగించడం వాటి ప్రాముఖ్యత, ఔషధాల మోతాదుపై సలహాలను అందించడంలో ఫార్మసిస్ట్ పాత్ర, రోగులకు సలహా ఇచ్చే మందుల సరైన నిల్వను నిర్ధారించడం వంటి అంశాలను అయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ కాలేజ్ సీని యర్ లెక్చరర్స్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రమణమ్మ, శిరీష పండా, పూర్ణ, డాక్టర్ పద్మజా, డాక్టర్ రమాదేవి, అనిత, శైలిజ, కె లలితా శ్రీ, బాలకృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇంటర్ కాలేజియేట్ చెస్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్

**భీమునిపట్నం, నవంబర్ 21 ప్రభాతవార్త**



అనిల్ నీరుకొండ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ (అటానమస్) కాలేజీకి చెందిన రెండు జట్లు (బాలురు, బాలికలు) ఆంధ్రా యూనివర్సిటి ఇంటర్ కాలేజియేట్ చెస్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌లో ఆంధ్రా యూనివర్సిటీ, సమతా డిగ్రీలో నిర్వహించారు. విశాఖపట్నం 18, 20, నవంబర్ 2022 పేర్కొన్న వివరాల ప్రకారం బాలుర జట్టులో ఎన్.సాయిశివకిరణ్, హర్షవర్ధన్ ఎస్.సాయి కిషోర్ ఎవిఎస్.కౌశిక్, ఆర్.తరుణ్ సాయి, వై.వి.కళ్యాణి రెడ్డి, కె.భవ్యశ్రీ, ఎం.లిఖిత, టి.హేమలత బాలికల జట్టును దక్కించుకు న్నారు. ప్రథమ స్థానం, బాలుర జట్టు ద్వితీయ స్థానంలో నిలిచాయి. గొప్ప విజయాన్ని సాధించి నందుకు అనిట్స్ యాజమాన్యం, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.శ్రీరామ కృష్ణ వారిని అభినందించారు. ఈ సాఫల్యం జట్టు సభ్యుల సామర్థ్యాన్ని, కృషిని ప్రతిబింబిస్తుందని, ఫిజికల్ డైరెక్టర్ కె.వేణుగోపాల్ కృషి అభినందనీయమన్నారు.

# శివనామస్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు

పాడేరు,నవంబర్ 21,ప్రభాతవార్త





కార్తీక మాసం నాల్గవ సోమవారం సందర్భంగా అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంలో ఉన్న శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. శివాలయాలకు తెల్లవారు జామునుంచే భక్తులు పోటెత్తడంతో పట్టణంలో ఉన్న శివాలయాలు కిటకిటలాడాయి. పాడేరు శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి వారి ఆలయానికి భక్తులు వందలాదిగా హాజరై స్వామి వారి పేరిట ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. శ్రీఉమానీల కంఠేశ్వర ఆలయం ప్రాంగణంలో ఉన్న ధ్వజ సంభం వద్ద మహిళలు దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో శ్రీ ఉమానీల కంఠేశ్వర ఆలయం ప్రాంగణంలోపట బయట భక్తులతో కిటకిటలాడింది. స్వామి వారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు ప్రసాదాన్ని ఆలయ కమిటీ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలంనాయుడు ఆధ్వర్యంలో ప్రసాదం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆధ్యాత్మిక భక్తి బృంధం సభ్యులు ఉప్పల వెంకటరత్నం, బాలన్న, బాబురావు, బలరామ్ మజ్జి,అప్పన్నదొర, కొట్టగుల్లి రామారావు, పోతురాజు, వెయ్యాకులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో పాడేరు పట్టణంలో ఉన్న పాతపాడేరు,పిఐ బంగ్లా ఎదురుగా ఉన్న శివాలయాలకు భక్తులు వేకువజామునే వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశిస్సులు అందుకున్నారు.దీంతో శివాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి.

# 23న ప్రొహిబిషన్, ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు వేలం

కశింకోట, నవంబరు 21,ప్రభాతవార్త

ప్రొహిబిషన్, ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వివిధ వాహనాల బహిరంగంగా వేలం ఈనెల 23న ఉదయం 7.00 గంటల నుంచి అనకాపల్లి ఎన్టీఆర్ గ్రౌండ్ నందు జిల్లా అదనపు ఎస్పీ, సెబ్ జాయింట్ డైరెక్టర్ బి.విజయభాస్కర్ పర్యవేక్షణలో, జప్తు చేయబడిన వాహనాలకు (126 ద్విచక్ర వాహనాలు, 12 ఆటోలు,1కారు) బహిరంగా వేలము వేయబడును. వేలం పాడిన మొత్తంకు అదనంగా జీఎస్టీకూడా చెల్లించవలెను ఆసక్తి కలిగి, వేలంపాటలో పాల్గొన్నదల్చిన వారు రూ.5,000 అడ్వాన్స్ చెల్లించి, టోకెన్లు పొంది వాహనాలు కొనుగోలు చేయవచ్చు. వేలంపాటలో వాహనాలు పొందలేని వారికి, అడ్వాన్స్ నగదు వెంటనే చెల్లించబడును.

# వనభోజనాలు వలన గ్రామాల్లో ఐక్యతా వాతావరణం వృద్ధి

మాకవరపాలెం నవంబరు 21 ప్రభాతవార్త



కార్తీకమాసం పుణ్యరోజుల్లో వనభోజన కార్యక్రమాలు చేపట్టడం వలన అధ్యాత్మిక వాతవరణంతోపాటు ప్రజల్లో ఐఖ్యతాభావం వృద్ధి చెందుతుందని మండల టిడిపి అధ్యక్షులు అర్.వై.పాత్రుడు అభిప్రాయపడ్డారు. ఈమేరకు సోమవారం మండలంలోని తూటిపాల గ్రామంలో టిడిపి నాయకులు సారధ్యంలో జరిగిన వనభోజన కార్యక్రమానికి మండల టిడిపి నాయకులు హాజరయ్యారు. ఈ సందర్బంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి పాత్రుడు మాట్లాడారు కార్తీక మాసం చివరి సోమవారం ఇటువంటి అధ్యాత్మక రోజున శివార్చనతో పాటు వనభోజన కార్యక్రమాలు నిర్వహించడం శుభపరిణామం అన్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు శెట్టిపాలెం సర్పంచ్ అల్లురామునాయుడు మాట్లాడుతూ గ్రామాల్లో ఇటువంటి కార్యక్రమాల్లో నిర్వహించడం వలన ప్రజల్లో మంచి అలోచన ఉత్పన్నమా తుందన్నారు.కార్యక్రమంలో మండల టిడిపి ప్రధానకార్యదర్శి తూటిపాల మాజీసర్పంచ్ వబ్బిలిరెడ్డిబ వెంకటరమణ(గోవింద) ప్రజలు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాల స్థలానికి సరిహద్దులు నిర్ణయించాలి

మాకవరపాలెం నవంబరు 21 ప్రభాతవార్త



మాకవరపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలాన్ని సంబంధించి సరిహద్దులు నిర్ణయించాలని స్థానిక ఉపసర్పంచ్ లాలం రాము గ్రామ గ్రామపెద్దలు బోళెం బైరాగి రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దారుకు శంకర్‌రావుకు వినతి పత్రం అందజేశారు. మాకవరపాలెం జూనియర్ కళాశాల సర్వే నెంబరు 174-1లో ఎ2.96 సెంట్లు భూమిని కళాశాలకు కేటాయించడం జరిగిందన్నారు. ఇటీవల కళాశాల మట్టూర రక్షిత గోడ నిర్మాణానికి నిధులు మంజూరయినట్టు వారు తెలిపారు. దీనితో కళాశాలకు ఉత్తర దిక్కున ప్రహరీ గోడ నిర్మాణానికి సరిహద్దు నిర్ణయించాలని తెలిపారు. దీన్ని రెవెన్యూ అధికారులకు గతంలో సరిహద్దులు వేయాలని ఫిర్యాదు చేసినట్లు ఉప సర్పంచ్ రాము గుర్తుచేసారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి జూనియర్ కళాశాల స్థలానికి పూర్తిస్థాయిలో సరిహద్దులు నిర్ణయించాలని కోరారు. సరిహద్దులు నిర్ణయిస్తే ప్రహరీగోడ నిర్మాణం వేగవంతం చేసేందుకు అవకాశం ఉంటుందని రాము అధికారులను కోరారు.

# శ్మశానవాటిక రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎంపిపి

కొయ్యూరు, నవంబర్21, ప్రభాతవార్త



మండలకేంద్రంలోని రాజేంద్రపాలెంవాసుల ఇన్నాళ్లకోరిక ఎట్టకేలకు నెరవేరింది. రాజేంద్రపాలెంలోని స్మశానవాటికకు వెళ్లేందుకు మార్గంలేక పోవడంతో గ్రామంలో మరణాలు సంభవించినప్పుడు వారి అంత్యక్రియలు జరిపించేందుకు స్మశానవాటికకు తీసుకెళ్లేందుకు రోడ్డులేక తిప్పల్లోనుండి మృతదేహాలను స్మశానవాటికకు తరలించేవారు. దీంతో జీవితంలో ఎన్నోకష్టాలను అనుభవించిన మనిషి మృతిచెందాక అంతిమ యాత్రలో కూడా ఆటంకాలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్థానికులు వ్యంగ్యంగా నిట్టూర్చేవారు. ఎట్టకేలకు ఎంపిపి బడుగురమేష్ తన నిధులనుండి రూ.2లక్షలు స్మశానవాటికకు వెళ్లేమార్గంలో గ్రావెల్‌రోడ్డు నిర్మాణానికి కేటాయించడంతోపాటు సోమవారం పనులను కూడా ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సిపి అంబటినూకాలమ్మ, బల్లాప్రసాద్, పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్టు

కొయ్యూరు, నవంబర్ 21, ప్రభాతవార్త



వాహనతనిఖీలు నిర్వహిస్తున్న కొయ్యూరు పోలీసులకు గంజాయితరలిస్తున్న ఇద్దరువ్యక్తులు పట్టుబడిన సంఘటనపై కొయ్యూరుఎస్ఐ రాజారావు అందించిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని కొయ్యూరు పంచాయితీ, చింతలవానిపాలెం గ్రామశివారులో సోమవారం పోలీసులు వాహనతనిఖీలు నిర్వహిస్తుండగా ఆ సమయంలో బాలరేవుల మార్గంనుండి కొయ్యూరు మీదుగా రాజమహేంద్రవరం వెళ్లేందుకు వస్తున్న ఇద్దరువ్యక్తులు పోలీసులనుచూసి పారిపోయే ప్రయత్నంచేయడంతో అనుమానమొచ్చిన పోలీసులు వారిని పట్టుకుని తనిఖీచేయగా వారివద్ద నాలుగు కిలోల గంజాయి పట్టుబడింది. దీనితో వారిద్దరి నుండి గంజాయి స్వాధీనంచేసుకుని వారిని అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ రాజారావు తెలిపారు. కాగా నిందితుల్లో ఒకరు కాకినాడజిల్లా పిఠాపురంకు చెందిన డెక్కలలక్ష్మణ్ కాగా మరొకరు మండలంలోని బూదరాళ్లపంచాయితీ, పిట్టపాడుకు చెందిన మర్రిబాలాజీగా పోలీసులు వివరించారు.

# అల్లూరి స్మారకమందిరం వద్ద చెత్తవేస్తే ఇక జరిమానా

కొయ్యూరు, నవంబర్21, ప్రభాతవార్త



మండలంలోని రాజేంద్రపాలెం అల్లూరి సీతారామరాజు స్మారకమందిరాన్ని ఇకపై శుభ్రంగా ఉంచేందుకు సుందరంగా తీర్చిదిద్దడానికి గ్రామసర్పంచ్, సచివాలయ సిబ్బంది సన్నద్ధమయ్యారు. గతకొంతకాలంగా రాజేంద్రపాలెం అల్లూరిస్మారకమందిరం ఎదురుగాఉన్న ఖాళీస్థలంలో చెత్తను వేయడంతో ఈ ప్రదేశం డంపింగ్‌యార్డుగా తయారైంది. ముందుగా స్మారకమందిరం ఎటుదనున్న చెత్తను తొలగించిన సర్పంచ్ పీటాసింహాచలం, పంచాయితీకార్యదర్శి రాంబాబు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామపెద్దలు అటుపై అక్కడ చెత్తవేస్తే రూ.వెయ్యి జరిమాన విధించనున్నట్టు హెచ్చరిక జారీచేస్తూనే ఫ్లెక్సీని ఏర్పాటుచేశారు.

# సిబ్బంది కొరతతో కొట్టిమిట్టాడుతున్న పిహెచ్‌సి

గొలుగొండ నవంబర్ 21, ప్రభాతవార్త

ఎఎల్ పురం ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో సిబ్బంది కొరతతో కొట్టిమిట్టాడుతున్నారని జనసేన నర్సీపట్నం నియెజకవర్గ సమన్వకర్త రాజాన సూర్యచంద్ర అన్నారు. ప్రాధమిక అరోగ్య కేంద్రంలో సిబ్బంది కొరత తీర్చాలని డిమాండ్ చేసారు. సిబ్బంది తగిన సంఖ్యలో లేకపోవడంలో రోగులకు సరైన వైద్యం అందలేదన్నారు. అదిచాదన్నట్లు ఇక్కడ పనిచేస్తున్న టెక్నీషియన్‌ను ఇటీవలే బదిలీ చేసారని,24గంటలు వైద్యసేవలు అందిచే స్థాయికి పెంచి సిబ్బంది చేకయకపోవడం వద్దూరం అన్నారు. స్థానిక ఎమ్మెల్యే దృషిసారించాలన్నారు. అరో గ్యకేంద్రంలో విధుల్లో ఉన్న ముగ్గురు స్టాఫ్‌నర్సుల్లో ఇద్దరు మెటనర్టి లీవ్‌లో ఉనారని దింతో పూర్తిస్థాయిలో రోగులకు వైద్య సేవలు అందించలేని స్థితిలో కొట్టిమిట్టాడుతున్నారు. సిబ్బంది కోరతిలో గ్రామీన ప్రాంతాలకు అందిచే వైద్యసేవలు పల్లేలకు చేరని స్థితి ఉందన్నారు. ఈ పిహెచ్‌సి ప్రాధమిక అరోగ్యకేంద్రం ఏజెన్సీకి మఖద్వారం కావడంలో చుట్టుపక్కల సుమారు 40గ్రామాల ప్రజల ఎఎల్ పురం వస్తారని అన్నారు. ఇప్పటికైనా సిబ్బందిని నియమించి పూర్తిస్థాయి సేవలు కొనసాగేలా చూడాల్సిన భాద్యత ఎమ్మెల్యేపై ఉందన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గండెం దోరబాబు,సీనియర్ నాయుకులు రేగుబల్ల సాంభశివ, బోయిన చిరంజీవి,లింగంపేట ఉప సర్పంచ్ లంక సత్యనారాయణ,వీసం వెంకటేష్,గెడ్డం రమణ,నాతవరం మండల నాయుకులు వేగిశెట్టి శ్రీనివాస్ పాల్గోన్నారు.

# విద్యార్థులకు ఏక రూప దుస్తుల పంపిణీ

పరవాడ,నవంబర్21, ప్రభాతవార్త

పాఠశాల విద్యార్థులకు ఏక రూప దుస్తులు పంపిణీకి ముందుకు వచ్చిన విశాఖ స్టీల్ మహిళా సమితి సేవలు మరువరానివని రావాడ సర్పంచ్ సన్యాసినాయుడు అన్నారు. సోమవారం రావాడ శివారు ధర్మారాయుడుపేట జెడ్‌పి పాఠశాల్లో చదువుతున్న విద్యార్థులు వారంలో ఒక రోజు వేసుకోవడానికి తెల్లని దుస్తులను విశాఖ స్టీల్ మహిళా సమితి ,సత్యసాయి సేవాసమితి తరుపున అందించే కార్యక్రమంను నిర్వహించారు.

# మత్స్యకారులకు బీజెపి వలనే న్యాయం : కెఎన్ఆర్

గాజువాక, నవంబర్21, ప్రభాతవార్త



గాజువాక గంగవరంలో ప్రపంచ మత్స్యకార దినోత్సవం వేడుకలు బీజెపి గంగవరం మండల అధ్యక్షులు పేర్ల అప్పారావు అధ్యక్షతన జరిగాయి. ముఖ్య అతిధిగా గాజువాక నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు హాజరయి ప్రధాన మంత్రి మత్స్య యోజన పథకం ద్వారా బీజెపి కేంద్ర ప్రభుత్వం ప్రధాని నాయకత్వంలో మత్స్యకారులను అన్ని విధాల ఆదుకుంటున్నారని అన్నారు. తొమ్మిది వేల కోట్లు కేటాయించి మత్స్యకారులకు సబ్సీడీతో కూడిన రుణాలు అందజేస్తున్నారని చెప్పారు. అనంతరం పేదలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు గరికిన మాదవి, గూటూరు శంకర్‌రావు, నాగేశ్వరరావు, రామస్వామి, రాజశేఖర్ తదితరలు పాల్గొన్నారు.

# కిక్ బాక్సింగ్ జిల్లా స్థాయి పోటీల్లో సత్తాచాటిన అక్కిరెడ్డిపాలెం కుర్రోళ్లు






గాజువాక, నవంబర్21, ప్రభాతవార్త

విశాఖ జిల్లా కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ జిల్లా స్థాయి పోటీలు చినగదిలి, ఆరిలోవలో జరిగాయి. ఈ పోటీల్లో అక్కిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన 5వ తరగతి చదువుతున్న హర్షద్‌కు మొదటి బహుమతి, 4వ తరగతి చదువుతున్న కనిష్క్‌కు రెండవ బహుమతి వచ్చాయి. వీరిని కోచ్ ధర్మవరపు సింహాచలం(మొదటి డాన్ బ్లాక్ బెల్ట్ ఇన్ కిక్ బాక్సింగ్ అండ్ కరాటే) అభినందించారు. ఈ సందర్భంగా సింహాచలం మాట్లాడుతూ జిల్లా స్థాయిలో గెలిచిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్లారని అక్కడ కూడా సత్తాచాటి తల్లిదండ్రులకు, పాఠశాలలకు మంచి పేరు తీసుకురవాలని అన్నారు.

# ఉత్సాహంగా శిష్టకర్ణాల వనసమారాధన



గాజువాక, నవంబర్21, ప్రభాతవార్త

గాజువాక శిష్టకర్ణ ఆత్మీ కుటుంభాల కలయిక అత్యంత వైభవంగా వనభోజనాలు జరిగాయి. కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా మా టీవి ప్రోగ్రమర్ చి గర్భాం ప్రీతిపట్నాయిక్ డాన్స్ నిలిచింది. జబర్దస్త్ సాగర్ సాంస్కృతిక కార్యక్రమం నవ్వులతో ఆదరించాడు, అలాగే వధూవరుల వివరాల సేకరణ, జగ్గుమత్రి శ్రావణి ఉచిత మెడికల్ చెకప్ అనంతరం వనభోజనాలు జరిగాయి. పిల్లలు, పెద్దలు అంతా ఉత్సాహంగా పాల్గొని ఆట, పాటలతో అలరించారు. సాయింత్రం వరుకూ సరదాగా చిన్న పేద తేడా మరిచి ఆనందించారు. ముఖ్య అతిధులుగా డా.ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్ పాల్గొని హర్షం వ్యక్తం చేశారు. సుమారు 12వందల మంది ఈ కార్యక్రమానికి వచ్చేసారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో బలివాడ సత్యారావు, బాసంగి తిరుపతిరావు, కరకవలస గౌరీ ప్రసాద్‌రావు, బగ్గాం కూర్మారావు, లకనాపురం రమణమూర్తి, పి.ఫణింద్ర, ఎన్.వెంకటేశ్వరరావు, బెహరా, విజయ్, డబ్బీరు హరికుమార్, మంత్రి సత్యారావు, గర్భాం విజయలక్ష్మీ, వంతారాం శ్రీనివాసరావు, శివ్వాం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్కిరెడ్డిపాలెంలో విభిన్నంగా శివలింగం ఏర్పాటు చేసిన జిమ్ నిర్వాహకులు

గాజువాక, నవంబర్21, ప్రభాతవార్త



నిత్యం వ్యాయామం చేసే వస్తువులే ఆ మహాదేవుని ప్రతిరూపంగా మారితే సాక్షాత్తు పరమశివుడే వ్యాయామశాలకు వలస వస్తే ముల్లోకాలు పరమ శవమవడం ఏమో కానీ ఆ ద్భుత ఘట్టాన్ని చూసినవారంతా హరహర మహాదేవా అంటూ మొక్కాల్సిందే. శివనామస్మరణతో తన్మయత్వం పొందాల్సిందే. అచ్చం అలాంటి అద్భుత ఘట్టానికి అక్కిరెడ్డిపాలెం ప్రాంతం వేదికయ్యింది. కార్తీక మాసంలో చివరి సోమవారం నాడు శుభాన్ని కలిగించే మంగళకరమైన శివలింగ స్వరూపాన్ని తాము వినియోగించే వ్యాయామ సామగ్రితో రూపకల్పన చేసి శివయ్య పై తమ భక్తిని చాటుకున్నారు రామ్స్ ఫిట్నెస్ జిమ్ నిర్వాహకులు. తమలోని భక్తి భావానికి వినూత్న ఆలోచనటు జోడించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా జిమ్ యజమాని కె.షణ్ముఖ్‌రామ్ ప్రసాద్, కోచ్ బర్లరవికుమార్‌లు మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా నెల రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకుంటామని అయితే ఆఖరి సోమవారం నిర్వహించే పూజలు సాధారణం కంటే భిన్నంగా ఉండాలనే ఆలోచనతో జిమ్ సామగ్రితోనే శివలింగాన్ని ఏర్పాటు చేసామన్నారు. కార్యక్రమంలో కోచ్ సోమేష్, సభ్యులు శ్రీకాంత్, సాయి, సత్య, భాను, రామకృష్ణ, కుమార్, సాగర్ తదితరులు పాల్గొని పూజలు చేశారు.

# నారా చంద్రబాబునాయుడుతో బొండా జగన్



గాజువాక, నవంబర్ 21, ప్రభాతవార్త

టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుతో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు జగన్‌కు పలు సూచనలు ఇచ్చారు. టీడీపీ బలోపేతానికి కృషి చేస్తూ ప్రజలకు అండగా ఉండాలని ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని అన్నారు. ఆక్రమణలు పై స్పందించిన తీరు పై ఆయన్ని అభినందించారు. కార్యక్రమంలో టీడీపీ విశాఖ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, పీలా గోవింద్, వాసు పాల్గొన్నారు.

# పాత కణితి శివాలయంలో నాల్గవ సోమవారం ప్రత్యేక పూజలు


గాజువాక, నవంబర్21, ప్రభాతవార్త



జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో గల పాత కణితి శివాలయంలో కార్తీకమాసం నాల్గవ సోమవారం పురస్కరించుకొని శ్రీశ్రీ ఉమాభీమలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు భారీ అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో కణితి గ్రామ దేవత కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, స్టీల్ ఇంటక్ నాయకులు మంత్రి రాజశేఖర్ పాల్గొని ప్రత్యేక పజూలు చేశారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు చైర్మన్ విజయరామరాజు, ప్రగడ వేణుబాబు, దుగ్గపుదానప్పలు, ప్రగడ శ్రీను, సీరపు పాపారావు, బొడ్డ సన్యాసిరావు, ఆలయ కమిటీ సభ్యులు నర్రా రామారవు, కాంద్రేగుల అప్పలనాయుడు, వెంకటరావు, దాసరి రమణ, గంధవరపు కుటుంబసభ్యులు, దాసరి అప్పుడు, భక్తులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# షీలానగర్ అయ్యప్ప దేవాలయంలో ఆళ్లభూలిరాజు ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన

## భారీగా తరలివచ్చిన భక్తులు





గాజువాక, నవంబర్21, ప్రభాతవార్త

అన్ని దానాల్లో అన్నదానం చాలా గొప్పదైనదని గవరజగ్గయ్యపాలెం గౌరీ సంఘం అధ్యక్షులు, శ్రీశ్రేయ కన్‌స్ట్రక్షన్స్ అధినేత ఆళ్ల భూలిరాజు అన్నారు. కార్తీకమాసం నాల్గవ సోమవారం పురస్కరించుకొని ఆయన సతీమణి సూర్యకుమారితో కలిసి షీలానగర్ అయ్యప్ప దేవాలయంలో తొలుత ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20ఏళ్లగా శ్రీస్వామి అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో గురుస్వామి ఆదపాక వెంకటరమణ సారధ్యంలో ఎంతో మంది అయ్యప్పలకు, భవానీలకు, భక్తులకు అన్నదానం చేస్తున్నారని నాకు లభించిన ఈ అవకాశం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో తనకాల భూలిరాజు, కాంద్రేగుల రాజు, పి.సత్యా రావు(చిరు), ఎం.రామునాయుడు, మీసాల నాయుడు, సీహెచ్ మురళీశ్వరరావు, ఎం.వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# జి.జె.పురంలో ప్రారంభమైన భూముల రీసర్వే

నక్కపల్లి,నవంబర్21,ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూముల క్రమబద్దీకరణలో భాగంగా రీసర్వే ప్రారంభించారు. మండలంలోని జి.జె.పురంలో తహశీల్దార్ సు బ్రహ్మణ్యశాస్త్రి ఆధ్వర్యంలో ఉపతహశీల్దార్ నీరజ, సర్వే బృందం సభ్యులు, రైతులకు సంబంధించిన భూములు, వాటి హద్దులు ఆధారంగా రెవెన్యూ రికార్డులు పరిశీలిస్తూ, సర్వేనెంబర్ల వారీగా హద్దులు నిర్ణయించేందుకు రీసర్వే నిర్వహిస్తున్నారు. జి.జె.పురంలో సోమవారం రెండవ విడత కార్యక్రమంలో భాగంగా రీసర్వే మొదలైంది. విఆర్వో రాజబాబు, దేముడు ఉన్నారు.

# విశాఖ నుంచి విజయవాడకు వందే భారత్ ఎక్స్‌ప్రెస్

7వ పేజీ తరువాయి

నుంచి ప్రయాణికుల రద్దీ సమయం తగ్గుతుంది. వందే భారత్ రైళ్లు ప్రస్తుతం న్యూఢిల్లీ వారణాసి, న్యూఢిల్లీ-కోల్‌కత్తా, ముంబై సెంట్రల్ గాంధీనగర్ న్యూఢిల్లీ-అంబ్ అందౌరా మరియు ఎంజీఆర్ చెన్నై సెంట్రల్-మైసూరు మార్గాల్లో నడుస్తున్నాయి

**ప్రత్యేకతలు**

ఇది ఏసీ రైలు 16కోచ్‌లలో 1,128 సీట్లు అందుబాటులో ఉంటాయి. వేగాన్ని పెంచేందుకు, తగ్గించేందుకు అత్యాధునిక బ్రేకింగ్ సిస్టమ్ ఈ రైలు సొంతం, వందే భారత్ రైళ్లు 0-100కి.మీ వేగాన్ని 52సెకన్లలో అందుకోగలవు, గరిష్ట వేగం 180 కి.మి అన్ని కోచ్‌లో ఆటోమేటిక్ డోర్లు, జిపిఎస్ ఆధారిత ఆడియో-విజువల్ ప్యాసింజర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌లు, దివ్యాంగుల కొరకు మెరుగైన సౌకర్యాలు ఉంటాయి. ఎగ్జిక్యూటివ్ క్లాస్‌లో తిరిగే కుర్చీలు ఉంటాయి. బయో-వాక్యూమ్ మోడల్ టాయిలెట్లు ప్రాంతీయ సౌకర్యం భోజనం పానీయాలను అందిస్తుంది.

# అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముని రథానికి ఘనస్వాగతం

గాజువాక, నవంబర్ 21, ప్రభాతవార్త

అయోధ్య నుండి వచ్చిన శ్రీరాముని రధానికి గాజువాకలో విశ్వహిందూపరిషత్ బీజెపి ఆధ్వర్యంలో కెఎన్ఆర్, జిలకర్ర రమణ ఆధ్వర్యంలో సాదర స్వాగతం పలికారు. నరసింగరావు మాట్లాడుతూ భక్తులకు చేరువుగా దేశ వ్యాప్తంగా ప్రతీ గ్రామాన్ని తిరుగుతూ విచ్చేసిన రధాన్ని సీతారాములకు పూలమాలలు, కొబ్బరికాయలు, అరటిపళ్లు సమర్పించామన్నారు. వందల ఏళ్ల కలను నెరవేర్చిన దేశ ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గూటూరు శంకర్‌రావు, నాగేశ్వరరావు, జిలకర్ర భువనేశ్వరి, శ్రీనివాసరావు, రాజశేఖర్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీఉమా నీలకంఠేశ్వర ఆలయం వద్ద భారీ అన్నసమారాధన

## అన్నసమారాధనకు వేలాదిగా హాజరైన భక్తులు

పాడేరు,నవంబర్ 21,ప్రభాతవార్త



కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో పాడేరు శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి వారి ఆలయం ప్రాంగణంలో ఆలయ ధర్తకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు ఆధ్వర్యంలో భారీ అన్నసమరాధ కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నసమరాధన కార్యక్రమాన్ని ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు,గ్రామ పెద్దలు కొట్టగుల్లి సుబ్బారావు ముఖ్యఅతిధులుగా హాజరై అన్నసమరాధ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ అన్నసమరాధనకు పాడేరు పట్టణంలో ఉన్న వేలాదిమంది భక్తులు హాజరై శ్రీ ఉమానీలకంఠేశ్వరస్వామి వారి భోజనప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాడేరు పాడేరు మేజర్ పంచాయితీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి,మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్యదొర,డాక్టర్ లీలాప్రసాద్,శోభ అప్పన్నదొర,కొట్టగుల్లి రామారావు, పి.బాలన్న, బాబురావు,కొట్టగుల్లి రమేష్‌నాయుడు, కటారి శ్రీనివాసనాయుడు,కొట్టగుల్లి పోతురాజు,ఉప్పల వెంకటరత్నం, శివరాత్రి శ్రీనివాస్‌కుమార్,సిద్దినాతి కొండలరావు, మినుముల ప్రసాద్, ఎస్.పెంటన్నపడాల్, సిహెచ్ వరప్రసాద్,బి.ముఖుందరావు,సత్యవరపు సోమరాజు, దాసరి నాగు తదితరులతో పాటు వేలాదిమంది ప్రజలు అన్నసమారాధనలో పాల్గొని భోజన ప్రసాదాన్ని స్వీకరించారు.

# మండల ప్రజాపరిషత్ ఆస్తులు కాపాడుకోవాలి

## అభివృద్ధి.. సమస్యలపైనే చర్చించడానికే అధిక ప్రాధాన్యత

## మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిపి సొనారి రత్నకుమారి

పాడేరు, నవంబర్ 21,ప్రభాతవార్త





అల్లూరిసీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు కావడంతో పాడేరు మండల ప్రజా పరిషత్‌కు సంబందించిన ఆస్తులు వేరే శాఖలకు ఇవ్వకుండా ఉండేలా మండల సర్వసభ్య సమావేశంలో తీర్మాణం చేస్తున్నామని పాడేరు ఎంపిపి సొనారి రత్నకుమారి పేర్కొన్నారు.పాడేరు మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం పాడేరు ఎంపిపి సొనారి రత్నకుమారి అధ్యక్షతన సోమవారం జరిగింది.ఈ సమావేశంలో ఎంపిపి మాట్లాడుతూ సమావేశానికి అన్ని ప్రభుత్వ శాఖల మండల అధికారులు విధిగా సంబందిత శాఖల నివేధికలతో హాజరుకావాలని హాజరుకాని అధికారులపై ఉన్నతధికారులకు ఫిర్యాదు చేస్తామని ఎంపిపి రత్నకుమారి హెచ్చరించారు. సర్వసభ్య సమావేశంలో మండలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు సమస్యలుపై చర్చించడానికే అధిక ప్రాధాన్య ఇస్తామన్నారు.అటువంటి అప్పుడు సంబందిత అధికారులు లేకపోతే వాటికి ఎవరు సమాదానం చెబుతారని ఎంపిపి రత్నకుమారి అన్నారు.గతంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో పాలకవర్గ సభ్యులు లేవనెత్తిన సమస్యలు పరిష్కరించిన సమస్యలపై సంబందిత అధికారులతో పాలక వర్గ సభ్యులు,ఎంపిపి చర్చించారు.వచ్చే సర్వ సభ్య సమావేశానికి అన్నిశాఖ మండల అధికారులు విధిగా హాజరై పూర్తి స్థాయి నివేదికలతో హాజరుకావాలని ఎంపిపి రత్నకుమారి ఆదేశించారు. ఈ సమావేశంలో పాడేరు ఎంపిడిఓ సాయి నవీన్,మండలంలో ఉన్న ఎంపిటిసిలు, సర్పంచ్‌లు వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

# ముగిసిన జిల్లా కిక్ బాక్సింగ్ పోటీలు





ఆరిలోవ, నవంబర్ 21, ప్రభాతవార్త

స్థానిక 13వ వార్డు హెల్త్ సిటీ ప్రాంగణంలోగల గ్రౌండ్స్‌లో జరిగిన డ్రాగన్ మాస్టర్స్ మార్షల్స్ అకాడమీ ఆధ్వర్యంలో విశాఖ జిల్లా కిక్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు ముగిశాయి. గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పోటీల్లో జిల్లా నలుమూలల నుంచి పోటీదారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలకు అన్ని విధాల సహాయసహాకారాలు అందించిన ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్, ఉపకార్ సేవా సంస్థల అధినేత కంచర్ల అచ్యుతరావు, సినీహీరో కంచర్ల ఉపేంద్ర ముఖ్యఅతిధిలుగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. క్రీడలు ద్వారా శారీరక ఉల్లాసమే కాకుండా సమాజంలో వ్యక్తి గతంగా ఎదుగుదలకు మానసిక ఉల్లాసానికి, సమమాజంలో ఐక్యతను చాటి చెప్పేందుకు క్రీడలు ఉపయోగపడతాయని అచ్యుతరావు అన్నారు.

# సత్తెమ్మతల్లి గుడివద్ద అన్నసమారాధన

నక్కపల్లి,నవంబర్21,ప్రభాతవార్త:



మండలంలోని చినదొడ్డిగల్లు గ్రామ ఇలవేల్పు అయిన సత్తెమ్మతల్లి గుడి ఆవరణలో సోమవారం భారీ ఎత్తున అన్నసమారాధన నిర్వహించారు. కార్తీకమాసం చివరిసోమవారం కావడంతో ఆలయ ధర్మకర్త నడింపల్లి సూర్యనారాయణరాజు(రాజబాబు) ఆధ్వర్యంలో ప్రతీఏడాది నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఈఏడాది కూడా అన్నసమారాధన నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించి ప్రసాదాలు స్వీకరించారు.

# టైపు మాష్టార్ శర్మ సేవలకు వెలకట్టలేము - వీసం

## శర్మను సత్కరించిన ఆలయ నిర్వాహకులు



నక్కపల్లి,నవంబర్21,ప్రభాతవార్త

ఆధ్యాత్మిక కార్యక్రమాల్లోనే కాకుండా మండలంలో ఎక్కడ ఏగ్రామంలో ఎటువంటి కార్యక్రమాలు జరిగిన నక్కపల్లికి చెందిన టైపు మాష్టారు నవర నూకరాజుశర్మ ఆ కార్యక్రమాల నిర్వాహణలో చేసే సేవలకు వెలకట్టలేమని రాష్ట్ర కాపుకార్పోరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు. కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో మండలంలోని ఉపమాక శివాలయానికి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. విశేషంగా పూజలు,అభిషేకాలునిర్వహించారు. గత మూడు సోమవారాలుగా ఆలయ చైర్మన్ వెంకటేశ్వర్రావు ఆధ్వర్యంలో నిర్వాహకులు, దాతలు ఎన్నడూ లేని విధంగా వచ్చిన వేలాదిమంది భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తూ వచ్చారు. చివరి సోమవారం కూడా వేలాదిమంది భక్తులకు అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఈ మేరకు కార్యక్రమాలు ముగియడంతో ఆలయ నిర్వాహకులతో పాటు పెద్దఎత్తున దాతలు అందించిన సేవలే కాకుండా ఆలయ నిర్వాహణ విషయంలో నవర నూకరాజు శర్మ అందించిన సహకారం పట్ల వీసం రామకృష్ణతో పాటు ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, ఆలయ చైర్మన్ వెంకటేశ్వర్రావు, ఈఓపిఆర్‌డి వెంకటనారాయణ, ఉపమాక దేవస్థానం ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, దుర్గమ్మ ఆలయ ధర్మకర్త కొప్పిశెట్టి వెంకటరమణ, మాజీ ఎంపిటిసి కొప్పిశెట్టి హరిబాబులు ఘనంగా సత్కరించి, ప్రమాణపత్రం అందజేశారు. వీసం రామకృష్ణ మాట్లాడుతూ, టైపుమాష్టారు శర్మలాంటి వ్యక్తి సేవలు ఈ ప్రాంతానికి ఎంతో అవసరమని, అటువంటి వ్యక్తి మనమధ్య ఉండటం మన అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో ముద్దాశ్రీను, ఉపమాకకు చెందిన పలువురు పెద్దలు ఉన్నారు.

## చెరకులో రస నాణ్యత పరిశీలన

**మాడుగుల నవంబర్ 23 ప్రభాతవార్త**



త్వరలో గోవాడ చక్కెర కర్మాగారంలో గానుగాట ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఫ్యాక్టరీ పరిధిలో గల గ్రామాలలో గోవాడ సుగర్స్ వ్యవసాయ అధికారులు సోమవారం మాడుగుల నియోజకవర్గం దేవరాపల్లి మండలం బోయిల కింతాడ గ్రామంలో, ఫ్యాక్టరీ రైతు సభ్యులు దేవరాపల్లి మండల వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ అన్నం రామునాయుడు పొలంలో చెరు కుపంటలో రసనాణ్యత పరీక్షలు నిర్వహించడం జరిగింది. దేవరాపల్లి మండల వైఎస్ఆర్ కాం గ్రెస్ పార్టీ అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ బూరె బాబురావు, రైతు సభ్యులు అన్నం సాంబమూర్తి, అన్నం రాము, ఫ్యాక్టరీ వ్యవసాయ అధికారి కృష్ణమూర్తి, ఫీల్డ్ సిబ్బంది బేరా నారాయణరావు, దుస్య రమణ చెఱకు కొనుగోలు కేంద్రం సిబ్బంది రమేష్, బుగత బాబురావు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

**మాడుగుల నవంబర్ 21 ప్రభాతవార్త**



గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని వాటిని శోధిస్తే మరెంతో విజ్ఞానం పెంపొందించుకోవచ్చని ఎంపీపీ వి.రామ ధర్మజా విద్యార్థులకు సూచించారు. సోమవారం మాడుగుల పంచాయితీ సచివాలయ ప్రాంగణంలో నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థి నిత్యం గ్రంథాలయాల్లో కొత్త కొత్త విషయాలు తెలుసుకోవాలని తద్వారా విజ్ఞానం పెంపొందించుకొని ఉన్నత స్థాయి చేరాలని కోరారు. గ్రంథాలయ అధికారి వై.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్వి సూర్యనారాయణ మాస్టారు అధ్యక్షతన సభా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ పి.మాట్లాడుతూ మాడుగుల గ్రంథాలయం స్థానంలో కొత్త భవన నిర్మాణానికి కృషి చేస్తానని, ఈ విషయంపై ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలునాయుడుని సహకారం కోరతామని చెప్పారు. గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి ఉపసర్పంచ్ ఎస్ శ్రీనివాసరావు సహకార సంఘం అధ్యక్షుడు పి వెంకట్రావు, మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు, వార్డు సభ్యుడు వేమన గణేష్, మాడుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగన్నాథరావు, పంచాయితీ కార్యదర్శి సిహెచ్ నాయుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నారాయణరావు తదితరులు పాల్గొని గ్రంథాలయాల ఆవశ్యకత వాటి ఏర్పాటు, పూర్వాపరాలు, ప్రస్తుత పరిస్థితి, సెల్ వినియోగం వల్ల కలిగే నష్టాలు వండి వాటి గురించి విద్యార్థులకు సవివరంగా వివరించారు. ఈనెల 14 నుంచి 20 తేది వరకు జరిగిన గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎంపీపీ సర్పంచ్ ఉప సర్పంచ్ బహుమతులు అందజేశారు. ఈ వారోత్సవాలకు సహకరించిన ఉపాధ్యాయుడు నాగచంద్రను శాలువాతో సత్కరించారు. గ్రంథాలయం అభివృద్ధికి ప్రజలు సహకరించాలని గ్రంథాలయ అధికారి వై.వెంకటేశ్వర్లు కోరారు.

## సోలార్ గ్రావిటీ పనులపై సమీక్ష సమావేశం : ఎంపీడీవో

**గూడెంకొత్తవీధి నవంబర్ 21 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండలంలో నక్కబంధ, అద్దరవీధి, కిన్నెరబంధ, వేములగొంది, ఎలుగురాతిబంధ గ్రామాలలో మంజూరైన సోలార్ గ్రావిటీ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ పనులు ఏ విధంగా చేయాలి ఎన్ని కుటుంబాలకు ఎంత మోతాదులో నీటి సరఫరా అనే అంశాలపై చర్చించడం జరిగింది. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, సెక్రటరీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## కాంతిలాల్ దండే ఉత్తర్వుల జారీని వ్యతిరేకించిన ఎస్ఎఫ్ఐ

**పాడేరు, నవంబర్21, ప్రభాతవార్త**




గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో ఇతరుల ప్రవేశం నిషేధమని, గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి కాంతిలాల్ దండే ఉత్తర్వుల జారీని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) వ్యతిరేకించింది. అల్లూరి జిల్లాలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ప్రత్యేక సమావేశంలో హాజరైన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రభు మాట్లాడుతూ కాంతిలాల్ దండేని ఎస్ఎఫ్ఐ సూటిగా ప్రశ్నిస్తుందన్నారు. అల్లూరి జిల్లాలో 122 ఆశ్రమ పాఠశాలలో వర్కర్స్, హెల్త్ వర్కర్స్, వాచ్‌మెన్, ఉపాధ్యాయులు, మెనూ ఇంప్లిమెంటేషన్, నాణ్యమైన విద్య వీటిని మరిచిన కాంతిలాల్ దండేనని విమర్శించారు. ఇవి ఏవి లేకుండా అవసరం లేని వాటి గురించి చర్చలు పెట్టి సమయం వృధా చేసుకుంటున్నారని, కాంతిలాల్ దండే ఇవేవీ లేకుండా విద్యార్థులకు భద్రత ఎలా ఉంటుందని, విద్యార్థుల భద్రత గురించి మీరు ఎలా మాట్లాడుతారని ప్రశ్నించారు. అల్లూరి జిల్లాలో విద్యార్థులు మరణించిన పట్టించుకునే నాధుడే లేడని వాపోయారు. వీటన్నిటికి గిరిజన సంక్షేమ శాఖ అధికారులు సమాధానం చెప్పాలని ప్రభు డిమాండ్ చేశారు. అంతేగాని ఇతరులు ప్రవేశం నిషేధమని చెప్పినంత మాత్రన విద్యార్థుల సమస్యలు తీరిపోవని, విద్యార్థి సంఘాలుగా కచ్చితంగా పాఠశాలలు, కళాశాలలు సందర్శిస్తామని, గిరిజన విద్యార్థుల సమస్యలు బయటకి తీసుకొచ్చి ఉద్యమాలు, పోరాటాలు నడుపుతామని ఖరాకండిగా గిరిజన సంక్షేమ శాఖ అధికారులకు భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) హెచ్చరిస్తుందన్నారు. జిల్లా నాయకులు ప్రసాద్, వరహాలు, మండల నాయకులు మచ్చరాజు, మాణిక్యం పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా సిపిఐ పార్టీ నిర్మాణానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి

### డిసెంబర్ 26 పార్టీ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయాలి

### సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవి సత్యనారాయణమూర్తి

**పాడేరు, నవంబర్21, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా సీపీఐ సమితి సమావేశం పాడేరు సిపిఐ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మొట్టడం రాజుబాబు అధ్యక్షత జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు కొత్త జిల్లాలో పార్టీ నిర్మా ణంపై ప్రతి ఒక్క కార్యకర్త దృష్టిసారిం చాలని, అదేవిధంగా పార్టీ కార్యాలయం సొంత భవనం నిర్మాణం చేసుకోవాలని, పార్టీ సభ్యత్వ కార్యక్రమం ప్రారంభించాలని, పార్టీ కార్యాలయం నిర్మాణానికి పార్టీ బలోపేతానికి పార్టీ నిధి వసూలు, డిసెంబర్ 26 పార్టీ ఆవిర్భావ దినోత్సవం అల్లూరి జిల్లాలో ఘనంగా నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది. అదేవిధంగా కేంద్రంలో నరేంద్ర మోడీ పాలన రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి వ్యతిరేక పాలనపై ప్రజలను ప్రతి ఒక్కరిని అవగాహన పరచవలసినటువంటి బాధ్యత, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున పోరాటాల నిర్వహించవలసిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా సమితి కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు బిమలమ్మ, సింహాచలం, విష్ణుమూర్తి, రాజబాబు కూడా రాధాకృష్ణ మారుతి కుమార్, లక్ష్మణరావు, సత్తిబాబు, మండల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమం

**జి.మాడుగుల, నవంబర్ 21 ప్రభాతవార్త**



జి.మాడుగుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని వైద్యాధికారులు శశికాంత్, రవిచంద్ర శేఖర్ కె.కోడాపల్లి, నుర్మతి, కుల్లుపాడు ఆశా వర్కర్లు ఆరోగ్య కేంద్రం సిబ్బంది స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. జి.మాడుగుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టు ప్రక్కల అంత పరిశుభ్రం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.శశికాంత్ ఆరోగ్య విస్తరణ అధికారి ప్రకాష్, ఆశా వర్కర్లు హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## పట్టాలు తప్పిన గూడ్స్... పలు రైళ్లు రద్దు



**విశాఖపట్నం, నవంబర్ 21 ప్రభాతవార్త**

భద్రక్-కపిలాస్ రోడ్డు సెక్షన్‌లోని కొరేయి స్టేషన్ సమీపంలో ఖాళీ గూడ్స్ రైలు పట్టాలు తప్పిన కారణంగా రైల్వే లైను దెబ్బతింది. దీంతో హౌరా నుంచి బయలు దేరు రైలు నెం.22863 హౌరా-ఎస్ఎంవి బెంగళూరు ఎక్స్‌ప్రెస్, షాలిమార్‌లో బయలుదేరే రైలు నెం.18045 షాలిమార్-హైదరాబాద్ ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్ రద్దు చేయబడ్డాయి.

## 500 లీటర్ల నాటుసారా స్వాధీనం

**పాడేరు, నవంబర్ 21 ప్రభాతవార్త**

హుకుంపేట మండలం చీడిపుట్టు గ్రామం వద్ద పాడేరు స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో అధికారులు సిబ్బంది, ఏపీఎస్పీ స్పెషల్ టీం సిబ్బంది ఎక్సైజ్ నేరాల గురించి దాడులు నిర్వహించి చీడిపుట్టు గ్రామస్తులైన రాగం భారతీ దేవి బూరు అచ్చిబాబులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 500 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు.

## మా సమస్యలను పరిష్కరించండి : జాతీయ మత్స్యకార సంఘం డిమాండ్




**నక్కపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త**

ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా మత్స్యకారులకు ఇచ్చిన ఎస్.టి. జాబితాలో చేరు స్తానన్న ప్రభుత్వ హామీని నెరవేర్చాలని జాతీయ మత్స్యకార సంఘ కమిటి సభ్యులు తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్‌తో కలిసి ఉప తహశీల్దార్ నీరజకు, మత్స్య శాఖ అభివృద్ధి అధికారి ఎడి విజయకృష్ణకు వినతిపత్రాలు అందజేశారు. సోమవారం ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా జాతీయ మత్స్యకార సంఘ సభ్యులు కొవిరి వెంకటెష్, సింహాద్రి, కోదండరావు, శ్రీను, శివ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాదిరిగా సబ్సిడీపై వలలు, ఇంజన్లు, బోట్లు, జి.పి.ఎస్.పరికరాలు మత్స్యకారులకు 75 శాతం సబ్సిడీతో అందించాలన్నారు. ప్రభుత్వం ఇచ్చే వేట నిషేధ పరిహారం చేపల వ్యాపారం చేసే మహిళలకు వర్తింప చేయాలనీ, మత్స్యకార గ్రామాలలో సముద్రతీరానికి వెళ్ళేందుకు ప్రతీ గ్రామంలో సి.సి. రోడ్డులు నిర్మాణం చేపట్టలన్నారు. మత్స్యకార గ్రామలలో త్రాగునీటికి ఇబ్బంది లేకుండా మినరల్ వాటర్ సదుపాయం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. సముద్ర తీరప్రాంత భూములపై మత్స్యకారులకు హక్కు గిరిజనలవలే కల్పించి మత్స్యకారులకు పట్టాలు ఇవ్వాలనీ, జట్టీలు నిర్మించాలనీ, తీర ప్రాంత పరిరక్షణ చట్టం సి.ఆర్.జెడ్. తప్పనిసరిగా అమలు చేయాలనీ తెలిపారు. వేట నిషేధ సమయంలో ప్రభుత్వం ఇచ్చే జీవన భృతి పదివేల రూపాయలు నుండి 20,000కు పెంచాలన్నారు. సముద్రతీరంలో కలుషితమైన రసాయినిక కంపెనీలు మత్స్యకారుల అనుమతి లేకుండా తీరంలో పరిశ్రమలు పెట్టరాదనీ కోరారు. మత్స్యకార పిల్లలకు చదువుకొనేందుకు ప్రత్యేక రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ఉప తహశీల్దార్ నీరజకు, ఎడి విజయకృష్ణలను సన్మానించారు. జాతీయ మత్స్యకార సంఘ సభ్యులు ఎరిపిల్లి అప్పలరాజు, సంతోష్, ఎస్.అప్పలరాజు, కోడ ఆదిరాజు, ప్రసాద్, తాతాజీ, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాఫీ రైతులకు బకాయిలు చెల్లించాలని ధర్నా

**చింతపల్లి నవంబర్ 21 ప్రభాతవార్త**



కాఫీ రైతులకు పాడేరు ఐటిడిఏ బకాయిపడ్డ రూ.60కోట్లు వెంటనే చెల్లించాలని నేడు ఐటిడిఏ వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పాడేరు ఐటిడిఏ పరిధిలో సుమారు రూ.1.30 లక్షల కుటుంబాలు కాఫీ సాగుపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. 2018 నుండి 2022 వరకు సుమారు 5,200 ఎకరాల్లో కాఫీ సాగు చేస్తున్న 43,247 మంది గిరిజన కాఫీ రైతులకు కూలి సొమ్ము సుమారు రూ.60 కోట్లు ప్రభు త్వం బకాయి పడిందన్నారు. బకాయి సొమ్ము కోసం ఎదురుచూస్తున్న రైతులకు నేటికీ అధికా రులు చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. పార్చిమెంట్ కాఫీ రూ.500లు, చెర్రీ కాఫీ రూ.300లు, కిలో మిరియాలు రూ.1000లు చెల్లించాలని డిమాండ్ చేశారు. గెర్లెగెడ్డ గ్రామంలో సుమారు 22 మంది కాఫీ రైతులకు కాఫీ పట్టాలు కూడా ఇవ్వలేదన్నారు. వారికి కూలి సొమ్ముతోపాటు కాఫీ పట్టాలు కూడా ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఒకపక్క గిరిజన రైతులు దళారుల దోపిడీకి గురి అవు తుంటే మరోపక్క కాఫీ ప్రాజెక్టును ఉపాధి హామీ పేరుతో కొన్నేళ్ళు, ఐటిడిఏ కాఫీ ప్రాజెక్టు పేరుతో మరి కొన్నేళ్ళు ప్రోత్సహకాలు అందిస్తామని గిరిజన రైతులను గందరగోళానికి గురి చేస్తున్నా రన్నారు. 2018 నుండి 2020 వరకు 3 ఏళ్లకు గాను ఉపాధి హామీ పథకం ద్వారా రూ.32 వేలు చెల్లించవలసి ఉండగా కేవలం రూ.12,500లు మాత్రమే చెల్లించి మిగిలిన రూ.19,500లు నేటికీ చెల్లించలేదన్నారు. 2020లో ఉపాధి హామీ పథకాన్ని కాఫీ ప్రాజెక్టు రద్దుచేసి 2020-22 నుండి ఐటీడీఏ కాఫీ ప్రాజెక్టు పేరుతో కేవలం రెండేళ్లకే కుదించి ఒక ఎకరాకు రూ.8,500లు చొప్పున చెల్లించవలసి ఉండగా ఐటీడీఏ నుండి కనీసం చిల్లిగవ్వ కుండా రైతులకు చెల్లించలేదన్నారు. ప్రభుత్వం కాఫీ రైతులకు చెల్లించవలసిన బకాయి సొమ్ము వెంటనే చెల్లించాలని నేడు పాడేరు ఐటీడీఏ వద్ద కాఫీ రైతులు నిర్వహిస్తున్న ధర్నాకు ప్రభుత్వం స్పందించి కాఫీ రైతులకు బకాయి సొమ్ము వెంటనే చెల్లించాలని, లేనిపక్షంలో దశల వారిగా ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు. కాఫీ రైతులు బి రఘురాం, కె సత్తిబాబు, కె నర్సింగ్‌రావు, బి మహేష్, జి కొత్తన్న, బి కోటేశ్వరరావు, బి రామ్‌నాయుడు, కె గురుమూర్తి పాల్గొన్నారు.

## మత్స్యకారులుగా గుర్తించాలి



**అనంతగిరి, నవంబర్ 21 ప్రభాతవార్త**

మండలం చిలకలగెడ్డ పంచాయితీ మెట్టపాలెం, దబ్బలపాడు, జీడిగులపాడు మూడు గ్రామాల గిరిజనులు సోమవారం తాటిపూడి డ్యాం వద్ద వినూత్న నిరసన తెలియజేశారు. ప్రపంచ మత్స్య కారులుగా దినోత్సవం సందర్భంగా నిరసన తెలిపారు. తమను మత్యకారులుగా గుర్తించాలని మూడు గ్రామాల్లో గిరిజనులు 130 కుటుంబాలకు చెందిన గిరిజనులు తాటిపూడి డ్యామ్ వద్దనే చేపలవేట సాగిస్తూ జీవనం సాగిస్తున్నామని, తమను మత్యకారులుగా గుర్తించి, అన్ని విధాలుగా ఆదుకోవాలని గిరిజనులు కోరారు. తక్షణమే ఐటిడిఏ స్పందించి, బోట్లు, వలలు, రైతుబజార్‌లో చేపలు అమ్ముకొని అవకాశం కల్పించాలని, మత్యకార సంఘం నాయకులు శోభ పెంటయ్య, శోభ జమ్మయ్య, కిల్లో శంకర్, ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సంఘం 5వ షెడ్యూల్ సాధన కమిటీ గోవిందరావు తదితరులు కోరారు.

## 24న అయ్యప్ప పూజా, మహానారాయణ సేవ (భిక్ష) కార్యక్రమం

**భీమునిపట్నం, నవంబర్ 21 ప్రభాతవార్త**

భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు విశాఖ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అవంతి కళాశాల తగరపువలస నందు ఈ నెల 24 నవంబర్ లక్ష్మివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు పూజా కార్యక్రమం అనంతరం మహానారాయణసేవ (భిక్ష) కార్యక్రమం నిర్వహించబడునని కావున స్వాములు భవానీలు ఇతర దీక్షా పరులు ఈ మహొత్సవానికి హాజరు కావాలని కోరుచున్నామని తెలిపారు.

## ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు

**భీమునిపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త**



జీవీఎంసీ పరిధి 4వ వార్డులో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు, చేపలు ప్పాడలో ఘనంగా జరిగాయి. నిరుపేద కుటుంబాలకు దుప్పట్లు, రగ్గులు, పంపిణి జరిగింది. ఈ కార్యక్రమంలో 4వార్డు కార్పొరేటర్ దౌవులపల్లి కొండబాబు మాట్లాడుతూ మత్స్యకారులు కొన్ని రాష్ట్రాల్లో ఎస్టీలుగా ఉన్నారు కానీ రాష్ట్రంలో బీసీ-ఏ గానే ఉన్నారని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మత్స్యకారులను ఎస్సీ కోటాలో చేస్తే బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారుల సంఘ నాయకులు అమర్నాథ్, నల్ల బాబు, కారి అప్పారావు, చుక్క భాస్కర్‌రావు పాల్గొన్నారు.

## ఇంటిపన్నులు వెంటనే చెల్లించాలి

**భీమునిపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త**

జివిఎంసి, భీమిలి జోన్-1 ఏరియాలో చెల్లించవలసిన ఇంటి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు, కొళాయి పన్నులు, యూజర్ ఛార్జీలు తదితర పన్నులు వెంటనే చెల్లించాలనీ భీమిలి జోనల్ కమీషనర్ ఎస్. వెంకటరమణ తెలిపారు. అలా చెల్లించని పక్షంలో బకాయిలుకు 2శాతం వడ్డీ విధించనున్నట్లు, జప్తు నోటీసులు జారీ చేస్తూ ఇంటి కొళాయి కనెక్షన్లు నిలుపుదల చేయబడునని తెలిపారు. జివిఎంసి వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకొనబడునని హెచ్చరించారు.



మండలంలోని రేబాక గ్రామంలో సోమవారం జరిగిన పూజా కార్యక్రమానికి హాజరైన కృష్ణ చరణానంద భారతి స్వామీజీలతో పాటు వేదపండితులు ప్రదీప్ శర్మ, గొట్టుముక్కుల శ్రీహరిరాజు, కొప్పిశెట్టి వెంకటేష్‌లు పాల్గొన్న దృశ్యం. పెద్ద ఎత్తున మహిళలు, ఆర్ఎస్ఎస్ వాలంటీర్లు ఉన్నారు. (నక్కపల్లి, ప్రభాతవార్త)

## కార్మిక నేత చిల్ల శంకర్ రెడ్డి వర్ధంతి

**భీమునిపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త**



కార్మిక నేత చిల్ల శంకర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం చిల్లపేట, తగరపువలస కాంగ్రెస్ కార్మిక సంఘం కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చిల్లపేట గ్రామంలో జన్మించిన ఆయన చిల్లపేట గ్రామంలోనే చదువు కొని అంచెలంచెలుగా ఎదుగుతూ చిట్టివలస జూట్ మిల్లు లో ఉద్యోగం సంపాదించి కొన్ని కారణాల వలన ఉద్యోగం వదులుకున్నారనీ చెప్పారు. భీమిలి మున్సిపాలిటీలో కౌన్సిలర్‌గా 3సార్లు పనిచేసి ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్నారనీ తెలి పారు. 1974లో చిట్టివలస జ్యూట్ మిల్లు కాంగ్రెస్ కార్మిక సంఘంనకు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై ఆనాటి నుండి కార్మిక నాయకుడిగా ఎదిగారనీ తెలిపారు. గంగాధర్ రెడ్డితో శంకర్‌రెడ్డి కలిసి పనిచేసి అనేక హక్కులు సంపాదించారనీ, కార్మికులకు వారసత్వం, హెచ్‌ఆర్ఎ, నైట్ షిఫ్ట్ అలవేన్స్ కార్మికుల జీతం పెంపుదల, ఇలా కార్మికు ఎన్నో హక్కులు సాధించి ఎంతో మంచి పేరు సంపాదించుకున్నారనీ చెప్పారు. 1979లో కార్మికుల హక్కుల కొరకు చిట్టివలస జూట్ మిల్లు యాజమాన్యంతో పోరాడుతున్న సమయంలో, పోలీసులు ఆయన ఇంటిపై దాడి చేసే టప్పుడు శంకర్ రెడ్డి పోలీస్ వారిపై తిరగ బడి జైలుకు కూడ వెళ్లారనీ అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా ఆయన మనుమడు నీలాపు శంకర్ రెడ్డి వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు మధ్యా హ్నం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మికసంఘం అధ్యక్షుడు జె.వి కైలాష్ రెడ్డి, కార్యదర్శి దల్లి అప్పలరెడ్డి, ఎం.ఆదినారాయణ, నీలాపు శంకర్ రెడ్డి, వైకాపా నాయకులు చిల్ల భాస్కర్ రెడ్డి, బాబయ్య రెడ్డి, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 26న ఇచ్చాపురం నుంచి ప్రజా చైతన్య యాత్ర ప్రారంభం

**భీమునిపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త**



ఈనెల 26 నుంచి ఇచ్చాపురం నుండి ప్రజా చైతన్య యాత్ర ప్రారంభమవుతుందనీ తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి రామ్ అన్నారు. సోమవారం తగరపువలసలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26నుంచి ప్రజా చైతన్య యాత్ర ప్రతీ శనివారం చేస్తామనీ అన్నారు. దీనికి సంబంధించి చంద్రబాబు చేతుల మీదుగా ప్రజా చైతన్య యాత్ర గోడ పత్రిక, ఆడియో పాట ఆవిష్కరణ చేసినట్లు తెలిపారు. రాబోయే ఎన్నికలలో టిడిపి 175కి 175 స్థానాల్లోనూ తెలుగు దేశం పార్టీ విజయం సాధిస్తుందనీ జోష్యం చెప్పారు. అన్న దివంగత నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీకి అపజయం అనేది ఉండదని అన్నారు. అంతేకాకుండా బిజెపి ఎం.పి జివిఎల్ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుపై కామెంట్స్ చేయడం తగదనీ చెప్పారు. వైకాపా పార్టీ వలన ప్రజలు పూర్తిగా నష్టం జరిగిందని, ఈ నేపథ్యంలోనే ప్రజా చైతన్య యాత్ర పేరిట, తెలుగు శక్తి ప్రజలలోకి వెళ్లి ప్రభుత్వ అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను వివరించి చెప్పడమేననీ అన్నారు. దీనికి సంబంధించి ప్రజా చైతన్య యాత్రకు అనుమతులు కోరుతూ డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డికి ఒక వినతి పత్రాన్ని సమర్పించామన్నారు. ముందుగా తమ యాత్ర ఉత్తరాంధ్ర ప్రాంతంలో కొనసాగుతుందని ఆ తర్వాత రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలోనూ కొనసాగుతుందనీ అన్నారు.

## మెట్టమీదపాలెంలో భారీ అన్న సమారాధన

**ఆనందపురం, నవంబర్ 21 ప్రభాతవార్త**

కార్తీక సోమవారం పురస్కరించుకొని మండలంలోని మెట్ట మీద పాలెం శివాలయంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రౌతు శ్రీను అన్నదాన కార్యక్రమానికి రూ.6000 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా రౌతు శ్రీను మాట్లాడుతూ అందరూ ఆధ్యాత్మిక భావనతో మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. ఆలయ ధర్మకర్త నాగోతి పెంటారావు గ్రామంలో శివాలయాన్ని ఏర్పాటు చేసి భక్తి భావాన్ని పెంపొందించారు అన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం సేవా గుణానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 5000 మంది భక్తులు అన్నదానం సేకరించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి బంక మహేష్, గుడ్ల రమణ గ్రామస్తులు ఆర్థిక సాయం అందించినట్లు ఆలయ ధర్మకర్త పెంటారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త నాగోతు పెంటారావు రౌతు శ్రీనును శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.

## కృష్ణాపురం గ్రామపంచాయితీలో భారీ అన్నదాన కార్యక్రమం



**పద్మనాభం నవంబర్ 21 ప్రభాతవార్త**

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం కృష్ణాపురం గ్రామపంచాయితీలో శ్రీశ్రీశ్రీ బంగారమ్మ తల్లి ఆలయం దగ్గర సోమవారం భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మాలధారణ వేసిన స్వాములు మండలంలోని వివిధ పంచాయితీల నుంచి ప్రజలు వచ్చి అన్నప్రసాదాలు స్వీకరించరి 3000 మందికి అన్నదాన కార్యక్రమం శ్రీశ్రీశ్రీ బంగారమ్మ తల్లి దయవల్ల జరిగినదని ఆలయ ధర్మకర్త మొకర అప్పలనాయుడు కృష్ణాపురం గ్రామ సర్పంచ్ మొకర లక్ష్మి భవాని తెలిపారు.

## మంజూరైన ధృవపత్రాల పంపిణీ

**నక్కపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త**



ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా మండలంలోని రేబాక శివారు రేవళ్లు కొత్తూరు గ్రామంలో లబ్ధిదారులకు మంజూరైన గృహ నిర్మాణాల ధృవపత్రాలను ఎండివో దెందుకూరి సీతారామరాజు చేతుల మీదుగా ఆదివారం సాయంత్రం అందజేశారు. సర్పంచ్ సాధిరెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్మాణాలు త్వరితగతంగా పూర్తి చేసే విధంగా సహకరించాలని సూచించారు. ఈ కార్య క్రమంలో హౌసింగ్ అధికారులు పంచాయితీ కార్యదర్శులు ఉన్నారు.

## శివాలయానికి పోటెత్తిన భక్తులు -భారీగా అన్న సమారాధన

**నక్కపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త**



కార్తీక మాసం సందర్భంగా మండలంలోని శ్రీ ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయంతో పాటు స్థానిక శివాలయం, వేంపాడు, గొడిచెర్ల, రాజయ్యపేట గ్రామాల్లో ఉన్న ఆలయాల్లో భక్తులు వేలాదిగా తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జాము నుం చే భక్తులు ఉపమాక బంధుర సరస్సు వద్ద పూజలు చేసిన అనంతరం ధ్వజస్తంభం వద్ద దీపాలను వెలిగించిన అనంతరం పూజలు చేశారు. శివనామస్మరణతో ఉపమాక శివాలయం మారుమ్రోగింది. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన వేలాది మంది భక్తులకు దాతలు సహకారంతో చైర్మన్ వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అన్నసమా రాధన ఏర్పాటు చేశారు. శివాలయానికి వచ్చిన భక్తులకు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం



రామకృష్ణ, మండల పరిషత్ ఉపా ధ్యక్షులు వీసం నానాజీ, మాజీ ఎంపీటీసీ కొప్పిశెట్టి హరిబాబు, ఎంపీటీసీ (చందనాడ) గంటా తిరుపతిరావులతో పాటు ఎంపీటీసీ కొల్నాటి బుజ్జి, ఉపమాక ప్రధానాచార్యులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు స్వామి వారి సేవలో పాల్గొన్నారు.

## మినుము, పెసర విత్తనాల కోసమై ఆర్బికేలలో నమోదు చేసుకోవాలి

**యలమంచిలి, నవంబర్ 21 ప్రభాతవార్త**

యలమంచిలి సబ్ డివిజన్ పరిధిలో నాలుగు మండలాల్లో ఉన్న రైతులు ఎవరైతే ఈ క్రాప్ నమోదు చేసుకున్న ప్రతి రైతు తమ పరిధిలో గల రైతు భరోసా కేంద్రాల్లో పనిచేస్తున్న గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి ఈ పంట నమోదు ధృవీకరణ పత్రాలను తీసుకోవాలని యలమంచిలి సబ్ డివిజన్ ఇన్ చార్జ్ ఏడిఏ సుమంత వి ఎ ఎ లకు ఆదేశించారు. అలాగే రబీ సీజన్లో సాగు చేసే మినుము,పెసర వంటి విత్తనాలు కావలసిన రైతులు ముందుగా రైతు భరోసా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ పంట లో నమోదు చేసుకున్న ప్రతి రైతు ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉండేలా చూడాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పోలం బడి, ఎన్ ఎఫ్ ఎస్ ఎమ్ అన్ని పదకాలును సకాలంలో పూర్తి చేయాలని వి.ఎ.ఎ, వి.హెచ్.ఎల రివ్యూ మీటింగ్‌లో ఏడిఏ సుమంత సూచించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల్లో పనిచేస్తున్న వ్యవసాయ గ్రామ సహయకులు, వ్యవసాయ అధికార్లు సౌజన్య, ఉమాదేవి, శంకర్, గోవిందు ఏఈఓలు పాల్గొన్నారు.

## సీఎం సభను విజయవంతం చేయాలి



**నరసన్నపేట, నవంబర్ 21 ప్రభాతవార్త :** రాష్ట్రంలో భూతగాదాలు లేని గ్రామాలను త్వరలోనే చూస్తామని మాజీ ఉప ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష (రీసర్వే) పథకంలో భాగంగా జిల్లాలో భూరికార్డుల పంపిణీకి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 23న శ్రీకారం చుడుతున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఏర్పాట్లును పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఆయన సోమవారం మధ్యాహ్నం పరిశీలించారు. రాష్ట్రంలో మొదటిసారిగా జగ్గయ్యపేట, తక్కెళ్ల పాడులో భూసర్వే కార్యక్రమాన్ని తాను రెవెన్యూ మంత్రిగా ఉండగా ప్రారంభించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. మొదటి విడతలో రాష్ట్రంలో ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేసుకున్నామని రెండో విడతకు సంబంధించి నరసన్నపేట నియోజకవర్గంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడతామని చెప్పారు. వెయ్యి కోట్ల ఖర్చుతో రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని అన్ని పార్టీలు అన్ని కులమత వర్గాలు హర్షించే విధంగా దీనిని కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో ప్రజలు హాజరై తమ హర్షాన్ని తెలియజేసి జగన్మోహన్‌రెడ్డిని దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డిశాంతి, జిల్లా పరిషత్ ఛైర్మన్ పిరియా విజయ, మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపారాణి, డిసిసిబి అధ్యక్షులు కరిమి రాజేశ్వరరావు, కళింగ కోమటి కార్పోరేషన్ ఛైర్మన్ అందవరపు సూరిబాబు, యువనాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పాలన అంతా అవినీతిమయం



**మందస, నవంబర్ 21 ప్రభాతవార్త :** మందస మండలం బాహాడపల్లి పంచాయతీ, మందస పట్టణంలో బాదుడే బాదుడు కార్యక్రమంలో పార్ల మెంటు సభ్యుడు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా గౌతు శిరీష మాట్లాడుతూ ప్రజల మీద పన్నులు భారంతో బాది దోచుకుని కనిపించిన వాటికి పిచ్చి రంగులు వేయడానికి తప్ప అభివృద్ధి శూన్యమని, ఎప్పుడో ఇచ్చిన ఇందిరా కాలనీ, ఎన్‌టిఆర్ కాలనీలకు ఇప్పుడు వన్‌టైం సెటిల్‌మెంట్ చేయడం ఏమిటని, చెత్తపై పన్ను వేయడం, కరెంటు బిల్లు విచ్చలవిడిగా యూనిట్ చార్జీలు పెంచి పేదల నడ్డి విరుస్తున్నారని పేర్కొన్నారు. ఈ మూడున్నర సంవత్సరాల పాటు ఏ ఒక్క అభివృద్ధి చేయలేదని, తిరిగి పలాస నియోజకవర్గంలో ఉనన కొండలను ఎటువంటి అనుమతులు లేకుండా నేలమట్టం చేసి ప్రభుత్వ ఆస్తులు దోచుకున్నారని పేర్కొన్నారు. అధికా రులు కూడా వైసిపి నాయకులకు అండగా దోచుకున్న వారిపై చర్యలు తీసుకోవాల్సింది పోయి ఫిర్యాదుదారులుపై వేధింపులు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాబూరావు, కర్రయ్య, రుద్రయ్య, దుర్యోధన, ధనుంజయ పాల్గొన్నారు.

## 'టెన్త్'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

### –ఉప విద్యాశాఖాధికారి విజయకుమారి



**వీరఘట్టం, నవంబర్ 21 ప్రభాతవార్త :** రానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు తర్ఫీదు నివ్వాలని పాలకొండ ఉప విద్యాశాఖాధికారి ఆర్.విజయకుమారి అన్నారు. సోమవారం మండలంలోని కంబరవలస, వీరఘట్టం బాలురు హైస్కూల్‌ను ఆకస్మికంగా సందర్శించిన సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. గతంలో టెన్త్ పబ్లిక్ పరీక్షలకు 11 పేపర్లు ఉండేవని అయితే వాటిని గత ఏడాది నుంచి 7 పేపర్లుకు కుదించడం జరిగిందన్నారు. ఈ ఏడాది నుంచి కేవలం ఆరు పేపర్ల విధానంలోనే పరీక్షలు జరుగనున్నాయని ఆమె తెలిపారు. ఫిజికల్ సైన్స్, నేచరల్ సైన్స్ పేపర్లు వేర్వేరుగా ఉండేవని ఈ ఏడాది నుంచి రెండూ కలిపి ఒకే పేపరు కింద రానున్నట్లు ఆమె తెలిపారు. ఈ పేపర్ల విధానంపై విద్యార్థులకు ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. టెన్త్‌లో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, టెన్త్ ఫలితాల్లో మరింత మెరుగుపడేలా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించడం జరిగిందన్నారు. తన పరిధిలోని భామిని, సీతంపేట, పాలకొండ, వీరఘట్టం, జియ్యమ్మవలస, కురుపాం, గుమ్మలక్ష్మిపురం మండలాల్లోని హైస్కూళ్లు ఉన్నాయన్నారు. వీటన్నింటిని సందర్శించి తగు సలహాలు, సూచనలను అందిస్తున్నట్లు విజయకుమారి తెలిపారు. ఈమెతో పాటు ప్రధానోపాధ్యాయులు భాస్కరరావు, సుధీర్‌బాబు పాటు ఉప విద్యాశాఖాధికారి కార్యాలయ జూనియర్ సహాయకులు జి.చంద్రశేఖర్, తదితరులు ఉన్నారు.

## వాలంటీర్ల పోస్టులకు ధరఖాస్తులు ఆహ్వానం



**సంతబొమ్మాళి, నవంబర్ 21 ప్రభాతవార్త :** సంతబొమ్మాళి మండల పరిధిలోని పలు పంచాయతీల్లో ఖాళీగా ఉన్న 14 వాలంటీర్లు పోస్టులు భర్తీకి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సంత బొమ్మాళి మండల ఎంపిడిఓ ఉమా సుందరి సోమ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు కాకరా పల్లిలో 3, గోవింద పురంలో 2, సంతబొమ్మాళిలో 2, దండుగోపాలపురం, నౌపడ, మరువాడ, మూల పేట, ఉమిలాడ, వడ్డితాండ్ర, వడ్డివాడ పంచాయ తీల్లో ఒక్కో వలంటీర్ పోస్టు ఖాళీగా ఉన్నాయని వివరించారు. ఈ పోస్టుల కోసం ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 22వ తేదీలోగా ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఈ నెల 25న నియామక ఉత్తర్వులు అందజేస్తామన్నారు.

## పొందూరులో బొద్దూరు యువకుడు మృతి



**సంతకవిటి, నవంబర్ 21 ప్రభాతవార్త :** శ్రీకాకుళం జిల్లా పొందూరు గ్రామానికి చెందిన చెరువులో పడి విజయనగరం జిల్లా సంతకవిటి మండలం బొద్దూరు గ్రామానికి చెందిన గోరు మోహన్ (21) అనే యువ ఉద్యోగి మృతి చెందాడు. సచివాలయంలో లైన్‌మెన్‌గా రెండేళ్ల క్రితం ఉద్యోగం వచ్చింది. ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లా లావేరు మండలం గుర్రాలపాలెంలో సచివాలయంలో లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. తన తాతగారి ఇల్లు పొందూరు కావడంతో అక్కడ నుంచి గుర్రాలపాలెం వెళ్లి విధులు నిర్వహించేవాడు. ఎప్పటిలాగే సోమవారం ఉదయం చెరువుకి స్నానానికి వెళ్లి ఈత రాక చెరువులో పడి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. అయితే అప్పటికే కొన ఊపిరితో ఉన్నాడన్న ఆశతో రాజాం ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే చనిపోయాడని వైద్యులు నిర్ధారించడంతో విద్యుత్ శాఖ అధికారులు సూచన మేరకు శ్రీకాకుళం జిల్లా రిమ్స్‌కు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుడు మోహన్‌కు తల్లి, తండ్రి, ఇద్దరు సోదరులు ఉన్నారు. నిరుపేద కుటుంబం కావడంతో మగ్గం నేసుకుంటూ ఉన్నంతలో ముగ్గురు కుమారులను ఉన్నత చదువులు చదివిస్తూ వచ్చారు. పెద్ద కుమారుడుకు ఉద్యోగం రావడంతో మా కష్టాలు ఇన్నాళ్లకు దేవుడు కడ తేర్చాడని ఆనందంగా గడుపుతున్న ఆ ఇంటి దేవుడే తీరని విషాదాన్ని మిగిల్చాడని తల్లిదండ్రులు రోధిస్తున్న తీరు వర్ణణాతీతం.

## ఓంకార శక్తిస్వరూపిణి నీలమణి దుర్గమ్మ



**పాతపట్నం, నవంబర్ 21 ప్రభాతవార్త :** ఓంకార శక్తి స్వరూపిణి అయిన ఆది పరాశక్తి ఒడిశా ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో ఈశాన్య దేశాన యుగా రంభంలో దట్టమైన అడవి ప్రాంతంలో కొండల మధ్య నీలమణి యోగి పుంగ వుడు యజ్ఞం నుంచి ఆవిర్భవించిన ఆదిపరాశక్తి నీలమణి దుర్గమ్మ. గజపతి రాజుల కాలంలో వెలుగులోకి వచ్చింది. నీలమణిదుర్గమ్మ పాతపట్నం అమ్మ తల్లి పేరున అనేక రాష్ట్రాల్లో అనేక గ్రామాల్లో వెలిసింది. పాతపట్నం అమ్మతల్లికి దేశంలో పలు ప్రాంతాల నుంచి కోకోల్లలుగా వచ్చి మొక్కులు తీర్చుకుంటారు. ఆదిపరాశక్తి అమ్మమాలగా గత తొమ్మిది సంవత్సరాలుగా కార్తీక మాసంలో నీలమణి దుర్గమ్మ మాలలు, దీక్షలు, మండల కాలం పాటు స్థానిక అమ్మతల్లి ప్రశాంత మందిరం వద్ద నిరంజన్ నీలమణి దీక్ష శిబిరంలో నిర్వహిస్తారు. పలు ప్రాంతాలకు వెళ్లి శక్తి పీఠాల జ్యోతులు నవదుర్గ మాతల మెట్ల పూజలు, భజన కార్యక్రమాలు, శాస్త్రీయతంగా పూజలు, అమ్మతల్లి అలంకరణ కార్యక్రమాలు చేపట్టి భక్తులకు అలరింపజేస్తున్నారు. ఈ ఏడాది యధావిధిగా అమ్మతల్లి మాలధారణ కార్యక్రమం చేపట్టారు. నవమాలధారణలో భాగంగా సోమవారం ఇరుముడి కార్యక్రమం మేళ తాళాల నడుమ అమ్మ ప్రశాంత మందిరం నుంచి నీలమ్మ గుడి వరకు అక్కడి నుంచి మెయిన్‌రోడ్డు మీదుగా ఉత్కళాంధ్రుల ఆరాధ్య దైవమైన పాతపట్నంలో వెలసిన శ్రీనీలమణి దుర్గ మందిరంకు చేరుకుని ఇరుముడులు చెల్లించారు. మాతల మాల విసర్జన గావించి, శిరోజాలు, ముడుపులు మొక్కులు చెల్లించి అనంతరం మహేంద్రతనయ నదిలో స్నానాలు చేసి దీక్ష వస్త్రాలను విడిచిపెట్టారు. వారితో భక్తజనం పాల్గొని నీలమణి దుర్గమ్మ ఆశీస్సులను పొందారు.

## కొత్తూరులో డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు ఉచిత నేత్ర వైద్య శిబిరం



**కొత్తూరు, నవంబర్ 21 ప్రభాతవార్త :** కొత్తూరులోని శ్రీవెంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో సోమవారం డాక్టర్ వైఎస్సార్ కంటి ఉచిత నేత్ర చికిత్సా శిబిరం ఏర్పాటు చేసినట్లు ప్రముఖ ఆప్తాలమిక్ వైద్యాధికారి ఇప్పిలి జానకిరామయ్య తెలిపారు. ఈ మేరకు కొత్తూరు, భామిన, సీతంపేట మండలాలకు చెందిన కంటి సమస్యలతో కూడిన 20 మంది రోగులకు అంతర కుసుమాలు ఉన్నట్లు ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరంలో గుర్తించామన్నారు. ఇదిలా ఉండగా అంతర కుసుమాలు ఉన్నట్లు గుర్తించిన 20 మంది రోగులను శ్రీకాకుళం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (రిమ్స్)కి ప్రత్యేక వాహనంలో తరలించినట్లు ఇప్పిలి జానకి రామయ్య పేర్కొన్నారు. వీరందరికీ జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం అధికారి డాక్టర్ కె.త్రినాధరావు, కంటి విభాగం అధిపతి డాక్టర్ జ్యోతిర్మయి ఆధ్వర్యంలో కంటి శస్త్ర చికిత్సలు జరుగుతాయన్నారు. అలాగే కంటి రోగులకు ఉచితంగా మందులు, భోజనం ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## వైశ్య సంఘం కులదైవం మందిరంకు స్థలం కేటాయించాలి



**కంచిలి, నవంబర్ 21 ప్రభాతవార్త :** కంచిలి పట్టణంలో వైశ్యుల కుల దైవం వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాల యం కోసం స్థలం కేటాయించాలని కంచిలి పట్టణ కళింగ వైశ్యులు ఇచ్ఛా పురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పిరియా సాయిరాజ్‌ను కోరారు. సోమవారం ఆయన స్వగృహంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైశ్య సంఘం కులదైవం కన్యాకపరమేశ్వరి దేవాలయం కోసం స్థలం కేటాయించేందుకు జిల్లా అధికారులతో మాట్లాడి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు. వైశ్య సంఘం కుల దైవం మందిరం కోసం కృషి చేస్తున్న పిరియా సాయిరాజ్‌కు పిఎసిఎస్ అధ్యక్షులు గుమ్మడి రాందాసు, మండల పార్టీ అధ్యక్షులు వజ్జ మృత్యుంజయం, ఆర్‌బికె అధ్యక్షులు లడ్డుకేశ్వరపాత్రో, దుర్గాశి ధర్మారావుకు సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## లోక కళ్యాణార్థం చండీహోమం



**రేగిడి, నవంబర్ 21 ప్రభాతవార్త :** ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా భామిని మండలం గనసర గ్రామంలో గల శ్రీమదన కామేశ్వరస్వామి శివాలయ ప్రాంగణంలో బత్తిలి గ్రామానికి చెందిన శ్రీవిద్యోపాసకులు దంప లలితా ప్రసాద్ శర్మ, రమేష్‌శర్మల ఆధ్వ ర్యంలో గ్రామ పురోహితులు శ్రీవిద్యోపాసకులు గుడిమెట్ల శ్రీనుబాబుశర్మ పర్యవేక్షణలో 11 మంది రుత్వికులతో కలిసి మహా రుద్రాభిషేక సహిత, సూర్య నమస్కారములు, అలాగే చండీహోమం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనుభాను శర్మ, రమేష్‌శర్మ, లలిత ప్రసాద్ శర్మలు స్థానికవిలేకర్లతో మాట్లాడుతూ విఘ్నేశ్వరపూజ, పుణ్యాహ వచనం, పరిషత్తు, మండప పూజలు, వేద స్వస్తి పలు పూజలతో ప్రారంభించి లోక కళ్యాణార్థం నమక, చమక పారాయణ అలాగే చండీపారాయణ, సూర్య నమస్కారములు అలాగేమహారుద్రాభిషేకం కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం చండీ హోమం నిర్వహించారు. మహా రుద్రాభిషేక, సూర్యనమస్కారములు, తదితర కార్యక్రమ తీర్ధ ప్రసాదములు భక్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సంతోష్, నానిబాబు, మణికంఠ, సాయి, రాంబాబు, తేజ, రామకృష్ణ, సూర్యప్రసాద్ శర్మలు, పరిసర గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన పాల ఉత్పత్తిపై మెళకువలు తెలుసుకోవాలి



**కోటబొమ్మాళి, నవంబర్ 21 ప్రభాతవార్త :** పాడి రైతులు స్వచ్ఛమైన పాల ఉత్పత్తిపై మెళకువులు తెలుసుకోవాలని పశుసంవర్ధకశాఖ టెక్కలి డివిజన్ డిడి డాక్టర్ జయరాజ్ అన్నారు. సోమవారం మేజర్ పంచాయతీ కోటబొమ్మాళిలోని రైతు భరోసాకేంద్రంలో పశువిజ్ఞానబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని పశువులకు ఎటువంటి అనారోగ్య సమస్యలు ఉన్నా పశువైద్య సిబ్బందికి తెలియజేయాలని ఆయన కోరారు. పశువులకు గాని, మేకలకు గాని, గొర్రెలకు గాని సీజన్‌లో అవసరమున్న చోట వ్యాక్సిన్ వేయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాళ్ల సంజీవ రావు, ఎడి మరియు మండల ప్రత్యేకాధికారి డాక్టర్ మంద లోకనాధం, పంచాయతీ ఇఓ ఆర్.యోగేశ్వరరావు, సిబ్బంది, రైతులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## తుపాన్ భయంతో రైతులు ఆందోళన

**గార, నవంబర్ 21 ప్రభాతవార్త :** వాతావరణ పరిశోధన కేంద్రం వారు బంగాళాఖాతంలో తుపాను గూర్చి తెలియజేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతు సుమారు ఐదు నెలలుగా కష్టపడి పండించిన వరి పంట వర్షం పడితే పూర్తిగా దెబ్బ తింటుందని ఆవేదనలో ఉన్నారు. ఇప్పటికే కొంత మంది రైతులు పంటను కోసి పొలంలో ఎండ వేస్తున్నారు. ఇప్పుడు తుపాను కారణంగా వర్షం పడి గాలులు వీస్తే కోసిన పంట కోతకు వచ్చిన పంట పూర్తిగా దెబ్బతిని రైతన్నకు నష్టం వాటిల్లుతుందని ఆందోళనలో ఉన్నారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
మంగళవారం, 22 నవంబర్ 2022

## సీఎం వైఎస్ జగన్ నరసాపురం పర్యటన



**పలాస, నవంబర్ 21 ప్రభాతవార్త :** సీఎం వైఎస్ జగన్ పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం పర్యట నలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలతో పాటు వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో మాట్లాడిన మంత్రి సీదీ అప్పలరాజు ఏమన్నారంటే ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా సిఎం ఇక్కడికి వచ్చి మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం శుభపరిణామం. గతంలో ఏ నాయకుడు కూడా మత్స్యకారుల జీవితాల్లోకి తొంగి చూసిన పరిస్థితి లేదు. సముద్రంలోకి వెళ్లి ఉప్పు నీటి మీది తిరిగొస్తామో లేదో అన్నటువంటి సందర్భం నుంచి ఈ రోజు నేను విన్నాను, నేను ఉన్నాను అనే వరకూ సాగింది. సిఎం హోదాలో మత్స్యకారుల తోలు తీస్తాం, ఫినిష్ చేస్తామన్న వారి నుంచి మత్స్యకారులను అక్కున చేర్చుకున్న ప్రతి అంశంలో కూడా వారిని ముందు పెడుతున్న ఈ సిఎం వరకూ చూస్తున్నాం. ఒక్క మాటలో చెప్పాలంటే చెప్పిన ప్రతి హామీని నెరవేర్చిన సిఎం మన ముందు ఉన్నారు. మత్స్యకార భరోసా, డీజిల్ సబ్సిడీ, ఎక్స్‌గ్రేషియా ఇలా ప్రతి మత్స్యకారుడికి అన్ని పథకాలు అందజేస్తున్న ప్రభుత్వమిది. ఈ జిల్లాలో అక్వా యూనివర్శిటీ మత్స్యకారుల జీవితాల్లో మార్పు తీసుకొస్తుంది. రాబోయేరోజుల్లో ఈ రాష్ట్రం ప్రపంచానికే దిక్సూచిగా మారబోతుంది. ప్రతి మత్స్యకారుడి తరపునా ధన్యవాదాలు తెలిపారు.

## అగ్ని ప్రమాద బాధితులకు చేయూత



**మెళియాపుట్టి, నవంబర్ 21 ప్రభాతవార్త :** అగ్నిప్రమాద బాధితులకు జిఎంఆర్ 9 మందికి బియ్యం, బట్టలు, నగదు పంపిణీ చేశారు. గిరిజన గ్రామాలపై ప్రభుత్వాలకు చిన్నచూపు తగ్గదని వాపోయారు. బాధితులకు తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. బాధితులకు ఇళ్ల నిర్మాణం చేపడితే నా వంతు ఆర్థిక సహాయం ఉంటుందని అలాగే భవిష్యత్తులో ఎటువంటి సహాయం కావాలన్నా తనను సంప్రదిస్తే తప్పక తన వంతు సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆయనతో పాటు పట్టుపురం ఎంపిటిసి ప్రతినిధి లంబాల వెంకటరావు, గొర్రెల శ్రీనివాసరావు, తిరుపతి జమ్మన్న, బైరాగి, రామస్వామి, నడిమింటి సోమేశ్వరరావు, కృష్ణమాచార్య, దశరధ నాయుడు, కలిసేటి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రోటరీ సూపర్‌సిక్స్ క్రికెట్ టోర్నమెంట్



**ఇచ్ఛాపురం, నవంబర్ 21 ప్రభాతవార్త :** స్థానిక రోటరీక్లబ్ ఆధ్వర్యంలో సురంగి రాజా మైదానంలో నిర్వహిం చిన సూపర్ సిక్స్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా బిఎల్‌కె సిసి జట్టు నిలిచింది. యూత్ సర్వీసులో భాగంగా నిర్వహిం చిన పోటీల్లో రన్నర్‌గా గ్రౌండ్ సిక్స్ టీం నిలిచింది. మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్‌ను ఆకాష్, బెస్ట్ బ్యాట్స్‌మెన్ సురేష్, బెస్ట్ బౌలర్‌గా సంతు, మ్యాన్‌ఆఫ్‌ది సిరీస్‌గా చిన్ని నిలిచారు. రోటరీ అధ్యక్షులు ఎం.నవీన్‌కుమార్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఐసిసి క్లబ్ సౌజన్యంతో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోహిత్, దినేష్‌కుమార్, అసిస్టెంట్ గవర్నర్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి, అమీర్‌ఆలీ, వల్లంపాటి సురేష్, పాక తులసీదాస్, దేవరాపల్లి కృష్ణారావు, గోపాలరావు, వి.కె. ప్రసాద్, కె.రామారావు, ప్రదీప్, శ్యామ్, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలపై పోరాటానికి దిగిన దేశం నేతలు

### – పలుసమస్యలపై కలెక్టర్‌కు వినతి



**పాలకొండ, నవంబర్ 21 ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారానకి తెలుగుదేశం నేతలు పోరాటానికి సన్నద్ధమయ్యారు. తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ముందుగా కలెక్టర్ కార్యాలయాలను పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. అరకు పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు వారాడ సుమంత్‌నాయుడు ఆధ్వర్యంలో మాజీ ఎంఎల్‌సి ద్వారపు రెడ్డి జగదీష్, మాజీ ఎంఎల్ఏ బొబ్బిలి చిరంజీవులు అధ్యక్షతన సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి జల్లేపల్లి వెంకటరవుకు వినతిపత్రాలు సమర్పించారు. రబీసీజన్‌లో పంటలకు తోటపల్లి కుడి ఎడమ కాలువల ద్వారా గ్రామాల శివారు ప్రాంతాలకు సాగునీరు విడుదల చేయాలని, అలాగే నిరుద్యోగ సమస్యపై జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని, ప్రతి జిల్లాలో పారిశ్రామిక కారిడార్‌ను ఏర్పాటు చేయాలని,ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి తదితర సమస్యలపై వినతించారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి కోల రంజిత్ కూడా పాల్గొన్నారు. వినతిపత్రం సమర్పించిన వారిలో గుంటిరెడ్డి రవి, లంక మహేంద్రనాయుడు, గౌరినాయుడు, వెంకటనాయుడు, కోట సుమన్, జాగణ రవి, ప్రదీప, మజ్జి జయశంకర్, కార్తీక్ ధనుంజయ, పాలకొండ రాజశేఖర, దివాకర్ నారాయణరావు, తదితర టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభాత వార్త
రిపోర్టర్లు కావలెను
అభ్యర్థులకు కావలసిన అర్హతలు
– 35 ఏళ్ల లోపు వయస్సు – స్థానికంగా నివాసం ఇంటర్ లేదా– డిగ్రీ
రిపోర్టర్లు కావలెను
రాజాం, సీతంపేట, పొందూరు, ఎల్.ఎన్.పేట, సరుబుజ్జిలి, వంగర, సారవకోట, శ్రీకాకుళం (స్టాఫ్ రిపోర్టర్), ఎచ్చెర్ల, లావేరు, పోలాకి, జి.సిగడాం, బామిని, నందిగాం, విజ్రపుకొత్తూరుకు రిపోర్టర్లు కావలెను.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు : 9848306312, 9848997281

## రోడ్డు ప్రమాదంలో సచివాలయ ఉద్యోగి మృతి



కొత్తవలస, నవంబర్ 21 ప్రభాతవార్త : మండలంలోని రెల్లి గ్రామంలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ట్రాక్టర్ బైకును ఢీ కొన్న సంఘటనలో గ్రామ సచివాయలంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న వి.సన్యాసిరావు (38) అక్కడికక్కడ మృతి చెందాడు. సాథనికులు తెలిపిన వివరాలు ప్రకారం జామి మండలం తాండ్రంగి గ్రామానికి చెందిన సన్యాసిరావు విధి నిర్వహణలో భాగంఅ బైకుపై వెళుతుండగా ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ అదుపు తప్పి ఢీ కొంది. దీంతో బైకుపై నుంచి రద్దు మీద పడిపోయిన సన్యాసిరావు తలపై నుంచి ట్రాక్టర్ వెళ్ళడంతో తల భాగం నుజ్జునుజ్జవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానిక పోలీసులకు సమాచారం మేరకు పోలీసులు చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు బాడంగి విద్యార్థి ఎంపిక



బాడంగి, నవంబర్ 21 ప్రభాతవార్త : జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిదోతరగతి చదువుతున్న తాట్టి అమన్ ఈ నెల 18న విజయనగరం జిల్లా కేంద్రంలో శ్రీ చలపతి పాఠశాలలో జిల్లాస్థాయి జాతీయ సైన్స్ కాంగ్రెస్ పోటీలలో జిల్లా వ్యాప్తంగా 162పైగా పాఠశాలల నుంచి 250కి పైగా ప్రాజెక్టులు పోటీ పడా బాడంగి విద్యార్థి అమన్, గైడ్ టీచర్ ఎస్.ఎస్.ఎం.రమేష్ రూపొందించిన పప్పుధాన్యాల నుంచి అధిక మొత్తంలో ప్రోటీన్లు పెంపొందించటం అనే అంశంలో జిల్లా ప్రథమ స్థానం పొంది రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. విద్యార్థి అమన్ గైడ్ టీచర్ రమేష్‌ని పాఠశాల హెచ్.ఎం త్రినాథరావు అభినందిస్తూ చిరు సన్మానం చేసి రాష్ట్రస్థాయిలో రాణించి జిల్లాకు పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు రమేష్, ప్రసాద్, బాస్కర్, ఈశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులు జోలికి వస్తే ఊరుకునేది లేదు



గజపతినగరం, నవంబర్ 21 ప్రభాతవార్త : ఇకపై ఆర్యవైశ్యులపై అకారణంగా దాడి చేసినా, తమ జోలికి వచ్చినా చూస్తూ ఊరుకునేది లేదని గజపతి నగరం మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు కోల్లా సాంబమూర్తి, పూసర్ల మోహన్, ఉప్పల ఈశ్వరరావు హెచ్చరించారు. ఆదివారం మండలంలోని రామన్నపేట గ్రామానికి చెందిన వ్యాపారి ఇమ్మిడిశెట్టి కామేశ్వరరావుపై అదే గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ రాంబాబు దాడి చేసి గాయపరచడాన్ని వారు తప్పుబట్టారు. రాంబాబుపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆర్యవైశ్య నాయకులు సోమవారం సి.ఐ అప్పలనాయుడుకు ఫిర్యాదు చేశారు. వ్యాపారాలకే పరిమితమైన తాము ఇకపై ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే దేనికైనా సిద్దమేనని ఈ సందర్భంగా అన్నారు. సదరు వ్యాపారి కామేశ్వరరావు అరువునకు కిరణా సామాన్లు ఇవ్వలేదని దాడి చేయడం ఎంతవరకు సరైందన్నారు. ఇలాంటి పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొనేందుకు తాము సంఘటిత శక్తిగా మారుతున్నామనానరు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పల ఈశ్వరరావు, బండారు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న క్రీడా సంబరాల్లో గరివిడి విద్యార్థుల ప్రతిభ




గరివిడి, నవంబర్ 21 ప్రభాతవార్త : జననన్న క్రీడా సంబరాల్లో భాగంగా చీపురుపల్లి నియోజకవర్గ స్థాయిలో జరిగిన కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో శ్రీరాం నగర్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. శ్రీరాం విద్యాపీఠ్ అధీనంలో నడుస్తున్న ఎస్.డి.ఎస్ స్వయం ప్రతిపత్తి కళాశాల, శ్రీరాం జూనియర్ కళాశాలలకు చెందిన విద్యార్థులు జిల్లాస్థాయి క్రీడల పోటీల్లో స్థానం సాధించారు. కబడ్డీలో లావణ్య, రోషిణి, విశ్వేశ్వరి, మీనాక్షి, వాలీబాల్‌లో భవాని, విశాలక్షి, గణేష్, అఖిల్‌లు జిల్లాస్థాయి జగనన్న క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. ఈ మాసాంతరంలో జిల్లాస్థాయి పోటీల్లో విద్యాపీఠ్ విద్యార్థులు పాల్గొననున్నారు. జిల్లాస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపికపట్ల కళాశాల కరస్పాండెంట్ టి.కమలాకరరావు, ప్రినిసపాల్స్ ఆక్టర్ ప్రసన్నలక్ష్మి, బాస్కరరావు, పి.డి బి.శ్రీనివాసరావు, రవి, భానుమూర్తి, హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

## పథకాలు లబ్ధిదారులకు అందించడమే ప్రభుత్వ ధ్యేయం



బొబ్బిలి, నవంబర్ 21 ప్రభాతవార్త : ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు చేరవేయడానికి సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ఉన్నారని వారేద్వారా ప్రభుత్వ పథకాలు అందజేసిన ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి దే అని ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు అన్నారు. గడప గడప కు కార్యక్రమంలో భాగంగా 12 సచివాలయం 24వార్డు మల్లంపేటలోసోమవారం గడగడపకు కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమపథకాలు ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా లేవాఅని అరాతీసారు.ప్రతీ పేదవానికి సంఒఏమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.వార్డులో కొన్ని సమస్యలు పై వెంటనే స్పందించి అధికార్లులకు తెలియజేసారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణవైఎస్ చైర్మర్‌చెలికాని మురళీకృష్ణ మండలపార్టీ అద్యక్షులు శంబంగి వేణుగోపాలనాయుడు, బుడా చైర్మన్ ఇంటి పార్వతీ,గోపాలరావు,వార్డు కౌన్సిర్లు ఇంటిగోవింద, తెంటు పార్వతి ,మున్సిపల్ కమీషనర్ ఎస్ శ్రీనివాసరావు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్యాక్టరీలలో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి



శృంగవరపుకోట, నవంబర్ 21 ప్రభాతవార్త : రాష్ట్రంలో ఉన్న ఫ్యాక్టరీలలో ప్రతి రోజూ ఒక చోట ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. అయినప్పటికీ జాగ్రత్త చర్యలు తీసుకునే విధంగా చర్యలు తీసుకోకుండా తమకేమీ పట్టనట్లు కార్మికశాఖ నిద్రపోతుందని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బరావమ్మ కార్మికశాఖపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్.కోటలో ఆది, సోమ రెండు రోజులు పాటు నిర్వహించిన సిఐటియు జిల్లా 10వ మహాసభలో సందర్భంగా మండలంలోని పోతనాపల్లి గ్రామం వద్ద గల తిరుమల సాయి కల్యాణ మండపం వద్ద సోమవారం విలేకర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి రాకముందు పాదయాత్రలో ఉత్తరాంధ్ర ప్రాంతం వెనుకబడిన ప్రాంతమని తాను అధికారంలోకి వస్తే ఈ ప్రాంతంలో ఉన్న మూతపడ్డ పరిశ్రమ అన్నింటినీ తెరిపిస్తానని హామీ ఇచ్చి, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆమె ఆరోపించారు. అలాగే కార్మిక చట్టాలను అమలు చేయాలని అడిగితే లేని పోనీ కేసులు పెడతున్నారని ఆమె ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అద్యక్షులు జి.అప్పలసూరి, సిఐటియు జిల్లా కార్యదర్శి మద్దిల రమణ, ఏ.పి రైతు సంఘం జిల్లా ఉపాద్యక్షుడు చల్లా జగన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అద్యక్షుడు గాడి అప్పారావు తదతరులు పాల్గొన్నారు.

## ఘనంగా పార్వతీపరమేశ్వరుల కల్యాణం



పాచిపెంట, నవంబర్ 21 ప్రభాతవార్త : మండలంలో పనుకువలస పంచాయతీ మధురై గ్రామమైన చీపురువలస సమీపంలో వెలసిన పారమ్మకొండ వద్ద పార్వతీపరమేశ్వరుల కల్యాణ వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకొన్నారు. కార్తీకమాసం చివరివారం సోమవారం కావటంతో ఈ ప్రాంత ఆరాధదైవమైన శ్రీ పారమ్మతల్లి కొండ వద్ద తెల్లవారుజాము నుంచి మహిళలు భక్తి పూర్వకంగా పార్వతీపరమేశ్వర కల్యాణానికి తండోపతండోలుగా మహిళలు హాజరయ్యారు. ఈ కల్యాణం వేద పండితులతో అంగరంగ వైభవంగా జరిగింది. కల్యాణం అనంతరం మహిళలు స్వామివారి తీర్థప్రసాదం స్వీకరించి వేద పండితులు ఆశీర్వాదం తీసుకున్నారు. కల్యాణంకి సాలూరు పట్టణం నుంచి పాచిపెంట మండలంలో గల భక్తజనం హాజరయ్యారు. కల్యాణానికి విచ్చేసిన భక్తజనానికి పారమ్మకొండ ట్రస్టు నిర్వాహకులు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా తాగునీరు ఏర్పాటు చేశారు.

## స్పందనకు దరఖాస్తులు వెల్లువ




పార్వతీపురం, నవంబర్ 21 ప్రభాతవార్త : స్పందన కార్యక్రమాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశమందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్, సంయుక్త కలెక్టర్ ఓ ఆనంద్, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి పి.విష్ణుచరణ్, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు ప్రజల నుంచి ఆర్జీలు స్వీకరించారు. 91 దరఖాస్తులు స్పందన కార్యక్రమంలో అదాయి స్పందనలో వచ్చిన ఆర్జీలపై వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు వివిధశాఖల ఉన్నతాధికారులు, గ్రామ, వార్డు సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

## గిరిజనులకు అటవీ భూముల హక్కు కల్పించాలి



సాలూరు, నవంబర్ 21 ప్రభాతవార్త : సాలూరు మండలంలో ఉన్న గిరిజన గ్రామాల్లో ఎన్నోఏళ్ళుగా సాగు చేస్తున్న గిరిజనులకు భూ హక్కులు కల్పించాలని సోమవారం ఉదయం పట్టణ తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా గిరిజన వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి సుందరరావు ఆధ్వర్యంలో సారిక, జల్లేడువలస, పుట్టచెన్నూరు గిరిజనులు దర్నా చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుందరరావు గతంలో గిరిజనులు అటవీభూములు సాగు చేస్తున్నప్పుడు సర్వే నిర్వహించారు. కానీ పూర్తిస్థాయిలో పట్టాలు పంపిణీ చేయలేదన్నారు. సర్వే నిర్వహించి రైతుభరసా ప్రభుత్వం నుంచి వచ్చే పలు సహకారాలను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తవిటయ్యరాము, గాసీ, సురేష్ గిరిజన గ్రామాలు గిరిజనులు పాల్గొన్నారు.

## సాగు భూములకు పట్టాలు మంజూరు చేయాలి



కురుపాం, నవంబర్ 21 ప్రభాతవార్త : పేదగిరిజన, దళితులు సాగు చేస్తున్న ప్రభుత్వ భూములకు పట్టాలు మంజూరు చేయాలని ఏ.పి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కురుపాంలో ర్యాలీ చేశారు. సోమవారం కురుపాం రావాడ రోడ్ జంక్షన్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్ళారు. అటవీహక్కుల చట్టంలో రూపొందించిన విధంగా ప్రతి గిరిజనుల సాగు చేసుకుంటున్న పది ఎకరాల భూమి వరకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్యాక్రాంతం అయిన భూములను తిరిగి గిరిజనులకు అప్పగించాలని కోరారు. తహశీల్దార్‌కు మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు వేణు, శ్రీను, అడ్డమేశ్వరరావు తదతరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి



గంట్యాడ, నవంబర్ 21 ప్రభాతవార్త : స్వయం సహాయక సంఘ మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ వైఎస్సార్ క్రాంతి పథకం సంచాలకులు కల్యాణ్ చక్రవర్తి అన్నారు. మండలంలోని కొటారుబిల్లి జంక్షన్లో గల స్వయం సహాయక సంఘాల రుణాల ద్వారా ఏర్పచుకున్న షాపులను ఆయన సోమవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ సంచాలకులు సావిత్రి, ఏరియా కోఆర్డినేటర్ జయశ్రీ, ఎ.పిఎం శ్రీనివాస్, శైలేష్, సిసిలు మహిళా సంఘం సభ్యులు తదతరులు పాల్గొన్నారు.

## అడ్డాపుశీల దేవస్థానానికి పోటెత్తిన భక్తులు



పార్వతీపురం రూరల్, నవంబర్ 21 ప్రభాతవార్త : మండలంలోని అడ్డాపుశీల గ్రామం నందు శ్రీశ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థా నానికి భక్తజనం పోటెత్తారు. నాల్గవ కార్తీక సోమవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున వేకువజామున మూడు గంటల నుంచి క్యూలైన్‌లో నిలబడి దైవ దర్శనం చేసుకున్నారు. చుట్టుపక్క ఏరియాలో మండలాల నుంచి గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అలాగే నాల్గవ కార్తీక సోమవారం కావడంతో పిక్నిక్‌లకు వచ్చిన వాళ్లతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసి పోయింది. దైవదర్శనం అనంతరం భక్తులు యువకులు పిక్నిక్ వంటి కార్యక్రమాలు జరుపుకున్నారు. ఆలయ అర్చకులు శ్రీనివాస్ పాడే మాట్లాడుతూ కార్తీకమాసం ఆఖరి నాలుగో కార్తీక సోమవారం కావడంతో భక్తలు ఉదయం నుంచి పూజలు, అబిషేకాలు, హోమాలు, ప్రదక్షణలు వంటి కార్యక్రమంలో భక్తులు అధికంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ అక్కినేని సుందర్‌నాయుడు, ఆలయ ఇఒ ప్రసాద్, మురళీ, బలరాం, గ్రామ సర్పంచ్, ఆర్.రామకృష్ణ పోలీస్ సిబ్బంది కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సామాన్యుని చేతిలో ఓటే వజ్రాయుధం



గంట్యాడ, నవంబర్ 21 ప్రభాతవార్త : సామాన్యుని చేతిలో ఓటు ఒక వజ్రాయుధం లాంటిదని ఎంపిపి హైమావతి సోమవారం అన్నారు. మండల కేంద్రమైన గంట్యాడ ఎంపిడిఒ కార్యాలయంలో ఓటు హక్కు వినియోగం నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు హక్కు సామాన్యుడికి చాలా విలువైనదని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందేందుక అర్హులని జడ్పీటీసీ వర్రీ నరసింహమూర్తి అన్నారు గ్రామస్థాయిలో బిఎల్‌ఒలు అందరూ ఓటు హక్కు నమోదుపై ప్రత్యేక దృష్టిసారించాలని ఇన్‌చార్జి తహశీల్దార్ సర్వర్ణకుమార్ అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్.సి సెల్ అద్యక్షులు జైహింద్‌కుమార్, ఎంపిడిఒ భానోజీరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
మంగళవారం, 22 నవంబర్ 2022

## ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించండి



**– స్పందనలో టీడీపీ వినతి**

విజయనగరం (ప్రభాత వార్త) : నగరంలో బురదతో కూడిన త్రాగునీటి సరఫరా జరుగుతోందని, ఈ నీరు తాగడం వల్ల ప్రజలకు అవస్థలు, అనారోగ్యాలపాలయ్యే అవకాశం ఉందని, జిల్లా యంత్రాంగం తక్షణం జోక్యం చేసుకుని సురక్షితమైన త్రాగునీరు అందించాలని టీడీపీ కోరింది. సోమవారం కలెక్టరేట్ స్పందన కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ నాయకులు నగరంలో నీటి సరఫరా తీరును కలెక్టర్ ఎ.సూర్యకుమారి దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రోజువిడిచి రోజు విజయనగరంలో త్రాగునీటి సరఫరా జరుగుతోందని, బురదమయంగా నీరు ఉందని, ఇటువంటి నీరు తాగితే అనారోగ్యం తప్ప ప్రజలకు ఏమొస్తుందని నగరపాలక సంస్థ అధికారులను నిలదీశారు. ముషిడిపల్లి పథకం నీటిపంపుల వద్ద ఇసుకను అక్రమంగా తవ్వేస్తున్నారని, చంపావతి పథకంలో నాలుగు మోటార్లు మాత్రమే పనిచేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పుడే ఈ పరిస్థితులు ఉంటే రానున్న వేసవిలో త్రాగునీటి సరఫరా ఏవిధంగా ఉంటుందో ఊహించుకోవచ్చునన్నారు. నీటికి కటకట ఏర్పడుతుందన్నారు. బురద నీటిని నివారించడం, సురక్షితమైన నీటిని అందించేందుకు యంత్రాంగం చొరవ చూపకపోవడం శోచనీయమన్నారు. బురదనీరు ప్రజలకు అందిస్తున్నారని నగరపాలక సంస్థ సమావేశంలో 49వ డివిజన్ కార్పొరేటర్ కర్రోతు రాధామణి అధికారుల దృష్టికి తెచ్చినా పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా కలెక్టర్ జోక్యం చేసుకుని మంచినీరు సురక్షితమైనది అందించాలని కోరారు. వాటర్ ట్యాంకులు కూడా బురదమయంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, నగర పార్టీ అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మీ ప్రసాద్, మాజీ అధ్యక్షులు కర్రోతు నర్సింగరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కనకల మురళి, పార్లమెంటరీ పార్టీ మీడియా కోఆర్డినేటర్ బొద్దుల నర్సింగరావు, మండల పార్టీ అధ్యక్షులు గంటా పోలినాయుడు, వేచలపు శ్రీనివాసరావు, జొన్నవలస రాజు, మైలపల్లి పైడిరాజు, బెవర భరత్, మహేష్, ఎ.ఎ.రాజు, కండువా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర ఆలయాన్ని దర్శించుకున్న జడ్పీ చైర్మన్



కొత్తవలస, నవంబర్ 21 ప్రభాతవార్త : మండలంలోని తుమ్మికాపల్లి గ్రామంలో ఉమామహేశ్వర ఆలయాన్ని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు, ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు దర్శించుకని స్వామివారి అబిషేకంలో పాల్గొన్నారు. అనంతరం దేవాలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు మాలాధారణ వేసిన స్వాములకు స్వామివారి ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు కె.వి.సూర్యనారాయణరాజు (పులిరాజు) ఎంపిపి నీలంశెట్టి గోపమ్మ, జామి జడ్పీటీసీ గొర్లె సరయు, వేపాడ ఎంపిపి దొగ్గ సత్యవంతుడు, ఎస్.కోట జడ్పీటీసీ వెంకటలక్ష్మి, వైస్ ఎంపిపి ఇందుకూరి సుధారాణి, ఎ.ఎం.సి చైర్మన్ బొంతల వెంకటరావు, తుమ్మికాపల్లి సర్పంచ్ కొండలరావు, ఎంపిటిసి పిళ్ళా లక్ష్మి, సాయిబాబా, గొరపల్లి రవి, ముఖ్య నాయకులు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు మండల వైసీపీ నాయకులు భక్తులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌తోనే నా ప్రయాణం : గురాన అయ్యలు



విజయనగరం (ప్రభాత వార్త) : జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో కలసి ప్రయాణించేందుకు నిర్ణయం తీసుకున్నానని, త్వరలోనే మంచి ముహూర్తం చూసి జనసేన పార్టీలో చేరుతానని ప్రముఖ వ్యాపారవేత్త, సంఘ సేవకులు, యువనేత గురాన అయ్యలు అన్నారు. సోమవారం ఉదయం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దనున్న హోటల్ జిఎస్‌ఆర్‌లో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 19న హైదరాబాద్‌లో పవన్ కళ్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశానని, స్వతహాగా మెగా ఫ్యామి లీకి అభిమానినని, అందుకే పవన్ కళ్యాణ్ ఆశయాల కోస నడుద్దామని నిర్ణయించానని తెలిపారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ఆయన మాట్లాడుతూ అన్యాయమైన, స్వార్ధ పూరిత సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ పోరాటస్ఫూర్తి, అందరికీ సమన్యాయం, మంచి చేయాలనుకునే పవన్ నాయకత్వం నచ్చిందన్నారు. మంచి సుపరిపాలన ఇచ్చే పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని అందరూ బలపరిచే సమయం ఆసన్నమైందన్నారు. గతంలో ప్రజారాజ్యం పార్టీలో పనిచేసినవారు, వివిధ పార్టీల్లో కష్టపడినా గుర్తింపు లేనివారు జనసేన పార్టీలో చేరి మద్దతు ఇవ్వాలని కోరారు. తాను ఎప్పుడూ తన ఆలోచనా ధోరణితో, సొంత నిర్ణయాలతోనే ముందుకెళ్తానన్నారు. జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, జిల్లాలో ఉన్న ప్రధాన సమస్యలను, స్థానిక సమస్యలపై అధినేత పవన్ కళ్యాణ్ దృష్టిలో పెట్టి వాటిపై పోరాడుతూనే పార్టీ బలోపేతం దిశగా ముందుకెళ్తానని స్పష్టం చేశారు.

## సంక్షేమ పథకాలు ద్వారా మత్స్యకారులకు ఆర్థిక చేయూత





విజయనగరం (ప్రభాత వార్త) : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా మత్స్యకారులకు వివిధ రూపాల్లో ఆర్థిక చేయూత లభిస్తోందని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి అన్నారు. వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రత్యేక పథకాలను కూడా ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. వేట నిషేధ భృతి, పింఛన్లు, ఆయిల్ సబ్సిడీ, కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా ఆర్థిక ప్రయోజనాలను చేకూరుస్తోందని పేర్కొన్నారు. అలాగే ప్రమాదాలు సంభవించినప్పుడు అందజేసే ఆర్థిక సహాయాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచిందని వివరించారు. సోమవారం ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా నర్సాపురం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిర్వహించిన ప్రత్యేక కార్యక్కమంలో కలెక్టర్ వీసీ హాలు నుంచి ఆన్‌లైన్ ద్వారా జిల్లా కలెక్టర్ సూర్యకుమారి, ఎమ్మెల్సీ సురేష్‌బాబు, మత్స్యశాఖ డిడి నిర్మల కుమారి, మత్సకార కోఆపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్ బి.చిన్నప్పన్నతో కలిసి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ప్రసంగం అనంతరం ఆమె మాట్లాడుతూ మత్స్యకారుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ డైరెక్టర్ ఎం.నరసింహులు, మత్స్యకార సొసైటీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిదులు, అధికారులు పాల్గొన్నారు.

# తొలిమ్యాచ్‌లోనే ఆతిథ్య దేశం ఖతార్ ఓటమి



## ఈక్వెడార్ 2:0తో గెలుపు

**అల్‌ఖోర్:** ఖతార్‌లో నిర్వహిస్తున్న ఫిఫా ప్రపంచకప్‌పోటీల్లో ప్రేక్షకులు వింతవిత డిమాండ్లు పెడుతున్నారు. ప్రపంచ స్థాయి ఆర్టిస్టులతోపాటు అరబ్ సంస్కృతి ఉట్టిపడే విధంగా ఆరంభ వేడుకలు అదిరిపోయాయి. ఖతార్, ఈక్వెడార్‌మధ్య జరిగిన మ్యాచ్‌తో ఫిఫా పోటీలుప్రారంభం అయ్యాయి. ఖతార్‌పై ఈక్వెడార్ 2:0తేడాతో విజయం సాధించింది. ఆతిథ్య దేశం తొలిమ్యాచ్‌లో ఓడిపోవడం ఇదే ప్రథమం. సుమారు 70వేల సీటింగ్ సామర్థ్యం ఉన్న ఆల్‌బయత్ స్టేడియంలో ఎక్కువమంది ఖతార్ అభిమానులే ఉన్నారు. అయినా ఈక్వెడార్‌పై విజయం సాధించలేకపోయింది. మ్యాచ్ ముగిసేదశకు వచ్చేసరికి ఖతార్ అభిమానులు సీట్లను వదిలి వెళ్లిపోయారు. ఈక్వెడార్ అద్భుత విజయంతో జట్టు ఫాన్స్ సంబరాలు అంబరం తాకాయి. వీవాంట్ బీర్ అంటూ ఆదేశ అభిమానులు పెద్ద ఎత్తున నినాదాలుచేసారు. తొలిమ్యాచ్‌లోనే మాదేశం జట్టు విజయం సాధించిందని అందుకే బీరుకావాలని ఫాన్స్ డిమాండ్‌చేసారు. అయితే మద్యం ఉత్పత్తుల విక్రయాలపై ఫిఫా నిర్వాహకులు ఆంక్షలు విధించారు. ఫిఫా ఫ్యాన్‌పెస్టివల్ ప్రాంతాల్లో మాత్రమే ప్రేక్షకులు ఆల్కహాల్ సేవించేందుకు అనుమతులిచ్చింది. ఖతార్‌లో ఎక్కడపడితే అక్కడమద్యం సేవించనీయరు. చట్టరీత్యానేరం. లైసెన్సు ఉన్న హోటళ్లు, బార్లలోమాత్రమే మద్యం లభిస్తుంది. ఈమ్యాచ్‌లో ఈక్వెడార్ కెప్టెన్ ఎన్నెర్ వాలెన్షియా రెండుగోల్స్‌తో తమ జట్టును గెలిపించుకున్నాడు. దీనితో ఆతడికే ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు ఇచ్చారు. ప్రపంచకప్‌ల్లో ఒక దక్షిణ అమెరికాదేశం తరపున వరుసగా ఐదుగోల్స్‌చేసిన ఆటగాడిగా ఎన్నెర్‌రికార్డుసాధించాడు.



## జాతీయ గీతం ఆలపించని ఇరాన్ ఫుట్‌బాల్ టీమ్!

### ప్రభుత్వ వ్యతిరేక నిరసనలకు మద్దతుగా నిర్ణయం

**దోహా:** ప్రపంచ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌పోటీల్లో పాల్గొన్న జట్టు సోమవారం ఇంగ్లండ్‌పై జరిగే మ్యాచ్‌కుముందు గ్రౌండ్‌లో తమ దేశ జాతీయ గీతం అలపించకుండ ఆమైనం వహించింది. ఆదేశంలో మహిళల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశచర్యలకు నిరసన ప్రకటిస్తూ జాతీయ గీతం అలపించలేదు. ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనకారులకు మద్దతుప్రకటించారు. కెప్టెన్ ఆలీరెజా జహన్‌బక్ష్ మాట్లాడుతూ మా టీమ్ సమిష్టిగా ఈనిర్ణయం తీసుకున్నామని, ఇరాన్‌లో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనకారులకు మద్దతుగా జాతీయ గీతం ఆలపించకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఇరాన్ క్రీడాకారులు తీవ్రస్థాయి ముఖాలతో మౌనంగా నిలుచుంటే జాతీయ గీతం మాత్రం స్టేడియంలో నిర్వాహకులు వినిపించారు. ఖలీఫా ఇంటర్నేషనల్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతుంది.

కొందరు ఇరాన్ క్రీడాకారులు జాతీయ గీతాన్ని ఆలపించడం కానీ, వారి విజయాలను వేడుకగా చేసుకోకూడదని కూడా నిర్ణయించారు. స్టేడియంలో 11 మంది ఇరాన్ ప్లేయర్లు ఒకే క్యూలో నిలుచుని మౌనంగా ఉన్నారు. రెండునెలలుగా ఇరాన్‌లో ప్రభుత్వ చర్యలపై నిరసనలు కొనసాగుతున్నాయి. 22 ఏళ్ల మహ్సా అమినీ మోరాలిటీపోలీస్ కస్టడీలో మృతిచెందిన సంఘటన దేశం మొత్తం నిరసనలతో రేగిపోతున్న సంగతి తెలిసిందే.

## ఎప్పటికీ నాకెప్టెన్ మిస్టర్‌కూల్ ధోనీయే!

### ఇన్‌స్టా స్టోరీలో విరాట్ కోహ్లీ



**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్లు ధోనీ, కోహ్లీలమధ్య అనుబంధం విడదీయలేని బంధం. ధోనీని ఎప్పటికీ కెప్టెన్‌గానే భావించే కోహ్లీ టైమ్ వస్తేచాలు మహీపై తన అభిమానం చాటుకుంటాడు. ఒత్తిడిలో ఉన్న దశలోనూ మిస్టర్‌కూల్‌ను గుర్తుచేస్తూ సోషల్‌మీడియాలోపోస్టులుచేసే కోహ్లీ టి20 ప్రపంచకప్ సమయంలోనూ ధోనీతో తన అనుబంధంగురించి ఐసిసితో పంచుకు న్నాడు. ధోనీతో తన స్నేహం, బంధాన్ని మాటల్లో వర్ణించడం కష్టమని కోహ్లీ చెపుతాడు. కెరీర్ తొలిరోజుల్లో ధోనీ తనకెంతో అండగా నిలిచాడని చెప్పే కోహ్లీ 2011 ప్రపంచకప్ తర్వాత మరింతగా బలపడిందని చెప్పాడు. ధోనీపై తనభావాలుపంచుకున్న కోహ్లీ పాకిస్థాన్‌తోజరిగిన టి20 ప్రపంచకప్ మ్యాచ్‌లో విరాట్ ఒంటిచేత్తో టీమిండియాను గెలిపించినసంగతి తెలిసిందే. ఆసియాకప్ సమయంలోకూడాదోనీని గుర్తుచేసుకున్న కోహ్లీ ఆఫ్ఘన్‌పై శతకంతో మళ్లీ ఫామ్‌లోకి వచ్చాడు. తాను టెస్టుకెప్టెన్సీని వదిలేసినపుడు ధోనీ ఒక్కటే తనతో మాట్లాడినట్లు కోహ్లీ వివరించాడు. తన ఇన్‌స్టా స్టోరీతో ఇద్దరి అనుబంధంపై స్టోరీ రాసాడు. ఓవాటర్‌బాటిల్‌ఫోటోను షేర్‌చేసిన విరాట్‌ప్రతిచోటా తనే వాటర్‌బాటిల్ మీదకూడా ఉన్నాడు అంటూ మహీని ఇన్‌స్టాలో ట్యాగ్‌చేసాడు. కోహ్లీ షేర్‌చేసిన ప్లాస్టిక్ బాటిల్‌పైనే కాకుండా 600 మిల్లీలీటర్ల అల్యూమినియం స్పోర్ట్స్ వాటర్‌సిప్పర్ బాటిల్‌పైనా ధోనీ ఫోటో ఉంది. ఈ బాటిళ్లు అమెజాన్‌లో విక్రయిస్తున్నారు.



## నేనేమీ క్రిమినల్ కాదు

### ఇంకెంతకాలం నాపై బ్యాన్.. డేవిడ్ వార్నర్

**కేప్‌టౌన్:** దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌సందర్భంగా ఆస్ట్రేలియా క్రికెటర్లు డేవిడ్ వర్నర్, స్టీవ్‌స్మిత్ బాన్‌క్రాఫ్ట్ బాల్ టాంపరింగ్ వివాదంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే.

శాండ్‌గేట్ వ్యవహారంలో దోషులుగా తేలి క్రికెట్ ఆస్ట్రేలియా స్మిత్, వార్నర్‌లపై ఏడాదిపాటు, బాన్‌క్రాఫ్ట్‌పై తొమ్మిదినెలలు నిషేధం విధించింది. అప్పటికి కెప్టెన్‌గాఉన్న స్మిత్, వైస్‌గా ఉన్న వార్నర్ జీవితంలో ఎప్పటికీ ఆసీస్ కెప్టెన్సీ పగ్గాలు చేపట్టకుండా క్రికెట్‌ఆస్ట్రేలియా బోర్డు ఆంక్షలు విధించింది. తనపై విదించిన జీవితకాల కెప్టెన్సీ నిషేధం సమీక్షించేందుకు క్రికెట్ ఆస్ట్రేలియా ఎంతకాలం తీసుకుంటుందని ప్రశ్నించాడు. ఈప్రక్రియ జాప్యం కావడం తనను ఎంతో బాధిస్తోందని, నిరాశకు గురిచేస్తోందన్నాడు. నేనేమీ క్రిమినల్‌ను కాదని వార్నర్ వాపోయాడు. ఓదశలో అప్పీలుచేసుకునే హక్కుకల్పించాలని, నాపై నిషేధం అర్థంచేసుకోగలనని, కానీ జీవిత కాలం నిషేధం అనేది కఠిన నిర్ణయం అని స్టార్‌క్రికెటర్ అన్నాడు. ఆటగాళ్లు సహాయక సిబ్బంది తమపై విధించిన దీర్ఘకాలిక ఆంక్షలు మార్చుకోడానికి దరఖాస్తుచేసుకునే నిబంధనలను క్రికెట్‌ఆస్ట్రేలియా సడలించింది. వార్నర్ తనపై విదించిన కెప్టెన్సీ బ్యాన్ తొలగించాలని రివ్యూప్యానెల్‌కు దరఖాస్తు చేసు కుంటే నిషేధం తర్వాత ఆతడి ప్రవర్తనను పరిగణనలోనికి తీసుకోడంతోపాటు ఎంతకాలం నిషేధం అమలులో ఉందనే అంశంపరిశీలించి తుదినిర్ణయంతీసుకుంటారు. ఈఏడాదే ఆరోన్‌ఫించ్ వన్డేలనుంచి రిటైర్‌కాగా, టెస్ట్‌కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌కు వన్డే పగ్గాలిచ్చారు. వార్నర్‌ను మాత్రం నిషేధంసాకుతో కెప్టెన్సీ ఇవ్వలేదు. ఈ ఆంక్షలను సమీక్షించాలన్న హక్కు క్రికెటర్‌కు వచ్చింది. దీనితో 2024 టి20 ప్రపంచకప్‌వరకూ తను ఆడాలని ఉందని వార్నర్‌ప్రకటించిననేపథ్యంలో కెప్టెన్సీ బ్యాన్ ఎత్తివేస్తే టి20ల్లో ఆతడికే కెప్టెన్సీ అప్పగిస్తారని అంచనా.

## ప్రపంచ ఫుట్‌బాల్‌టోర్నీ ఆడిన దిగ్గజ క్రికెటర్



**న్యూఢిల్లీ:** క్రీడా ప్రపంచంలో క్రికెట్ తర్వాత ఫుట్‌బాల్‌కు ప్రేక్షకులు ఎంతో విలువనిస్తారు. అలాగే క్రికెట్‌లో మకుటంలేని మహారాజుల్లా ఎదిగిన క్రికెటర్లు కూడా ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొన్న సందర్భాలున్నాయి. టెన్నిస్‌ప్లేయర్లు కూడా క్రికెట్ ఆడారు. అయితే ఒక క్రికెట్ దిగ్గజం ఫుట్‌బాల్ ప్రపంచకప్ ఆడినట్లు చాలామందికి తెలియదు. ఆతడే వెస్టిండీస్ దిగ్గజం వివియన్‌రిచర్డ్స్.1970, 80 దశకాల్లో క్రికెట్‌ను శాసించిన రిచర్డ్స్ ఫుట్‌బాల్ ప్రపంచకప్‌కూడా ఆడాడు. క్రికెట్‌కంటేముందే ఆయన ఫుట్‌బాల్‌లోప్రావీణ్యం సాధించాడు. క్రికెట్‌లోకి రిచర్డ్స్ 1974లో ఎంట్రీ ఇస్తే అదే ఏడాదినిర్వహించిన ఫుట్‌బాల్ ప్రపంచకప్ బరిలోకి దిగాడు. కరేబియన్‌దీవుల్లోని ఆంటిగ్వా తరపున ఫుట్‌బాల్ క్వాలిఫయింగ్ మ్యాచ్‌లు ఆడాడు. కానీ ఆ టోర్నీలో ఆంటిగ్వా రాణించలేదు. 1975, 1979, 1983 వన్డేప్రపంచకప్‌ల్లో తర్వాత పాల్గొన్నాడు. క్రికెట్ ఆడుతూనే ఫిఫా వరల్డ్‌కప్ ఆడినవారు లేకపోయినా కొందరు ఉన్నారు. ఇయాన్‌బోథమ్, ఛార్లెస్ బర్గెస్‌ఫ్రై, డెనిస్ కాంప్టన్, ఆస్ట్రేలియా మహిళాక్రికెటర్ ఎల్లీస్ పెర్రీ కూడా క్లబ్స్ తరపున ఫుట్‌బాల్ ఆడింది. భారత ఆటగాళ్లలోకూడా చాలా మందికి ఫుట్‌బాల్‌లో ప్రావీణ్యం ఉంది. మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్‌దోనీ కూడా ముందు ఫుట్‌బాల్‌నే కెరీర్‌గా ఎంచుకని తర్వాతక్రికెట్‌లోకి అరంగేట్రంచేసాడు.

# వాణిజ్యం

## రస్నా వ్యవస్థాపకుడు అరీజ్ ఫిరోజ్‌షా మృతి




**న్యూఢిల్లీ, నవంబరు 21:** భారత సాఫ్ట్ డ్రింక్ వ్యాపారంలో ఒకప్పుడు ప్రపంచ బ్రాండ్లను కూడా వెనక్కి నెట్టిన రస్నా వ్యవస్థాపకుడు అరీజ్ ఫిరోజ్‌షా ఖంబట్టా (85) మృతి చెందినట్లు సోమవారం కంపెనీ అధికారిక ప్రకటనలో తెలిపింది. బెనివలెంట్ ట్రస్ట్, రస్నా ఫౌండేషన్ చైర్మన్‌గానే కాకుండా ప్రపంచ పార్సి ఇరానీ జొరాస్టిస్ మాజీ చైర్మన్‌గా కూడా బాధ్యతలు నిర్వహించిన ఆయన శనివారం కన్నుమూసినట్లు కంపెనీ పేర్కొంది. అనేక దిగ్గజ సాఫ్ట్‌డ్రింక్ కంపెనీల హవా ఉన్నప్పటికీ చిన్న చిన్న ప్యాకెట్ల రూపంలో రస్నా బ్రాండుతో అరీజ్ ఫిరోజ్‌షా వినియోగదారులకు చేరువయ్యారు. అనేక గ్లోబల్ కంపెనీలకు పోటీగా 'ఐ లవ్ యు రస్నా' పేరుతో బ్రాండ్‌కు గుర్తింపు తీసుకురావడంతో ఆయన విజయం సాధించారు. రస్నా ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద కూల్‌డ్రింక్ తయారీ సంస్థగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా 60 దేశాల్లో ఈ బ్రాండ్ విక్రయిస్తుండగా, అనేక కంపెనీలను వెనక్కి నెట్టి రస్నా సాఫ్ట్‌డ్రింక్ విభాగంలో మార్కెట్ లీడర్‌గా కొనసాగుతోంది. మొదటగా అరీజ్ ఫిరోజ్‌షా 1970లలో ఎక్కువ ధరకు విక్రయిస్తున్న సమయంలో రస్నాను చిన్న ప్యాక్‌ల ద్వారా ఈ విభాగంలో ఆయన సంచలనం సృష్టించారు. ముఖ్యంగా కేవలం రూ.5 రస్నా ప్యాక్ నుంచి 32 గ్లాసుల డ్రింక్‌ను చేసుకునేలా, అంటే ఒక్కో గ్లాసుకు కేవలం 15 పైసలు మాత్రమే ఖర్చయ్యేలా దీన్ని మార్కెట్లోకి తీసుకొచ్చారు. మరణించే వరకు ఫిరోజ్‌షా కంపెనీ చైర్మన్‌గానే ఉన్నారు.

## భారత్ వృద్ధిరేటు తగ్గించిన గోల్డ్‌మన్ శాక్స్ !




**న్యూఢిల్లీ, నవంబరు 21:** గత ఆర్థిక సంవత్సరంలో ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో ముందు వరుసలో ఉన్న భారత్ రానున్న రోజుల్లో నెమ్మదించవచ్చని ఓ నివేదిక అభిప్రాయపడింది. 2023లో భారత ఆర్థిక వ్యవస్థ అధిక రుణ వ్యయం, కొవిడ్ మహమ్మారి తర్వాత తగ్గుతున్న ప్రయోజనాల కారణంగా వృద్ధి వేగాన్ని కోల్పోయే అవకాశం ఉందని ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు గోల్డ్‌మన్ శాక్స్ తాజా నివేదికలో తెలిపింది. ఈ నేపథ్యంలో వచ్చే యేడాది భారత ఆర్థిక వృద్ధి అంచనాలను గోల్డ్‌మన్ శాక్స్ తగ్గించింది. అధిక రుణ వ్యయం, కరోనా క్షీణిస్తున్న ప్రయోజనాల వల్ల వినియోగదారు డిమాండ్ దెబ్బతింటోంది. కాబట్టి భారత వృద్ధి ఈ యేడాది 6.9శాతం నుంచి 2023లో 5.9 శాతానికి తగ్గుతుందని గోల్డ్‌మన్ శాక్స్ ఆర్థికవేత్తలు అంచనా వేశారు. వచ్చే యేడాదిలో మొదటి సగంలో వృద్ధి నెమ్మదిస్తుందని, సెంట్రల్ బ్యాంకు కఠిన పాలసీ నిర్ణయాల వల్ల దేశీయ డిమాండ్‌పై ప్రభావం ఉంటుందని వారు తెలిపారు. ద్వితీయార్థంలో ప్రపంచ వృద్ధి పుంజుకోవడం, ఎగుమతుల మెరుగుపడడం, పెట్టుబడులు పుంజుకోవడం ద్వారా వృద్ధి మళ్లీ వేగవంతంగా మారే అవకాశం ఉందని ఆర్థికవేత్తను పేర్కొన్నారు.


## 23.4 లక్షల టన్నుల ఎరువుల దిగుమతి



**న్యూఢిల్లీ, నవంబరు 21:** అక్టోబరులో భారత్ యూరియా, డిఏపితో పాటు మొత్తం 23.4 లక్షల టన్నుల ఎరువులను దిగుమతి చేసుకుంది. అత్యధికంగా డిఏపి 14.70 లక్షల టన్నులు, మ్యూరియేట్ ఆఫ్ పొటాష్ 2.36 లక్షల టన్నులు, ఇతర కాంపెక్స్‌లు 1.70లక్షల టన్నులు దిగుమతి అయినట్లు కేంద్ర ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి. మరోవైపు గత నెలలో దేశీయంగా 36.19 లక్షల టన్నుల ఎరువులు ఉత్పత్తి అయ్యాయి. వాస్తవానికి ప్రభుత్వం 41.54 లక్షల టన్నుల ఉత్పత్తిని లక్ష్యంగా నిర్దేశించింది. అక్టోబరులో 71.74 లక్షల టన్నుల ఎరువురు అవసరమవుతాయని కేంద్ర ప్రభుత్వం అంచనా వేసింది. దీంట్లో 64.28 లక్షల టన్నులు మాత్రమే అందుబాటులో ఉంచగలిగింది. వీటిలో మొత్తం 53.34 లక్షల టన్నుల ఎరువులు అమ్ముడయ్యాయి. యూరియా, అమ్మోనియా తప్ప క్రితం యేడాదితో పోలిస్తే అంతర్జాతీయ మార్కెట్లో డిఏపి, ఇతర ఎరువుల ధరలు పెరిగాయి. భారత్‌లో ప్రభుత్వం అత్యధికంగా టన్ను యూరియాపై రూ.5,360 రాయితీ కల్పిస్తోంది. రైతులకు అందుబాటు ధరలో ఎరువుల్ని అందించాలనే లక్ష్యంతో ఇతర ఎరువులపైనా ప్రభుత్వం పెద్ద ఎత్తున రాయితీ ఇస్తోంది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 21:** అంతర్జాతీయ ప్రతికూల సంకేతాల మధ్య ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. చైనాలో మరోసారి కరోనా కేసులు నమోదు కావడం, కట్టడి కోసం ఆంక్షల విధింపు నేపథ్యంలో మార్కెట్ల సెంటిమెంటు దెబ్బతిన్నది. ఈ పరిణామాల నేపథ్యంలో చివరికి సెన్సెక్స్ 518 పాయింట్లు క్షీణించి 61,144.84 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 147.70 పాయింట్లు క్షీణించి 18,159.95 పాయింట్ల వద్ద నిలిచింది. భారతీ ఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్



బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టైటాన్ కంపెనీ, మారుతి సుజుకీ, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగియి. రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డిఎఫ్‌సి, టిసిఎస్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, విప్రో, టాటా స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, డాక్టర్ రెడ్డీస్ వంటి షేర్లు నష్టపోయాయి.

## ఫీచర్ ఫోన్లలోనూ యుపిఐతో నగదు బదలీ

**న్యూఢిల్లీ, నవంబరు 21:** ఒకప్పుడు జేబులో నోటు ఉండాలి. కానీ ఈ రోజుల్లో జేబులో ఫోన్ ఉంటే చాలు. పేటిఎం, ఫోన్ పే, గూగుల్ పే ఇలాంటి యాప్స్‌తో ఎక్కడైనా సరే యుపిఐ పేమెంట్ చేసుకునే వెసులుబాటు ఉంది. అంతేకాకుండా, ఈ యాప్‌ల సాయంతో త్వరలోనే ఎటిఎంల నుంచి నగదును కూడా విత్ డ్రా చేసుకోవచ్చు. అంతటి కీలకమైన యుపిఐ యాప్స్‌కు మొబైల్ ఫోన్‌లో నెట్ ఉండడం ఎంతో అవసరం. లేదంటే లావాదేవీలకు అవాంతరం ఏర్పడుతుంది. నెట్‌వర్క్ సమస్యలు ఏర్పడినా ఇంతే. అసలు నెట్ అవసరం లేకుండా యుపిఐ పేమెంట్ చేసే వెసులుబాటు కూడా ఉంది. దీన్ని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ అందిస్తోంది. ఆఫ్‌లైన్ యుపిఐ విధానం కూడా ఒకటి ఉంది. మన మొబైల్ ఫోన్ డయల్ ప్యాడ్‌పై యుఎస్‌ఎస్‌డి కోడ్ అయిన స్టార్ 99 హ్యాష్ టైప్ చేయాలి. అప్పుడు ఫోన్‌ప మెనూ ఓపెన్ అవుతుంది. బ్యాంకులో నమోదైన మొబైల్ నంబర్ పైనే దీన్ని డయల్ చేయాల్సి ఉంటుంది. అప్పుడు తెరుచుకునే మెనూలో కొన్ని ఆప్షన్లు కనిపిస్తాయి. సెండ్ మనీ, రిక్వెస్ట్ మనీ, చెక్ బ్యాలన్స్, మై ప్రొఫైల్, పెండింగ్ రిక్వెస్ట్, ట్రాన్స్‌క్షన్స్, యుపిఐ పిన్ కనిపిస్తాయి. నగదు పంపాలనుకుంటే సెండ్ మనీ ఆప్షన్ ముందున్న నంబర్‌ను టైప్ చేసి సెండ్ చేయాలి. అప్పుడు ఏ ఖాతాకు నగదు పంపించాలని అడుగుతుంది. అప్పుడు నగదు స్వీకరించాల్సిన వ్యక్తి మొబైల్ నంబర్ లేదా యుపిఐ ఐడి ఇవ్వాలి. తర్వాత నగదు ఎంతన్నది టైప్ చేయాలి. ట్రాన్సాక్షన్ రిమార్క్ కావాలంటే నమోదు చేయవచ్చు. ఆ తర్వాత యుపిఐ పిన్ టైప్ చేస్తే లావాదేవీ ప్రాసెస్ అవుతుంది.




## జొమాటో షేర్లు పతనం

**న్యూఢిల్లీ, నవంబరు 21:** ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థ సహ వ్యవస్థాపకుడు మోహిత్ గుప్తా కంపెనీకి రాజీనామా చేసినట్లు ప్రకటించడంతో జొమాటో షేర్లు సోమవారం 4శాతానికిపైగా క్షీణించాయి. ఖర్చులను తగ్గించుకోవడానికి, లాభదాయకంగా మారడానికి కంపెనీ తన వర్క్‌ఫోర్స్‌లో 4శాతం మందిని తొలగించాలని యోచిస్తోందన్న నివేదికల మధ్య స్టాక్‌పై సెంటిమెంట్ కూడా బలహీనపడింది. బిఎస్‌ఇలో జొమాటో షేరు 4.31 శాతం క్షీణించి రూ.64.25కి చేరుకుంది. జొమాటో షేర్లు 20 రోజులు, 50 రోజులు, 100 రోజుల మూవింగ్ యావరేజ్‌ల కంటే ఎక్కువగా ట్రేడవుతున్నాయి. అయితే 5 రోజులు, 200 రోజుల చలన సగటు కంటే తక్కువగా ఉన్నాయి. ఈ షేరు ఒక సంవత్సరంలో 57.84 శాతం నష్టపోయింది. ఈ సంవత్సరం ప్రారంభం నుంచి 52.56 శాతం పడిపోయింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.55,115 కోట్లకు దిగివచ్చింది. మరోవైపు బిఎస్‌ఇలో మొత్తం 31.18 లక్షల జొమాటో షేర్లు రూ.2.33 కోట్లకు చేతులు మారాయి.



## 5 శాతం క్షీణించిన ఫైవ్‌స్టార్

**ముంబై, నవంబరు 21:** సోమవారం స్టాక్ మార్కెట్లో లిస్టయిన ఫైవ్ స్టార్ బిజినెస్ ఫైనాన్స్ ఇన్వెస్టర్లను నిరాశపర్చాయి. ఇష్యూ ధర రూ.474తో పోలిస్తే 5శాతం క్షీణితతో రూ.449.95 వద్ద స్టాక్ ఎక్ఛేంజీలో నమోదయ్యాయి. ఐపిఒ నిబంధనల ప్రకారం కనీసం రూ.14,694 ఇన్వెస్ట్ చేసిన ఇన్వెస్టర్లకు ఒక్కో లాట్‌పై రూ.745.55 నష్టం రావడం విశేషం. దక్షిణ భారత్‌లో ఫైవ్ స్టార్ బిజినెస్‌కు బలమైన నెట్‌వర్క్ ఉంది. ప్రధానంగా ఆస్తుల్ని తనఖా పెట్టుకొని ఇది రుణాలనుఅందిస్తుంటుంది. కన్స్యూమర్, వాహన రుణాలే లక్ష్యంగా ఈ సంస్థ 1984లో కార్యకలాపాల్ని ప్రారంభించింది. 2005లో చిన్న వ్యాపారాలకు రుణాలివ్వాలని నిర్ణయించింది. ముఖ్యంగా పట్టణ, సెమీ-అర్బన్ ప్రాంతాలపై ఇది దృష్టిసారించింది. కంపెనీ వ్యాపారంలో 85శాతం వాటా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లోనే ఉంది. 8 రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో కలిపి మొత్తం 150 జిల్లాల్లో 311 శాఖలున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14 Air Surcharge: Delhi : 40 Ps.